మదనధ్వంసినిఁబూజసేయుటకు నూనంబంమ్రుబహన్నిదులన్

మ॥ దూరమారసిమాఘకృష్ణచతుర్దశీనిశిశంకరున్

భూరిబిల్వదళంబులఁ గడుఁ బూజసేయుచు వేఁకువ
వ్వారుజాగరణోపవాస శివస్తవంబులమింతులో
వారువారిజభూముఖామర వర్ణనీయుఁ బెంపొకఁ

వ॥ ఈయనుష్ఠానంబున వసిష్ఠాదిమునిశ్రేష్ఠులు నిష్ఠాస్థానంబున నధివసించి సకలంబులకెక్కుడని చాటుమరిట్టి మహాదేవపూజావ్రతమాహాత్మ్యకథాభిధానంబు మానసోల్లాసకరంబునగు నొక్కయితిహాసంబుకలదది సకలలోకాహ్లాదమండగు నక్షువామంశు నాకెఱిఁగించె నదివివరించెద నాకర్ణింపుఁడు.

కం॥ మిత్రసహాయుఁడునుత్తమ ధాత్రీనాయకుఁడొకండు ధన్యుఁడుదార
క్షాత్రజయశాలిసద్గుణపాత్రుం డిక్ష్వాకువంశపావనుఁడలరున్

సీ॥ విద్యాసమృద్ధికి విహారణస్థానంబు
శౌర్యసామగ్రికిజన్మభూమి
వినయసమృద్ధికి విశ్రామవాటిక
యఖిలధర్మశ్రేణికాటపట్లు
గురుబంధుబుధులకుఁ గొంగుబంగారంబు
భాగ్యభోగ్యములకుఁబట్టుఁగొమ్మ
కరుణారసమున కగాధసముద్రంబు
సద్గుణంబులకెల్లసంశ్రయంబు

గీ॥ రాజమాత్రుండె సురరాజరాజరాజ
రాజరాజీవబంధువిరాజమాన
భోగసంపత్కళాదీప్తిభోగయోగ
చారుతాహారియమ్మహాచక్రవర్తి.

శా॥ ఆరాజేశ్వరుఁడొక్కనాఁడు మృగయావ్యాసక్తివాహ్యాళిగా
నారూఢాశ్వమహారథుండగుచు బాహాదండకోదండశా
ఖారింఖద్గుణటంకృతియూరభటికాకాంతాభ్రిసర్గాత్రిభీ
తారణోగ్రసరసి ధురప్రముఖ సత్వానీకుఁడై వేఁటకున్

స్ర॥ కాంచౌజాచల్లునచ్ఛాంక్రిమ మృగమదపంక ప్రణోక్షిప్తదృప్య
త్పంచాస్యక్రూరనక్ర ప్రదరనిభనఖ ప్రభ్రష్టగంధాంధకుంభి
ప్రాంచత్కుంభాగ్రముక్తాఫలసికతకృత ప్రాంతభూపంకనాళీ
పాంచాలీలోలలీలాభసనముపనముల్ భగ్నభూపాతనంబుల్

సీ॥ శాఖిశాఖాశిఖాసంఘర్షణాత్రుట
ద్ఘనఘనాఘనగర్భగళితమణులు
సైరిభాఘవిషాణఘర్షణకృతవేణు
కాండపక్రికాండనిష్ఠ్యూతమణులు
చంచలస్త్రదబ్బ్రిచచూడ్లదళితభోగి
భోగభోగాంతరోద్భూతమణులు
పృథులపాదపపాదభేదనోద్ధతిభగ్న
కిటిదంష్ట్రికాటంకకీర్ణమణులు

గీ॥ రవిరుగనిగాహ్యతాంధకకరణనిరంత
రాతిసంకీర్ణగుల్మగుహావళులకు
నిత్యప్రయత్నప్రదీపంబులగుచు వెలుఁగు
నమ్మహారణ్యమధ్యంబునందు నెపుడు

వ॥ అట్టిఘోరకాననంబవగాహించునంత

చ॥ క్షితిపతియాజ్ఞఁ గైకొని యశేషమహాబలవీరవర్యుల
ప్రతిహతశౌర్యులాటవికపంక్తియుఁదామనుజాపశింజనీ
లతికలటంక్రియల్ గళగళస్ఫురదహుంకృతులుఁ విశంక తా
యుతభయదాట్టహాసములు నార్పులు బొబ్బలు నింగిముట్టఁగన్.

సీ॥ తెరలిపాఱియుఁబోక నిలిచికొని తాఁకు
సమదైకలంబులఁ జక్కఁజేసి
అదరిపాటెదురుగాఁ గదియు మేల్కొనిమీఁదఁ
గవియుసింగంబులఁ గసిమసంగి
చురుకనీ నెమునోల చూపులఁ బైఁబడు

చెలఁగుఁగాఁగ్రొవ్వేతులఁజీరవైచి
బుసగొట్టిమూని త్రాఁపులనావలింపుచుఁ
బరితెంచు నెలుఁగులఁబడలపఱచి

గీ॥ మఱియుబహువిధయువనికామత్తశునక
జాలవాగురికాసూత్రజాలయంత్ర
గర్తముఖసాధనములనొక్కటఁబెనంగి
యఖిలవిధములనేచి వేఁటాడిరపుడు

సీ॥ ఒకచక్రరథుఁడైనయుకువిక్రముఁడుద్గాతి
నొడియుబల్పత్వాంబుగడఁగిఁద్రుంచె
నొకరౌద్రఘనవీరుఁడుద్ధతిమైఁబాఱు
ప్రసవభావవుజంకఁబట్టుకొనియె
నొకశూలపాణిగానుగ్రుఁడుదార్కొన్న
గబ్బిబెబ్బులిఁజీరికలుఁగఁజేసె
నొకమండలాగ్రాంకుఁడొడిసిదూరంబున
సంద్రందుఁగుదేలునందిపట్టెఁ

గీ॥ ప్రబలబలజీవవత్కూర్పరభయదభూతి
భల్లసితభల్లదళితాచపల్లమల్ల
చమరఖడ్గలులాయాదిసత్వకోటి
విశ్రుతంబగునొకచాయ వేఁటలోన.

గీ॥ ఇవ్విధంబుననొక్కటి యేఁపుఁరేగి
ఆటవికనాగరికబలమాత్మబలము
వేఁటలాఁడుచుఁదిరుగిభూవిభుఁడు వేఱ
యొక్కయుచితస్థలంబుననుండునంత.

వ॥ చటులాక్షిక్షేపణోత్థాస్ఫాలదనలకణచ్ఛాదితాశాభటుండై
ఘటితాంతర్గాఢదంష్ట్రాక్రకచకటకటాఖండనిర్ఘోషుఁడై యా

ర్భటికా వేలాం ప్రహాసప్రకటకహాకహారావదుర్ధర్షుండై
కుటిలభ్రూభంగుండై పైకొనుమతినొకరక్షోధముండేఁగుదెంచెన్

ఉ॥ డీకొనవచ్చునయ్యసురడిగ్గనలేచినృపాలుఁడంతలో
భీకరసజ్యచాపమునబెట్టుదనమ్మరిబోసినిర్భయో
గ్రాకృతిఁదద్భుజాంతరమునందెగవేసినవాఁడుమ్రగ్గిన
న్నాకపహాస్తవటుప్రవతనంబుననున్నతశైలముంబలెన్

కం॥ అంతటధరణీపతికం తంతటభయమడరియున్న కూత్మబలంబున్
వింతయిదియనుచు నెంతయు సంతోషముఁజెందిరధిపుశౌర్యంబునకున్

కం॥ భూదయితునిచేసిగతి నాదైత్యుండధికబలుఁడుహతుఁడగుటయుఁద్ర
త్సోదరుఁడురక్కసుండొకఁ డాదెసమతిఁజింతఁజేసెనతివిహ్వలుఁడై

చ॥ తనతోఁబుట్టినవాఁడపారబలదుర్ధర్షుండువానిన్ హఠా
జ్జనితాహంకృతినేక హేతిహతిచేసద్యోవినిర్భగ్నుఁగా
నొనరించెన్ ఘనశౌర్యుఁడానృపతి నేనుగ్రాహవక్రీడఁగె
ల్వనశక్తుండనటంచునాత్మఁగనిఘోరకార్యమాయారతిన్

ఉ॥ వంటలవానిచందమునవచ్చి నృపాలకుఁగాంచిమ్రొక్కి యో
కంటకశత్రుభేదక! యగాధపరాక్రమ! నిన్నుఁగొల్చి నీ
యింటవసించువాఁడనసిమోఁజనుదెంచితినన్నుఁ జిల్పవే
కంటికినాత్మకుం బ్రియమగాఁ నొనరించెద నెల్లభోజ్యముల్

మ॥ అనిమాయాగతిఁగానకుండ వినయవ్యాపారమింపారఁగా
ననురాగం బెద సంఘటించితనపై నాసక్తిఁబుట్టింపఁగా
మనుజాధీశుఁడు నేతెనద్దితిజు సమ్మానించె మాయాతివ
ర్తనకృత్యంబిద్దమిత్థమంచుఁదెలియన్ రాఁడొక దాయేరికిన్

గీ॥ కపటమానసుండానరఘుస్మరుండు
గురిమహానసభర్తయైగొలచిరాఁగ
వేటఁజాలించివిపినంబువిడచియంత
నిజపురంబునకే తెంచెనృపవరుండు.

కం॥ దమయంతినలునకుంబలె మమరఁగనవ్విభునకుఁ జెన్నుదమయంతియనం
దమినుత్తమపట్టపుసతి విమలాశయ మొప్పనతిని వేశ్యాశ్రయుఁడై

ఉ॥ ఆదయితావతంసము ప్రియుం బొనరింపఁగ నవ్విభుండతి
శ్రీదళుకొత్తరక్కసునఁ జేసేయుచతుర్విధభక్ష్యభోజ్యముల్
మేమరషడ్రసాన్నములు మెచ్చఁదగ్గ కొసరుచున్ సమించి తా
హ్లాదముఁ జెందియుండెఁ గపటాత్ముఁడటంచు నెఱుంగఁడాతనిన్

వ॥ అంతనొక్కనాఁడు రాజుపితృవాసరంబున మహామునిశ్రేష్ఠు
నామంత్రిణంబు సేసి యథాకాలంబుగా యథావిధ్యర్చనంబుల
నర్చించిపర్యుక్షాళితగజలపాత్రింబు ముంగిటఁగు సరించిసూపకారు
నియోగించుటయు.

సీ॥ అదిమున్నెయీవంచనాచారనక్రంచ
రాంగణయిదిసమయంబటంచు
నేర్పుమైనెవ్వారు నెఱుఁగకుండఁగనొక్క
మనుజునిసమించి మధురముగను
దన్మాంసమునఁ జెక్కుదారలుగావండి
యావటించుటయునాయవనిభర్త
కాపట్యమెఱుఁగకకడునిష్ఠనమ్మాని
భోజనపాత్రయుఁ బొందుపఱచి.

గీ॥ మంత్రయుతముగగోత్రనామములనుడివి
త్యక్తమొనరింపఁదలఁచునంతటనెమాని
నింద్యతరమాంసములుగాఁగ నిశ్చయించె
నప్పదార్థంబులనుగొన్ని యంతలోన.

వ॥ ఇటునిశ్చయించి॥

శా॥ ఓరీరాజపిశాచమా! కులనమ్యా! మోసపుచ్చంగని
టారంభించితివైశ్యాశంబనుచునాహా! మర్త్యమాంసంబునా
హారంబుం బొసఁగించఁగాఁదగునె యీయన్యాయదోషంబునన్

ఘోరాకారవికారగాత్రుఁడగుచుం గ్రౌర్యమ్ముచుఁ గోపంబునన్

క౦॥ శపియించి యంతలోనే కపటాత్మక దనుజుఁ డాపకారాకృతిఁ గొ
విపరీతమనుచు మునులొప్పిరి శాపము ఘోరింగె శాంతుండగుచున్

ఉ॥ ద్వాదశవార్షికంబుల మిత్రంబుగఁ జేసి నిజోక్తశాపమున్
భూదయితుం డనస్థ్యధికుఁ బొందెడిఁ దా! యపరాధలేశమున్
నా దెస లేదటంచు మునినాథుని ఁదెల్లు శపించె నంచుని
వేదనఁ బొంది కోపముఁ బవిత్రములై తాఁ గృపనిశ్చయాత్ముఁడై.

గీ॥ జలములం జలిపుటమున సంగ్రహించి
మౌనిఁ బ్రతిశాపమునొసంగఁ జేయ మతి గడంగి
నంత సాధ్వీవతంస మౌనాని కట్ట
మహిమ మిన్నదయాంతి నిసుతాస్త్ర మహితశాంతి.

మ॥ పతివాదాబ్జమునందు పైనొరగ నామోభదాస్త్రి! శాపంబునీ
యాతీచూడామణికీవొసంగఁదగునా! యత్యుగ్ర పాంచాల! మీ
వితతాచారమెఱుంగక శస్త్రనియుక్తోదంబునం జెందినాఁ
డుత మోహానపమానమున్న నువిభుం డన్ శాంతిమత్స్వాంతుఁడై

గీ॥ కలుషశాపార్ధనియమమితాంజలిపుటంబు
నల్లనల్లన వదలిన యతినిజాంఘ్రి
యుగళిపైఁ జారెనదిగాన నుర్వియందు
నతఁడు కల్మషపాదుఁడనంగ నెగడు

క౦॥ దనుజుండీగతి వంచన జననాథుని మౌనిశాప సంతప్తునిఁగాఁ
నొనరించి యెచటనో నిమువఁబనిఁ గొనె మాయాబలైక సామర్థ్యమునన్

గీ॥ బ్రహ్మరాక్షసియును శాపంబు తీకనొసఁగి
చిరతరోదనిజాశ్రమసీమకరిగె
నవ్విభుఁడు మున్ను జూడఁజూడఁగ నాక్షణంబు
విస్ఫురితరాక్షస వేషంబు విభుఁ డొందెనే.

సీ॥ కటకటానాఁడు నా శ్రీల దాఁ టక

భుగ్నాస్యభీలుఁడై బొబ్బరించె
దిర్దిరందిరిగియుద్రేకఘూర్ణితకళా
మదహుంకృతుల మీఁద మల్లచఱచె
వడివడి నడచి దుర్వక్రభ్రూకుటిభంగి
భయదఘాలుండుగా బొతలించె
చురచురఁ జూచి విస్ఫుటితస్ఫుటస్ఫులిం
గదృష్టిమెఱుఁ గాఁగను గన్నుఁద్రిప్పె

గీ॥ ఏమి జెప్పంగ నప్పుడా భూమిపాలుఁ
డుల్లసన్నరాచకృత్యంబు లెల్ల మఱచి
విస్మృతస్వద్విజాచారవృత్తియగుచు
బాధరాక్షసరూపంబు బరిధవించె

చ॥ భయదవికారవేషమున బాధుని సత్త్వముతోడ నుగ్రతన్
రయమున నొక్కఘోరవిపినంబున కుంజను దెంచియాకుకొ
లయమసమానుఁడై శవిసిలాఘవ మొప్పఁగ వన్యజంతుసం
చయవిహితాశనుండగుచు సంతతముం జరియించుచుం బడిన్

ఉ॥ సైరిభఖుండరక్షుమృగజంబును బెబ్బులిభల్లుకంబు భూ
దారమునాదిగాఁ గలుగు తక్కినజంతుచయంబునందు స
ఞ్చార మొనర్చు నాటవికజాడలఁ ద్రోవల వచ్చు పాంథులం
జేరి వధించు మ్రింగుచు వసించె మదోద్ధతితోడ నంతటన్

మ॥ ఒకనాఁ డవ్వనమధ్యమార్గమున బంధూదిష్టులెచాలను
త్సుకతన్ భూసురదంపతుల్ హితాదిద్రష్టుల్ గూడి యేతేరఁగాఁ
గ్రకచాభీలకరాళదంష్ట్రికలు చక్కంగీఁకుకొంచుం భయా
నకమూర్తింబఱతెంచి పట్టుకొని యెన్ భర్తన్ వడిన్ వారిలోన్

గీ॥ కణఁగి బెబ్బులి బాలమృగంబువోలెఁ
దరిమి పతిఁ బట్టినట్టియాదైత్యుఁ జూచి
కాంతభయశోకభరపరిక్లాంతివికృతి

జనితహాహానినాదయైజలదరించె.

వ॥ ఇట్లనియె.

శా॥ ఓరక్షోవర! ఓమహాబలవిధీ! ఓపుణ్యచారిత్ర ఓ
కారుణ్యాకర! కోరిభుక్తిఁగొననీకాంతారమధ్యంబునం
గ్రూరప్రక్రమమత్తజంతువులుపెక్కుల్ గల్గఁగానయ్యయో
చేరన్వచ్చినవిప్రదుర్బలునిఁగాక్షింపంగనీకర్హమే?

గీ॥ నీవుమునుమిత్రసహుఁడనునృపవరుఁడ
వఖిలధర్మస్వరూపుఁడవార్యవినుత
మతివిమర్దయంతీపతివినీమతమ్ముదలఁప
దుష్టనిగ్రహశిష్టసంతుష్టిగాదె.

సీ॥ నాయత్తమామలెంతయుముసళ్ళునువారి
కితఁడొక్కఁడేకుమారుఁడేడుగడయు
తల్లిదండ్రులునన్నదమ్ములేమనిచెప్ప
నెల్లరునాకుసర్వేశ్వరుండు
తలఁపెల్లధర్మంబుపలుకెల్లసత్యంబు
నిలువెల్లవేదమీనిర్మలునకు
సత్యంబుసహధర్మచారిణినైననా
కీవిభుండేప్రాణమిదివ్రతంబు

గీ॥ జగములెల్లనుబ్రోచుటసహజరక్ష
పురుషభక్షంబుపెట్టవోపుణ్యమూర్తి
విడిచివల్లభుననుఁజూచివేగయిపుడె
మగుడఁబెండ్లియొనర్పుమోమానితాత్మ!

కం॥ అనియెంతవేఁడుకొన్నను మనుజాశనుఁడింతయేనిమదిఁబెట్టికవి
ప్రునిభుక్తిఁగొనియెనపుడ వ్వనితయుఁగడుఁబలవిలవిలగతోఁగినుకన్

చ॥ రమణులఁబొందునాక్షణమెరాక్షసుఁడుంబతియీయాల్గునట్లుగా
దమకముతోడసత్యశపథంబునశాపమొసంగిపూనినే

నుమునఁ జితాగ్ని నాత్మవిభు మానసవీథిఘటించి పోల్చియు
త్తమగతిఁ గాంచె భర్తయును దాను గృతార్థులుగాఁ బవిత్రవల్

గీ॥ మునియొసంగిన యాశాపమునకుఁ దోసు
విప్రకన్యక శాపంబు విభునకొదవెఁ
దప్పిగోను పాంధునకు దానదహన మట్లు
ఏమనఁగవచ్చు నహహా పర్వేశ్వరాజ

కం॥ ఈపగిది గాఢసాక్ష్యతి నాపది రెండేండ్లుగడపియు న్ముని మాజ్ఞ న్
భూపాలకుండు మగుడయు ధాపూర్వవసిష్ఠగాఁ దన వృపహించెః

కం॥ వహించిని జపురంబున కంనూంసు ప్రభఁ నరింపు నాపు లుద్రాల్
బహుళము నెదురుకొనంగా మంత్రముఁ బ్రవేశించె నిఖిలమాన్యుండగు మున్

వ॥ ప్రవేశించిన యంత సాయంతనసమయంబున

సీ॥ అంతఃపురంబునకరిగి పట్టపుదేవి
నసమాస్త్రకేళికి ననునయింప
నామద యంతియు నటమున్న దావిన్న
విప్రకన్యా శాపవిధము దెలుపఁ
దథ్యంబుగఁ దలంచి తద్రీతికి బ్రియమూన్చి
మర్నాఁడు పూహాతులైన మంత్రివరుల
యనుమతి సివసిష్ఠు నారాధనము జేసి
యతఁ చే దేవరన్యాయమునను

గీ॥ సారనియమంతిపవిత్రాచారయైన
కులవధూమౌళిమణియందుఁ గొడుకుఁ బడసి
పట్టమునను నుంచిరక్కసు బాగునాటి
హననదోషంబు బాపంగ నాత్మఁగోరి.

సీ॥ అఖిలధనంబులు నర్థదక్షిణలిచ్చి
క్రమముననెక్కుయజ్ఞములు సేసి
సంయమంబున నబునశ్చరణపూర్వకముగా

సకలమంత్రంబులు జపమొనర్చి
తాంత్రికోఁగించితుదప్పకయుండఁగా
యశ్చిత్తములు పెక్కులధిగమించి
త్రిషవణస్నానంబు దీర్చుచు నిష్ఠతోఁ
సకలదేవతలఁ బూజలనొనర్చి

గీ॥ ఎన్ని చేసినఁ బాయక యేచుకట్టి
బ్రహ్మహత్యకుఁ గారాజన్యుఁ దపివిడిచి
మిక్కుటంబైన నియతితో నొక్కనాఁడు
సన్మహీవల్లభుఁడు దీర్థయాత్రకనియె

ము॥ వసనానావిధపుణ్యతీర్థనదీశైలాశ్రమక్షేత్రకా
ననసిద్ధస్థలముల్ జరించుచు మనుజంతాయుక్తుఁడై వెంటవెం
టను ఘోరాగ్ర పిశాచి యొక్కఁడె తెగాఢస్ఫూర్తి యేతేరఁగాఁ
జనుచుండా నొకనాఁడు కేవలపరిశ్రాంతాత్ముఁడై చింతతోన్

మ॥ అనఘా బాహుసులాపురోపవనమధ్యక్షోణిభాగంబునన్
ఘనునిం గల్మషదూరుఁ గంజజనిభుం గారుణ్యపాథోనిధిం
గనకస్వచ్ఛజటాచ్ఛటాఢ్యరుచిదీప్తానందాత్మతేజోనలుం
గనకాహోజ్జ్వలశాంకరీవిధి జగత్కల్యాణసంధాయకున్.

ము॥ ఘనదోషాంతకమున్ ప్రకాండహరిణాఖండప్రభాలోకబం
ధుని ప్రాగ్వాసనోద్ఘోషకరస్తోత్రస్తవప్రస్తారవ
ర్తనశీలద్విజరాజమాళియగు సర్వజ్ఞు మహాశానవ
కసిసాధానిమునై నమంత్రవరదీక్షాసంస్క్రియాసిద్ధునిన్

సీ॥ త్ర్యంబకాద్రినిహారి తాపసత్రిముకట్టి
కడఁగి యుర్వీశుపుంగవు డెవ్వఁ
డబ్జాక్షుధాత్రీముఖ్యామరశ్రేణితోఁ
శ్రీకంఠునకు విందుఁ జేసె నెవ్వఁ
డవనీధరతనూజ యాత్మసంతోసముంద

సాపత్న్యశాపంబు బాపె నెవ్వఁ
డడుగునడుగునఁ బొడమిద్దర్శనములు
విఖ్యాతములుగాఁగ వెలయు నెవఁడు
గీ॥ చెలఁగి కాలజ్ఞతను హరిక్షేత్రసీమ
నతఁడు దేవాలయములఁ బెక్కునువుపఱచి
నేత్రపర్వంబుగా బోహణించె నెవ్వఁ
డచట ఘనపుణ్యగౌతమయతివరేణ్య.
ఉ॥ కాంచియకించిదుత్కళికక్రమ్మఁగ భక్తినమస్కరించియొ
క్కించుకఁ జేరఁ బోవఁ దను నెంతయుఁ బ్రేమననుగ్రహించి నీ
యంచితలక్ష్మికిన్ శుభమె? హా! యిటకొక్కఁడ వేమికార్యమే
తెంచితి? చెప్పుమీ! వసుమతీధవ! యన్న మునీంద్రుతోడుతన్
వ॥ అమ్మునీంద్రుతో నమ్మహీనాయకుండిట్లనియె.
శా॥ స్వామీ! మీకరుణాకటాక్షమహిమన్ సర్వంబు కల్యాణమే
భూమీభారముమాని యొక్కరుఁడనై భుగ్నాంతరంగంబుతో
నీమార్గంబునఁ బూని రాకకుఁ గతం బేమంచు వాక్రుచ్చుమీ
శ్రీమత్పాదపయోజయుగ్మముకడన్ సిగ్గయ్యెడిం జెప్పఁగన్
సీ॥ ధన్యవర్తనుఁడు మిత్రసహుండు నామించి
నిష్కారణము దైవనియతివలన
గురుఁడు వసిష్ఠుండు క్రూరశాపమొసంగ
నటవిరాక్షసవేషమధిగమించె
బ్రహ్మహత్యాదిక పాతకంబులుదీర్చి
విప్రకన్యాదోషవృద్ధివృత్తి
కులకామినీభోగకలనదూరంబౌట
బాపనాశము సేయఁ బ్రతినఁ బూని
గీ॥ దానయజ్ఞతపోవ్రతధ్యానవిధులు
పెక్కులొనరించియంతట పేరుధృతిని

బ్రహ్మహత్యకుఁగాఁ దీర్థపథముఁ బూని!
యొంటిసిగతివచ్చితినో మహాత్మ

కం॥ వెనువెంట నొక పిశాచము ననుదినమును గూడినచ్చు నదలించుచు నో
మునినాథ! యిపుడు మిమ్ముల గనుఁగొంటిని మంటిమది వికాసము పుట్టన్

కం॥ గతజన్మంబునఁ జేసిన క్రతుజపదానాది పుణ్యకర్మల వెల్లన్
సతతము నేఁడు ఫలించెను గృతకృత్యుఁడ నైతి నింక గెలిచితి నఘములన్

చ॥ ఇదియిటులుండెనో మునిమహేశ్వర! మీరుఁ జటనుండి రాక మా
మదియుధ కాంక్షతో నిప్పవసమగ్నతిగొన్న విధంబుదోఁ చెడిన్
నద్దనవికాస సంపద భవాద్భుతాలంబర మొందఁ జేయునే
య్యది యిఁక మాకు నేదిగతి యక్కలుషంబును బారఁదోలఁగన్

వ॥ అనిపలుకు నానృపాలునకు నాకృపాళుండిట్లనియె

చ॥ భయము మనఁగుంద నేల? నరపాలక నీమది శంక దక్కియ
వ్యయునభ ఫ్రణ సదాశివుభవాంతకుఁ గోరి భజించు మాత్రమీ
హాయమహారుగొల్చినన్ మరి మహాఘము లేక్రియఁ జెందు? భాస్కరో
దయము మయనంధమఃపటలి దారొకనియున్నె తలంచి చూచినన్

సీ॥ శమియించెనో లేదొ జముపోల్రుఁదన పేరు
వినుమాత్రి సంగినువృజినకోటి
హాయించెనో లేదొ? యాహావ గోత్రుల
నదిరి పల్కినమాత్రి విదురునఘము
ఛేదించెనో లేదొ శివరాత్రి నడురేయి
గనుమాత్ర సుకుమారకల్మషంబు
యెడుగఁ గొట్టెనో లేదొ? యొకమారు తలఁచుమా
త్రినమహానంద పాతననికాయ

గీ॥ మందటీకిఁ బాపములు బాపునిందుధరుఁడు
శ్రివణకీర్తనదర్శనస్మరణ మాత్రి
నమ్మహాదేవు భక్తితో ననుదినంబు

కొలుచువారికి మోక్షంబుకొంగుబసిఁడి

గీ॥ ఆమహాదేవుఁడెప్పుడాహ్లాద మొసఁగ
నెలమిఁ గైలాసమంధరాచలహిమాద్రి
మందిరంబులఁబలె నెశాంభవియుఁదాను
నుండుఁగోకర్ణమనెడుతీర్థోత్తమమున

మ॥ వినుగోకర్ణమహత్త్వమిట్లనుచుభావింపంగవర్ణింపనా
వనజాతోద్భవుఁడైననోపునె త్రయీవర్ణంబులత్యాదృథా
తినిఁబాషాణములెల్లలింగములుశుద్ధిగా వాఃపూరంబులె
ల్లనుదివ్యోత్తమతీర్థరాజములుకల్యాణప్రదంబెప్పుడున్

సీ॥ వైకుంఠమునకనుండివచ్చివైకుంఠుండు
    ధృఢభక్తిలింగప్రతిష్ఠఁజేసె
సత్యంబునందుండిజలజాసనుఁడువచ్చి
    నిలిపెలింగమునాత్మనిష్ఠతోడ
స్వర్గంబునందుండిజంభారిజనుదెంచి
    నెలకొల్పెలింగంబునిర్మలగతి
పాతాళమందుండిఫణిసార్వభౌముండు
    తాఁజేసెలింగసంస్థాపనంబు

గీ॥ మరియునసలయమప్రభాంభఃపతిప్ర
భంజనైలబిలైశానభాస్కరేందు
ముఖ్యులరుదెంచిశివలింగములస్వసంజ్ఞ
నిలిపినారలుగోకర్ణనిలయములను

కం॥ అడుగడుగునకుంగోటులు
కడగుఋతులులేవుదేవగణనిర్మితముల్
మృదులాంగములచ్చోటను
వెడగొందుతదాఖ్యలెంచిపేర్కొనఁదరమే

సీ॥ పాతకంబులుబెండుపడిపటాపంచలై

పంచబంగాళమై పారిపోవు
పుణ్యంబులొక్క వెంటఁ బొడలి తెందెప్పలై
సయిసయిగ వయిచుఁ బారు తెంచు
నజ్ఞానవర్తన నసుగిడు నెడఁ దప్పి
దిక్కును దెసలేక తారలిపోవు
పురుషార్థములు వాల్గు పూర్తాకారపుంఖమై
యటుహాతాస్తుగ వచ్చి యూవరించు

గీ|| నెట్టిమూర్ఖాత్ముఁడైన నెట్టకేల
కల్లనల్లనధర్మము జెరనగుచునంత
కలిదెగోక్తర్ణావాసనంకాళమైన
తీర్థరాజంబుచేర్పడిప్రియనవగుల

చ|| తలఁచినఁ జూచినం గలిపిదారక మేదినిజంబు బ్రహ్మహ
త్యలు మొదలైన పాతకములంటినవైన ననుశంకఁ ద్రెక్కొసి
స్థలమహిమ నామముఁ దెలిసి తొలి నివసించినఁ జాలుఁ గాలుచేఁ
గలఁగెడువాఁడు మూర్ఖమునిగాక మహాత్ముఁ డెరింగి వేయు లేదుగా!

మ|| ఇతర క్షేత్రములందు లక్షసహస్రలక్ష్యకాగ్రనిర్బంధస
మ్మతితోడం దపముం జరించినను సామర్థ్యంబుతో నొక్కనాఁ
డటకేఁ జేయుస్నానమాత్రమైన విమలవిష్ణు జేసి ప్రాపించును
ప్రవరసద్వ్యస్సకలార్థసిద్ధులను జేరంగోరుధన్యుండిలన్

వ|| అమ్మహాస్థానంబునందు మున్ను రావణుండు అనేక సంవత్సరంబులు తపంబు సేసి తత్తపోవిశేషంబున నొక్క మహాలింగంబు నధిగమించిన నదిగణనాయక ప్రతిష్ఠితంబయ్యెనందు మహాబిలేశ్వరుండను మహేశ్వరుండు బ్రహ్మాదిదైవహితంబుగా సన్నిహితుండయ్యె సమ్మహాదేవు నగర ప్రాగ్ద్వారంబున బ్రహ్మముకుందేంద్రులును విశ్వేదేవతలును మరుద్గణాదిత్య వసువాహ్నిశశాంక తారకంబులతోడ సపరివారంబుతో విమానస్థులై యధివసింతురు. దక్షిణద్వారంబున గంగాదినదులతోడ

వరుణుండధివసించు నుత్తరద్వారంబున వాయువు బేగులును జండికాదిమాతృకలును నధివసింతురు విశ్వావసుచిత్రరథచిత్రసేనాటగంధర్వులును రంభాద్యప్సరలు ప్రత్తుపుంచాటసలంబుల నానందింపఁజేయుదురు మరీచినారదాత్రివశిష్ఠసనకాదులు పరిభాగంబునఁ గణ్వవిశ్వామిత్రజైమినిజాబాలిప్రముఖులు మానసతపోయుతులు యాథాహారింబుల సేవింతురు దండకమండలునల్కలాజినధారులు స్నాతకబ్రహ్మచారిప్రవరనియములును నిగ్రహ త్తసకలకల్మషులును నారాశిసంచరించెదరు సేవింతురు తక్కినగరుడోరగాదుల బెప్పనేల? సభలవిభవసంపన్నమును పుణ్యస్థానంబు సకలముక్తినిధానంబు తపోనిధానంబు మరియును.

గీ॥ తెలిసినారము గోకర్ణతీర్థసదృశ
తీర్థములు నమ్మహాబలదేవులింగ
సదృశలింగంబులును బ్రహ్మించుకున లేవు
చర్చ సేయంగ భూపాద్యపక్రియామున

కం॥ కృతయుగమున ధవళచ్ఛవి
యతిలోహితమూర్తి త్రేతయందున బీత
ద్యుతి ద్వాపరమున నీలా
కృతి కలివేళ మహాబలేశుండు మరియున్

ఉ॥ చెంగటఁ బశ్చిమాంబునిధి సిద్ధజలంబుల నిష్టతోడ సమా
సంగతభానుచంద్రగురుసేవ్యమహీసురవాసరంబులన్
గొంగుపసిండి మోక్షమని కోరి మునింగి మహాబలేశ్వరున్
లింగము నాత్మకుంగ సిన నిర్జరవంద్యుఁ డగున్ నరుండిలన్

సీ॥ సంక్రమవ్యతిపాతసమయంబులఁ బ్రదోష
కాలంబులందును గాశిగళుని
శ్రీమన్మహాబలస్వామిని దర్శించి
మనుజుండు నిర్జితమానసుఁడగు
గోబ్రహ్మహత్యలు గురుతల్పగమనముల్

కాంచసస్తేయసఖ్యములుమద్య
పానశతములాదిబహువిధపాపంబు
నవలీలనదలించియతఁడునగుచు

గీ॥ శక్రముఖసర్వదేవతాచక్రవర్తి
పూజ్యసామ్రాజ్యభోగానుభూతియెల్ల
నఖిలపాపవ్రజోచ్చాటనౌషధంబు
నిర్ణయింపఁదరంబెగోకర్ణమందు

మ॥ వినుమేకాంతముసత్యమేనుడివెదన్ విశ్వంభరాధీశ! ని
ష్ఠనుమాఘాసితపక్షభూతతిథిదోషామధ్యభాగంబునన్
జనుఁడెవ్వాఁడుచటన్ మహాబిలజనస్వామిన్ నిరీక్షించున
య్యనఘుండేరియుఁజూడలేకచనుదుస్టాఘౌఘముల్ ప్రేల్మిడిన్

సీ॥ స్నానంబుమాఘమాసముకృష్ణపక్షంబు
నందుఁజతుర్దశియర్ధరాత్ర
ముపవాసమునుశైవజపమునుధ్యానంబు
జాగరణంబునుశంభులింగ
మభిషేచనంబునుసమితబిల్వదళంబు
లఖిలాంగభసితంబునాత్మయమము
నానందమయమునుమహాక్షేత్రరాజంబు
గోకర్ణములభక్తకోటికెల్ల

గీ॥ శంభులోకాధిరోహణసాధితాధి
మార్గసోపానములుసూవెమనుజనాథ
నిన్నశివరాత్రిగాఫుననఖిలమునులు
నచటికేతెంచినారుకృతార్థులగుచు

ఉ॥ బాలురువృద్ధులంధులునుబంగులురోగులుభోగులుత్తమ
స్త్రీలుచతుర్థులూరుజులుధీరులుదారులుక్షత్రియద్విజుల్
శీలవరుల్ మహామునులుసిద్ధులుయోగులుసాధ్యదైత్యదై

వాళినమశ్శివాయబయలంతయుఁదారయియుండిరచ్చటన్

కం॥ ఈగోకర్ణక్షేత్రంబీగతిఁజయులీనినట్లు హేరాళంబై !
ఆగతనానాతైర్థిక యోగంబునఁజూడమిగులనుత్సవమయ్యెన్

గీ॥ అచటనుండియువచ్చుచోనవనినాథ!
మధ్యమార్గంబునందొక్క పహింమగలదు
అద్భుతంబుదలంచినయంతలోన
కాంచితే? యిదిమేనెల్లఁగగుర్పొడచె

చ॥ అనిమదినిశ్చయంబడరనంజలిమౌళిఘటించిగద్గద
స్వనములమాటికిన్ శివ! శివా! యనిపేర్కొనుమౌనినాథుతోఁ
జనపతిబల్కెనోసఖిలసన్ముని నీమదిచోద్యమందఁజే
సినయది యెద్దియో తెలియఁజెప్పిన నాఁజగతిత్వరఁజేయవే?

వ॥ అనివేడిన యమ్మహీపతికమ్మహర్షిశ్రేష్ఠుండిట్లనియె

గీ॥ అటులచటనుండినిన్ననేసటకుమిథిల
కరుగుఁదెంచుచుమట్టమధ్యాహ్నమవుడు
యలసిచేరికయొకతమ్మికొలఁకుఁజేరి
నందుస్పర్శనమొనరించియుత్తటమున

కం॥ వటవిటపియొకటియుత్కట విటపచ్ఛదశతరవిచ్ఛవిచ్ఛదముగలిన్
ఘటికామాత్రంబచ్చట నటులుండితినంతనచటియావటిచెంతన్

సీ॥ పూయరక్తక్రిమిపూర్ణమౌ వ్రణములు
మక్షికాతతికినామనిఘటింప
నాసికామలదూషికాసంగములచొంగ
శ్రోత్రరంధ్రంబులజొబ్బిలింగ
విణ్మూత్రపంకసంవీతమౌకటిసీమఁ
గుటిలకంకాళంబుగూడికొనఁగ
గళగళత్కుచపిండఘటితముల్ ఘర్ఘరల్
మొనయునూర్ధ్వశ్వాసములుబెనంగ

గీ॥ అధికబాల్యంబు రాలుపాకృతాఖిలాంగి
చాల తప్పులం దస్పృష్టచండాలి యొకతె
మొండిమానిసి సనిసుకలోకనేము చెప్ప
కాలధర్మము నొందె నచటఁ గానబడె నదె

ఉ॥ ఆ దెసఁ జూచుచుండ జనుదెంచి విమాన మొకండు వెల్గుచునుండ నందులో
మేదురమైన దీప్తిమిటులమిట్లుగొనంగ విమానమప్పుడున్
భూధరశృంగమునందు దిగె పర్వతశాంకరకింకరాశ్రయం
బై దిగిపోంగఁ గాంచిక పునఃస్థితము పలికి నెమ్మనంబునన్

ఉ॥ ... గుణాంగపు ... రెప్పటి గొట్టు యప్పుడున్
త్రుంగి సమానమును ధ్వమును ఘూర్జరకింకరులందిరా ల ...
ఖ్యాతిగ మగ్ధారాయు జ్వలకాటములుంచాద్రికఠోరమాలికల్
మానిని రాజ్యస్త్రీ మూలల నల్పూరఁగుండ సుధేందువర్ణులన్

క॥ స్ఫుటదిగ్మమకుటాంగులల నిటలక్రొవ్వేయ కనకకంకణకాంచిన్
నటదాలోల్కటదంగదగీ విటలోజ్జ్వలమూర్తులైన ప్రమథాధిపులన్

గీ॥ నిండు వేడుకఁ గన్నుల పండువుగను
గదియ నేతెంచి వారలఁ గాంచి లేచి
దగ్గరకుఁ బోయి సాష్టాంగముగ్గలముగ
నిటలసంఘటితప్రాంజలిపుటుఁడునగుచు

సీ॥ జేజే నిఖిలలోకజగదేకమానుల
త్రిభువనవందనమహోత్కృలకును
దండంబు సకలబృందారకాచార్యుల
కఖిలజ్ఞులకును సాష్టాంగవినుతి
శరణు శ్రీకంఠాంఘ్రిజలజాభరతులకు
జోహారు త్రైలోక్యశోభకులకు
వందనంబు హిమేందుకుందాభతనులకు
ప్రణతి త్రిశూలాసిపరశుహస్తుల

గీ॥ కమరగంధర్వసిద్ధవిద్యాధరేంద్ర
ముఖ్యనానాదివిజకోటిముకుటరత్న
దర్పణప్రతిబింబపాదద్వయులకు
మ్రొక్కుగేలయ్యమీకునామ్రొక్కుగేలు

కం॥ అనుచునుమ్రొక్కుచువారలననునయవినయప్రయుక్తినడిగితిస్వాముల్
చనుదెంచుటయిచ్చోటికి పనిఁగలిగియొకాక మరిస్వభావపుగతినో

కం॥ అనవినియూనంచాలినిఁగొనిపోవ మహేశునాజ్ఞఁగొనిమేమిటకుం
జనుదెంచితిమివిమానము పనివడదెచ్చితిమటంచుఁబ్రస్ఫుటఘనోక్తిన్

చ॥ తెలియఁగనానతిచ్చినమదింగనుఁజోద్యమునొందయమ్మహా
త్ములనిటులంటినిస్స్పృశి మోహనమూర్తులుమీరలిట్టియీ
యలఘువిమానమెట్లుబరమాద్భుతమాదురితస్వరూపదు
ష్టులనతిపూతిగంధపరిశుష్కదురాకృతియిట్టులర్హమే

సీ॥ ఆజన్మమశుచివిహారపాపచారిణి
సత్యశౌచదయాచారరహిత
పశుమాంసవారుణీపానపూర్ణోదరి
జీవహింసాదిదుశ్శీలనిరత
శివమంత్రమెఱుఁగదుశివపూజసేయదు
భూతిరుద్రాక్షసంవీతగాదు
శైవవాసరములజాగరణోపవా
సార్చనాదులెఱుంగదఖిలనింద్య

గీ॥ యీభవంబుననేకాదనేకపూర్వ
జన్మశతములయందునుజాలఁబాప
జాతియగుటకువివరింపసాక్షిగాదె
యట్టిబహువిధరోగమష్టాంగవికృతి

కం॥ కావుననీచండాలిక నేవిధముననీవిమానమెక్కఁగఁదగునే
పావనతరమగునధ్వర భూవేదికశునికనెక్కఁబోఁదగునె? యకట!

క॥ ఇష్టాపూర్తాధిక మునఁ శిష్టజనార్చనము దానశీలత చేతన్
సృష్టియుం దీర్ఘము లేలుఁగని కష్టాత్ములు [illegible]

గీ॥ సతతదుష్కృతరత [illegible]
మునులు [illegible]
[illegible]
[illegible]

వ॥ అని [illegible]
[illegible]

శా॥ [illegible]
[illegible]
[illegible]
[illegible]

మ॥ [illegible]
[illegible]
[illegible]
[illegible]

క॥ [illegible]
[illegible]

క॥ [illegible]
[illegible]

గీ॥ [illegible]
కాలధర్మ [illegible]
జని [illegible]
[illegible]

ఉ॥ ఉండి [illegible]
[illegible]

యుండజయానచేకొని యెనచ్చటనిచ్చటసన్నసాయులన్
మిండలచాటుమాటులను మెల్లనమెల్లనదుష్పథంబులన్

సీ॥ స్నానమాడఁగనంచుఁజని వేగ గట్టిన
సంకేతమున నున్న జాణనొకని
తీర్థయాత్రలటంచుఁ దివిరి జట్టులఁగూడి
పోయి కన్నిచ్చయుం బొజుఁగునొకని
పతిభక్తియున్నాఫుఁడొనితఁడంచు చ్చట
సలిపి భావజుఁడు సరసునొకని
ప్రతిదినంబు జాగరణమంచు వేపించి
సమయంబు దెల్పిన జారునొకని

గీ॥ ఇన్ని హారువులు దెలియఁగ నేరతరము
రతుల దేలుచునుండి విరాళిఁ జెందె
నేక హేళిక నెవ్వరు నెరుఁగకుండ
బవిసి మాలంగఁ జొచ్చెని ర్భాగ్యురాలు

ఉ॥ అవ్వితంతు జారిణీశిఖావతంస మొక్కఁడొ
జవ్వనంబు సుమ్మరంబు సంభరింపలేక మై
క్రొవ్వి కల్మి దుష్టజారగోష్ఠి మీఁ దెఱుంగకే
అవ్విధంబు సంచరింపనంతకంత వింతగాన్

సీ॥ తనుఁగాంచువారెల్ల నొనరింతు రిపియని
తెలుపు కై వడిచిట్టు ఘులుఘుటిల్లఁ
దనకు సద్గతిమాట దప్పెనీగతి నని
తెలిపెడి క్రియ యానఁ బలుజడిగొనఁ
దనకిట్లు బలసెఁ బాతకకోటియని తెల్పు
కరణి నెమ్మనితోఁ గర్భ మెదుగ
దనక పకీర్తి పైకొని యెనిట్లని తెల్పు
కలిమిచ నమ్మకుల నబుపులాడవ

గీ॥ ధనకులము వారుఁ జూచి లోఁగొనక విడువ
వనితెలుపుచందమున వారంతఁ గలఁగఁగ
నప్రతిక్రియ నావన్నెలాడి భ్రష్టు
నుండె నోపికఁ జాలయ్యెఁ బాపవెలఁది

ఉ॥ ఆగడఁ దల్లిదండ్రులును నన్నదమ్ములు నిష్టబాంధవుల్
బాగుగఁ జూచి చూలయిన భావముగా మది నిశ్చయించి యీ
లాగునఁ బాని యెచ్చెనఁ గులంబునకీ చెడుగేల సెట్టులే
లాగు భరింప వచ్చు నవలక్షణ మింటను బుట్టెనక్కటా!

త॥ చెనఁటియాఁగుసిచ సేవనుఁ దానరాఁగు బ్రాహ్మణులు భోగకలనల్ మునీలుల్
వనితలుగా మాన్సుకిని జననాథులు బ్రహ్మదండసరణిం జెనుదుర్

గీ॥ కుష్ఠు బొందిన నెమ్మెనిగోరులతియు
వారుణీబిందువులుఁ బడ్డ క్షీరరసము
జారకామిని బుట్టిన సత్కులంబు
శునక ముంటిన యన్నంబు శుద్ధమగునె

ఉ॥ కావున నీదురాచరణఁ గ్రక్కున నిల్లెడలంగఁ గొట్టివే
పావనసత్క్రియానిరతిపాత్రులమైనఁ గులంబు దక్కమే
నీవిధమంచు నాత్మగణ మొక్కఁడు చాటిము సేసి తోలిరా
లావనపుంశ్చలింగ చకరిఁ గ్రిహాసిగ హాపూర్వకంబుగన్

గీ॥ అంటుబడిన కడవయట్టియాదుశ్శీల
వెడలనడచె నిట్లు విప్రకులము
వంగపరకఁ జాటువదలి యాకులటయుఁ
బొందుకొని యెప్రబాఁతి బౌజుఁగునొకని

ఉ॥ దిట్టతనంబు మీఱఁగడ దేఁతుటారిమిటారి బాగులం
జిట్టకముల్ ఘటించుచును జిన్నెలువన్నెలు జెన్నుమీఱఁగా
మట్టసమంత వేళ యతిమాలియొకానొక కాఁపుమిండనిన్
జుట్టరికంబు జేసికొని సుందరి వానికిఁ దక్కె మక్కువన్

సీ॥ కానికూడుభుజించెగంజాయిసేవించెఁ
గల్లుకుట్లుకల్లునుగడుపునించె
తలఁపులుబుట్టించెసొలపులుద్దట్టించె
మంపుమంత్రంబులమద్యములెంచె
పల్లగువులుహెచ్చెఁబరయాచకులహెచ్చె
విప్రసంఘాతంబువెక్కిరించె
వలపుటక్కులునేర్చెవన్నెలెంతయుఁగూర్చె
మఱిమాయటక్కరిమసలనేర్చెఁ
గీ॥ గానిమిండనికొకనికిఁగాఁపురంబు
వేఱకల్పించుకొనినెపిభగాఁగఁ
జాలసిగ్గిడ్చి [illegible] మసగుపుమించె
పచ్చిపసుపునకొడిగట్టిభ్రష్టుఁడైన
గీ॥ కాఁపుమిండఁడొకనిఁ [illegible] కాఁపురంబు
వంశ్యులెల్లను [illegible] శముఁచేసి
మొచటికేనియుఁబనిచెచ్చిసిగ్గుగతుల
నదియునుస్వతంత్రగుణాలునైయలరుచుండె

ఉ॥ అంతటనొక్కనాఁడుపరిశీతానననొక్కఁడనన్యకుమ్మన
క్కాంతక్కపానవాసియయికొక్కనాఁడఁకటిరాత్రినచ్చినదు
య్యంతికగోష్ఠసీమనసుదాలసమొనొకధేనువత్సమున్
గొంతుకఁగోసియుష్ణతనుగాల్చియటంచునుగోడ్రసించితన్
కం॥ కొనిచనిదీపమునెంగుగునఁ గనియదిగోవత్సముగుటఁగటకటఁబడిలోఁ
జెనుఁగుదయశివశివా! యనియునియొంబ్రాగ్జన్మకృతమహాపుణ్యగతిన్
కం॥ ఈపగిదినేవగించియు నాపాపినియంతసద్దియొసంగానీ
యాపోవమోసఁగవలెనని గోపనమునసగముభుక్తిఁగొనెనవ్వేళన్
చ॥ కడమసగంబుబైటకడఁగానొకచోటనమర్చిభీతిమై
కలఁగినయట్టులుంబలెవికారముగారొదఁజేసివేగన

ప్పడుపులింగట్టెనంచు బెనుబొబ్బలుపెట్టుచువాడవాడలం
గడవడివచ్చిచూచి భయకంపవిషాదము బొందిరందఱున్

సీ|| మగఁడు [illegible] నాఁడు వచ్చి [illegible] మానిసమునిజము
గాంచలంచున [illegible] మొహంగ
[illegible]
[illegible] వారు

[illegible]|| [illegible] కాలంబునకు
[illegible] దండకుంజనియె
[illegible] దులతో యముం
[illegible]

[illegible]|| [illegible] లను [illegible]
[illegible] బునం
[illegible] జనియుంచె [illegible] లే
[illegible] చుండఁగన్

గీ|| మగఁడు [illegible]
[illegible]
[illegible] కోటులు [illegible] చె
నంచునొక మారు శివశివా! యనియు నేను

కం|| కావున సంతతి [illegible] ములు గావించిన [illegible] నరకగామినిఁ జేయుం
గావలదు [illegible] గుఁడు పావనముతదీయనామపఠనం బెందున్

ఆ|| ఇంక నొక [illegible] కైన నిమ్మగువకు
[illegible] పుణ్యంబు [illegible] వించు
కాన [illegible]
కష్టతను [illegible] కి [illegible] రయ

మ|| [illegible] నచండాలజా
లినినా [illegible] గాఁ [illegible]

ట్టని యోగింపఁగ నిట్లయాకులటయుండారోఁ గన్నదుష్కర్మతం
జనియించెక్ విక్రృతస్వరూపమునీచంబైనయంగంబుతోక్

సీ॥ బండికంచెనచాయబడగుదేహంబుతో
ముదురింగిలికపువాల్మోగముతోడ
జుజురంటుపల్లజుంజురువెండ్రుకలతోడఁ
దాకొన్నమరుగుజ్జుతనముతోడ
కిలవులేవనుపాటికర్ణనాసికలతోఁ
గడుపుతోఁ గిలుగుగుడ్డికండ్లతోడఁ
నడఁబడఁదాకొన్నచిపిముడికాళ్ళతో
బడుగువెక్కురుగూనినడుముతోడఁ

గీ॥ గాకఘూకనినాదంబుగఁబలుకొనఁగ
వెక్కసవలక్షణములునొక్కవంక
నెట్టుకొనియున్నయారిచ్చకట్టుకరణి
నొక్కచండాలిఋల్లాలికుదయమయిన

ఉ॥ భూతపిశాచిచందమునఁబుట్టినకూఁతునుఁజూచిబంధునా
ఘాతముపాపవేయుమనఁగాఁదలిదండ్రులట్టిచేఁతకు
జేతులుతాక పెంచుకొనిచీరయుఁగూడునఁబోకనొచ్చియా
పాతకురాలుబుట్టుకనెపంబునగాలముఁబుచ్చెఁద్రుళ్ళుక్

మ॥ తలిదండ్రుల్ చనినంభయంబడరెరాద్వాటీనివిష్టాంత్యజల్
కలిరూపంబిదిప్రేనిరేపకఁవలంగన్నొన్నబోపంబగుక్
వలదీ వెక్కురటంచుఁబోఁగడపిరావ్రకొంగికక్ ఘూకఘూం
కలుగా నెల్లరుబూచినింబలెనెకాంక్షుంజూడనే తేరఁగక్

వ॥ ఇవ్విధంబున వ్వోలివాడవారెల్ల వెడలఁద్రోలిననిఖిలజనగర్హితవాక్ప్ర
హారయగుటఁ గరధృతయష్టిపాత్రంబుతో నప్పాపజాతి జాత్యంధ
రాలుదయాళుఁడనోద్దిష్టమార్గంబున నానాదేశచండాలవాటికల
వర్తింపుచునచ్చటఁ దుచ్ఛంబులగు నుచ్ఛిష్టపూతిగంధకాన్నంబుల

బుల నించుకొంచుక కడుపుసించుకొని పెచ్చుపెరుగు నాఁకటి చిచ్చుఁగో
ంతతడ బెక యీవికృతాకారంబునకుఁదోడుఁ గుష్ఠయక్ష్మాదిరోగంబు
లంబొగులువడుచు నంతట దోడుతోడుత జరాభారపీడితయునయ్యె
నయ్యవసరంబున

క॥ మూఁకలుగూడుక వేఁడుక పైకొని శివరాత్రిపుణ్యపర్వంబగుటన్
గోకర్ణక్షేత్రమునకు శ్రీకంఠుబహుబలేశు సేవింపంగన్

సీ॥ స్నానార్థి బ్రాహ్మణుల్ సహధర్మచారిణు
లాయత్తపములుగాఁ గనాహితాజ్ఞ
లవరోధనిచయంబు హస్తివాజిరథంబు
లనువొందఁగాఁ క్షత్రియాధిపులు
బహుళవస్తువ్రజంబులభారవహకోటి
సవరించుకొనుచు వైశ్యప్రకాండ
మాస్త్రీల గృహకోటినమరక్తసంఘంబు
సమకూర్చుకొనిశూద్రసముదయంబు

తే॥ కూడుకొనివచ్చి రిమ్మముక్తులపాఁగ
నాటపాటలు నృత్యలుసర్వపుణ్య
కథలునానాపురాణాదిగద్యపద్య
ఘోషవాద్యస్వనంబులఘోషకోలు

శా॥ ఆలీలం జను దెంచునప్పుడు సభాగాలించియుప్పొద్దుచం
దాకీకీటువు వేడుక పెల్లుఱేఁచి వెంటన్ వెంటనే పంచిచేఁ
గోలన్ మురిగిటిమిట్టుల్లపాలునాగుల్ జూచెశోధంపుమన్
గైలాసంపుమయైనయప్పురముగోకర్ణసలీవాటికన్

క॥ దైవగతింబొసఁగూడుక యావిధినా పేదవెఱ్ఱి చేరంచిమహా
పావనగోకర్ణక్షేత్రావసథముఁగొన్నినాళ్ళకలయిచుంచెరన్

సీ॥ చేరియొక వెల్లువదగ్గఱఁ గూరుచుండి
పగ్గుఁ జేతులఁదోసిలినొగ్గికొనుచుఁ

బాగిలివద్దనంబుతడి లేక పోఁడిపడఁగ
దవిలియిట్లనివద్ద రేనాప్తపులుగొంటి

సీ॥ తొలిజన్మమునఁ జాలదురితముల్ చేసితి
నన్నంబుపెట్టరో యన్నలార!
దిక్కెవ్వరును లేక పొక్కి వెక్కెడుదాన
ధర్మంబు సేయరో తన్నలార!
చలిగాలివణఁకుచు చన్నుగొంటిదఁ
బుణ్యంబు సేయరో పుణ్యులార!
ఆఁకలిదప్పులనలమురగెడుదాన
నాహారమొసఁగరో సౌభాగ్యులార!

సీ॥ కడుపుఁజల్లఁగఁగాచుకులాఁగిన్నవారు
నన్నుఁగరుణించిచూడరో యన్నలార!
చెడనిసిరిసంపదల మేలు సేయుదాన
దానమేమైనఁ జేయరో తండ్రులార!

చ॥ అనుచు ననేకభంగులఁ దయారసముప్పతిలంగ సిక్కియో
వనరుచు వేఁడినా చెనఁటివగ్గున కెవ్వఁడు నేమిచిచ్చెవో!
కనుఁగొనిరోసిపోవుదురె కానియొకానొకఁడింతమాత్రమై
ననొసఁగరైరియాశివదినంబున నన్నము రేయి నెంతకున్

ఉ॥ ఆసమయంబునం దొకకృతార్థుఁడు శంభునిఁబూజ సేయుచు
ల్లాసముతోడఁ బోవుచు విలాసముగా నొకబిల్వపత్రమా
దోసిటిలోన వేసినకడున్ వడి నెద్దియొనర్చెనంచున
భ్యాసవశంబునం బుణికి యద్దియు మంతయుఁ జూచి వింతతోన్

కం॥ ఇది భుజియింపఁగఁ దగదని ప్రిదిలినమది నిశ్చయించి బిల్వస్తబకం
బది విసరి పారవైచెను మది చేతులఁబట్టి కసలి దూరముగాఁగన్

శా॥ [illegible] నయము
తన్నారూఢంబయియుతక్కలింగ [illegible] సామర్థ్యపచిత్రంబుగన్

నాకే మొల్లమ రేమొ యుందొరక కేయాఁకంట వేగించెన
స్త్రీగ్రాగో గాశ్రియ వల్లవాడు దనుకన్ యాస్థానులాపంబుతోన్

గీ॥ పశ్చిమాంభోనిధితటమున భద్రకాళి
కాముఁ జేపి వెనుక చెంగటనొకింత
నుత్తర స్థానమున నిట్టులుండి వగచి
వల్లవారిన సెంతయు వగపు విసికి

శా॥ తనతోఁ బ్రాభామిని మాష్టిభిక్షములకున్ ధన్యాత్ములార్యుల్ దయాం
బునిధుల్ మేలని యెంచి చూచి మరలంబోవన్ ముదిం గోరయొ
య్యనసభ్యాగత త్త్రికవ్రజముతో నల్లల్ల నేపెంచిద
ప్పినిఁ బెల్లాఁకటనిద్రలేమిఁ గమరుక్ష్పీడందడంబాటుగన్

కం॥ అడుగునకడుగున కెంతయు నడవడఁ బొరుచును వచ్చి పథమున నిచటం
వడి చెడి పడి గడువడఁకుచు విడిచెం బ్రాగ్జన్మకర్మవిక్రుతాంగంబున్

సీ॥ గోవత్సమును జంపుకో నిభజించిన దానఁ
జండాలజాతి నిజన్మ మొందె
అన్నదానాదికంబెన్నఁడుఁ జేయమి
నాఁకలిదప్పులనటమటించె
మత్తయెసతాతంబు మధువు సేవించుట
జాత్యంధతను యుత్కృజడతనొందె
వైధవ్యమున జారవర్తనసలుపుటఁ
గుష్ఠదౌర్భాగ్యసంకుచితమయ్యె

ఆ॥ కానిమిఁ జెనితోఁ నిచ్ఛఁగలసియుండఁ
బూయరక్తక్రిమివ్రణపూర్ణమయ్యె
నిష్టమును బూర్తములును విశిష్టసువ్ర
తాదు లెఱుఁగమి నేకల్మ్రసందదయ్యె

సీ॥ కుసువనన్నముఁ గట్టుకోక యుఁగాక
కడుపేదలై గోడుకుడుచువారు

బధిరులై మూఁగలై పంగులై వృద్ధులై
యంధులై కష్టులైయలరువారు
రాజయక్ష్మాదిఘోర వ్యాధిపీడలఁ
జిక్కుడువడిచాలఁజిక్కువారు
వర్ణాశ్రమాచారవర్తనంబులఁదక్కి
మోహాబ్ధిలోఁబడిమునుఁగువారు

గీ॥ అఖిలభోగంబులనుబుణ్యులనుభవింపఁ
గాంచిగుటక్కళ్ళుమింగుచుఁగణఁగునాస
వేసరించుచుబతిమాలువికృతివారు
పాగ్భవార్జితపాపౌఘబద్ధులరయ

కం॥ తొలిజన్మంబులఁ జేసిన కలుషంబులుబుణ్యములునుగట్టికుడువుజీ
వులనెల్ల బ్రహ్మనిర్మితి బలవంతమనాదికర్మబంధముఁదలపన్

మ॥ ధనధాన్యంబులుబుత్రమిత్రులునుగాంతారత్నముల్ రత్నముల్
ఘనసౌధంబులుదాసదాసకులు శ్రీఖండార్ద్రకస్తూరికా
ఘనసారాదిసువస్తుసంపదలువిఖ్యాతుల్ శుభాకారముల్
జనసమ్మాన్యతగల్గుధన్యులుబురాజన్మాంతపుణ్యుల్ గదా

సీ॥ అదియటులుండనీయంత్యజురాలుపూర్వ
జన్మంబునం బాపసంఘమట్లు
చేయుచునొకమారుశివశివాయనియెనా
నామకామంబునసీముదిమినిఁ
గడుపుణ్యమైనగోకర్ణస్థలంబున
జాగరణోపవాసప్రయుక్తి
దైవయత్నంబునఁదారొక్కన్నశ్రీఫల
దళమొకలింగమస్తకముగూర్చె

గీ॥ నిమ్మహానిశిశివరాత్రియిచ్చమైన
తత్ఫలంబుననిప్పుడుతత్సమీప

వసుధ ననుబంధమొదవియ వార్యశంభు
గురుకృపారససంపత్తిఁ గొల్లఁగొనియె

మ॥ అని యిబ్భంగి సమస్తముం దెలిపి వారాబోందిలో జీవినిం
గొని వేరొక్క శుభాకృతిం జొనిపి చక్షుఃపర్వమౌనట్టుగా
ననురాగోచితసత్క్రియల్ నడుపుచున్ హర్షంబు రెట్టింపఁగ
మ్మునఘుం దోడ్కొనిపోయి రా సతియు నత్యాశ్చర్యముం జెందుచున్

సీ॥ సంతానతరుపుష్పసంతానగర్భనిర్భర
మైనధమ్మిల్లభరముతోడ
ఘనసారమృగనాభిఘనసారకాశ్మీర
గంధోత్కమయిన యంగంబుతోడ
భూసారరంపరాశ్లేషాపరిమితభా
స్వరమైన దివ్యవేషంబుతోడ
నూత్నాంశుల సమానరత్నాంశుకాంతిసుం
దరములౌ కుచకటిస్థలముతోడ

గీ॥ వెడఁదకనుఁగవతో నరవిందచారు
పాణిపాదద్వయంబుతోఁ బల్లవారు
ణాధరముతోడ ధగధగోద్యత్కపోల
ఫలకములతోడ భవ్యరూపంబుతోడ

మ॥ తనసద్యశ్చ్యుతితుచ్ఛరూపమున యత్నప్రాప్తమైనట్టియ
త్తనువుం దివ్యవిమానరాజమును నృత్యద్దేవతాభామినీ
జనముం శంకరకింకరోపచరితోచ్చస్వామ్యముల్ దివ్యచం
దనమాల్యాంబరభూషణాలిఁ గనియాత్మం దెల్లపాటొందుచున్

కం॥ అనఘుం బనితరసాధ్యం బనుపమకల్యాణమపునరావృత్తియనన్
వినఁబడు శివసదనమునకుఁ జనియెం బరమాద్భుతంబు సంతతమొదవన్

వ॥ అని తద్వృత్తాంతం బంతయు సవిస్తారంబుగా విని యయ్యక్షపాదు
పాదంబులకుఁ గల్మషపాదుఁడభివందనంబు సేసి మహాత్మా శివలోక

లక్షణం బెఱింగించి కృతార్థుఁ జేయుమన్న నన్నరేంద్రునకు మునీంద్రుఁ
డిట్లనియె

సీ|| బ్రహ్మాదిసురకోటిప్రార్థింతు రెవ్వాని
యానందకంద మైయలరు నెద్ది
అమలదివ్యజ్యోతికాశ్రయం బెయ్యది
యపునరావృత్తి యైయలరు నెద్ది
జన్మజరామృత్యుజడతలు లేవెందుఁ
గామలోభాదులు గలుగ వెచట
ప్రాప్తమన్న గమియితఃపరము లేదను దేని
యోగిసంతతిగోరు భాగ మెద్ది

గీ|| సర్వయోగమయుండు విజ్ఞానమూర్తి
శంకరుఁడు సర్వమంగళాసహితుఁ డగుచు
నెందుఁ గ్రీడించు సంతతానందుఁ డగుచు
నదియె శివలోక మకలంక మసదృశంబు

చ|| జననసహస్రసంభృతవిశంకటనిర్మలపుణ్యకర్మవా
సనపురుషుల్ సతుల్ పరమసమ్మదవారధి నోలలాడుచున్
ఘనతరదివ్యదీధితియఖండితరేయుబగళ్ళనుగ రెం
డునదియె శంభులోకమది దుష్కరమెన్నఁగ మౌనికోటికిన్

ఉ|| శంభుకథావిధానమని శంబు వినంజెవి యొగ్గి సంతతా
రంభములన్ని యున్ శివపరంబులుగాఁగ నొనర్చుచుం బర
స్తంభితకామలోభులగు ధన్యులనెయ్యది నిల్పు వేదతు
త్తుంభవిజృంభితారభటితో నదిసూ వెపరంబు భూవరా!

శా|| ఆకైవల్యపదంబుగా వలయు వారకాంక్షమై వేగమా
గోకర్ణంబున కేపు మైచనియఘూంకారంబులందున్మిసే
వాకాలంబున శ్రీమహాబలశివస్వామిన్ నిరీక్షించియు
ల్లోకంబైన సుఖంబు జెందుదురతిస్తుత్యానుభావంబులన్

మ॥ అదిగానర్ మదిశంకఁద్రక్కి జననాథా! వేగమే వేడ్కమై
కదియం జేరుమహాబలేశ్వరునిగోకర్ణస్థలాధీశున
మ్మదనధ్వంసినిఁజూచునాక్షణమెసిర్మర్యాదసంపాదితా
తిదురంహాశ్శతముల్ దొలంగెడినిసందేహంబులేదెంతయున్

కం॥ అనిబుద్ధిఁజెప్పగౌతమ మునియానృపువీడుకొనిసముజ్జ్వలతేజో
ఘనశిష్యపరివృతుండై చనియెన్ మిథిలకువిదేహజననాథుఁగలిన్

సీ॥ కల్మషపాదుండుకణఁగిగోకర్ణప్ర
దేశంబునకువచ్చిదృఢమనీష
ననుదినమఖిలతీర్థాంతరంబులయందుఁ
దానమాడుచుఁబ్రియత్నమునసిలచి
శివరాత్రియే తేరసిద్ధసంకల్పుఁడై
జాగరణోపవాసములతోడ
శ్రీమన్మహాబలస్వామినఖండబి
ల్వదళార్చనములచేవాంఛగొలిచి

॥గీ బ్రహ్మహత్యాదిదోషముల్ బారఁదఱిమి
సకలవిభవంబులలరంగజగతియేలి
యంతశాశ్వతశైవలోకాధివాస
సౌఖ్యసంతృప్తుఁడయ్యెనాశంభుకరుణ

ఉ॥ ఈకథయెవ్వరేనిఁబఠియింతురువిందురువ్రాతురుత్తమ
శ్లోకులుస్వత్రిసప్తకులసూనులతోశివలోకవాసముం
జేకొనువారుమారహరుచిత్రవిశేషములాలకించిస్వ
స్త్యాకలితంబుగావుతసమస్తజనంబునపాస్తదుష్కృతిన్

శా॥ హృల్లేఖామనమూర్తిభాగకలితశ్రీకామిశ్రీకామినే
నెల్లారెడ్డినృపార్పితార్హకనకాహిస్వామిభూషాస్ఫటా
వల్లీపల్లవశీతరుక్సమచతుర్వర్గేష్టనానాఫలో
ద్యల్లింగాకృతిభక్తికల్పితమహాతాపత్రియీజాల్పకా!

కవిరాజవిరాజితము

ఖలమదవారణదైత్యనివారణగత్యనివారణశౌర్యధృతీ!
జలధరపారణతత్త్వవిచారణసంతతధారణధుర్యగతీ!
హాలహాలమారణహుంకృతిహారణహార్ణణకారణకార్యకృతీ!
అలికులచారణసిద్ధసరోరణదబ్జసమీరణచౌర్యరతి
౩౦॥ ఉల్లాసవల్లిధామర భిల్లకళాశోభితాంగబిక్కనవోలీ
యెల్లారెడ్డిమనస్సం ఫుల్లాంబుజభృంగ! శైలభూరామాంగా

గద్య

ఇదిశ్రీమదభ్రవాసిశంకరకింకరతాఖిలప్రియంకరకవితాభద్రి ఒట్టిమెట్టి
వేంకటామాత్యపుత్ర హారితసగోత్రయాపస్తంభ సూత్రసాధుబుధవి
రాజిసోమనాథసోమయాజిప్రణీతంబైన బ్రహ్మోత్తరఖండంబను
మహాకావ్యప్రబంధంబునందు

ప్రథమాశ్వాసము



మాసశివరాత్రి మాహాత్మ్యము

క౦॥ శ్రీరుచిరకామినేనిమహారాజకులావతంస యెల్లారెడ్డి
క్ష్మారమణనిర్మలాత్మ ప్రారంభనివేశ! సిద్ధరామమహేశా

గీ॥ అవధరింపుము శౌనకాద్యఖిలమునుల
కర్థిపుణ్యకథాఖ్యాతుఁడైనసూతు
డిట్టులనియె నానందమినుమడింప
ముఖసుధారసధారగాయమానభణితి

సీ॥ మఱియునొక్కటి శంభుమాహాత్మ్యము వినుండు
పరమాద్భుతము సర్వపాపహరము
బహుదుఃఖవార్ధిలో పలవిషయాంధులై
మునుఁగంగఁ బోరినజనులనెల్ల
బారంబుపుట్టించుభాగ్యంబు పేరోడ
శంభుపూజావిశేషంబుదక్క
నన్యధర్మంబుగాదిగాననిశ్చిత
మానసులై బుద్ధిమంతులెల్ల

గీ॥ భక్తివిశ్వాసపరమతాత్పర్యచర్య
బూజసేయంగవలయుబోఁబురవిభేది
శక్తిలేకున్న నన్యులు సలుపునట్టి
పూజసేయంగఁజూచినపుణ్యమబ్బు

గీ॥ చేసినను జూచినను నిష్టసిద్ధిఁజేయు
శంభులింగార్చనము సర్వజంతువులకు
జోకయగుశ్రద్ధయును భక్తిలేకయైన
పరమపదమార్గనిశ్శ్రేణి ప్రస్తుతింప

ఉ॥ మున్నుకిరాతదేశమున ముఖ్యుఁడు రాజువిమర్దనుండనా
సన్నుతశౌర్యశాలికలఁడొక్కఁడు శత్రువిభేదనక్రియా
ఖిన్నపటుప్రతాపనిధి భీషణసత్త్వసమగ్రమూర్తియు

త్పన్నమదోద్ధతుండధికదారుణకర్ముఁడతండు పేర్కొనన్

సీ॥ చిత్తజాతాసక్తిఁ జెలఁగి వీడ నిరక్తి
నాఁడుదానిన్ వీథినైనఁ గవయు
మోరదోపుదనంబు మొనయఁగా నవయంబు
నడఁగి యెవ్వారి యిండ్లైనఁ జొచ్చు
వ్యర్థసంభ్రమలీలవాలవక్రతఁ జాలి
బూని యెప్పటికైనఁ బోవును అక
మృగమన వెన్నాడి మిగులనుద్ధతిఁ గూడి
పట్టి వెంటలమున్నె పరువు బెట్టు

గీ॥ ఆత్మసంఘంబు దక్కంగ నన్యఁ గన్న
చెట్టదలకించుఁ గవయును బెగ్గడిలఁగ
నెల్లమాంసంబులు భుజించు నెచటనైన
నుల్లసింపుచు నాభీలవల్లభుండు

గీ॥ సర్వవర్ణాంగనారతోత్సాహశాలి
సర్వదామృగయాసక్తచపలబుద్ధి
సర్వభక్షకుఁడతిదుష్టచారియయ్యు
నభవుఁ బూజించు భక్తితో నహరహంబు

సీ॥ మలయజాగురుదారుమయసుధాప్రాసాద
కస్తూరికాగోముఖస్థలమున
గిరితుంగతరశృంగసురుచిధాతుశిలాశ
కలచూర్ణరంగవల్లులు ఘటించి
ఫణిఫణాకుంభికుంభస్థలదంష్ట్రిదం
ష్ట్రానతరత్నసింహాసనమిడి
[illegible]క్ష్యఘనసారతరుదళత్వగ్దళాం
తశ్చంద్రిగుంభితాస్తరణమునిచి

గీ॥ స్నిగ్ధవిమలైణచర్మభద్రశ్రీవృతాచ్ఛ

శిశిరహిమవారిధారాభిషిక్తచంద్ర
కాంతలింగంబునిలిపిరాఖండసగాత్మ
ధౌతవల్కలదివ్యవస్త్రములువొదివి
ఉ॥ మల్లెలుకర్ణికారములుమాధవులుంగలిగొట్లుగన్నెరుల్
మొల్లలుపొన్నలున్ వకుళముల్ విరజాజులుచంపకంబులున్
పొల్లకముల్ మహోత్పలములబ్జములున్ మొదలైనపెక్కుసం
ఫుల్లనవప్రసూనములుప్రాజయొనర్చితదంతరంబునన్
మ॥ బదరోదుంబరిజంబుమన్మథతుహాభల్లాతకీగోస్తనీ
కదళీనాలరసాలముల్ పనసముల్ ఖర్జూరముల్ మున్నుగా
మృదులావణ్యాశిలాటుపక్వఫలముల్ మేల్కొల్పదార్ధంబులున్
వెదురుంబియ్యపుటోగిరంబులును నైవేద్యంబుసంధించితాన్
కం॥ పలుకుంగప్పురపొగాల్ [illegible]లివన్నెలతాపిలునాదుంబెలినాకులురా
జలుసుత్త్రియాపుసున్నము నలువొంపవీడియాంబులర్పించుచుదిన్.
శా॥ పంచారించినగుబ్బచన్నగవలేఁబ్రాయంపుశాతోదరుల్
చెంచుంగొమ్మలుగోకుఖంబులునువంశీకాండముల్ తప్పెటల్
కంచుంగొమ్మలుతాళమానములజోకంగూర్పనబ్బోయరేఁ
డంచల్లీలలనృత్యముల్ సలిపిసాష్టాంగంబుగామ్రొక్కుడున్
సీ॥ కరులుతుండములనఖండబిల్వదళంబు
లరసిదూసుకతెచ్చియందియిచ్చుఁ
గాసరంబులుశృంగకాండంబులవెడల్చు
పువ్వుడీగెలందెచ్చిపొందుపఱచు
భల్లూకంబులవెల్లభవ్యవల్మీకమధ్య
యమృతకుండలుతెచ్చియనవుసేయు
బెబ్బులుల్ దవవహ్నిఁబేరిచిమృగమాంస
మాంసంబులందెచ్చిమారటించు
గీ॥ నిదియునుంగాకయొకయభ్రమేకలంబు

తేచియన్యోన్యమును మొనరెనయఁ బెనఁగి
భగ్నకంస్తామణులదీపపటలిఁగూర్చు
నతఁడునాశంభుఁబూజించునవసరముల.
గీ॥ విశ్వకద్రుఁప్రియుండైనవిపినశైల
భూధవుఁడుచెంచుతేఁడిట్లుపూజసేయ
వేదకౌలేయకుండైనవేఁటకాఁడు
మంచుగుబ్బలియల్లుండునించుకరణి
కం॥ అటులువిశేషించిమహాసటునుభయచతుర్దశులఘనంబుగవిభవో
త్కటగతిఁబూజనొనర్చునటియించుంబొంగిపొంగినానాభంగిన్.
కం॥ ఈగతినిక్కిరాతుఁడుఁదాఁగౌరీనాథుఁబూజసేయుచుఁదాఁబ్రొ
ద్యోగగతిసర్వభక్షకతాగుణమునుమానకుండెనుతద్దయుఁబ్రీతిన్
ఉ॥ అంతటనొక్కనాఁడుతనిమూర్తిసతీమణిశీలసద్గుణా
త్యంతవిశేషశోభిగుముద్వతినాఁగసతీలలామయో
కాంతమునందునిట్లనియెఁగాంతునితోవినయానతాంగియై
ప్రాంతమునందెనిల్చిఁగను బ్రార్థనసేయుచుసమ్మదంబునన్॥
ఉ॥ మీరునిరంతరంబుకడుమీరిననిర్మలభక్తితోడఁగౌ
రీరమణాంఘ్రిపూజనొనరింపుచునిష్ఠనరించియుండియున్
దారుణలోభవర్తనలఁదాల్కొనిమూకసర్వజాతితాం
తారతిసర్వభక్షకవిధానమునన్విహరింతురెక్కొకో.
కం॥ కటకటతుచ్ఛమునీషాఘుటనంబెక్కడదిశుద్ధకాకోదరరా
త్కటకారాధనమెక్కడనిటులాశ్చర్యంబునాకునెప్పుడుపొడమున్.
కం॥ అనియడుగఁగనానృపతియుఘనుఁడుద్రికాలజ్ఞుఁడగుటఁగడుదడవునకుం
గనినిశ్చయించెనదిహృద్వనజంబునఁబూర్వజన్మవాసనగాఁగన్.
సీ॥ ప్రాగ్జన్మమునఁదానుబంపాపురంబున
సారమేయంబునైజన్మమొంది
యొకశివాలయమునొకచతుర్దశినాఁడు

పూజామహోత్సవంబులు దనర్ప
జాతిసాఫల్యప్రసక్తిమై బడి పిండ
వాంఛ బూనుక బహిర్ద్వారమునను
నటులుండఁగ నుద్దండహస్తులు బెదరింప
సురిగి యాఁగుడికిని జుట్టుజుట్టు.

గీ॥ దిరుగుచును మాటిమాటికి నరుగుదేర
విసిగి తద్ద్వారికులు బాణవిద్ధుఁ జేయ
నచట దేహంబు విడిచి సయ్యవ్విశేష
మునను దానిటు రాజునై జననమొందె.

గీ॥ శ్రీమహాదేవపూజావిశిష్టబుద్ధి
ననఘుఁడయి దీపికావళి దగ్గనంగ
ధాత్రిఁ గాలజ్ఞుఁడగుచుండెఁ దద్దివ్య
జన్మవాసనదుర్వృత్తిచారుఁడగుట

ఉ॥ అంతయు నాత్మలో నరసి యుల్లసనవ్వుచు నా నృపాలకుం
డింతికి సర్వముం దెలిపె నెల్లరకుం గతజన్మవాసనా
క్రాంతిని బాపపుణ్యములకై వశమౌనవి గాన నిక్కమో
కాంత! శివార్చనారతినిఁ గైకొనుమంచు నచించె నేర్పడన్.

వ॥ అని యుచ్చరించి చెప్పిన మహాద్భుతమంది యమ్మహిళాలలామంబు మహాత్మా! మదీయ పూర్వజన్మ వర్తనావిశేషం బెట్లుండెనని యడుగుటయు త్రికాలజ్ఞుండగు నా రాజు సంచితమానసుండై తన సతిం గని యిట్లనియె.

సీ॥ పూర్వజన్మంబునఁ బూఁబోఁడి! నీ వాఁడు
గువ్వయై యొకనాఁడు దవ్వు దిరిగి
యొకయెడ దైవయత్నోపాయమున మాంస
పిండంబు చేకొని యుండ నంత
నొక గృధ్రి మాఁకటికుఱవడిఁ దద్వాంఛఁ
బఱతెంచఁగాఁ జూచి భయముఁ జెంది

వడినీయదృష్టంబుబలిమి శ్రీగిరిఁజేరి
యచ్చటనలసి దేవాలయంబు.

గీ॥ చుట్టుకొనివచ్చి దేవుని మ్రొక్కమొదుట
ధ్వజపటీదండమునవిల్వదరిమివచ్చి
నవ్విహంగమమచ్చటకడరిచంపి
గ్రిందఁబడఁజిమ్మెయమ్మాంసమందిచనియె.

గీ॥ భయముతోడఁబ్రదక్షిణప్రక్రమమున
వచ్చియాదేవసద్మనంబువాఁకిఁటికడ
నభవునెదుటశరీరాంతమైనకలిన
రాజవల్లభవైతివో రాజవదన!

కం॥ నావినికుముద్వతీసతి కేవలమాశ్చర్యపూత్మఁగేలుకొనంగా
భూవర! మీరఁదటభవములనేవిధమునఁబుట్టఁగలకొం బురుష్వరమఱియున్

వ॥ అనియడిగిన యాత్రికాలజ్ఞుఁడుభావిజన్మప్రవృత్తాంతాలక్షించియిట్లనియె

సీ॥ ఇటమీఁదఁబుట్టంగ నేసైంధవుఁడను
నీవుసృంజయనామనృపతితనయ
వామీఁదసౌరాష్ట్రభూమిపాలుఁడ నేను
నీవుకళింగధాత్రీశపుత్రి
వామీఁదగాంధారకాశీశ్వరుఁడ నేను
నీవుమాగధధారుణీశసుతవు
అటమీఁదటనవంతకాధీశ్వరుఁడ నేను
నీవుదాశారభూనేతదుహిత.

గీ॥ వంతనావర్తకర్తనేనతివనీవు
అలయయాత్యన్వవాయకన్యామతల్లి
వగుచుజన్మించిదాంపత్యమధిగమించి
శివునిఁబూజించుచుసమృద్ధిఁజెంద్దగలము

క॥ ఆమీఁదటఁద్రగనేడవ జామునఁనేఁజాలమిం

భూమండలిమత్సన్నిభ భూమీశులెఱుంగఁజాలఁబొగడికగాంతుర్.

గీ॥ పట్టవర్ణాహ్వయంబునఁబద్మమిత్ర
సన్నిభద్యుతిసర్వలక్షణసమృద్ధి
సర్వశాస్త్రార్థతత్త్వవిజ్ఞానసరణి
సర్వలోకమనోహరోజ్జ్వలతగొందు

కం॥ నీవునువిదర్భకన్యకవై వసుమతి పేరుదనరియతులితరూప
శ్రీవిభ్రమసౌభాగ్యక ళావైఖరిమీరిసర్వలక్షణనిధివై

చ॥ మహిమస్వయంవరంబున సమస్తనృపాలకకోటిలోనను
ద్వహమొనరింపఁగాఁగలవువారిజలోచన ! నన్నెమత్పరి
గ్రహమునసహింపలేనినృపకాండమునెల్లనుదోలినేనునిర్
విహితముగావివాహమయివేడ్కవహింతునసూనసంపదన్

గీ॥ నలుఁడుదమయంతినింబలెఁగలసినిన్ను
నఖిలసామ్రాజ్యభోగభాగ్యములఁజెంది
అశ్వమేధాదియజ్ఞంబులాచరించి
దేవపితృభూసురాదిసంతృప్తిఁజేసి.

ఉ॥ శంకరుదేవదేవునిభుజంగవిభూషణులోకనాథునే
ణాంకకిరీటునేమఱకయన్వహముర్భజనంబుజేసిస
ర్వాంకపభూతిదెల్విగనివార్థకమంతటఁగూడభూధవా
లంకృతిపుత్రుఁజేర్చిపరిలబ్ధతపోనిరతిర్దృఢంబుగన్

వ॥ అంత

కం॥ ఆగస్త్యమునివరోదితయోగజ్ఞానైకనిష్ఠమానిభవత్సం
యోగమునఁజెందఁగలను శ్రీగౌరీనాథుపదవిసిద్ధముగాఁగన్

గీ॥ ప్రతిచతుర్దశినీరీతిభవునిఁగొలిచి
సప్తభవములయందురాజత్వమొంది
శివునిపరమపదంబంతఁజేరుమహిమ
గతిభవను హేశ్వరార్చనేక్షాఫలంబు

ఉ॥ ఈగతిభావిజన్మకథ నేర్పడఁజెప్పిన విస్మయంబుతో
నాగజరాజయానకడునాత్మమనోవిభుఁబూజసేసియి
ట్లాగృహిణీగృహస్థులుయథార్థసుఖంబులసప్తజన్మముల్
భోగముజెందియంతమునుబొందిరిశాశ్వతశంభులోకముల్

గీ॥ ఇట్లుశివపూజనమాహాత్మ్యమెవ్వఁడేని
శ్రవణమొనరించుఁగీర్తించుసంస్మరించు
నతఁడుశివలోకసౌఖ్యంబులనుభవించు
శంభుసాయుజ్యమందునిస్సంశయముగ.

సీ॥ దేవుండుగురుఁడునుజీవుండునాథుండు
బంధుండుసర్వంబుపార్వతీపతికి
శివుఁడేతద్రహస్యంబువివరింపనొండులే
దాసదాశివుఁగూర్చినట్టివైన
దానంబుజపమునుధ్యానమునుహవనంబు
నఖిలాగమోక్తమనంతఫలము
పత్రింబుపుష్పంబుఫలమునుజలముగాని
భక్తియుక్తముగస్వల్పంబయైన.

గీ॥ నర్పణముసేసిననపారమదితలంపఁ
గాననితరాగమోక్తసంకలితధర్మ
కర్మములుమానిపూనిశంకరునిఁగొలిచి
యఖిలపాపవిముక్తుఁడౌనరయజనుఁడు.

కం॥ తనయులపైఁగాంతలపై ధనములపైనెట్టిప్రీతిదగునాప్రీతిన్
దినముల్ శంభునిఁబూజించినఘనుఁడఖిలార్థసిద్ధిఁజెందుటయరుదే.

గీ॥ అదియెకావునదుష్పథంబైనదేహ
మాదియగుసర్వవిషయంబులాక్షణంబ
విడుతురీశ్వరభక్తికై విమలమతులు
కొందరుమహాత్ములకలుషానందసరణి.

సీ॥ శ్రీమహాదేవునిఁ జింతించునది మనం
బభవునిఁ గీర్తించునది యజిహ్వ
భవకథల్ వినుచుండునవియె కర్ణంబులు
హరుఁ బూజనొనరించునవియె కరము
లాదిదేవునిఁ జూచునవియె నేత్రంబులు
మదనారికిని మ్రొక్కునదియె శిరము
భవుఁ గొల్వ నరిగెడునవియె పాదంబులు
భర్గు భజించెడు బ్రతుకు బ్రతుకు.
గీ॥ సర్వుఁ డఖిలేంద్రియంబుల నేకవేళ
సలిపి మృత్యుంజయాధీన మగుటఁ జేయు
నరుఁడు సంసారదుఃఖంబు లటు హటించి
భుక్తియును ముక్తియును గాంచి పూర్ణుఁ డగుచు.
మ॥ కులమున్ ఆచారము శీలమున్ గుణము మందక్కంగల్గు కర్మాంతరం
బులు నెంచంబని లేదు భక్తిరతులో పూతాత్ములే జాతివా
రలు గానీ హతులైన మంగళయిసంబా ప్రారంభులై చంద్రమః
కళికామౌళిఁ దలంచి కొల్చిన సుఖిగణ్యుల్ ప్రశంసింపఁగన్.
వ॥ ఇందులకు నొక్క యాఖ్యానంబు జెప్పెద సావధానమనస్కులరై యా
కర్ణింపుఁడు

(శి వ పూ జా మా హా త్మ్య ము)

ఉ॥ ముజ్జగముల్ నుతింపఁదగు ముఖ్యతియున్ జిత రాజరాజసం
పజ్జనితాభిరామతయుఁ బ్రాభవవైభవధర్మవిక్రమో
ద్యజ్జయనీతిశాలి వసుధాధిపరక్షణముం దనర్పఁగా
నుజ్జయినీపురంబు వరణోజ్జ్వలనూపురముర్వికిం దగున్
గీ॥ వరణ భుజగేంద్రకాంచికాభరణుఁ డందు
నాదిమధ్యాంత భువనత్రయాధివాసుఁ
డై మహాకాళపతి జ్యోతిరాత్మ యుండు

సవలయ త్రయదీపికా స్తంభమట్లు

క॥ అన్నగరికి నధినాథుం డున్నతుఁ డొక రాజవరుఁడనూనశ్రీసం
పన్నతఁ బెంపువహించెను జెన్నొందుచునుండుఁ జంద్రసేనుండనఁగన్.

మ॥ ఘనుఁడా భూపతి సంతతంబును మహాకాళాఖ్యనాత్మాన్వయో
త్తమనంతున్ స్థిరనిష్ఠమైఁ గొలుచుచున్ శోభిల్లఁగా సర్వలో
కనమస్కార్యుఁడు మాణిభద్రుఁడను శ్రీకంఠాంఘ్రిభృత్యుం డుత
జ్జననాథాగ్రణికిన్ సఖుండయి మనస్సంతుష్టచిత్తంబునన్.

సీ॥ కౌస్తుభరత్నంబుకరణి సూర్యనిభంగి
దేదీప్యమానమూర్తినిఁ దనర్చి
దర్శనాకర్ణనధ్యానమాత్రంబున
నఖిలార్థసిద్ధిదంబగుచు మించి
కాంతిలవస్పృష్టకాంస్యతామ్రాదులు
కనకంబుపై మించు కలిమి వెలసి
అవధరించినవారి కారోగ్యసౌభాగ్య
హర్షముల్ పెనుపొందనవఘళించి

గీ॥ వెలయు చింతామణీరత్నమలఘుమహిమ
నొక్కనాఁ డమ్మహాప్రమథోత్తముండు
స్నేహమిగురొత్త నా చంద్రసేనునకును
కంఠహారంబు సేసియుత్కంఠ నొసఁగె.

మ॥ సితశోభమ్మణి కంఠసీమ దనరన్ సింహాసనాధ్యాసియై
సరసీజాప్తనిభంగి దీప్తిమహిమన్ సర్వాంకషస్ఫూర్తిభా
వరరత్నంబగు చంద్రసేనుఁడు నిజావంతీపురీభారిసం
భరణోజ్జృంభణకీర్తిరింఖణకళాభాస్వంతుఁడై మించఁగన్

కం॥ అమ్మణిదైవవశంబున నమ్మహితాత్మునకు నబ్బుటది యెఱుఁగక వే
ఱిమ్మహి రాజులు గొందఱు ముమ్మరమున నాశ కలిమి ముచ్చటపడుచున్.

గీ॥ బలిమిఁ గొందఱు వేడ బాగు చెలిమిఁ గొంద

రడుఁగఁబంపిన నేరికినవ్విభుండు
నొసఁగకయునుండఁ డే నేభంగి యొసఁగువాఁడు
పారిషదదత్తరత్నంబు ప్రాణపదము.

వ॥ అప్పుడు యాచ్ఞావైఫల్యమత్సరంబున

సీ॥ కరహాటమరహాటకర్ణాటసురులాట
భోటభూపతులొక్కపూన్కితోడ
కాశ్మీరసౌవీరగాంధారశకకేర
ళావనీశ్వరులొక్కయనువుతోడ
మత్స్యచోళవరాళమళయాళపాంచాల
గౌళాధిపతులొక్కకడిమితోడ
బర్బరాంగకళింగపాండ్యవంగకుళింగ
కాంభోజవిభులొక్కకడిమితోడ

గీ॥ దొమ్మిమై ముమ్మరంబునఁ జిమ్మి రేఁగి
క్రిమ్మి కొంత నెమ్మనంబున బమ్మి నాస
వచ్చి యుజ్జయినీపురీవప్రవాటి
వెక్కసంబుగ ముట్టడి వేసి రపుడు.

ఉ॥ ఎక్కడఁ జూచినం బిధము లెక్కడఁ జూచిన వారణోత్కరం
బెక్కడఁ జూచినం హయము లెక్కడఁ జూచిన సద్భటవ్రజం
బెక్కడఁ జూచినం ధ్వజము లెక్కడఁ జూచిన పెన్గుదారులై
యెక్కసమయ్యెఁ గోటసను వెట్టపు ముట్టడి బెట్టిదంబుగన్.

ఉ॥ ఈగతి నాత్మపట్టణము నేకమహాబలశత్రుకోటి నా
నాగతిఁ జుట్టి ముట్టడి ఘనంబుగ వేసన నించు కేనియు
ద్వేగములేక యా నృపతి ధీరమతిం ద్రిపురాంధకారికై
త్యాగమదావపావకకపిరస్తసమస్తభయాస్తికస్థితిన్

గీ॥ కాలకూటచ్ఛవిచ్ఛటాకాలకంఠు
శ్రీమహాకాళు శరణంబు జెందినిరతి

నర్చ సేయంగఁదొడఁగెమున్నట్లనియతి
నొందుయత్నంబులవియెల్లనుజ్జగించి.

సీ॥ అసమానసర్వాంసహామహారధునమ్మి
బంధురస్యందనపక్రికరమునకుఁ
గళితుండగణనాథగణవల్లభునినమ్మి
గంధాంధవేదండకాండమునకు
వేదధర్మాకారవృషభవాహానునమ్మి
కాలకంకాళసంఘాతమునకు
నసహాయశూరువీరావతారునినమ్మి
పటువిక్రమపదాతిపటలమునకు.

గీ॥ నుల్లముననించుకేనియుఁదల్లఁడిలక
యాత్మతత్త్వబలంబులయ్యలరుమీఁద
దీకొలిపిమోహరింపకత్తెరలకుండె
విశ్వసింపంగఁదగుఁగదావిశ్వభర్త.

సీ॥ అరుణోదయమునందునాప్లవంబొనరించి
నిత్యకృత్యములెల్లనియతిఁదీర్చి
యమ్మహాకాళుదేవాలయంబునకేగి
సప్రదక్షిణముగాసాఁగిమ్రొక్కి
పద్మాసనస్థుఁడైభవుసన్నిధివసించి
యాయామినీపూర్వయామకముగ
నతిశుద్ధగంధోదకాఖండధారాభి
షేకాష్టగంధచర్చాకురంగ

గీ॥ నాభికర్పూరవాసితసవనవప్ర
సూనబిల్వచ్ఛదార్చనాసురభిధూప
దీపబహువిధభక్ష్యమహోపచార
స్తుతినతాదులఁఘటించునిష్ఠతోడ.

శా॥ ఆలీలం దగఁ బూజసేయఁ బురివారా బాలగోపాలముం
హేళింజూడఁగ వత్తు రెంతయును నుజ్జింతావిష్టులై శాత్రవో
త్తాలస్యందనహస్తివాజిభటసంతానోపకార్యాధ్వజా
వ్యాలోలానకభాం క్రియాశ్రవణభుగ్నాత్యంతలోలాత్మతన్.

ఉ॥ చంచలబుద్ధిగోపకులసాధ్వియనాథ యొకర్తు బాలకుం
బంచశరస్మయాకలితుఁ బ్రాగ్భవసంచితకర్మవాసనో
దంచితశంభుపూజనవిధానవిలోకనజాతకౌతుకున్
మంచిగుణంబు ముద్దులకుమారకుఁ దోకొనివచ్చె నయ్యెడన్.

సీ॥ దివ్యతమాదీప్తదీపంబు పైఁ జుంచు
శిఖధూమరేఖల చెలువు దెలుప
గంఠకంబువునందుఁ గట్టినసంకుపూ
సలుము త్తియపుపంటచాయ నెఱప
ఫాలబాలేందుపై భసితపత్రికసుధా
కౌముదీలసనంబు కలిమిఁ జూప
భుజశాఖసందున బొదిరక్షతాయెతు
చేరుతీఁగియ చుట్టుతీరు గూర్ప

గీ॥ అంగచందనదారుమధ్యంబునందు
నీలిమొలనాలు నాభిరంధ్రాలయొద్ది
బాలనీలాహివలనంబు లీలనించఁ
దగినయ గ్గోపసుతుఁడు నుదాత్తబుద్ధి.

గీ॥ జనపతి యొనర్చు శంభుపూజావిశేష
మంతయునుఁ జూచి యంతయు సంతసమున
దల్లియును వచ్చి భక్తివందన మొనర్చి
చని యెనపరాహ్ణమున నాత్మసదనమునకు.

వ॥ అట్లు చనిచని

సీ॥ వల్లవీనందనయుఁ డత్యుల్లాసమునఁ గరంగఁ

బోరుగుపాడింటిలోఁ బొంకమైన
యొకనున్న రాయిదొచ్చుకొనితద్దేహంబు
చెంగటశ్రీశంభులింగముగను
గల్పించియభిషేకగంధపుష్పాక్షత
ధూపదీపప్రముఖోపచార
హృద్యఫలాదినైవేద్యముల్ ఘటియించి
పూజఁబోనఃపుణ్యముగనొనర్చి

గీ|| నృత్తమాడుచుమ్రొక్కుచుఁజిత్తవీధి
నొండెఱుంగకశశిఖండమండనాంఘ్రి
నిరతనిష్ఠాసమాసక్తినెగడియుండ
నంతనపత్రాదిమణిశృంగముయొరపియు

మ|| చెలమాంభోనిధపర్యగ్నముగుభాస్వద్బింబముప్పొంగసాం
ధ్యరుచుల్ కుంకుమపంకవర్తములుపర్శ్వగ్రకటిశోభలక్
పరుణాసిగృహవాటికోపసచింతారత్నకేళికుభృ
త్పరతఃపల్లవితాయుణాపుష్పితఃప్రచ్ఛాదనంబుల్ బలెక్

సీ|| ఆదిసింధుప్రిసవ్యతునట యుద్ధటీమిత్ర
కలమినయొకక్కనికాటుపెంపొ
ఆదిశక్తియంబా పంపును కాంచనకరండ
మునక్షుటిదినన వాఁడనానసంబో
గళగోళముసందాల్చి యుల్లసుపిల్చి
హాహాచప్రమింగినమేటిహాలహాలము
మహీపలఁపులతాల్మిమనుమరాలసిచెల్మి
సహించిపొదవినయూకసంబో

గీ|| యనఁగదగనాప్రసుంచెగాఢాంధకార
మంతయునుమిఱ్ఱుపల్లంబువంతవాయ
బయలుబెట్టనియెందునేర్పఱుపరాక

యఖిలమునుదానయౌపరమాత్మయట్లు

వ॥ అప్పుడు

సీ॥ అభవునౌఁదలవేల్పులత్యంతభక్తిమైఁ
బూజచేసినమల్లెపూలనంగ
గాలమర్త్యవృషులుఁడాకసపుచేనన్ వెదఁ
జెట్టినకౌముదీబీజములన
గాంతుఁడౌరాజురాఁగ్గె సేయఁదగినని
శాదేవిపట్టిభూషణములనఁగ
నంధకారంబనునంబుదౌఘంబుతోఁ
గనుపట్టునవమౌక్తికంబులనఁగ,

గీ॥ అపరసంధ్యావసరతాండవాభసూధ
ఖండపరశుశిరస్సరిత్కాండదివ్య
మండలవికీర్ణనవఫేనఖండములన
తారలంతంతవినువీధదట్టమయ్యె

ఉ॥ ఆతఁడేఁబుత్రికుండుగదునాఁకెటఁగెంచెనటంచువచ్చితి
న్మాత్రికసూక్ష్మమైనతనిమాటికిఁబిల్చుచువచ్చుచుండెఁదా
నాతిరుణోదిమాళిపయిసంధాననిశ్చలభక్తితోఁగదా
హలాతియుభోజనంబుఁబయియుండునెఱుంగకయుండెఁబాలుఁడున్

ఉ॥ ఆసవినుండఁజూచిగడుసల్లిఘటాలునవచ్చితిద్విధా
నాసహమానయైకొడుకుహస్తముబట్టుకయాడ్చికొట్టియున్
వేసరపూజవేచెరచివేసెనపారఁగశంభులింగము
గాసిలియర్భకుండుగడగన్నులనశ్రులుగ్రుమ్మరింపఁగన్

గీ॥ ఇవ్విధంబుననప్పాపులెల్లఁజెఱచి
జననిరోషంబుతోనిజాశ్రియముజేరె
నతఁడుహాహామహాదేవయనుచునడలి
యంతలోననమూర్ఛిల్లియవనిఁబడియె.

వ॥ ఈక్రమంబున బాష్పపూరపరివృతాక్షుండును బ్రసన్నసష్టసంజ్ఞానుండు నై ముహూర్తమాత్రంబునకు మూర్ఛఁదెలసి కన్నులుదెఱచిచూచు నంతనాకస్మికముగా.

సీ॥ మణిమయ స్తంభసంభరణజృంభితమును
గంభీరతరసరోగుంభితమును
హాటకద్వారకవాటతోరణమును
స్ఫాటికసౌధశృంగాటకంబు
సాదితామలవజ్రవేదికాలలితంబు
వేదజాతశిరోమహోదయంబు
కల్యాణతరదివ్యమాల్యాభిరామంబు
కల్యధూపప్రదీపాల్యభినవ

గీ॥ మైనయొకశంభుపురముతదంతరమునఁ
గనకపీఠకరత్నలింగంబుఁజూచెఁ
జూచిదిగ్గునలేచియుఁజోద్యమంది
తివిరియానందవారిధిలోఁదేలియాడె.

కం॥ ఆమహిమమెలసిశివపూజామాహాత్మ్యంబుగాఁగసంతుష్టమన
స్తామరసంబునఁదెలసిప్రణామముసాష్టాంగముగనొనర్చికణంకఁ

గీ॥ దేవదేవమహాదేవదివ్యరూప
నన్నుఁగరుణించితేనిఁబ్రసన్నబుద్ధి
నిన్నెఱుంగనినాతల్లినేరమెల్లఁ
దలఁపవలవదుదివ్యచిత్తంబునందు.

చ॥ అనుచునకేకభంగులుగనమ్మణిలింగముమాటిమాటికిం
గనికరమొప్పవేడుకొనికౌతుకమింపెసలారఁగంబునః
పునరభివాదనంబులతిపూతమనోరతిఁజేసియంతటం
దనగృహసీమకుంజనియెఁదద్దయుఁబొద్దుగుటఁకరయంబునఁ

చ॥ చనితనపూర్ణజీర్ణగృహసంస్థలిఁబ్రాంచితదివ్యరత్నమం

డనగణధాగధగ్యపరిష్కారకనభూషితభూనభోంతరం
బునుశుభగంధశోభితమపూర్వమనోరథవస్తువిశ్రుతం
బునుబటుభర్మహర్మ్యమరయుంగనియద్భుతమావహిల్లఁగన్ 3

ఉ॥ ఆనవభర్మహర్మ్యమునసంచితమౌమణిమంచకంబుపై
మానితదివ్యగంధకుసుమంబులమాల్యవిభూషితాంగియై
మానుగఁబవ్వళించిసురమానినియోయనవొప్పుతల్లినిం
పూనఁగవేగఁజేరఁజనియుత్సవమొప్పఁగలేపియిట్లనెన్

గీ॥ అంబ! మేల్కాంచుమిదియెశుభంబుగనుము
మనలశంభుండుగరుణించెననుచుఁదెలిపె
దెలిసియగ్గోపవనితయక్కలిమిఁజూచి
యద్భుతానందరసపరీతాత్మయగుచు.

చ॥ తనయునిపూర్వభావమునుదద్గృహసీమయపూర్వభావముం
దనవసపూర్వభావమునుదామరతంపరయైతనర్పఁగాఁ
గనిసుతుచేతసర్వమునుకాళగళార్చనపుణ్యలబ్ధిగా
వినిమదినిశ్చయించిపృథివీపతిసన్నిధికేఁగియేర్పడన్

వ॥ తద్వృత్తాంతంబంతయువిన్నవించిన

ఉ॥ అప్పుడుచంద్రసేనుఁడుశివార్చనమంతయుఁదిర్చియాత్మలో
ముప్పిరిగొన్నమోదమునముఖ్యపురోహితబంధుకోటితో
నప్పసికాఁపుపాపనిగృహంబునకుంజనుదెంచికాంచెనా
యొప్పులకుప్పయొప్పగనుమేలిమిబంగరుచిత్రసౌధమున్

శా॥ ఆబంగారపుమేడచెంగటనురత్నాలంకృతస్తంభవా
టీబద్ధాతివిశుద్ధవజ్రమణికోటీకుడ్యయుగ్మంటప
శ్రీబాహుళ్యసమగ్రభాసురుచిరాశిగ్రస్తతారాగణం
బైబాగొనొకశైవసద్మముఁబురఃప్రాంచత్సరఃపద్మమున్

వ॥ తత్ప్రాసాదమధ్యంబున

కం॥ ధగధగితదివ్యకాంతిస్థగితాంతస్థలకరండతత్త్వాదృశమూ

త్రిగరిష్ఠరత్నలింగముఁ జగదీశుఁడు చూచెనాత్మసంతసమందన్

ఉ॥ చూచియుఁ గొంగిలించుకొని సువ్రతశీలుని గోపబాలునిన్
లోచనహర్షబాష్పములనూత్నతనూపులకోద్గమంబులన్
వేచితనర్పఁగా నృపతివిస్మయమందె నిజాప్తకోటితో
నేచిన వేడ్కఁ బౌరజనమెల్లను హాళిహళిసంద్రడింపఁగన్

గీ॥ ఇప్పగిది రాజు పౌరులు నెల్లవారు
నట్టిగోపాలబాలుశివార్చనమహిమ
మాటికిని జూడ వారికి నాటి రేయి
యొక్కనిమిషార్థమయ్యె నయ్యుత్సవమున

గీ॥ అసితపక్షత్రయోదశియైన నాఁడు
బలు చెలువుమీఱ వేకువఁ బ్రకృతియట్ల
కౌముదీసాంధ్యరాగాంధకారములట
పొలిచె సత్వరజస్తమంబులవిధమున

చ॥ అలతొలుసంధ్యఛాయనుదయాద్రిపయింగనుపట్టెఁ జంద్రమః
కళ పొదవి వెంగె జిగురుగాటపు జొంపములో నిపువ్వునా
వలి పెపుచంద్రికానినుసువ్వలపయిండి వెలందిచంటిపైఁ
జెలువగు గోరుజీరయును జేగురు నెత్తపుఁ దమ్మిమొగ్గ తూడనన్

కం॥ సారసహితమైజ్యోత్స్నా క్షీరగ్రాహియగుకాలసిద్ధఘటితసిం
ధూరితరసఘటికోయన భూరికరస్ఫూర్తిఁ దూరుపున రవి బొడచెన్

స్రగ్ధర
ప్రొద్దేవిసమగ్రాభరణధగధగప్రాంశుశోచుల్ ద్విజాఘు
ప్రోద్ధతారాంబుధారాపరిదరవిదళితోద్వాహమం దేహ దేహ
స్ఫుర్ధోక్షేపముల్ వ్రజపురదినముఖాస్త్రీర్ణరక్తారవింద
స్రగ్ధామాంకధ్వజంబుల్ సముదయద్దరుణచ్ఛాయలింపొందెనంతన్

సీ॥ ఎల్లఁగానీభంగిఁ దెల్లవాఱినమీఁదఁ
జారముఖంబన వెరిన్నపతు

లవ్వార్త యెంతయు నరసి యద్భుతమంది
తన్నగరీనిరోధంబు నుంచి
యెడగాఁగ సేనలు విడిచి భయంబంది
సన్యస్తశస్త్రులై చంద్రసేను
ననుమతి నేత్తెంచి యగ్గోపబాలకు
నారత్నశంభులింగాలయంబు

గీ॥ నామహాశూద్రసౌధంబు నవ్విశేష
మంతయును జూచి కడు విస్మితాత్ములగుచు
నంతటను రాజదత్తరత్నాసనముల
నిండువేడుకతోఁ గూరుచుండి రపుడు.

వ॥ అగ్గోపబాలకు గావించియున్న లింగ నాంకతల విన్యాసాద్యుపచారంబు
లనుసంధించి యుపహారంబు నదాంబరాభరణ గంధసిందూర సైంధవగ్రా
మహామహిచ్ఛ్రదాన దాసీగోమహిష్యాదికంబులొసంగి యొనరించి నాత్మీ
యనానాదేశకులాధ్యక్షత్వంబుగాఁ జేసిరయ్యవసరంబున.

సీ॥ విక్రమంబున నింద్రవిక్రముం బెదరఁగ
జలధిలంఘించిన జంఘికుండు
గంధర్వుల సహించి గాంధర్వ మొనరించి
పుష్పసునిఁ జొక్కించిన మేటిగాఁగ
మరుణబింబమటంచు నరుణబింబము నుట్టు
నుదయగాద్రికి నెక్కిన యుదుబలుండు
వాలంబు జిచ్చుల వాలంబుగాఁ జేసి
లంక గాల్చిన నిశ్శంక శౌర్యుఁ

గీ॥ డంజనాగర్భశుక్తిరత్నాయమాన
శాంతనిర్మలతనువిభాచాకచక్య
చంచలాచ్ఛాదితాఖిలచాంచలుండు
వచ్చె నాకస్మికంబుగా వాయుబలుఁడు

వ॥ అట్లొకస్మికంబుగానరుదెంచియచ్చట.

శా॥ ఆరాజన్యులచేతఁబూజఁగొనిమధ్యాసీనుఁడై యుండియా
కారుణ్యాకరుగోపబాలకునిఁజక్కంగాఁగఁటంజేర్చియ
భ్భూరిక్ష్మాధరకోటికిట్లనియెనోపుణ్యాత్ములారామ సే
శారాధంబులుద్దక్కఁబొఁత్రిణులకునన్యధ్యానముల్ గల్గునే

సీ॥ ఈగోపబాలకుడీశ్వరానుగ్రహం
బునమంద్రవాసరంబునఁబ్రిదోష
కాలంబునసమంత్రికంబుగానైనను
శివపూజఁగావించిసిరులదనరె
నసితపక్షంబులోనసితవారప్రదో
షముదుర్లభముసర్వజనులకెల్ల
నీబాలకోత్తముఁడింతలనూడిశ్రీ
కరుఁడను పేరవిఖ్యాతిఁగాంచు.

గీ॥ నితనివంశంబునందిఁక నెనిమిదిపది
యగుతరంబులనిటనందుఁడనజనించు
విష్ణుడఖిలేశ్వరుండాత్మరక్షకుంసు
అతనికినిపుత్రిభావంబునధిగమించు.

గీ॥ అనుచునెల్లరకుంజెప్పియమ్మహాత్ము
డనుఁగుబాలకునేకాంతమునకుబిలిచి
పరశివాచారమంత్రిముపన్యసించి
యంద్రఱునుజూడఁగనదృశ్యుఁడయ్యెనంత.

ఉ॥ ఆజగతీతలేశ్వరుఁడునప్పుడుధన్యనిఁజంద్రిసేనునిం
బూజలొనర్చితారుప్రతిపూజితులైమగుడంగనేగిర
వ్యాజమనస్కులైరినగరాలయులెల్లనుగోపబాలుఁడుగా
రాజునుశంకతార్చనపరాయణతఁ సుఖయించిరార్తులై

గీ॥ శ్రీమహాకాళలింగంబుభూమివరుఁడు

రత్నలింగంబు నాభీలా రాజు గొలుతు
ననుదినంబును వేద వేదాంతబోధ
శుద్ధమతి శుద్ధులైన భూసురులతోడ.

చ|| తనుభృతియంతఁగాలము నితాంత సుఖంబులు భోగభాగ్యముల్
గనిపిదపం దంతరంబున సగమ్యమహేశ్వరలోకవాసని
త్యనిరుపమాన సౌఖ్యరసతత్త్వముఁ జెందిరి శాశ్వతంబుగాఁ
దనయులు పౌత్రులన్వయము తామరతంపరలై మహేంద్రగన్

క|| పరమపవిత్రం బఘనిస్తారణంబు రహస్యమీ మహాఖ్యానము శ్రీ
కరము యశస్కర మీశ్వర చరణాంబుజభక్తివృద్ధిసంధానంబున్

వ|| అని తెలిపిన రోమహర్షణకిను ద్వైతీపాయనులగు నమ్మహర్షులు మహాత్మా! శంభుమాహాత్మ్యకథనంబు నఘహరణంబును నపరంబగుట మఱియు వినవలయు నయ్యాది ప్రదోషకాలంబునం బరమేశ్వరుం బూజనసేయు భక్తుల కుఫలియించు ఫలమెద్ది నిరంతరంబు తెలిపినిననాసపేర్చెదనియ నడుగుటయు నతండిట్లనియె.

చ|| బళిబళి లోకవిశ్రుతులు ప్రాజ్ఞులు మీరొనరించు ప్రశ్నమా
హాలహాలహారిదక్కఁ మఱి యన్యుల వేల్పులఁ బూజసేయరా
దెలమిఁ బ్రదోషకాలముల నెల్లసురల్ వినుతింప నీశ్వరుం
డలగజతాచలాగ్రమున నాడును దాండవ మెట్టి వేళలన్

మ|| అదిగావన్ శివపూజ జప్యము తద్ధ్యానంబు తద్ధ్యేయముం
బ్రథితంబైన ప్రదోషవేళలఁ ద్రగంబొంటింప నానాఫల
పరిదమత్యూర్జితనిస్తులోదయమహాభాగ్యానుసంధాయకం
బది వర్ణింపఁదరంబె యేరికిని వాచాగోచరం బెన్నఁగన్

సీ|| కష్టదారిద్ర్యాంధకారాంధులకు నెల్ల
నసదృశనిధిదర్శనాంజనంబు
ఋణభారసాగరపరిణమగ్నులకు నెల్ల
నాతిరగతిగరీయః ప్లవాళి

ఆభీలభయశోక దావార్చులకు నెల్ల
నభితోనుకూలధారాంబువృష్టి
నిబిడితభవపాశనిర్బంధులకు నెల్ల
నతిశితక్రూరవజ్రాయుధంబు
గీ॥ కాలదండాహతివ్యాధిగణవిషాగ్ర
పన్నగశ్రేణినాశనిపాపదుష్ట
శాత్రవాదులకెల్లను చక్రహేతి
కాలగళదేవునిప్రదోషకాలపూజ.
గీ॥ దేవతాసార్వభౌమునిదివ్యచరిత
మాప్రదోషార్చనాక్రియాయత్తమైన
సకలుమంబగునితిహాసమొకటిగలదు
వినుఁడువివరింతుశివభక్తిఘనులమునులు
ఉ॥ తొల్లివిదర్భదేశమునదోర్బలసింహుఁడుసత్యసంధుఁడౌ
త్సుల్లసితాత్మభక్తిగలసోముఁడుసత్యరథుండునాఁగనం
పుల్లసమాఖ్యుఁడైయఖిలభోగ్యములందియునేకకాలమా
పల్లవమంటమూఁడఁగశుభంబుననుండెఁబ్రజాపాలనంబునన్
శా॥ దోర్గర్వాఢ్యులుసాల్వముఖ్యులసతుల్ దుర్ధర్షనామ్యుల్ మహా
సర్గంబైపరిసంఘులుద్ధతిఁబరీవారంబుతో వచ్చియా
దుర్గంబుంగనుఁజుట్టుముట్టడిఁగడోద్దాఁక్షిసంగ్రాససం
సర్గోత్సాహముతోడనన్విఘటనంబౌప్రాశస్త్రింబోరెంగడున్
కం॥ పాతాళనిలయపన్నగజాతముగంధర్వవీరసంఘముసందుం
బ్రీతిఁగఁబోరుఘటింపనరాతులతో వచ్చితనిసెరథ్యరథుండున్
కం॥ అహమికసాళ్వులతోడనుబహ్వాకాలముపోరిపోరిబలమునుదానన్
సహితుండయ్యువిదర్భుఁడువిహతంబైపారెబలముఖవిస్తృతాకృతులన్
గీ॥ జెగ్గడిలిసర్వజనములుచెదరిపారి
రాజునైనెపట్టిదిక్కులకలజనంబు

కొల్లఁబెట్టిరిపురవరుల్ పెల్లురేఁగి
కఠినహుంకారకలకలకలన మెసఁగ

ఉ॥ ఆతరిదైవయోగమునవిప్రుభుభార్యయొకర్త గర్భభా
రాతికృశాంగిసాధ్వససమాకులయై యొకనింటనుండకే
రీతినొపట్టుకోఁగలరరప్రికరంబని బారిపోయెన
త్యాతురబుద్ధితోబెదరియంతటనల్లనతెల్లవారినన్

గీ॥ మెల్లమెల్లనహృదయంబుతల్లడిలఁగ
భూరివేదనతోఁగొంతదూరమరిగి
తెరువుదగ్గరనొకసరస్తీరభూమి
సాంద్రశీతలతరతరుచ్ఛాయఁజేరి.

గీ॥ బెట్టిదపుటెండవడిచేతఁబట్టపగలు
చెట్టుక్రిందటఁదాపంబుబుట్టినిలిచి
యిట్టులటునిండుఁజూలాలుపట్టెఁగనియెఁ
బట్టభద్రునిసతియయ్యుఁబట్టబయట.

ఉ॥ ఈగతిఁదన్ముహూర్తముననింతికుమారకునింబ్రసూతియై
బాగయియున్నయీశిశువుబన్నన వేఁజిగురాకుసజ్జలో
యోగముఁజేసిపెట్టియధికోదితదాహభరోపశాంతికిన్
వేగమెతత్సమీపనదినీరముఁగోరికఁజూచికోలఁగన్

కం॥ నక్రంబొక్కటిశితదంష్ట్రాక్రకచంబులవివృత్తసన్నాహితతుం
డక్రోడంబునమ్రింగెనతిక్రమియింపంగఁదరమె? దిష్టంబెందున్

వ॥ అట్టిసమయంబున

సీ॥ బంధుహీనయనాథబాలకునేడాది
వానిఁజంకవహించివనితయొకతె
యుమయనబ్రాహ్మణియూరూరనింటింట
ముష్టిభిక్షాన్నమునశరీర
యాత్రసల్పుచుదైవయత్నంబునాజాడ

నరుదెంచియచ్చటనట్టియెడల
అచ్ఛిన్ననాభికాండార్భకుఁబోడఁగాంచి
కటకటయనిచాలఁగనికరపడి
గీ॥ యరయువారెవ్వరును లేక యాత్మఁగరఁగి
పెంచుకొనియెదనంచుఁదలంచితలఁచి
జాతిభేదంబెఱుంగమిశంకదక్కి
గరుణమదిఁదొట్టఁగడచిపోఁగాలురాక
గీ॥ తల్లిదండ్రియుహితులుబాంధవులు లేరు
శోభదివిజాఱిపడినట్టిసూర్యబింబ
మట్లుచెలువొందునిబ్బాలుఁడకటవిప్ర
సుతుఁడో? క్షత్రియసుతుఁడో? యేగతినిదలఁతు
వ॥ అనియివ్విధంబున
మ॥ కడుఁజింతింపుచునుండనయ్యెడలసాక్షాదీశ్వరుండట్లయె
క్కడనుండో యొకభిక్షుకాగ్రణికృపాకళ్యాణుఁడేతెంచి యో
పడఁతీ! సంశయమేల పెంచుకొనుమీ బాలున్మహాభాగ్యమ
య్యెడునీకింక నటంచుఁజెప్పిచనియెన్ స్వేచ్ఛాప్రచారంబునన్
మ॥ అటులాభిక్షుఁడుచెప్పిచన్నపిదపన్ హర్షించియాభామయు
త్కటకారుణ్యమెలర్పగానుచితకృత్యంబొప్పఁగాఁజేసియ
చ్చటిబాలుంగొనియేకచక్రమనుసుస్థానంబుగ్రామంబులో
పటికిందెచ్చినిజాలయంబునఁగడున్ భద్రప్రయత్నంబుగన్
శా॥ స్తన్యాభ్యంగముఖోపచారములనాత్మప్రోద్భవున్ వానిసా
జన్యంబొప్పఁగఁబ్రోచిప్రోచిమరిభిక్షాలబ్ధనానాన్నపా
నాన్యాభీష్టపదార్థముల్ గుడుపుచున్ యాచ్ఞాస్థితిం బెంచియా
వైన్యబ్రాహ్మణసాధ్వియిర్వురకునంతన్ శాస్త్రధర్మంబుగాన్
సీ॥ కణఁగివినుగకతిఁగిక్రీకార్యమెత్తి
సరవినుపనయనాదిసంస్కారములను

ద్విజులఁ జేయించెను త్తమద్విజులచేతఁ
దివ్యవర్చోవిశేషంబుదీటుకొనఁగ.

వ|| ఇప్పగిదినప్పుడంతుక యప్పావలఁగృతోపనీతులఁజేసి యంతఁగొంత కాలంబునకు నయ్యిరువురఁ దోడ్కొని యొక్కనాఁడొక్క దేవాలయంబున మహాపర్వంబగుట యాచ్ఛాద్ధంబుచనినచ్చట శాండిల్యుండను మునివరుండర్భకులఁదప్పక చూచి యిట్లనియె.

శా|| ఓహో! దైవబలంబుచిత్రముగ దా యూహింపఁగర్మంబుతో
నాహా! కూడిఘటిల్లఁగానిఖలభాగ్యాభోగ్యసంసిద్ధికిన్
దేహిశ్రేణికినీకుమారకుఁడుధాత్రీనాథపుత్రుండుభి
క్షాహారంబునవిప్రసాధ్వికిసుతవ్యాపారముంజెందెడిన్

సీ|| బ్రాహ్మణీపుత్రికునితోడ బ్రాహ్మణుండు
బలెనెఁచరియించుచున్నాఁడు భైక్షవృత్తి
హార! హారా! దైవమాయయేమనఁగవచ్చు
ననుచువగజెందునమ్మానిజనవరుండు

ఉ|| డాయఁగఁబోయియాసతికిఁ దంగఁగుమారులుదాను మ్రొక్కియో
తోయజగర్భసన్నిభసుతుండతఁడొక్కఁడుమున్నునాకుఁబ్రీ
త్యాయతబుద్ధినొక్కమునియాసతినెత్తురుగందుబొడ్డునుం
గోయనిదిక్కులేనిశిశుఁగూరిమిఁబెంచితిఁబేర్మిఁబుత్రిగన్

క|| ఈపాపనితలిదండ్రులు ఏపగిదిఁదనర్చువారో? యెట్టిదొకులమున్
మీపరమజ్ఞానకలా దీపంబునఁ దెలిసిమాకుఁదెలుపఁగవలయున్

ఉ|| నావినిమోగదృష్టిమునినాయకుఁడాపసిబాలునావిద
ర్భావనినాథుపుత్రియనవిభుశత్రులచేతిహింసయున్
దైవవశంబునన్మొసలితల్లినిమ్రింగుటయాదిగాఁగన
ప్పావనసాధ్వికంతయునుబ్రస్ఫుటభంగివచించెనేర్పడన్

వ|| అనియానతిచ్చినయద్భుతంబంది యమ్మానినిమహాత్మా! విదర్భుండు విశ్వవిశ్వంభరాభారంబెల్లను సుజ్జగించి యుద్ధంబున నేకారణంబున

హతుండయ్యె బాలకుండు భిక్షాన్నం బేక్రమంబునననుభవించువాఁడిం
క నెట్లురాజ్యాభిషేకుఁడగు నాదారిద్ర్యశమనోపాయంబుపదేశింపవలె
ననిసాష్టాంగప్రణామపూర్వకంబుగా నడిగిన శాండిల్యుండిట్లనియె,

సీ॥ ఈబాలకునితండ్రియిటఁదొంటిభవమునఁ
పాండ్యభూపాలుండుపాత్రబుద్ధి
యుర్విఁబాలింపుచునొక్కనాఁడుప్రదోష
సమయంబులనుభక్తిశంభుపూజఁ
గావింపనవ్వేళగలకలారావంబు
పురినుత్కటంబైనపూజవిడచి
ప్రక్షోభశంకచేఁబఱతెంచివీథిలో
నాప్తుఁడుమంత్రమహాబలుండు

గీ॥ గట్టిపరిపంథిసామంతుఁబట్టితేర
నవ్విరోధినిఖండించియంతమగుడ
రాత్రిభుజియించెనాశివార్చనముమఱచి
యతనితనయుండుమూఢుఁడైయిట్లచేసె

గీ॥ శంకరార్చనకడముట్టనలుపకిట్లు
తండ్రికొడుకులుభుజియింపధర్మమెడలి
నిద్రఁజెందిరియివ్వేళనీచబుద్ధి
కన్నుగానకరాజ్యభోగంబుకతన

గీ॥ అట్టిపాండ్యుండునాతనియాత్మజుండు
నంతనంతముబొందిజన్మాంతరమున
నవ్విదర్భుండునీబాలుఁడైజనించె
మొదలిపుట్టువుశివపూజకొదువకతన.

కం॥ అతఁడురణంబునపడిచెడి హతుఁడయ్యెను నితఁడుకష్టమగుపుట్టువుతో
నతిదారిద్ర్యముగాంచెను గతభవకర్మములుగడువఁగమలజువశమే.

గీ॥ పాపచింతవహించియీబాలుతల్లి

ఛద్మమునఁదొల్లిజామునసవతిఁజంపె
నట్టిదుష్కర్మవశమునగిట్టెనచట
నక్రిశితదంష్ట్రికాటంకవక్రసరణి.

ఉ॥ నీరలజన్మకర్మములఁబ్రీతిఁదలంపఁగనట్టులుండని
మ్మారసిచూడశంకరపదార్చనలేనినటుండుసంతత
శ్రీరమణీయభాగ్యములఁజెందఁగనేర్చునెకీర్తిఁజేర్చునే?
వైరులనార్చునేనిఖిలసర్గఫలస్ఫురణందనర్చునే?

ఉ॥ సౌఖ్యముఁజెప్పఁదగన్ నిఖిలసారముఁజెప్పఁ బారలౌకికో
చిత్యముఁజెప్పఁదగన్ శ్రుతివిశిష్టముఁజెప్పఁద మేలుచెప్పఁదగన్
నిత్యముఁజెప్పఁదగన్ వరమునివ్రజగుప్తధనంబుఁజెప్పఁదగన్
సత్యముసత్యమెల్లరకుశంకరుపూజయెతత్త్వమెన్నఁగన్

ఉ॥ ఎవ్వరునాప్రదోషములనీశ్వరుపూజఘటింపఁజొత్తురో
నెవ్వరుతత్కథాకథనమేకమతిన్ వినరుత్సవంబుతో
నెవ్వరుతత్పదాబ్జములకెంతయుభక్తినిమ్రొక్కరజ్ఞులై
యవ్వికృతప్రచారులకునబ్బునునిత్యదరిద్రదుఃఖముల్.

గీ॥ శంకరార్చనకడముట్టసలుపకిట్లు
తండ్రికొడుకులుభుజియించిధర్మమెడలి
రట్టిదియుఁగాఁపయిట్లుదురంతమైన
ఘాతఁబొందిరిపూజార్హకారణమున

శా॥ శంభున్ స్వామిఁబ్రదోషకాలములఁబూజన్ జేయుధన్యుల్ మహా
కాంభోజాశ్వసహస్రకోటివిలుఠద్గంభీరసాదిక్రియా
కుంభవ్రాతముఖాఖిలోత్సవకళాగుంభోర్జితశ్రీలసం
రంభంబొప్పవహింతురూర్జితమహారంభక్రియాత్తంబుగా

శా॥ కైలాసాచలమధ్యరంగమునశ్రీగౌరీమహాదేవినా
త్రైలోక్యైకజనిత్రినాత్మసతిరత్నస్వర్ణపీఠంబుపై
కేళీలోలమనస్కుఁడైకొలువుగాఁగేలించిశంభుండుదే

వాళిస్తుత్యరతింబ్రదోషములనృత్యంబాడునిత్యంబునన్

సీ॥ వాణీమహాదేవివీణెవాయింపంగ
నంబుజోద్భవుఁడుదాళింబుదట్ట
వనజాక్షుఁడుమృదంగవాద్యంబువాయింపఁ
బద్మాపయోజాస్యపాటపాడ
జంభారిముఖసేనజృంభితంబుగఁజేయ
బౌలోమిశ్రీపరంపరలుగూర్పఁ
గమలాప్తచంద్రముల్ కాహళుల్ పొసఁగింప
మునివరుల్ జయజయధ్వనులుబెనుప

సీ॥ అఖిలదేవగణంబులండ్డందఁబణవ
పటహఝల్లరిఝర్ఝరీపటుమృదంగ
డమరుధక్కాహుడుక్కాదికములు నెఱప
నపరసంధ్యలఁదాండవం బాడుశివుఁడు.

కం॥ సురసిద్ధసాధ్యవిద్యాధరగంధర్వాప్సరలుపన్నగోరగకి
న్నరఖేచరేంద్రులీశ్వరు శరణొందుదురా ప్రదోషసమయములందున్

గీ॥ శంకరుఁడుదక్కఁగ ప్రదోషసమయములను
శ్రీపతివిరించిముఖ్యులర్చింపలేరు
శివునివిధ్యుక్తినపుడుపూజించుఘనున
కఖిలదేవతలుప్రసన్నలగుదురట్లు!

శా॥ ఈనీపుత్రుఁడుపూర్వజన్మమునసాధ్వీ! బ్రాహ్మణుఁడయ్యువి
జ్ఞానప్రక్రియయున్ సుకర్మములుయజ్ఞంబున్ కడున్మానిదు
ర్దానస్వీకరణంబునంధనరుచున్ దద్దోషభావంబుచే
దీనత్వంబువహించెనీకరణిసందేహంబులేదెంతయున్

గీ॥ అయిననేమయ్యెఁగనుకదైన్యంబువాసి
వర్ణితైశ్వర్యపదవిగావలసెనేని
శంభునీబాలుఁడుప్రదోషసమయమునను

పూజనొనరింపుమరుగాతఁబుణ్యబుద్ధి

వ॥ అనియానతిచ్చిన నమ్మునీంద్రునకు నమ్మగువ భక్తిపూర్వకంబుగా సాష్టాంగదండప్రణామంబుసంధించి మహాత్మా! పరమేశ్వరుపద్రోష కాలపర్యర్చనాప్రకరణం బెవ్విధంబానతిచ్చి కృతార్థులఁజేయవేయని యడిగిన నిట్లనిచెప్పఁదొడంగె.

సీ॥ ఉభయపక్షములఁద్రయోదశితిథియందుఁ
బగలభుజింపకపద్మబంధుఁ
డస్తమింపకయున్నయపుడెస్నానముదీర్చి
ధవళవస్త్రంబులుదాల్చినిష్ఠ
సంధ్యాజపంబులుసంధించిశివపూజ
నారంభమొనరించియభవునెదుటఁ
బాత్రోదకంబులఁబ్రవిలేపమొనరించి
ధౌతాంబరాదులస్థలమునందు

గీ॥ మంటపముదిద్దిఫలపుష్పమణివితాన
లలితనవపల్లవాదులలంకరించి
పంచవర్ణకములచిత్రపద్మమొకటి
యచటలిఖియించియాచెంతనధివసించి.

వ॥ స్థైర్యాసనుండై.

కం॥ పూజోపకరణవస్తువ సమాజంబాయత్తముగనమర్చుకతగన
వ్యాజమతితోడఁబీఠము యోజింపఁగవలయునాగమాచారమునన్

సీ॥ అంతఁగ్రమమ్మునవాత్మశుద్ధియుభూత
శుద్ధియుఁగావించిసున్నలుద్దగు
బీజమంత్రంబులుబెనఁగిప్రాణాయామ
ములుమూఁడొనర్చియవ్వలనుమాతృ
కాన్యాసముఘటించికడఁగిమానసవీధి
పరమశివధ్యానపరతఁజెంది

గణనాయకునకుదక్షిణభాగమునఁ మ్రొక్కి
యుత్తరస్థలిగురునుపచరించి

గీ॥ యట్లహాస్త్రోరువులనుధర్మాదికముల
నయ్యధర్మములనునాభియందుఁ బార్శ్వ
ములననంతాదులకుమ్రొక్కిముదితహృదయ
సిద్ధమంత్రోత్తములవిశ్వసింపవలయు

వ॥ ఆధారశక్తియాదిగాఁగల యఖిలస్థానంబుల జ్ఞానాత్మకంబగు నాగమోక్త్యనుక్రమంబునవిన్యసించి సాంగుబోధితంబును నవశక్తిమయంబుననగుహృత్పద్మంబున

సీ॥ చంద్రికోటిప్రభాచకచకోన్మిషితాంగు
శశిఖండకళికాప్రసన్నమౌళి
పింగజటాజూటరంగన్మణికిరీటు
మిత్రశీతకరాగ్నిచిత్రనేత్రు
గళమూలతలనీలకాకోలమృగమదు
నుజ్జ్వలవ్యాఘ్రచర్మోపవీతు
హారిణీపరశ్వచ్ఛవరవాభయకరాబ్జు
దోరంతరవిలంబితారహారు.

గీ॥ కంకణాంగదముద్రికాకింకిణీక
భాసమానాంగురత్నసింహాసనస్థు
నేకభావంబుతోవేరువాకులుడిగి
శ్రీమహాదేవుధ్యానంబుసేయవలయు.

సీ॥ ఉదయార్కబింబనిద్యుజ్జపాకుసుమసం
కాశలలాటంబుకలిమితోడ
బాలేందుకళికతోసిలకుంచితకుంత
లాలితమణికుండలములతోడ
ధాగధగీరత్నదర్పణాయితకపో

లస్ఫురన్నఖకమలంబుతోడ
కమనీయముఖచంద్రికరకణంబకగళ
స్పందస్మితామృతస్యంద బిందు
సీ॥ రాజితోడనుదారహారములతోడ
దివ్యచందనచర్చితదివ్యమాల్య
దివ్యరత్నాంబరాదిదేదీప్యమాన
మూర్తితోసంతతానందమూర్తితోడ.
సీ॥ పాశవరాంకుశాభయద్హస్తములతోఁ
గమలకుట్మలకరాగ్రములతోడ
కంకణాంగదముద్రికాగుళుచ్ఛములతో
దంద్రశూకపరిచ్ఛదమ్ముతోడఁ
గుచకుంభయుగభానకుంచితాంగంబుతో
నుతరత్నమేఖలాలతికతోడ
ససమానవజ్రతులాకోటియుగళితో
కిలకిలధ్వానకింకిణులతోడ.
గీ॥ నాత్మనాయకునర్ధసింహాసమున
నైక్యమైచాలఁజెన్నొందనధవసింప
నమ్మహాదేవసకలసురానుతాంఘ్రి
ధ్యానమొనరింపవలయుఁదాదాత్మ్యబుద్ధి
వ॥ ఇవ్విధంబునసదాశివుధ్యానంబుచేసి న్యాసక్రమంబున నంగంబుల యందుగంధపుష్పాక్షతంబులు పంచబ్రహ్మమంత్రంబులనలంకరించుకొనిమూలమంత్రంబునఁబుష్పాంజలిత్రయంబుహృదయాను బంధంబుసేసి మరియంతట మంత్రరాజంబున బ్రహ్మపీఠంబున లంకరించిపిదపఁగృతాంజలిపుటుండైయమ్మహాదేవునాత్మధ్యానమొనరించి దరిద్రులగువారు ఋణశాగ్భాగ్యదారిద్ర్య దుఃఖశోకభయపీడాదిహరార్థంబునుముముక్షులు మోక్షంబునుయథాభిలషితంబుగాసంక

ల్పించియంతభక్తవత్సలా!భవబంధవిచ్ఛేద!భద్రమయ! భవానీసహి
తంబుగానరుగుదెంచుమని ప్రార్థించి క్షేత్రేశునీశుఁగోణంబునఁ బ్రార్థిం
చివాస్తుపదివాగ్దేవికాత్యాయనిధర్మజ్ఞానవైరాగ్యంబులనయోక్తంబు
లుగానగ్న్యాదికోణంబులఁయజించిబంధువిసరకంబులతో నధర్మా
దులఁబూజించి మాతృరూపంబులనాలుగుదిక్కుల నుమధ్యంబుననుస
తాంకంబును మంత్రంబునుతంతు రూపంబుసనాది గుణంబుల గు
నూర్ధ్వచ్ఛదంబుల మాయావిద్యాలక్ష్యలఁ బంచాక్షరంబునఁ బూ
జించి యాచుట్టుమండలత్రయ కళాపద్మపద్మకేసర కింజల్కం
బులఁదారాక్షరంబులఁబూజించి యమ్మండలమధ్యంబుల జ్యేష్ఠలక్ష్మీ
రౌద్రులన భగాదులనలుదిక్కులనైనను వామాదినవశక్తులస్వరయు
తంబుగాఁబూజించి యద్మధ్యంబుబీజత్రియాద్యంబగు పీఠమంత్రంబుం
బూజించి మూర్తిశక్తులణిమాదిసిద్ధుల నింద్రాదిదేవతల వృషభక్షా
త్రపాలక చండీశదుర్గాది స్కందనందిగణేశకుమారుల స్వస్వలక్షణ
లక్షితులఁబంచబ్రహ్మమంత్రంబుల ప్రణవకహృల్లేఖాది మంత్రంబుల
నంతరంగమంత్రంబులఁ బూజించియంతి నుమామహేశ్వరులఁబూజిం
చి యేవంవిధానంబునాయత్తుండగు తేజోరూపుసదాశివునుమాసహి
తునుపచారంబులఁ బూజింపవలయు.

కం॥ పంచామృతఘుటకలశస మంచితశుద్ధోదకములనభిషేకములన్
మించుగనొనర్పవలెన ప్పంచాస్యునిరుద్రసూక్తపఠనంబులతోన్

సీ॥ వివిధమంత్రాంతరవృత్తితో బీఠార్ఘ్య
పాద్యాచమనమధుపర్కయజ్ఞ
సూత్రవాసనగంధచిత్రభూషణముఖ్య
సకలోపచారముల్ సంఘటించి
కల్హారమందారకర్ణికారపయోజ
మాలతీమల్లికామధుప్రసూన
హృత్యపామార్గబిల్వాంకురదోణదు

త్తూరాదికుసుమసందోహములను

గీ॥ పూజలొనరించి ధూపంబు బొందుపఱచి
దీపమర్పించి మోదకాపూపపాయ
సాన్నదధిమధుశర్కరాద్యములతోడ
హృద్యముగ నీయవలయు నైవేద్యమంత

గీ॥ అటహవిస్సునగురుయోజితాగమోక్త
విధినిఁబూజించి దీపార్తి వెల్చి మరియు
బురవిభేదికి ధూపతాంబూలముకుర
చామరచ్ఛత్రిముఖోపచారములను

కం॥ సంతుష్టినిఁ జేయందగు నింతటికిని దానశక్తుఁ డేని దృఢాత్ముం
డెంతటిమాత్రమొనర్చిన నంతటికిని గాచు శంభుఁడతిసులభుండై

గీ॥ ఈవిధంబునఁబూజించి యెలమినంగ
భూతగణనాథముఖ్యులభువనపతులఁ
బ్రార్థనమొనర్చియుంతటభక్తిఁ బ్రదక్షి
ణముగ సాష్టాంగమెరఁగి సన్నహనబుద్ధి

సీ॥ జయ ఫాలలోచన! జయ పాపమోచన!
జయకరుణాపాంగ! జయసితాంగ!
జయ శేషభూషణ! జయ దైత్యశోషణ!
జయ మేరుకోదండ! జయయఖండ!
జయ పార్వతీనాథ! జయసంతతోత్సేధ!
జయజగత్ప్రాణేవేశ! జయమహేశ!
జయకోటిరవితేజ! జయభక్తసురభూజ!
జయసర్వధాతేయ! జయఅజేయ!

గీ॥ జయసురాధ్యక్ష! జయపంచజనవిపక్ష!
జయవిరూపాక్ష! జయమౌనిసంఘపక్ష!
జయమహోత్తుంగ! జయసర్వసన్నిషంగ!

జయ మహాలింగ! జయ శ్రితిసత్తురంగ!

సీ॥ సకలపాతకకోటిసంక్షయంబొనరించి
దారిద్ర్యదోషంబుదలఁగఁజేసి
భూరిమహాఋణభారపీడనదల్చి
శోకనాగములనిరాకరించి
దుస్తరగ్రహచారదుర్గతుల్ పెడబాపి
సకలసంసారపరిశ్రాన్తినన్ను
దయఁజూడుమనుచుఁ బేదఱికంబు బాపియు
నాయురారోగ్యరాష్ట్రాభివృద్ధి

గీ॥ బలసమున్నతిశాత్రవభంజనంబు
నత్ప్రకాశంబుజయలక్ష్మి సస్యవృద్ధి
గలుగునంచునునృపులు మోక్షంబెయొకటి
ధీరచిత్తులుగోరి ప్రార్థింపవలయు

చ॥ తుహినమయూఖశేఖరుఁబ్రదోషమహాసమయంబులందుని
మ్మహిమభజించిబ్రాహ్మణసమాజము భోజనరక్షణాదులన్
బహుళముగాయజించిననుఁబాపపుపేదఱికంబుబాపని
మ్మహికిమహేంద్రుఁడోయనఁగమర్త్యుఁడుగాంచునుసర్వసంపదల్

శా॥ ఆలోకించిశ్రుతిస్మృతిక్రియలఁబ్రాయశ్చిత్తముల్ లేనియ
బ్బాలాగ్రాతృధనాపహారజయపాపంబొక్కటిందక్కగో
పాలబ్రాహ్మణహింసలాదిగమహాపాపోపపాపంబులం
గూలంగొట్టునుశంభుపూజమహిభృన్మౌళీశనిప్రాయమై

గీ॥ సకలజీవులకిదిరహస్యంబుసూవె
యందుసందేహమొకయింతయేమివలదు
తుహినకరఖండమౌళిఁబ్రదోషపూజ
వివరపఱచితినీకునోవిప్రసాధ్వి!

కం॥ ఈదారకులేఁజెప్పిన యీదేవుప్రదోషవేళలర్చనసేయన్

శ్రీదనరిసకలసుజనాహ్లాదముగామించఁగలరనంతవిభూతిన్

క॥ అని యీవల్లి మ్మునితో ననునయమృదుమధురభణితి నా సాధ్వీపునః
పునరభివాదనపూర్వక మనుమతి నిట్లని యొసంగ శ్రీమాయత్తమతిన్

సీ॥ నేను నీబాలుఁడ నేఁ డుకృతార్థుల
మయితిమి మీచరణాబ్జయుగళి
దర్శించు మాకాశ్రీనాథనాస్వాస్థ్యపీఁడునా
సుతుఁ డుదేనుంగాన సుప్రతుఁడు పేర
నీరాజదారికుండిట ధర్మగుప్తుఁడు
[illegible] నా చేతఁ బెంగినాఁడు
మీకింక నేల మసూయ కీర్వ్యాయుఁడ వీవు
మనుష్యధర్మగుప్తు పేరా మానినాథ

గీ॥ యనుచు [illegible] పెట్టి [illegible]
[illegible] మూర్తి
తై [illegible]
[illegible]

మ॥ [illegible] చేఁగుమారకులు [illegible] శంక రా
[illegible] దేహా చే [illegible] లై
యు [illegible] దేవసద్మంబువా
[illegible] త్మాహులై

ఉ॥ చేరి [illegible] లక్ష్మీ [illegible] నాదినాండియున్
భూరి [illegible] నిష్ఠులై
కూరిమిఁబూడ నీయుచు [illegible] ధనసిద్ధిఁ గోరుచ
[illegible] నాళ్లు నెలలు [illegible] యెుఁ [illegible] రంబునన్

గీ॥ ఒక్కనాఁ [illegible] క్కయుండు
స్నానమాడంగ నేటికిఁ జనియుచుండు
ఘటితనిర్ఝరఘట్టసంఘట్టనముగ

గొంతయురలిసతత్త్రీరకుహారవాటి

గీ॥ ఒక్కని క్షేపమబ్బిన నుత్సహించి
యుభయకుశలావలంబుగా నాత్మ నెక్కొంగి
తన్మహానిధికలశంబు దగినయుక్తి
నింటికిని దెచ్చె నెవ్వరు నెఱుఁగకుండ

ఉ॥ తెచ్చినఁ దల్లి సంతసము దేలఁగ నంగఁ గాని మాటిమాటికిన్
గ్రుచ్చి కవుంగిలించికొని కూర్మిఁ గుమారుని కంభపూజకున్
మెచ్చి నృపాలసూనునకు మేలొనఁగూడుట మొప్పలించి యే
హెచ్చుము లేని సొమ్ము మిసిఁబుత్రుల నిప్పుడఁ బెంచ్చియుట్లనే

గీ॥ పెద్దలార్జించిన ధనంబు పిన్నలకును
బంచికుడునంగ వచ్చుట పాడిగాన
అన్నదమ్ములు మీరలిద్దఱు నెల్ల
నెంచి భాగంబుగాఁ జేసి పంచుకొనుఁడు

గీ॥ అనిన భూసురపుత్రుఁడనుమతించె
క్షత్రియాత్మజుఁడా మాట సమ్మతంబు
గాక తల్లితో నిట్లను గలగభీర
ఘనఘనాఘనగర్జనాగపగళోక్తి

కం॥ అన్న తన సుకృతావశమునఁ గన్న ధనముఁ బంచనేల? గోరిమఁ బం
డెన్నఁడును గనుము మనో నుఁకు నానాటికిఁ జబ్బగాక యుభయశుభంబుల్

గీ॥ అని జనని నన్ను నేర్పున ననునయించి
భాగము వరింపఁ జేయ్యె భూపతిసుతుండు
మనుజనాథాన్వయంబు బ్రహ్మస్వమునకుఁ
జిన్న మెత్తురునైన సహింపదు నెల్లు

వ॥ ఇవ్విధంబున యథాభాగంబుగా విభాగంబునకు నంగీకరింపక యు జన
నిమనోరంజనంబుగా నగ్రజానుమతంబున యథావిభవోచిత గంధ
మాల్యాంబరాభరణ పూజోపకరణంబుగా సంభావించుపు సాంబ రెమ్య్ర

మోదంబున నిరస్తసమస్తోపాధిక శ్రీమన్మహేశ్వరారాధన తత్పరుండై
యుండ నొక్కసంవత్సరంబు గడచుటయు

తే॥ కట్టవిరుపులు సేయక మట్టసమున
నెట్టుకొని వేడ్కనోములకుఁ బెట్టఁగుడుపఁ
గట్టఁగా నేర్చె మాసాధ్వి కాపురంబు
సిరులు ముచ్చట చక్కఁగ సేయు మండె

సీ॥ ప్రాఁతముల్ గనిపించు శుభసితాంబరములపైఁ
గుంకుమాగంధంబు పొంకపఱచి
యచ్చచందురుభాతి హెచ్చుగంధంబు బెట్టి
వలిపెసొక్క పైదోవతుంగఁ గట్టి
వెన్నెలపోరవంటి వెలిపట్టుపచ్చడం
బందంబుగా మేనఁ హత్తుకొలిపి
కంఠపీఠికలపై కట్టాణిముత్యాల
సవరిగా రుద్రాక్షసరులు దాల్చి

గీ॥ సరసను బ్రవాళదర్భాగ్రచారుగుప్పు
లర్పిసే దేవతులపొల్కి నల్లిబిల్లి
చూపఁజూడఁగ నానాఁటనీవు దేలి
పరమమాహేశ్వరుల నేత్రపర్వమగుచు

ఉ॥ అంతవసంతకాంతము ననంతరతాంతలతాంతసంతతి
వాసంతమరంతరాంతర నిరంతరరంతుమదాళికాంతకాం
తాంతగరుచ్చిరంతమరుదంతర యాంతగఁ గంతువంతిసా
మంతమునంతయంతరుచిమంతము బొల్చె సమంతకాంతమై

కం॥ మధుమధుకుసుమనిచకల మధుపాసక్తి మధుకిసల కేళిమత్తమరాళ
మధురవిసలీలమానసమై మధురవమునఁ గరముఁ జేసె నతిఁ గాంతులకున్

సీ॥ గంధంగోములు పూసెఁగ మితముక్కినలు మోపెను
గలయదీవులు పూసెఁగంతుఁడేస

జగముపుప్పొడినిండెజనములచవినిండె
జలజాతములుబంభజాజియొండె
ద్రిపములదుప్రిలనుంచెఁద్రుదువులుజిగిరించెఁ
దగపాంథులగఱచెఁద్రమిగృశించె
నెడవిరహిణిదూలెనిప్పలఫూగాలె
నెండమాఫ్రలువారిత నెవియుఁబేరిల

గీ॥ నవనినెఱవారిసెసీడలై సూసవారె
సిద్దరరుగాల్చ వేడిమిపొద్దుమించె
ముద్దముమృగముఁబొందనాముని జెలఁగె
మరియుసతులకుఁబతులకుమదిగలఁగె

సీ॥ వల్లరీరజ్జుసంవల్లితస్ఫుల్లసు
పాపహాత్రాంకురపాళిగాఁగ
మకరంవనిష్యందమదమధుపచ్ఛలనాజ
వాటికేసగుల్ఫ్ర కోటిగాఁగ
గుల్మకీర్ణతతిలుతకుప్పసుమగజంచిత
నిలమునేజోవాజికులముగాఁగ
బల్లసపరిసవసంపన్నక్రగశాఖ
తతులుచిత్రధ్వజవ్రాతగాఁగ

గీ॥ ప్రసవడభినవకసలయాగ్రసలసన
కంతకలకంఠకాకలీకాపాకుహూహుహ
కహులసినాద బృహద్వాదకాఁబుగాఁగ
విపినములుపొల్చెమన్మథుని సలట్ల

మ॥ శుకముఖ్యద్విజపంక్తిబొందుగ...సుబ్యక్తనానాగసు
ప్రికగోచ్ఛేదముగాపోమాఘుకచంచద్యంబూఁదోపల్లన
ప్రిక్రుతీరాగముజెందనేకప్రియమహారణ్యానియాకొమ్మప
దికనింపేమనువానిగాజదివెమొందేతతిప్రియాజాతులక

ఉ॥ ఆమనిమజ్జగంబులకునామనియోగతిసొంపుమీఱఁగా
నామనుజేశనందనుఁడునాథరసాసురపుత్త్రికుండునా
గామని[illegible]వాఙ్నఖస[illegible]నోహరవేషులైనవో
గామమున పేర్వరిస్తనగాయమాలైకసంభ్రమంబునన్

సీ॥ గాఁ[illegible]గోయిలకూఁత[illegible]నాహా
[illegible]లతాంచలాంగుళ్ళచూచుచుఁ
పలయుశాఖాభుజంబులత్రిపనవసంత
లక్ష్మిస్రతమునఁజేసెఁజేరఁబిల్వంగనరిగి

సీ॥ మద్దలోలమ్మృగనాభిమదసంకుమదరేఖ
ఘుమఘుమవాసనల్ గ్రుమ్మరింప
ఘనసారపరిపక్వఘనసారశరుకోటి
జలజలకెప్పుపూవులుకులుకు
గుజ్జమ్రామిడిపండ్లగుంజపుంజగుంజలు
బోటుబోటుపూఁదేనె[illegible]య
[illegible]లశాఖశాఖాగ్రక్రేం
[illegible]ధ్వానంబుగులకిరింప

గీ॥ [illegible]సంవసంబిలజలజగమ్మ
పోక్కటికనిట్లు[illegible]నదించెనొక్కయునఁగ
మిక్కుటపుఁజక్కఁ[illegible]సమునఁజొక్కమైన
రయొక్క వనమునకు[illegible]చినకొక్కమరులు

కం॥ నానానవసూనాసవఘానసంధానానధానతరశిభ్రమకీ
తానాయితగానామృత[illegible]నామృతహాస్యలగు[illegible]

వ॥ కొంతమాంసంబుచనిచని మున్నట

సీ॥ పన్నిటియగడితల్ పన్నినసుం[illegible]పొన్న
నున్నపుప్పొడికోటదిన్నెలోన
గంజారమునరంటికంబముల్ నునుపైన

యల్లిబిల్లిగఁదీఁగెలల్లుకొన్న
మల్లెపూఁబొదరిండ్లమరుగులచిగురుసిం
గారంపుమావిబంగారుమేడ
గమిఁగజ్జఁబలుగొజ్జఁగలసమూహములుగ్రాలు
దీర్ఘైనద్రాక్షపందిరులలమిన
గీ॥ చాలుసంపెంగప్రాకులచక్కఁజొక్క
మైనపూఁదేనెమడుగులయడుగులయెడ
నిశితకలకంఠకలకంఠనీలకంఠ
శుకశుకీభృంగములయాటపాటయు [illegible]
మ॥ గమిఁగాసంతకుసుమున్న చెన్నలరఁ [illegible]ంబుకా తామసుల్
గమనీయాకృతులేక [illegible]గనుత్సంగాంబుపొంగారఁగా
సుమతుల్ గో[illegible]
దమితో నా[illegible]
సీ॥ అలివే[illegible]
[illegible]
[illegible]
[illegible]
[illegible]
[illegible]
[illegible]
[illegible]
గీ॥ రాజబింబాస్యయుకితుకరహస్ఫూర్తి
గళితహిమవారిబిందులెల్లఁగలయఁజల్లె
గజగమనవారు నిజహస్తకాండముగని
మెట్టదామని తొంగుమని చుట్టుదరిగె
చ॥ కొడుకక యొత్తకుంజగృహగోళమువోద్ధిక[illegible]

గుదిపుష్పగుత్తిఁ గోయనొకకోమలి కెంజిగురాకటంచున
మ్మదితారింబుగోటికొనముక్కున నొక్కి సఖిం జిదిలిట్టిదిక్
మది నెఱుఁగం బ్రబోధలుమాటలనేర్చెనటంచు నాకెయుక్

శా॥ పుష్పాదిం గెలఁజూగుటుయ్యాలలుగాఁ బొందించి బింబాధరో
ష్ఠీవర్గంబులు దూఁగులాడఁ దొడఁగెన్ శృంగారవారాశిలో
నావిర్భావముగన్నయుయ్యెలలు తారై ఫేనబంగారికే
ళీవాహంబులనెక్కి యాడుకిన్నరియూహ కింగోర్కి వాహ్యాళిగాన్

వ॥ మఱియుందమలోన

చ॥ అనుచున నేకభంగులవిహారము సల్పుచు నామృగాక్షులన్
గనుఁగొని యుంతసంచి వదంతుఁ గిరిక్కడనంతటనిల్చి ధర్మగు
ప్పసింతయ గట్టిపల్పె సుపుష్పముల వాకలఁజూచి నేపుదో
ననుకొక కేళికెలదని నార్ద్ర ... భారవ్యధ ... చ్చుటన్

గ॥ కింటుపికాళి ... లు ... లు ... వసమున్ బ్రమంబునన్
జలమున సుఖకేయుడు ... చక్కఁగని ... యోగి నైనఁదే
త్యు ... పతికి సాక్షి ... సుఘూర్ణసమానుగ ... పాతము
స్త్రాష ... మనుచు ... చేఁకి ... భంగులన్

కం॥ కాపుర ... పలుపుల ... వెలఁ ... కేఁ ... జనుటయనుచితముగ దా
యుఁ ... ఘా ... నులు ... వసనాభ ... మున్ ... యులకున్

కం॥ అని ... విని ... రిని ... ఁహసునుం ... వేసుక తోన
న్నుసి ... లంగ ... సని ... దర్పకవశుండై

ఉ॥ గిబ్బిపిఁఁబుంచువాలు ... లిగన్నలుపుత్తడిమేనుగుత్తపుం
గుబ్బలు దియ్యమోవి నను ... సము ... చుమించునై
యుబ్బమిడి ... గుగల యుగ్మలులకకటజ సియుండఁగా
నబ్బరపాటుతోడ నమాహా! పరిరింపక పోవవచ్చునే

చ॥ అనుచున నేకభంగులఁ బ్రియంబున వేఁడుక బుట్టనెంతఁజే
ప్పినధరణీసురాత్మజుఁడు ప్రీతమనస్కుఁడుగాక రాకత

క్కిన నెటులైఁ జేరి పరీక్షించెదఁ గాంతలనంచు వేడ్కనె
మ్మనమునఁ గ్రమ్మ నా నృపకుమారకుఁ డొక్కఁడు వచ్చెఁ జేరఁగన్

ఉ|| చేరఁగ వచ్చు నా నృపతి చెల్వను తిప్పక చూచి వారిలో
సారసనేత్ర యోర్తుక ససంభ్రమ మొప్పఁగఁ దోడికాంతలం
దూరవనీవిహారములఁ ద్రోవలఁ ద్రిమ్మర నేర్పు నేసి శృం
గారపుఁ బొంగుతో సమరుగాఁగ మదగ్గర చూచు వేడుకన్

ఉ|| కౌను సియాడఁ గొప్పదల గబ్బి చనుంగవ చెంగలింపనె
మ్మనునన్ కనిబ్బరము మెట్టుపిఱుందు నటింపఁ జెక్కులన్
లేనును జెమ్మటల్ నిగుడ లీలఁ దగంజను డంచెహంసికా
యానపదాగ్రహంసకములల్లనవల్లన ఘల్లుఘల్లనన్

ఉ|| మందమదేభయానవలమానమనోగతి నేగుదెంచి యా
సుందరమూర్తి మూర్తిఁ గని సొక్కి వశంబును దక్కి మక్కువం
జందురుఁడో జయంతుఁడో? వసంతుఁడో? కంతుఁడో? యాంతఁదెంచు నా
త్మం దిలకించి చూచి యతితత్పరతం గడుహర్షమొప్పఁగన్

వ|| చూచి యిట్లని వితర్కించె

గీ|| అలరుదేనెల నభిషేక మాచరించి
కోరి రమయు మాధవుండు క్రొన్ననలఁ బూజ
సేయ శంభుండు కరుణించి సిరికతండు
మగుడ సాక్షాత్కరించిన మన్మథుండు

ఉ|| చూచితి యక్షపుంగవులఁ జూచితిఁ గింపురుషాన్వయేంద్రులన్
జూచితిఁ బన్నగోత్తములఁ జూచితిఁ జారణసిద్ధపంక్తులన్
జూచితి ఖేచరప్రతతిఁ జూచితి సాధ్యుల నెల్లవారలన్
జూచితిఁ గాని చూచితినె సుందరు నివ్వగవాని నెందులన్

ఉ|| కెందలిరాకు పాదములు కేళ్ళుఱుకున్ నిడువాలుగన్నులున్
కందని చంద్రమా మయనఁ గాఁదగు ముద్దుల మోము తేనియల్
చిందెడు కావి మోవియును సింగపు నెన్నడుముం దళుక్కనం

గుంద్రనమీనఁ మేనుఁదళుకొత్తు మనోభవుఁ డీతఁ డెవ్వఁడో

సీ॥ ఆయందమాచందమారామునఁబ్రహాసము
నాసింహాసంహాననాభీగామ్య
మానసమ్మోగమురీతియూని మ్మోకమ్మోవి
యాదీర్ఘదీర్ఘబాహాదుర్భిశాఖ
కాంల్లవాయితకరయుగ్మమాకంబు
కంఠమాంభుబముధ్వకసకసౌధ
శృంగాయమానాంసశృంగారలసమాన
మానికృపూరసేతాంగినాగుణాఢ్య

సావిలసితవిలాసమాహాసభావ
లలితవిభ్రమసరసతల్లాసలక్ష్మి
నలువయొసంగినీగవచేసినాఁడు
నాటపిసకిఁగిల లెమజ్జగములందు

తే॥ లేనియుపితెక్కుందు నవసరంబున

ఉ॥ గ్రిక్కునకురైస్పృంభొముడికంబును గొట్టలిగాకనా
జక్కుఁగనిత్రిత్రిప్పుచక్కనిపల్కునుబూనిచయ్యనన్
క్కులక్ష్వాహనముసల్లునగూర్దాల్త్రమాలఁగా
ద్రక్కునసనమ్రసంప్రస్వనాన్ప్పమనవ్యభూమణిన్

గీ॥ ఇవ్విధంబునమానునుచేఁబువ్వనేఁడు
ముప్వభూమాణిమదిఁజాలనొవ్వనొవ్వ
యచటికుంజులకుంజగేహాంగణమున
నిలచినాటుంగుండఁజూచియానృపసుతుండు

ఉ॥ పుత్తిసీలిఁగెలెవ చిగురుఁగోడిదియొకెందలినాఁడుగుత్తియో
చిత్తిగునోవ్న్ముకళలఁజెన్నగునివ్వనమైలెలిలక్ష్మియో
చిత్తజుముత్తెంటిగొపిచిప్రనిల్కనోగ్రగొక్కటుంగొనో
ముత్తమయూరమానయుసమానసపసకధానిధానతాన్

సీ॥ చెయ్యంటు నెడ నెల్లఁ జిగురుటు జొంపంబులు
గనుఁగొన్న యెడ నెల్లఁ గల్వకొలను
నడుగిడు నెడ నెల్ల నబ్జరాగపుగనుల్
మెలఁగిన యెడ నెల్ల మించుగములు
జడవ్రాలు నెడ నెల్ల జాతినీలపుసరుల్
వావిచ్చు నెడ నెల్ల వజ్రమణులు
నవ్విన యెడ నెల్ల నవసుధారసఝరుల్
పలికిన యెడ నెల్ల పచ్చితేనె

గీ॥ యూరశృంగారరసము బంగారు కరఁగి
కాంతగాఁ బోఁతపోసి పైకసటు దీసి
మెరుగు నెఱఁగిడి జీవంబు మెలఁగ నజుఁడు
జేసెనో యట్లుగాక యీ చెలువ మెట్లు

సీ॥ కొమ్మకొప్పుఘనంబు కురులళుల్ నెలనొసల్
సింగిణీల్ బొమలు శ్రీల్ చెవులు నేత్ర
ములు మీలు నాసపువ్వు ముక్కుటద్దముల్ చెక్కు
లిగురధరము పల్లు మొగకరతములు
నబ్జపత్రము నాల్క యాస్యంబు శశి మెడ
కంబు భుజల్ తూండ్లు కెమ్ములు కర
ములు వ్రేళ్ళు పెసరగాయలు గోళ్ళుపూబోరల్
ఘనులు కంకణకదంబకము వెలయ

గీ॥ గిరులు స్తనములు వళులలల్ మరియు ననువు
నడుము నాభి సుడి పిఱుఁదుల్ పుడమి దొడల
నంట్లు పాదులు పిక్కలనుగులంబు జాత
ములు కమఠులు మీఁగాళ్ళు తారలు నఖములు

ఉ॥ ఈ గతి నాత్మ నెన్నుచు మహీవరనందనుఁ డేఁగుదేరఁగా
నాగజమానసైకగతి నంగజుమూర్ఛ్ప్రథ చాలనోఁ వే

వేగఁగరంబెదుర్కొనినవిభ్రమసంభ్రమకౌతుకంబుగా
నాగమభేదముం దొరుగ నర్చన సేయఁదొడంగెఁ బ్రీతితోన్
సీ॥ నవ్యమగు నొక్కపుష్పాసనంబొసంగి
కూరుచుండ నియోగించి కుశలమడిగి
కాంతు నభిరామరూపరేఖాకలను కు
విగతధైర్యాళి వేంది(?)యన్నతియగుచు
ఉ॥ ఎవ్వఁడవీవు నీరజదళేక్షణ యెచ్చటనుండి రాక నీ
కెవ్వరు దల్లిదండ్రులిట కేమికతంబున వచ్చినాఁడవో
యివ్విధమంతయుం దెలుపవే నవమన్మథ! నిండుచందురున్
నవ్వెడు నీ మొగంబు తెఱ నద్యుతి నక్కట వాడు దేరెడిన్
ఉ॥ కమ్మనికమ్మపుష్పములుగా డిచు రుక్కనఁ బొక్కుచుండు నే
అమ్మక చెల్ల! నీ తలిరుటాకులవంటి పదంబు లెట్టుగా
ద్రిమ్మర నేర్చె నిట్టి పువుఁబవలత్రోవల మేనుగంద దే?
యిమ్మద రెక్కత్రమ్మెరలు దూరొని తాఁకఁగ నివ్వనంబునన్
ఉ॥ నావిని తావిఁ దర్పనృపనందనుఁడెట్టులు యుంతెల్లిదండ్రులున్
దైవవశంబునం జనుటఁ ధాత్రియు రాతుల సంక్రమించుటన్
జేవదొలంగి తాను వనసీమకు వచ్చుటయున్న గాఁగని
ట్లావని తావలంసమునకిప్పుడు దగ్గఱిఁ తెయుఁ జెప్పి కమ్మరన్
వ॥ సాభిప్రాయంబుగా నిట్లని యె
కం॥ నీ వెవ్వర వెవ్వని సుత వీవని నొక్కతె తిరుగ నేక తమున నీ
భావమున నేమి తలఁచితి వేవాక్యముఁ బలుక నుత్సహించితి వబలా!
గీ॥ అనుచు నడిగిన మగుడ నిట్లని యె నతివ
ద్రవిణుఁడను పేరఁబరఁగు గంధర్వవిభుఁడు
కాలకంఠుని భటుఁడు నన్గన్న తండ్రి
యంశుమతి యండ్రు నా నామ మవనినాథ!
శా॥ ఆ నేనిష్టసఖీసమేతముగ నీయారామసీమంబునన్

నానాపుష్పలతాపరిపాకఫలసంతానాభిలాషా సమ
గ్రానందంబున సంచరింపుచును నిన్నంతంతటం జూచినీ
శ్రీనాథ [illegible] గోచరసఖులఁ [illegible] వచ్చితిమి

గీ|| కలయవచ్చితిఁ గన్నులకరువుదీఱ
సొక్కి నీచక్కఁదన మెల్లఁ జూడఁగంటిఁ
గంటిపోవలు నోములకలిమిఫలము
మంటిపూవింటిగొరవంటి కుసుమశరునింటి

సీ|| ప్రాయంబులుడివోని [illegible] తుల
[illegible] మాకుఁ [illegible] ఖులు
చిన్నక్రొన్నెలపువ్వుసిక నిలువ్వ వెనువేల్పు
నకుమారాంగనము మాకు నాటపట్టు
చివ్వచివ్వ [illegible]
పాణిపీఠయుమాకుఁ బలుకుదోఁకు
మాకు వేసవియైన మధుస్పృష్టగురియుచు
సంగీతము మాకు [illegible]

గీ|| చుట్టు [illegible] చెట్లులతో [illegible] బొట్టు
[illegible] యున్న తావుల [illegible] బెట్టు
[illegible] వాగట్టుము [illegible] చెలువపట్టు
లాటపట్టులు మాకు [illegible] యనంగ!

చ|| సకలకళాప్రసంగములు [illegible] నేర్పుగల జేసినాకు మో
మకరపతాకసన్నిభ! సమస్త జనోగిత వేదితావిశే
షకుశలచారుబుద్ధిబలచాతురిగల్గెను దానఁ జూపునీ
[illegible] చమునోఁ భిలాషయుఁ బ్రేచన చేసినట్టు లేర్పడన్

గీ|| నీకు నాయింపు [illegible] నిజము
నాకు [illegible] భావంబు నాటినట్లు
ఇట్టిదైవకృతానోన్యహితము [illegible]

సఫలమగుఁగాక వేవేగ శాశ్వతముగ

కం॥ అనిపలికి సంభ్రమంబునఁ దనచన్నవచికిలి సేయధవళచ్ఛాయం
బనియగు ముక్తాహారము జనపతిసుతుకంఠపీఠిఁ జయ్యనఁగూర్చెన్

సీ॥ కమలాక్షి వైచిన కంఠహారము స్వయం
వరణదామంబైన సిరలుగనుపఁ
బ్రణయాకులుండైనఁ బరిపూర్ణహర్షుఁడై
యాపెక్కిట్లనియెన్నృపాత్మజుండు
సర్వజ్ఞవాదువు సత్యంబు బలికితి
వట్లైన నొకయర్థమడుగవలయు
పితృపరాధీనవు పిన్నపాపవు తల్లి
దండ్రులయానతి తక్కి—తెట్లు

గీ॥ సర్వసామ్రాజ్యములు బాసి సకలధనము
లెల్లఁగోల్పోయియున్నన న్నెనయుమంటి
పోలఁగవివేకమొఱుఁగని గోలభంగి
బాల్యచాపల్యమున నిట్లు బలుకఁదగునె?

కం॥ నావిని చిఱునవ్వడరఁగ నావిచికిలగంధిబలికె నవనీశసుతా!
ఈవైకల్యం బేటికి భావింపకుమన్యథాశుభంబొడఁగూడున్

గీ॥ అనఘ! యీవేళగృహమునకరిగి రేపు
గాక మరునాఁడు ప్రాహ్ణంబు కాలమునకు
మగుడ నరుదెమ్ము చూడుము మగఁడవగుచు
నన్నువరియించునాటి సన్నాహమెల్ల

సీ॥ ఇవ్విధంబున వాంఛ యేర్పడ వివరించి
యవ్విద్రుమోష్ఠి ప్రేయసులు దాను
నాత్మీయగంధర్వణాపట్టణమునకు
నరిగెనిచ్చట భూవరాత్మజుండు
నతిమోదమున శుచివ్రతుఁడు చేరగవచ్చి

మఖిలంబు దెలిపె నయ్యనఘుతోడ
భవనంబు చేరి శోభనవార్త యెంతయుఁ
దల్లితో నుడివి మోదం బొనర్చి
గీ॥ కూర్మి దైవార ద్విజపుత్రకుండు దాను
నాఁడు మరునాఁడు గడపె ప్రహర్షణంబునందు
యంశుమతి యావరించిన యావ్వనంబు
కరుగుదెంచి కుమారుఁ డాశ్చర్యహర్షమునఁగన
కం॥ తనరాక కెదురు జూచుచుఁ దనయింతిబలగంబుతో నెదగి వచ్చియున
వ్వనభూమిని వసియించిన ఘనదర్పితపావ్వ మునిఁ జూచ గంధర్వపతిన్
శా॥ ఆగంధర్వుఁడు నక్కుమారకులఁ దానానందిటంజూచి వే
రాగం బేర్పడఁ జేరఁ బిల్చి విలసద్రత్నాసనాధ్యాసులం
గాఁగా రాముల రంగఁ జేసి బహుసత్కారంబు నర్పించి విగ్
డ్రాగంభీర మృదూక్తి నిట్లని యనాతాలాపసూక్తితో నేర్పడన్
శా॥ కైలాసాచలమధ్యరంగమునఁ శ్రీగౌరీమహాదేవితో
నోలీలా విభులార! నిన్నను శివుం డొక్కండు ఖేలింపుచో నే
నాలోకింపఁ దమ్ము నర్పఁగాఁ జనినఁ నన్నా యీశ్వరుండు ఘనదే
వాళిసన్నిధి నిట్లు బాల్కె నుగ్రాహాయుక్తైక చిత్తంబునన్
సీ॥ ధాత్రీతలంబున ధర్మగుప్తుండను
నొక రాజనందనుం డొకడు గలఁడు
అహితసంహతిచే సమాహతుండగు తండ్రి
పంచసామ్రాజ్యుఁడై కెలసి నాతఁ
గురువాక్యపద్ధతిఁ గోరి యానృత్యుఁ డై
గావించె నుబ్రదోషకాలమునను
దత్పరిభావంబునఁ ద్రతిపిత్రివర్గంబు
నిరతంబు జెందును నిత్యపదవి
గీ॥ యతనికిఁ బుసహాయుంబ వైవహించి

సకలశాత్రవసంఘంబుసంహరించి
కౌరలుసప్తాంగబలములుగుమురుపఱచి
కలిమినిజరాజపట్టంబుగట్టిరన్న

మ॥ అనిసర్వేశ్వరుఁడానతిచ్చినఁ ద్రదీయాజ్ఞావతంసంబుమ
స్తనిరూఢంబుగఁజేసిమద్వసతికంతన్ రాగసీకన్యా
తనయారత్నముసాధ్వియంశుమతిసూత్ప్రేమమిచ్చోటఁజే
ర్చినవృత్తాంతముచెప్పనింతయుశివాసీనంబుమెచ్చంచుచున్

కం॥ ఈకన్యాకుమారుఁడోదివ్యాఖ్యవి యూకానకువచ్చినాఁడనిచ్చెదనీకున్
శ్రీకంఠునాజ్ఞనీవు లోకంబుశణించినిన్నులోకంబెఱుఁగన్

గీ॥ పట్టమేలింతునిజరాజ్యపద్దవియందు
రాజనైయువ్వఘూటితోరాజసంబు
వన్నెమీరంగఁబడివేలువత్సరములు
గడపికడకొంఘులోకంబుగాంచఁగలవు

మత్తకోకిల
సిలకఁజెవినిపాదసేవకు సేవ్యజేంతవస్వాడే
బాలదివ్యనిజాంగమంగళసంగయరోయక యేకడుం
గేళివేడుకతోడనిశ్చలకేవలప్రియబుద్ధితో
శ్రీలనిన్నెవరించిమించుమశేషదేవగణస్తుతిన్

వ॥ అనియివ్విధంబున గంధర్వవిభుండు సర్వంబునేర్పరించి యుద్యానంబున నాఁడవ్వనికినవసుంధరాసంభవునకు నిజనిఖిల గంధర్వలోకసర్వహిత సర్వసన్నాహంబుగా వివాహంబుగావించి వారికర్హంబుగానర్హసారం బులగు నమూల్యరత్నభాగంబులును అనేకంబులగు జాంబూనదాంబ రాభరణంబులను మదోద్దండంబులగు నయుతమదోద్రేకమదేభంబు లును గతివిజితమారుతజవాశ్వంబులగు నయుతకాంభోజాశ్వంబులును కనక మణిప్రతిఘటితారుణతామ్రంబులగు మహారథసహస్రంబులును సఫలి తమనోరథంబగు నొక్కదివ్య రథంబును ఇంద్రాయుధానురూపం

బగుచాపంబును సంభావితమంత్రశాస్త్రంబగు ననేకశస్త్రాస్త్రంబులును నక్షీణ బాణయుతంబగు తూణీర ద్వయంబును సంపాదిత శర్మంబగు సౌవర్ణవర్మంబును సతతరిపుమర్దనాశక్తియును మరియు దుహితపరిచర్యాయుతంబగు కన్యకాదశశతంబును విశేషసాధనంబులగు మహాధనంబులును చతురంగ బలగంధర్వసైన్యసమేతంబుగా నొక్కగంధర్వపతినొసంగినయారాజనందనుండయ్యంశుమతీసమగ్రుండైవిజృంభించెనంత

మ॥ తనయారత్నమునివ్విధంబునను గంధర్వేంద్రుఁడాధర్మగు
ప్తునకుంబెండ్లియొనర్చిసర్వబలసందోహంబునుంగూర్చివీ
డ్కొనినాకంబునకేగియుజ్జ్వలతటిత్కోటీనటత్కూటసం
జనితంబైనవిమానమెక్కిశివునాజ్ఞాభంగిమోక్షంబునన్

సీ॥ ఆధర్మగుప్తుండునంశుమతీదేవి
నుద్వాహమైయామహోగ్రవీర
గంధర్వరథబృందగంధేభసైంధవ
స్కంధసేవకసముత్కరముగొలువ
దృఢశక్తినివిదర్భదేశంబునకువచ్చి
యందలివాహినినడరిత్రుంచి
రణవీధిసాళ్వదుర్ధర్షులఁదెగటార్చి
యఖిలవిరోధులనపహరించి

గీ॥ హితపురోహితమంత్రిసంతతులచేత
శ్రీలుదనరఁగఁబట్టాభిషిక్తుఁడగుచు
హర్షమునరత్నసింహాసనాధిరూఢి
గరిమతోనేలెధాత్రినిష్కంటకముగ

మ॥ అనురక్తిందను బ్రోచిపెంచినయుమాఖ్యందల్లివేడ్కల్ మదిం
బెనఁగంబ్రోచుచుఁదత్సుతుండొకఁడుకూర్మిన్ భ్రాతగాసర్వస
జ్జనవర్ణ్యౌదార్యుఁడుధర్మగుప్తుఁడలరాజ్యంబేలెగంధర్వనం
దనదాఁబట్టపుదేవిగాఁగనయుతాబ్దంబుల్ ప్రమోదంబునన్

గీ॥ వైభవంబునఁబదివేలువత్సరములు
కడపికడశంభులోకంబుగాంచెఁగాన
గడఁగిశ్రీకంఠునిఁబ్రదోషకాలపూజ
జనున కైహికాముష్మికేష్టప్రదాయి

వ॥ ధర్మార్థకామమోక్షములు స[illegible]గా నొసఁగుటకు కరతలామలకంబై
పె[illegible]చుచున్న [illegible]గిరిజా[illegible]నిఁ బ్రదోషకాలకల్పితపూజన్

శా॥ ఈ సూతాఖ్యానము[illegible]వ్యాఖ్యానంబిష్టార్థసిద్ధిప్రదం
బౌ ముద్వృత్త[illegible]బు[illegible]ప్రదోషసాక్ష[illegible]నాంతంబులన్
[illegible]ము[illegible]సంపదల్
[illegible]దోష[illegible]కి[illegible]మునిత్యంబుగాన్

శా॥ ఆ[illegible]! [illegible]చేహా[illegible]త్రి[illegible]
[illegible]రుతత్త్వార్థ[illegible]ఖాత్ర్యయువు
[illegible]లోకములు[illegible]సం[illegible]ఘ్రిద్వయాంభోజసం
[illegible]గుంగదా

చ॥ [illegible]! [illegible]ము[illegible]గిరి చింతితార్థ! శం
క[illegible]! [illegible]సురి! కృత్తివాస! వా
[illegible]
స్వర్గద్వజ[illegible]యుల్లసచ్చ[illegible]స్ఫురదష్టదేవతా

ఉత్సాహము

చంద్రశైలసార్వభౌమచా[illegible]గ్రహా
చంద్రచంద్రికా[illegible]విగ్రహా
చంద్రఖండసాంద్రజూటశోభవిభవగ్రహా
చంద్రమ[illegible]త్యసేనముఖ్యచక్ర[illegible]త్త్యనుగ్రహా

కం॥ శ్రీముద్భ[illegible]నవోలి! కామక్షితిపానుజన్మకల్పితశైవా
రాధ్యాత్మనై వేద్యార్పణ భూమానందాప్తగ[illegible]ముముక్షునిమా

గద్యము

శ్రీమద్వారాసీశంకరకింకర తాళ్ళపాక [illegible] ప్రియంకరకవితాభ్యసన [illegible] మాత్యపుత్ర [illegible] గోత్ర [illegible] ఆపస్తంబసూత్ర [illegible] మేధా [illegible] మనాథ [illegible] ప్రణీతంబైన బ్రహ్మోత్తర ఖండంబను మహా ప్రబంధంబునందు ద్వితీయాశ్వాసము సంపూర్ణము.

———:o:———

కం॥ శ్రీ స్వామి నేని వెల్లమ్మా కాంతా సంభూతా వ్యస్తతద్విజగా
టోక్క [illegible] యమహానశీలుఁడు [illegible] సిద్ధనామము [illegible]

గీ॥ అవధరింపుము శౌనకాద్యఖిలమునుల
కస్తపుణ్యకథాఖ్యానసూతుఁ డనుసూతుఁ
డిట్లని యెనాత్మనాసార విన బలికెఁ
మధుసుధారసధారా [illegible]

సీ॥ నిత్యసంతోషమానసులు [illegible] కల్ప
నాదిమధ్యాంతరహితుఁ [illegible] యోగమాత్ర
సిద్ధపరతత్త్వవిభుఁ సర్వకారణుఁ గనువారు
వారు మోక్షపదంబేలువారు వారు

సీ॥ కామభోగవిరక్తిఁ గమున హేతుకభక్తి
శివునాత్మసంధించు శిష్టమతులు
భోగవాంఛలనైనఁ బురహరు సేవించఁ
బరమసంతుష్టులౌ భాగ్యనిధులు
విషయవాసనలపై వేడ్కయును బరంబు
గోరి శంకరుఁ గొల్చు ధీరమతులు
ఏభావమున నైన నెంతబుద్ధి శంభు
నారాధనము సేయునట్టి ఘనులు

గీ॥ అలఘుసంసారమాయామయాంప్రపంచ

పుత్రమిత్రకళత్రాదిపుణ్యవిభవ
సంపదలు నాయువులతోడఁ జాలఁ దనిసె
యున్న [illegible]
క॥ [illegible]
[illegible] లదే
చ॥ [illegible]
[illegible] భక్తిని సేయువారలై
[illegible] భక్తకోటికిన్
[illegible]
ఉ॥ [illegible]
[illegible] యుపవాసవ్రతి [illegible]
[illegible]
[illegible]
సీ॥ [illegible]
[illegible]
సీ॥ [illegible]
[illegible] బుద్ధి
ధర్మసేతువు మహాతీర్థసాగరములకు
శాస్త్రసర్వజ్ఞమునకు [illegible] చారులకును
శరణాగతులకు నిశ్చింత [illegible]
నిఖిలయజ్ఞములకు నిత్యయష్టి
సర్వపుణ్యములకు [illegible] తికర్త
దనవర్గములకుఁ [illegible] దాత
గీ॥ సకలపాపాపహారభక్తుండు [illegible]
యున్న [illegible] సానుకూల
భామినులయందు బహుసుతవ్రాతతిఁ బడసి

కోరికఁ దపట నొక ముద్దుకూఁతుఁ గాంచె

కం॥ హిమగిరి పార్వతినింబలె రమణీమణి కూఁతుఁగాంచి రాజంబొటఁబూ
ర్ణమనోరథుఁడై తానా సమరప్రభుసిత నామంబునాత్మజ దలంచెన్

చ॥ అ[illegible]కనాఁ[illegible]లో
[illegible]
[illegible]
[illegible]

కం॥ అనియమ[illegible]
[illegible]

కం॥ ఈ[illegible]
[illegible]

సీ॥ [illegible]
దమయంతిలలన [illegible]
భారతీసతి భంగి [illegible]
ల[illegible]
అదితి [illegible]
జానకి [illegible]
చంద్రికా చంద్రాననస్వమనోరమ
రవిరుచిక రశోభి రాజమాన

గీ॥ అఖిలనతి సౌభాగ్య భాగ్య భోగ్యములఁ జెంది
వస్త్రమిరాంగఁబది వేలు వస్త్రపశువులు
బలియుఁ దానాను [illegible]
పరమసౌఖ్యంబులందునో పాధి పొందఁ[illegible]

వ॥ అని నిశ్చయించిన

కం॥ ఈ[illegible]
భూవల్లభుఁడు మహార్హం [illegible]

గీ॥ అట్టిమిడదిట్టయొకవిప్రుఁడిట్టివాఁడొ
తగునపోగదనిసభనుచితంబెఱుఁగక
కతనని[illegible]సంఘూర్ణ[illegible]
బెట్టుగానిట్టుల నెగు[illegible]

వ॥ [illegible]

వ॥ [illegible]

ఉ॥ [illegible]

సీ॥ మదిఁ జాల నిర్వేదమొదవంగఁ జాలక
వినిశుచిస్మితయయి వేగవచ్చి
యాజ్ఞవల్క్యునిపత్ని యైన మైత్రేయి పా
దాంబుజంబులను మరంటి మ్రొక్కి
యడిగనో తల్లి నీయనుఁగులు శరణంబు
జొచ్చితి భయముతో వచ్చితిపుడు
సౌభాగ్యసంవృద్ధిసంపాదకవ్రతం
బెయ్యది యది యానతిమ్ము నాకు
గీ॥ ననుచుఁ గృపఁ బుట్ట వేఁడిన యమ్మగువకు
మానిని బల్కె నిశ్చితమానసయయి
శరణుఁ బొందుము తన్వంగి శంభురాణి
నిత్యకల్యాణి నశిఖండనీలవేణి
ఉ॥ స్నానము దీర్చి ధౌతపరిధానముఁ గట్టియు పాసనంబు తీ

మౌనముబూనినిశ్చలితమానసవయ్యయథోచితంబుగాఁ
బూనికసోమవారములఁబూజయొనర్చిమహీసురాళిస
న్మానితభుక్తిఁదేర్చిశశిమౌళిఁబ్రసన్నునిఁజేయు మేలగున్

సీ॥ అభిషేక మొనరించనఖిలాఘహరణంబు
పీఠపూజనుసింహపీఠపదవి
గంధమాల్యాక్షతఘటనభాగ్యసుఖంబు
లతిసుగంధములుధూపార్పణములు
దీపదానమునఁగాంతిస్ఫూర్తిసామగ్రి
వివిధభాగ్యములునైవేద్యకలన
విపులమహాలక్ష్మికోటీనియోజన
పరిణతిఁజతుర్వర్గఫలవిశేష

గీ॥ అణిమమహిమాదికాష్టవిధాసమాన
శాశ్వతైశ్వర్యసిద్ధులుజపమువలనఁ
గామితార్థసమృద్ధులుహోమములను
భూరిసురతృప్తిబ్రాహ్మణభుక్తినొదవు

కం॥ కావుననీగతినిమహాదేవునిదేవాదిదేవుదృఢనిశ్చయమై
సేవింపు సోమవారము లావేల్పులకిష్టతమముల తిథులందున్

ఉ॥ కోమలిసోమవారమునఁగోరిశివార్చనసేయుమాపదు
గ్రామయఖేదదారుణభయానకదుర్వ్యథలెల్లఁబాపిల
క్ష్మీమదిరాక్షిచందమునశ్రీదళుకొత్తఁగవచ్చునేర్పడం
గామునిపత్నితెల్పిచనెగాథతెరాదృతిరాజపుత్రికిన్

గీ॥ సోమవారంబులందునుమామహేశు
భజనసేయుచుగంధపుష్పపరిదీప
ధూపనైవేద్యముఖ్యాఖిలోపచార
విపరిభోజనపూజానువృత్తిఁబరగె

వ॥ అంతనబ్బాలిక నమ్మహీపాలుండుమహోత్సాహంబున వివాహంబు

సేయం దలంచె

మ॥ దమయంతీనలచక్రవర్తులకు నాత్మప్రోద్భవుండైనయు
త్తమచారిత్రుని కింద్రసేనునకపత్యంబైన చంద్రాంగదా
ఖ్యమహీపాలకలోకచంద్రమునకాహ్వానంబుగావించి సం
భ్రమ మొప్పన్ సుతనిచ్చె గుర్వనుమతిన్ బాంధవ్యభవ్యంబుగన్

మ॥ సిరిచంద్రాంగదరాజపుత్రునకున్ సీమంతినీకన్యకన్
ధరణీనాథుఁడు చిత్రవర్మ తగనుద్వాహంబు సంధించెన
ప్పరికల్యాణమహోత్సవంబు కొలదుల్ వర్ణింపఁగా శక్యమే
ధరనాథుల్ ధర నొందరందఱును దన్మాంగల్యకాలాగతుల్

కం॥ ఆరాజన్యకుమారుఁడు నారీమణి పెండ్లియయ్యు మనంబలరారన్
గారాముసేయు శ్వశురా గారంబున నధివసించెఁ గతిపయదినముల్

సీ॥ అట్లుండ యొక్కనాఁ డానంద మొదవంగ
నతివిభ్రమమున వాహ్యాళి వెడలి
సఖులతోఁ గూడను త్సాహంబుతో నర్మ
దాతరంగిణి నొక్క తరిఁ నెక్కి
అభిలకల్లోలహల్లీసకావర్త
కుంభమహాగ్రాహఘోరమైన
దొక మధ్యపరివాహయుగయోగసరణినిఁ
దగు వేడ్కఁ దాటుచో దైవవశత

గీ॥ మునసి సుడివడి యోడ భగ్నమను బగిలె
దానభట కేళిసఖులతోఁ దత్క్షణంబ
మునిఁగెనా రాచకొమరుండు ముద్దువాఁడు
దరులవారలు నహాహారోదంబు లలర

వ॥ అత్తెరి మహీపసుతపరిమితసైన్యకాంతర హాహారావంబులు ద్వీపంబు
లనిఁ జెనప్పుడా నిమగ్నోద్విగ్నులు కొందరప్పరలోకంబు జెందిరి కొందరు
కైవర్తాదులు మహాక్రూరనక్రదంష్ట్రాక్రకచాక్రాంతిఁ జెందిరి రాజ

పుత్రాదులు కొంద ఱెందెందుఁ జెందక యుందాద్రనవశ్యులైరి అయ్యవ
సరంబున

ఉ॥ ఆగతిచిత్రవర్మవిని యాత్మవిషాదముఁ జాలనొందివే
వేగనదీతటంబునకు వేడ్కనతోనరుఁ బంచిఖేదమూ
ర్ధాగమనష్టచేష్టుఁడయి హా హమహేశ్వర! హామహాత్మ! హా
హాగురుబాంధవత్సల! కటా యిటులొందితి యిట్టిదుర్దశన్

కం॥ అనుచు ననేక విధంబుల మనమోయఁగ వగచుచున్నట్టి మనుజాధిపుఁ గాం
గనికరమొప్పవఁబురోహితజనసామంతాప్తబాంధుజాలము బలసెన్

కం॥ అంతఃపుర కాంతాతతి యంతయు శోకించె నల్లుఁడిట్లగుటకుఁ బీ
మంతిని యనుపమరూపా క్రాంతిందరుగప్తలతిక గతిభువిపొరలెన్

కం॥ అప్పురమువాసులెల్లన్ ముప్పిరిగొనుశోకమోహములుగనిరట్టా
జప్పగిదివగచి మెల్లన దెప్పిరిలెన్ వృద్ధమంతులు దీర్పనొకగతిన్

గీ॥ ఎట్టకేలకుఁ దెలిసి ధాత్రీశ్వరుండు
హితులుదోడ్తేరఁబురమున కేగుదెంచి
యంతిపురిఁ గూఁతుఁ జూచి భుగ్నాంతరంగుఁ
డగుచు విలపించెఁ గన్నులనశ్రులొలుక

శా॥ ఆసీమంతిని భర్తఁ గూర్చి నిజదేహత్యాగముం జేయని
చ్ఛాసంరంభముపూనియుండుట యునాశ్వాసించి నానావిధ
వ్యాసంగోచితధర్మనీతికథలన్ వైరాగ్యమొందింపన
ట్లాసాధ్వీమణి సమ్మతిం జెబిత్రవాక్యాయత్తచిత్తంబునన్

గీ॥ మనుజపతి చిత్రవర్మజామాతకప్పు
డౌర్ధ్వదైహిక విధులు తదనుగతార్థ
గోత్రహితబంధువులచేతఁ బాత్రబుద్ధి
సరవిఁ జేయించె దగ యథాశాస్త్రముగను

సీ॥ ఇంద్రసేనుండు నా చంద్రాంగదుని వార్త
వినిశోక మోహాదివిహ్వలుఁడయి

భార్యాసుహృద్బంధుపరివారకోటితోఁ
గూడియురశ్శిరతాడనాది
వికలక్రియలతోడ వేదననానాఁట
వెఱ్ఱిచందంబున వివశుఁడగుచు
సప్తాంగరక్షావిచక్షణక్రియలెల్ల
నేమరనంతంత నేపు రేఁగ

గీ॥ అతనిదాయాదులదియె సమ్మతమటంచు
కపటభేదమహోపాయకలన మెరసి
యావరించిరి పట్టంబు నానృపాలుఁ
బట్టమహిషులతోఁ జెరపెట్టిరంత

మ॥ మునిభామిన్యుపదిష్టమార్గమున సాంబుంగూర్చి సేవించిని
వనితారత్నము సోమవారముల నవ్యాజాత్మనిష్ఠాప్రప
ర్తనఁ బద్ధాల్గవయోటఁ బ్రోష్ఠమగు వైధవ్యంబుతో మూఁడుహా
యనముల్ నిండఁగ నట్టులుంకెనట యయ్యబ్జాక్షి పుణ్యంబునన్

సీ॥ చంద్రోగ్రాఖ్యానావేశచంద్రాంగదుండను
నల్లనమునుఁగుచు నరుగుదేర
దజ్జలక్రీడావిధాలోలనాగక
న్యాచయంబత్యంతహర్షమొసఁగ
పన్నగాలయమైనపాతాళభవనంబు
చేర్పఁగాఁ జేరె నాక్షితిపసుతుఁడు
గాంచె నందద్భుతాకస్మికసంతోష
సంపాదిసంపత్పరంపరుండు

గీ॥ చంద్రకాంతావళీరత్నశాతకుంభ
గుంభితమనోజ్ఞతరహర్మ్యకుట్టిమప్ర
ఘాణగోపురవప్రశృంగాటకప్రి
ఘట్టమణిపట్టమొకనాగపట్టణంబు

ఉ॥ తన్నగరీసభాస్థలినిఁ దక్షకపన్నగసార్వభౌమున
భ్యున్నతరత్నవిష్టరము హేమోజ్జ్వలదివ్యఫణాగ్రభాగసం
భిన్నమణిప్రభోజ్జ్వలితసర్వదిశాంతరుఁ జారుకుండలో
ద్యన్నవరత్నహారమకుటాంగదకంకణశోభమానునిన్

చ॥ బహువిధనాగకన్యకలు పంక్తిగఁ జుట్టినభావహావదు
ర్వహనవయౌవనోద్ధతలు వన్నెలు మీరఁగ సేవఁ జేయఁగా
నహిపతులాప్తసన్నిభసమంచితవేషులు పెక్కుగొల్వఁదు
న్నహరుచి నగ్నిసూర్యులకు నాటయ సందగు పన్నగాధిపున్

గీ॥ దివ్యచందనచర్చాపరిష్కృతాంగు
నతని వీక్షించి వేడ్క సాష్టాంగ మెఱఁగి
ధీరుఁడా రాజతనయుఁ డుదారబుద్ధి
లేచి యంజలి మోడ్చి గీలించి నిలుచు

ఉ॥ చక్కనియక్కుమారు శుభలక్షణుఁ జూచి వేడ్కతో
నెక్కడనుండి వచ్చితివి యెవ్వఁడవో యని పన్నగావళిన్
జక్కఁగఁ బ్రశ్నఁ జేయఁగ నృపాంగజుఁ డెంతయు నెక్కటి
గ్రక్కున నర్భకుం డమునఁ గంగొని యిట్లను మ్రొక్కి సల్పుచున్

కం॥ కులగోత్రనామవార్తలు తెలియఁగ నీయనుసు దైవవశత దేవరపాదం
బుల సన్నిధానమునకుఁ జెలువుని దెచ్చితిని సామి! చిత్తంబలరన్

క॥ అనవిని పితృకుఁ డొనిం గనుఁగొనని వెవ్వరెట్టిఘనులైనయుం డవే
దుననుండిటుకున్ వచ్చిరి వినియు నిట్టులని యనఘ చెప్పఁగన్

సీ॥ భూమండలంబునఁ గోల్పు నైషధదేశ
మాదేశమునకు రాజల్పకుండు
నలచక్రవర్తి యుజ్జ్వలకీర్తిధనమయుం
తి తదీయతనయుండు సూనుఁ
డింద్రసేనాహ్వయుం డేనవిభుసుతుండఁ
జంద్రాంగదుండను సంజ్ఞవాఁడఁ

గోత్రకోత్రఁగఁ బెండ్లికొమరుండనై శ్వశు
రాలయంబుననుండి యమునయందు

గీ॥ సఖులతోఁ బూతజలకేళి సలుపుచుండ
నారదుఁడు మున్ను నీపూర్వపుణ్యములటకు
సన్నుదయఁ దోడితేర నీసన్నిధికిని
వచ్చినాఁడను దైవప్రవర్తనమున

శా॥ నాజన్మాంతర సువ్రతాచరణపుణ్యప్రాప్తి చేసి పదాం
భోజంబుల్ గనుఁగొంటి మత్పితృగణంబుల్ స్వస్థమై పొల్చుమ
దారిద్ర్యాగ్నియు నీకటాక్షమున దగమె నేఁ ధన్యుండ ధన్యుండని
రావ్యక్తజస్వాంత దురేఖాముఖవాగ్వార్తాధృతింబొందితిన్

గీ॥ అనుచు నిట్లుగ నెంతొ సంబ్రమయుదార
మయియు సంభ్రాంతి మైనయయ్యనఘుపలుకు
విని యమునకు నాత్మ సంబుధ మనుజనాథ
తనయుతో సిట్టులని మునా ముకుందుఁడు

కం॥ చెదరకునకే విప్రుత్రిక ముదితుఁడై నాన్నను దేవమునిఁ దలిలోనే
తెల్పి దని పలుకఁ బూజనియుడు వదినా కొంగఁగఁ జెప్పఁగ మనముల విచారా!

వ॥ అనియుఁ బొగి నారాయణునకునా ధరాస్పృష్టఁ పుత్రిఁకుండా క్షణంబున నిర
పేక్షకంబు గాసిట్లనియె

కం॥ ఏదేవునిత్యోజ్జ్వలభాస్వాదిరజఃప్రకృతితోఁ బ్రజాపతికృతరూ
పోదయమెంగాంచె బకల్యాదిమహాన్మునుఁడగునేయర్చ్యుఁడు మాకున్

కం॥ ఏదేవుఁడఖిలపోషుఁగమహాదేవుఁ డనంగఁ బరఁగు నవ్విశ్వాత్ముం
డాదికనాదియుమాపతి ఆదేవుఁడె శివుఁడు పూజ్యుఁడు భవుఁడు మాకున్

కం॥ ఏవిభుని సాత్త్వికాంశం బావిష్ణువు దాల్చి విశ్వమంతయుఁ బూనున్
గేవల సనాతనుండయి యావిశ్వాత్ముఁడె శివుండు నర్చ్యుఁడు మాకున్

గీ॥ తెలుపఁగ విధాత కెవ్వఁడు దావిధాత
కారణంబుల కెవ్వఁడు కారణంబు

తేజములకెల్లఁబరమమౌ తేజమెవ్వఁ
డట్టిశంభుండె గతిమాకు నన్నియెడల

ఆ॥ వె॥ అగ్నియందు భూమియందు వాయువునందు
నిలుచుజలములందు నింగియందు
ఆసదాశివుండెయఖిలాత్మమాకును
పూజనెల్లయెడలఁబూన్పఁడనఁగ

గీ॥ సర్వభూతములకు సాక్షి నిరంజనుఁ
డాత్మవాసి యెవ్వఁడఖిలజగము
లేమహాత్ముసాత్మలే భవ్యశంభుఁడా
శివుఁడు మాకు నిత్యసేవ్యుఁడనఘ

సీ॥ పూనియాదిపురాణపురుషుఁడొక్కఁడెయున
గుణవికృతినినన్యుఁడనఁగ మఱియు
నటుల క్షేత్రజ్ఞుండునవలనొక్కరుండు
ననలనఁగూటస్థుఁడనఁదనర్చు
బ్రహ్మవిద్యాద్వారపదవిపలోపల నెవ్వఁ
డెవ్వనినంటక యెడలఁదెలుఁగు
నాత్మవాక్కులుమనోవ్యవహారవర్తన
లయ్యెఁజింత్యాత్మతత్త్వాధికుండు

గీ॥ సంతతాపారనిత్యదురంతధాము
విశ్రుతిస్వస్వరూపుఁడా విశ్వభర్త
సచ్చిదానందమూర్తియౌ శంకరుండు
మాకుఁగల దైవతంబు సమస్తకర్త

ఉ॥ దుష్కరుఁడైననేకమతితోఁదగనెవ్వరు సంస్మరించినన్
దుష్కృతిరోగసంఘములుదూరముగాఁజను వారికప్పుడే
పుష్కలవేదమార్గములఁబొల్చిన సాధువులౌ గల్గుభావనా
నిష్కృతసత్కథాత్ముఁడగువేల్పుగురుం భజియింతు నెప్పుడున్

కం॥ సురలోకసరిత్పూరము శిరమునజగదంబయంకసీమనుగర్ణాం
తరమునవాసుకితక్షక పదకంకణములుగలశివు నుపాస్యుఁ గుమారా!

ఉ॥ ఆగమనాళిగోల్చునుజయంబుగ నెవ్వనిపాదపద్మముల్
యోగిహృదిస్థలంబునజయోన్నతి నెవ్వనికీర్తి మించునా
నాగసురప్రబోధకలనంజయమొందియుదీయమూర్తి పెం
పాగుణనర్ఘసిద్ధిశివుఁ డాఢ్యుఁడుపూజ్యుఁడుమాకు నెయ్యెడ౯

కం॥ అనిపలుకంగాఁ బ్రాపుసుకృతిని యమునకుశివపత్త్వాధనసుదిహార్దముతో
విని సుచ్చిరంభభక్తిం గొనకొనిమరియతనిఁ బత్కుండిట్లనియె౯

గీ॥ సంతసించితి మేల్మేలుసంతతంబు
నీకుభద్రంబులగు నయ్యనృపకుమార!
కాలకుండవయ్యుఁ దత్త్వగాఢపరతరంబు
పరమశైవాదితత్త్వంబు బలికితీవు

వ॥ యమభేదస్వతంత్రభోగంబులననుభవింపుచు శాశ్వతంబుగానిటవసియింపుమనుట
యు నావృపనందనుండుకృతాంజలిపుటుండై సూతసంబుగావివాహం
బైనవాఁడ మఱియునమోఘారత్నంబు నిత్యంగవార్చనా నియతసుకృత
యుదియును గాక మన్వంబుగనిన్నాళ్లు జన్మసంబున దసరియున్నయ
దిముదేశపుత్రికులగు తలిగంప్రమాలోకనోరులు జలనిమగ్నుఁ డగునన్ను
దైవాంశహాతుం గాంచి శోకనిరాన్వకులుసై వ్రాణంబువహించియున్న
వాగో లేదో తలియంబడదు అదిగావున నిచ్చటబహుకాలంబు నివ
సింపఁదగదు నన్నుఁ గటాక్షించి మదీయలోకంబునఁ జేర్పనీవేయర్హుండ
వనిప్రార్థించుటయు

ఉ॥ తక్షకపన్నగేశ్వరుఁ డుత్తముఁ డప్పుడుకూర్మి దేవతా
వృక్షజభక్ష్యభోజ్యములవిందొనరించిసువస్త్రగంధపు
ష్పాంచితచిత్రభూషణచయంబులుడీవెనలిచ్చియద్ధరా
ధ్యక్షకుమారచంద్రుహృదయంబలరంగమృదూక్తినిట్లనె౯

కం॥ ఎప్పుడునప్పుడుననుఁదలఁచెద వప్పుడప్పుడత్తోడుపడుదునభిముఖమగుచు౯

నృపనందన! యనిబహుమానపురస్సరముగను మరియు నాఁటిన ప్రేమఁ

శా॥ నానాద్వీపసముద్రపర్వతములన్ నాకంబునం బొందుని
చ్ఛానృత్యద్గమనంబున నర్గళముగా సంధించియశ్వంబున
త్యానందంబుగ నాగభూవరుఁడు సాహాయ్యార్థమై దివ్యభూ
షానవ్యాంబరభోగవాహనోరురత్నశ్రేష్ఠ నిచ్చెన్ దయన్

గీ॥ ఇచ్చియతిభక్తిసంప్రీతియును మడింప
పోయివచ్చెదనో యన్న పోయిరమ్ము
నన్ను మఱువకుమనుచు సన్మానమొసఁగ
ననిపెఁ దక్షకుఁ డానాగపతి యట్లు

ఉ॥ తక్షకనామసర్పవిభుదర్శితమార్గముబట్టి యమ్మహా
రాక్షసుఁ డంబరాభరణరాజి వరంబుకకొల్చి రాఁగ హా
ర్యక్షము పోలుకామగము నాశ్వము నెక్కి వసుంధరాతలా
ధ్యక్షతనూభవుం డతిముదంబు లెసంగ ముహూర్తమాత్రలోన్

గీ॥ వచ్చి రేవాతరంగిణీవారిమధ్య
లోలకల్లోలడోలికాకేళికాంత
రాంతరావర్తబిలమున నాక్షణమున
వెడలి తటమున కరుదెంచి విస్మితముగ

సీ॥ హుంకృతిస్ఫురితనాగోద్ధతప్రోచ్ఛ్వాస
మరుదుచ్ఛలత్ప్రాంతతరులతంబు
దంష్ట్రాగ్రసంఘూర్ణితరిపుసంఘోద్ధూతఘూ
ర్ణీచ్ఛటాఘనహేళిపథంబు
జంఘాలలాంఘనోచ్ఛలదక్రమాక్రాంత
తరుసరఃపరిసరస్థలనికుంజ
మాహేంద్ర హేషామహాఘోషపరిఘూర్ణి
తాబ్జగర్భాండభాండాంతరంబు

గీ॥ నైనయప్పన్నగేంద్రదత్తాశ్వరాజ

మెక్కుచుక్కలదొరకన్నచొక్కమైన
మిక్కుటపుఁజక్కఁదనమునఁ నక్కుమారుఁ
డుచటవిహరించిదిగియుండునవసరమున
గీ॥ సాధ్వసీమంతినియుసాధుసఖులుగొల్వ
నచ్చటనుసోమవాసరంబగుటనిష్ఠ
నర్మదానదినవగాహనంబొనర్ప
వచ్చిశుభసూచకభుజాక్షి వలనమొదవ
సీ॥ వెడఁదకన్నులవానివిద్రుమాద్యారుణ్య
తారుణ్యమడఁగులఁదనరువానిఁ
దళుకుజెక్కులవానిఁదలనీలసఘనా
ఘనరుచుల్ గేరుమ్ముడికలుగువాని
బెళుకుఁజూపులవానిఁబృథుసుధారసధురీ
మాధుర్యహసనమోహనములయువాని
మొలకనవ్వులవానిముకురాంబుజస్నిగ్ధ
ముగ్ధతల్ మొగమునఁబైపఁజేయువాని
గీ॥ మిగులఁజక్కనివానినుస్మరలీలఁ
భాయుతవిభూషణవిభూషణాయమాను
సమసముచితనవనవాంగములవాని
గాంచెనారాజతనయయుచంచలాక్షి
ఉ॥ కాంచితదీయదేహములగ్రమ్మెనలౌకికదివ్యచందన
ప్రాంచితపుష్పదామములఁబిమ్మెనకమ్మనితావితెమ్మెరల్
మించిదిశాంగణంబులనుమిక్కుటమైపదియోజనంబువా
సించఁగనబ్బురంబడుచుచిత్తమునందలపోఁతహెచ్చఁగాఁ
గీ॥ చక్షురుత్సవకృన్నాగరాక్షసభట
సేవితంబైనయారాజుచెల్వపూర్వ
భావమునపూర్వభావంబుపరిఢవింప

మదినిభయమందిచాలనుస్మృత్తభంగి

గీ॥ వెఱఁగుపడియున్న యాకాంతవికలభావ
భంగియునుగాంచ సూత్రిపుష్పసరిసంగ
రాగి తాటంకవీటికాదంబునంజ
నాదిరాహిత్యమనునన్ని యాగలయును

కం॥ కటకటయుంగనుగొనుచు నాయనకమునంగంబుడిగ్గి డగ్గర దేవా
తటమునసుపవిష్టుండై యటులనిమ్మని యూరకేఁబిలిచెను దానుతీభ్రమున

వ॥ ఇట్లనియె

కం ఎవ్వతెవుసుందరీ! నీ వెవ్వరికిం బత్నినగుదు హేరాశింబై
నివ్వటిలులేఁతజవ్వన మీవ్వేళలనిట్టిశోక మెట్టుఘటించెన్

మా॥ అనిస్నేహంబునఁబల్కరించుపిభుఁబల్కరించియాసాధ్వీలో
చనగోళంబులనశ్రువుల్ దొరఁగలజ్జాచెల్వఁగానోడక
వ్వనజాతాక్షి నయంగుయోన్కరి రాత్రిద్వైధవ్యసంప్రాప్తిచే
దనలాధ్యంతము నేర్పరించుమరియు దప్పర్తినంబిట్లనున్

ఉ॥ అంబుజగంధియీయతివయాదిసిఁగూరిటి వేఁతముద్దుపా
యంబుననింపుభక్తిరతినాబునదాశివదేవపూమవా
రంబులఁబూజసేయుటఁబొంగొనవిభుఁడిటులైనపిమ్మటఁ
దర్శింబక సేవమానదుసిరంగిర మెయ్యెడ నెద్దినంబునన్

మ॥ అనఘాసువ్రతశీల! యీ చెలియనేఁడా సోమవారంబుగా
పునసీనర్మదఁదానమాడుటకుఁబుష్పంబోడ్లమమ్మాప్తులన్
వెనువెంటంగొనివచ్చియున్నదిదితద్వృత్తాంతమీరీతినా
మనుజగ్రామణియిందరిసేనుఁడునునోమండావ్యథాపూర్తితో

మ॥ సుతచింతారతిరాజ్యభారభరణస్తోకప్రభావక్రియో
ద్ధతిచిత్తంబుఘటింపకుండుటనుపద్దాయాదుల తెగ్గమహో
ద్ధతితన్నెమధుఁబట్టిపెట్టిరిచెఱన్ దత్ప్రాజ్యసామ్రాజ్యపూ
జ్యతయెల్లన్ పహరించిరేమనుదుదైవాధీనమకార్యమున్

క॥ అనితనవిధమింతయుసఖి వినిపించినపిద్దపవినయవినుతిక్సీమం
తిని సేద దేఱియపుడ జ్జనపతిసుతు నిట్టులని యొసమరస మొదవక్

క॥ నరుఁడవొ? సిద్ధుఁడవొ? కిన్నరుఁడవొ? నాగాత్మజుఁడవొ? నాఁ దెలియంగా
మరుఁడవొ? నా పాలిటియాహరుఁడవొ నీ వెవ్వరయ్య యభినవమూర్తీ!

సీ॥ ఈయలౌకికమూర్తు లిద్దఱెవ్వరువీర
లనుఁగులైనీ కాప్తులైనవారు
స్నేహంబుతోఁ జేరఁజీరి ముచ్చటలాడి
యెఱుఁగుదే మున్న నన్నెచటనైన
నేతోత్సవంబుగా నిన్నుఁ జూచిన నాకుఁ
దొలుత గాంచిన యట్లతోఁ చెనహహా!
యున్నట్టులుగను మీ యునికిఁ జల్పుఁడు మాకు
సత్యసంధులుగదా నాథువృత్తు

గీ॥ లనుచుఁ బ్రార్థించునంతలో నగ్గలముగ
శోకమున నేడ్వఁదొడఁగెనా కేకియాన
బాలకిసలరసాయనోత్తాలచారు
కంఠకలకంఠకాకలీకలకలముగ

క॥ ఏడిచినయాస్పృకాంత్రిణిని వాపుచు భూపిజాని నోరంగనగఁ జెందిసఖుల్
కూడినపొంచినుచినొం బాడంగా లేక పినాగ యొసఖుయుఁడెక్

ఉ॥ ఉండియు నా స్పృపాలకుసిరెంబుప్పగనుం గొనిమాటి కాత్మకుం
బంధువుగా పుటంబునను బాలేశర గ్రహాశంకఁ జెందునా
యండజయానఁ జూచి కనునాత్మఁ గలంగియు ఘరచిత్తుఁడై
నిండినశోకివముల్ దనరి నీటియొనర్చుచు నాతఁడట్లనెక్

సీ॥ సకలదేశంబుల సంచారమొనరించు
సిద్ధుల మేము రాజీవగంధ
చూచినారముగదా సుంధరాలంకారు
నీభర్త నొకచోట నీలవేణి

మాకుసంగడికాఁడుజోకచంద్రాంగదుం
డతనికిమాకైక్యమభినవాంగి
నీసోమవారవ్రతశక్తికడుమెచ్చు
నిటువచ్చెనిప్పుడయిందువదన

గీ॥ అతనిచెంగటనుండియీయార్తవార్త
తెలుపవచ్చితినీకునేఁగలికిఁబోఁడి
స్వామిశంభునిపాదాంబుజములమీఁద
కల్లగాదిదినమ్ముమోకంబుకంఠి!

గీ॥ అతఁడునీతోడఁగలియునాయంతఁదనుక
బయలుసేయకుమీవార్తనుభయముల
ననుచుఁదెలిపినతనివాక్యంబుసతికి
నమృతధారాప్రవాహంబుననుకరించె

ఉ॥ కన్నులకర్వుదీరఁగుతుకంబునమాటికిమాటికిన్ సము
త్పన్నమనోమనోజయయిమైఁబులకంబులునంకురింపఁగా
నన్నరనాథనందనప్రియుంబునఁజూచితదీయరాగసం
పన్నతయున్మదిందెలిసిబొమ్మతనుద్రువవిస్వరాములన్

చ॥ తెలిసివయఃప్రమాణమునుదీనునువర్ణములక్షణంబులుం
గలయఁగఁజూచివేరొకఁడుగాఁడుమదాత్మవిభుండెయంచువి
శ్చలమతినిశ్చయించియునుసందియమొందుస్మృతుల్ధరిత్రిలో
వలపునరాగతుల్గలుగబ్రహ్మవినిర్మితిలేకయుంచుటన్

సీ॥ భాగ్యహీనకునాకుఁబరలోకగతుఁడైన
ప్రాణవల్లభుపునఃప్రాప్తియెట్లు
కలగంటినోభ్రాంతినెలకొంటినోలేక
వలగొంటినోయాత్మఁగలవరించి
కామరూపులుగదాగంధర్వయక్షాదు
లందొకఁడుధూర్తుఁడోయకటయితఁడు

మానినిసత్యపదిష్టమా సేశ్వరవ్రత
ఫలమిట్టు నేఁడు మనకబ్బెఁ గొనునొ?

ఆ|| అయుతసంఖ్య శోభాసితంబగు మణుల
మానవవచయంబు చేనొసఁగ ప్రతిదినంబు నిలుకు
తెఁతమై మానినీ శోభనమున తేజరిల్లనగుచు
కాంచనమయరత్న సంయుతంబగు నాధ్యనౌద్ధి?

మ|| అనియాశ్చర్యపులకాంచితుఁడై సవినయాంగ్రనమ్రుఁడై యున్న యా
వ్వని తారాంకితమున్ తోఁచఁ నాస్మృతిఁ జూచి వాగ్దేవి దేవంబున
జ్జనయిత్రీజనకుల్ ప్రమదంబునంది కుంచ్చెఁ జెప్పనే నాతఁడా
కునఁ ప్రేభ ద్రికునేఁటు లేనంటు నెకల్గుఁగా వేడుక తోఁ కర్మిర్ముఖలఁ

కం|| అనియాసీనుఁడై నిధి జూచి నెరలిన్ వారసూలను పూర్వకొనికనుఁడగె
ద్రనియుక్తగా పూసె నినయుఁడు మనుమ నటుఁకొలువఁద్దగు వేడుకతోన్

కం|| గర్భ క్రాంతంగానగ మాచ్చెలుగు చక్కఁగా నెక్కి నాఁగెనరాఘులపద్దములల్
నెక్కొనఁ జేసఘూయనియకొల్వుండిక నాఁగెనడలనతి వేగముతో

కం|| ఆతఁడ నాఘనునా నిండుపను ధర్మ్యాచారఁ బూజలఁ జేరి యొత్తురసికట
ప్రేషుకవనమున నానా వృక్షసమూహంబు దన్ని విష్టుండగుచున్

చ|| ఉరగకుమారుఁ బిల్చి తగయుక్తులనొన్ని వచించి కార్యసం
భరణము లెల్లఁ దెల్పి బంధులసన్నిధి కేగుమంచును
దురగతిఁ బంపెఁ బన్నగపుఁ ధూర్తుఁడు నట్టుల సంభ్రమంబుతో
నరువడి వచ్చి దివ్యాంతిరమాధముకొలువ్వ నిల్పియిటనేన్

సీ|| పాతాళమున కేగి ఫణిసార్వభౌముండు
పనుపంగ పమ్మానపదసీఁగాంచి
యింద్రసేనసుతుండు చంద్రాంగదుండు వచ్చి
విడిగ నుద్యానభూ వేదియందు
నివసించియున్నాఁడు నిత్యకృపాళుఁడై
నీతినాలోకించి నిశ్చయముగ

బట్టంబునందు నెప్పటియట్లతలిదండ్రి
నభిషిక్తుఁ జేసిసిరియంబు నెఱపి

గీ|| మొదలవై ఖరిబాంధవ్యపదవియందు
సంతసంబుననుండుడాశంకదక్కి
కాకతత్రూరమృత్యుదంష్ట్రికరాళ
తీక్ష్ణతరవారిధారచేఁ దెళ్ళువారె!

వ|| అనిపలికియతఁడు నర్మదానదీమగ్నుండయ్యెఁగా నాగకన్యాప్రియా త్నంబునఁ బాతాళంబున కరిగియాయమఁ దత్పుక మహోరగాధ్యక్ష శంభుతత్త్వప్రసంగానుప్రసంగంబున మెప్పించిన సకలండతనికి మహామైత్రిబలసహాయసంపత్తియుఁ గామగమనంబునకు సామగ్రికా శ్వంబును దాదృశాద్భుతశక్తిరోజనగంధదివ్యాంగరాగాన్యాన మాణిక్యానర్ఘ్యరత్నభూషణాదులొసంగుటయుఁ దలంచినప్పుడతానసహాయుఁ బగుదుననుటయునాదిగఁగల తద్వృత్తాంతంబులెల్ల దేటతెల్లంబుగా నెఱిఁగించుటయును

శా|| ఉద్దామంబగునమ్మహాబలసహాయోద్వృత్తికిన్ భీతులై
యుద్ధాయోధులువచ్చి పాదపతితులై యర్యాంద్రిసేనల్ సమం
చద్దివ్యాంబరరత్నభూషితులగా నామూర్జ్యసంప్తిను
స్వద్దంతావళివైఁ పీఠగుసనభ్యాసీనుఁ గావించుచున్

గీ|| వినయవినమితగాత్రులై సన్నుతించి
గార్త్రరక్షకముముఁగాపుశుభయమొసఁగి
నేఁడునీపుట్రిఁడరుదెంచినాఁడునీఁడు
అహితబలభంగదుఃఖచంద్రాంగసుంసు

కం|| అనితసయువార్తనంతయు వినిపించిననింద్రసేనవిభుఁడతిహర్షం
బునఁబరవశుఁడై యేమియుఁదనుదానెఱుఁగకయుకింతదవ్వటులుండెన్

ఉ|| అంతటమంత్రిపుంగవులునాప్తులువృద్ధులుబంధులెంతయున్
సంతసమొప్పఁ దెల్పనతిసంభ్రమువిస్మయపూర్ణబుద్ధిభూ

కాంతుఁడు దేరిభూరిరథగంధగజాశ్వపదాతివీరసా
మంతపురోహితాదిహితమండలిగొల్వఁగఁ గళత్రియుక్తుఁడై
గీ॥ నిజగృహంబునకరుదెంచినిండుకొల్వు
మెండుమైనుండఁగన్నులపండువుగను
హార్మ్యమున మొక్కి వచ్చిచంద్రాంగదుండు
తల్లిదండ్రులమనములనుల్లసిల్ల
ఉ॥ వచ్చినమున్ గృహించినసవాస్యసమాన్యపతివ్రతాదనందనా
గ్రుచ్చి కౌఁగిలించి తనకూఁతుఁ బుత్రులఁ దండ్రియుఁ గనఁ బా
యొప్పిచ్చినాఁ సృష్టిచేసినయమ్మ తాలమిందుదిసేయుచున్
మెచ్చి ... జిత్తభావముల నయనోత్సవమహాత్ర్తి సౌభాగ్యముల్
మ॥ పుడమిన్ సుతలందు ... ముగనాత్మనిండుకౌతుకములతోన్
బుడిగాసియే ... చేసియునాద్భుతగనచున్
గీ॥ జనకునకుఁగొల్వులోఁ భోగినాస్పదము
దత్తరత్నవస్తుధాగధనగ్ర్య
నవ్యదివ్యాంబరాభరణంబులెల్ల
నిండుకూఁతునకొసఁగి వేడిందెవంత
సీ॥ ఇంద్రసేనుండు చంద్రాంగదునివార్త
సంతసమువినిచూచియబ్బురపడుచు
నాభాగ్యమంతయునిచటఁగోడలుసల్పు
శంభుపూజావిశేషముగ నెంచి
చారులచేతనుజామాతయొకవార్తఁ
బుత్రవర్గమునకు వేగఁజెప్పఁగనుప
సతఁడును ద్వేష్టితహర్షుఁడై సంభ్రమాత
జనులకు నెంతోసనిధనమొసంగి
గీ॥ యంతగూఁతురురప్పించియవ్విశేష
మంతయును జెప్పికౌఁగిటనంతఁ జేర్చె

కన్నుగవహర్ష బాష్పముల్ క్రమ్ముకొనఁగ
సౌధశుద్ధాంతకాంతలుసంభ్రమింప

మ॥ సతిసీమంతినినంతనుత్సవముతోసంత్యక్త వైధవ్యగా
నతులానర్ఘ విభూషణప్రకరమాల్యానీకదివ్యాంబర
ప్రతతుల్ గట్టఁగనిచ్చిపట్టణమహాగ్రామాదిభూమిప్రజా
తతితద్రాజసుతాశివవ్రతమహత్త్వంబెంచిరొక్కుమ్మడిన్

చ॥ అతులమహాత్సవంబడరనమ్మనుజేంద్రుఁడుపట్టణంబులం
కృతముగఁజేసిశోభనపరిచ్ఛదసన్నహనంబమర్చివి
శ్రుతముగఁబిల్వఁబంపిజయశోభితమూర్తికినైంద్రసేనిక
ప్రతిమముగావివాహవిధిఁగ్రమ్మరఁగూఁతురునిచ్చెమెచ్చుగన్

మ॥ సిరిచంద్రాంగదభూమిపాలకుఁడునాసీమంతినింబన్నగే
శ్వరదత్తోజ్జ్వలయోజనైకదశకాంచద్గంధదివ్యాంగరా
గరసామ్లానపయోజకేసరసదృక్కల్పద్రుమమాల్యాంబరా
భరణశ్రేణులచేసలంకృతిగసంభావించెహర్షంబునన్

గీ॥ మామచిత్రవర్మమహనీయసంపద
భక్తినందఱకునుబహువిధముల
నరణమిచ్చితనదుసతివతోనాత్మయు
నిషధపురముకేగెనృపసుతుండు

కం॥ నిజనిషధపతికిఁజందన గజహయభటమంత్రిబంధుగణనానారా
జ్యజనులుగొల్వఘటింపఁగ ప్రజమెచ్చఁగయావరాజ్యపట్టంబేలెన్

ఉ॥ అంతటనింద్రసేనుఁడఖిలావనిభారమపుత్రుఁజేర్చియే
కాంతమనస్కుఁడైగరళకంఠుగుఱించితపంబొనర్చియ
త్యంతసుఖానుభూతిమునులందినసత్కృతిఁజెందెనిందుసీ
మంతినితోడనానృపకుమారుఁడుమించెనుసార్వభౌముఁడై

మ॥ చెలువొప్పంబదివేలువత్సరములుత్సేకప్రభావంబుతో
ఫలితానోన్యమనోరథంబుగనుసంపద్రాజ్యసామ్రాజ్యని

శ్చలభోగంబులఁజెందియాసతియునాచంద్రాంగదుండష్టపు
త్రులతోనొక్కకుమారునింగనిరిసంతోషంబురెట్టింపఁగన్

గీ॥ భర్తయునుదానుభావంబుపదిలపఱచి
సోమవారంబులందునుసూమహేశు
దేవులనుగొల్చిసీమంతినీవధూటి
సకలసౌభాగ్యములఁజెందెసరవినిట్లు

కం॥ ఇదిసోమవాసరవ్రత మదనహరార్చనవిశేషమహిమమువినినన్
జదివిననిహపరసుఖములు సదమలమతులకునొసంగుశంభుఁడుకరుణన్

కం॥ మరియుంబూర్వంబుగమీ కెరిగించెద్దసోమవాసరేశ్వరపూజన్
తొరలినమాహాత్మ్యంబిది నెఱినద్భుతకరమువినుఁడునిశ్చలమతులై

వ॥ అనిపలికిన మహర్షికి మహర్షులు మహాత్మా!యుత్తమ చరిత్రంబానతి
చ్చితిరి మరియుఁ జిత్రంబగు నాఖ్యానాంతరంబుఁ దెలియవలయునని
ప్రార్థించుటయు నట్లయతండువారలకిట్లనియె

ఉ॥ భాస్వరమూర్తులుత్తములుపాత్రవిచారులుదేవమిత్రసా
రస్వతసంజ్ఞలందనరుబ్రాహ్మణులిర్వురఖర్వగర్వసా
రస్వతులేకదేశనగరస్థులుమిత్రులులోష్టదూషితా
స్యస్యులుమున్విదర్భవిషయాశ్రయులుల్గలరర్థ్యవర్తనుల్

వ॥ అందువారిలోన

గీ॥ దేవమిత్రవసుంధరాదేవమణికి
నలఘుబుద్ధిసుమేధనుండనెడువాఁడు
ప్రబలసారస్వతుండుసారస్వతునకు
సామదంతుండునసుతుల్జననమైరి

సీ॥ సమకాలనిర్వృత్తచౌలోపనయనాది
సంస్కారదివ్యతేజఃప్రనిధులు
సమవేషకాంతిపరిసారవయోరూప
సాంగవేదత్రయాభ్యాసకృతులు

సమనిరూఢన్యాయసకలాగమపురాణ
సంహితాధర్మశాస్త్రప్రవిధులు
సమనిర్మలాచారసారదీక్షానూన
విజ్ఞానవాసనావిష్కారణములు
గీ॥ సకలలోకైకపసుగులు సాముపత్ము
మేధసులు దిల్లిగంగ్రహులు మెచ్చకులఁగు
తోడిపసుగులు నానాఁటసింగదేలి
పదియు నాగ్వోప్సరంబుల ప్రేయసులను
సీ॥ ఫాలభాగములఁ దాంభసితలిప్తపుండ్రంబు
లానమితకులఁ గృష్ణానసములు
కంఠదేశంబులఁ గంఠపాలంబులు
గళముసహ్రదాంతులిసరులు
హస్తాంగుళులయందు సములఁ బవిత్రముల్
కటిపటంబుల కాషాయ కాభరణములు
పాదపద్మంబులపాలావ దండంబు
లాస్యగోష్ఠములఁ గాచాతురములు
గీ॥ సొంపుచెలువొందసాక్షాత్కులనఁగఁ
బరమహద్ధాంతరఁగు లైబ్రహ్మచర్య
నైష్ఠికత్వంబు విధ్యుక్తినడపుచుండ
నంతఁ దలిదండ్రులాచిన్మమాత్రఁ దలఁచి
వ॥ ఒక్కనాఁడు చేరంబిలిచి యిట్లనిరి
ఉ॥ యౌవనమంకురించినది యధ్యయనంబును సాంగమయ్యెఁ గా
వావిరిబ్రహ్మచర్యమును వాసిగ నడ్పితి వేక దాయిఁకన్
పావనవృత్తలైన కులబాలికలన్ వరియింప ధర్మమా
గావునఁ బెండ్లి వెచ్చములు గాన లెసందులకిప్పుడిద్దఱన్
ఉ॥ వేగమునన్విదర్భపృథివీపతిసన్నిధికేగితత్సభా

భాగమునన్ నిగూఢిగను బాడిపదక్రమచర్చలాదిగా
నాగతులంతరంగకథనంబునఁ బెంపొనరించిచాలద్రి
వ్యాగమమందిరావలయుహర్షమెలర్పఁగమీరలిత్తఱిన్
కం॥ అనిపలికియని చెఁబలికిన జనకులయానతివహించిసంభ్రమ మొప్పన్
జనియవ్వటువులుగాంచిరి ధనవితరణశీలునవ్విదర్భనృపాలున్
కం॥ కాంచితదాస్థానమునస మంచితముగ వేదవిద్యయవఘుళములుగ
న్వించిబళిబళియన మెప్పించిమహీనాథుతోడఁ జేరలఘుతతిన్
వ॥ ఇట్లనిరి
గీ॥ బ్రహ్మవత్సలధర్మాత్మబ్రహ్మచర్య
మెల్లశాస్త్రోక్తగతిసల్పియుప్పవుచిత
మగుటఁగల్యాణవాంఛఁగల్యాణమునకు
వచ్చినారముకరుణింపవలయుమమ్ము
కం॥ అనియడిగినఁబ్రథప్పితి ధనమానోపఁబడియులోకతత్త్వవివక్షన్
జనపతిజిరునవ్వడరఁగ ననునయముగనట్టులనిమెనవ్వటువులతోన్
సీ॥ నిషధదేశంబేలునృపునిపట్టపురాణి
సీమంతినీదేవిశిష్టబుద్ధి
నియమంబుతోభవానీశంకరులభక్తి
బ్రతిసోమవారంబుభజనఁ జేసి
బ్రాహ్మణదంపతిపతితతిసర్చనసల్పి
సారచతుర్విధాహారములను
దనియించియీప్సితదివ్యదక్షిణలిచ్చు
నదిగానమీరునాయనుమతమున
గీ॥ ఒకరుస్త్రీవేషముధరించియొకరుభర్త
యగుచుజాయాపతిత్వంబునధిగమించి
నాకెగృహమునకేఁగియాంగ్భిషలయి
యిష్టమృష్టాన్నసంతుష్టినెసఁగఁగనఁగ

క॥ భూరిక్ భూరిధనంబులు కోరినకోలఁదిం గ్రహించిగొబ్బునమగుడం
గారండునాయెడకునని యంతా జేంద్రుండుపలుకనాద్విజపుత్రుల్
క॥ మదిఁగలఁగియిట్టులనిరో సద్ధమలవర్తనవివేకసంపన్న! కటా యిదియు
చితమె బ్రాహ్మణులకుఁ గొదవులుగదయిట్టిపనులుగూడవుమాకున్
గీ॥ దేవతయుఁద్రలిదండ్రులు దేశికుండు
రాజకులముకువీరలారాధ్యులెందు
వారియెడవంచనము మొసర్చువారలహహ!
నాశ మొందరె తలఁపసాన్వయముగాఁగ
క॥ కాపట్యంబుననిట్లుమ హీపతియంతఃపురంబు కేగఁగవచ్చున్
గోపితమయ్యెనుగపటం బాపదలకుమూలమగుచునంతబయలగున్
క॥ మునుసాధించినశీలం బునువిద్యాచారముఖ్యపూజ్యతలెల్లన్
జనునప్పుడెకౌటిల్యం బునవర్తింపంగనెట్టిపురుషులకైనన్
క॥ కాపట్యమార్గపరులం బాపమువైరంబుతృష్ణభయమీనాల్గున్
బ్రాపించునుసత్యంబును దాపంబునుజెందుమిగులదైన్యముబొందున్
ఉ॥ కావునసత్కులీనులమకల్మషకర్ములమిట్టిధూర్తదు
ర్భావవికారవృత్తులకుఁబాత్రులమాయిదిమాకుఁజెల్లదో
భూవరచంద్ర! నావుడునుభూపతిపూనికమానకిట్లనుం
గేవలనీతిభీతిపరికీర్ణవచోరచనాచమత్కృతిన్
సీ॥ పితృదేవదేశికపృథివీపతులయాజ్ఞ
లవియలంఘ్యములుగానాత్మ దెలసి
అశుభమైనశుభంబయైననెయ్యదివార
లాదేశమొసరింతురందియవశ్య
కర్తవ్యమనిమేలుకాంక్షించునపుడుపు
త్రులుభీతిఁజేయంగవలయుఁగాన
మేమురాజులముగామీరలుప్రజలుగా
రాజాజ్ఞవర్తించుఁబ్రజలకెల్లఁ

గీ॥ గలవభద్రంబులన్యథాకరణమునను
భయముసిద్ధంబుగావుననయుమఱింగి
మీరుమావచసమునకు మేరమీర
కెపుడుగద్దలంగవలయుమాకిష్టముగను

కం॥ ఈకీర్తిం దెలుపవటువులు భూరమణులుసమ్మతించిపురికొల్పితగన్
సారస్వతునికుమారుని నారీవేషమునఁజక్కనగఁబొనరించెన్

సీ॥ గబ్బిగుబ్బలుగాఁగఁగందుకంబులొనర్చి
గుత్తంబురవికపైఁగుస్తరించి
నెరుపునొయ్యారులనీటుపైఁటముసుంగు
రంగుగాధౌతాంతరంబుగట్టి
శ్రవణభూషాకోటిసంస్థాపితంబుగా
నయనాబ్జములనంజనంబుదీర్చి
నీలచామరవాలనిచయం బమర్చిన
ధమ్మిల్లభరమువింతగఘటించి

గీ॥ కంఠసూత్రనిజాంగరాగపరిసార
కాంచకంకణముఖ్యవేషోచితార్హ
వస్త్రాలంకారములుగూర్చివరుసనాఁడు
బూమెసంధించెనప్పుడాసామదంతు

వ॥ ఇవ్విధంబునసవ్విదర్భనాథునాజ్ఞ సామదంతుండుకపటవనితావేషంబు
నును మేధసుండు యథాపురుషవేషంబునువహించి కృత్రిమదంపతులై
యప్పుడు లేనడనసుగుండుగునకుగదిసి చిడిముడిపడుచు బెగడుచుఁజని
మణిగణశరణావరణఘృణిస్ఫురణ కల్పితారుణ కిరణబింబఘట్టనంబగు
నన్నిషధ పట్టణంబున కరుగుదెంచియుండు సోమవాసరోత్సవంబునను
విప్రదంపతీసహాయంబుగాఁజంద్రాంగదునంతఃపురంబుఁబ్రవేశించిరంత

సీ॥ తళుకువెన్నెలచంద్రకళలీలమెయినిండ
డాలుహారంబట్టుపుట్టంబుఁగట్టి

గుంకుమగంధలేపాంకంబుపొంకంబు
రహిఁగసూర్యపటంబురవికెదొడఁగి
కటికచీఁకటిపోఁతఁగాఁబోసినట్లుగాఁ
గుంతలబంధంబుఁగుదురుపఱచి
చిగురించిపూచికాచిఫలించులతలీల
నవరత్నమయభూషణములుదాల్చి
గీ॥ భ్రమరపుంజంబునారామరమయుఁబోలె
విప్రదంపతీసంఘంబువినయపరత
నెగడికొలుపంగసీమంతినీవధూటి
హర్షభక్తులుమనములోనగ్గలింప
క౦॥ ఆకృతిమదంపతులా జోక నెనసియుంచియుండఁజూచిమనములోఁ
దాకితపులనియెఱింగియు గైకొనియెనొకింతనవ్వఁగౌశికులుగాన్
మ॥ సకలబ్రాహ్మణపూరుషస్త్రీలెయుక్ శంభుండుగా బ్రాహ్మణీ
ప్రకరంబెల్లభవానిగామనసునన్ భావించియావాహనం
బకలంకస్థితబుద్ధిఁజేసిమదినష్టార్ఘ్యంబుసంధించిచం
ద్రకళామండననామజాలమును మోదంబొప్పవాక్రుచ్చుచున్
సీ॥ హైమాసనంబులనధివసింపఁగఁజేసి
పట్టాంబరంబులఁగట్టనిచ్చి
కుంకుమపంకంబుపొంకంబుగనలంది
పుష్పమాల్యంబులుపొందుపఱచి
కస్తూరికాముఖ్యగంధంబుసంధించి
నవరత్నమయభూషణములమర్చి
తోడ్తోడసాంబ్రాణిధూపంబులర్పించి
కర్పూరపీఠంబులేర్పరించి
గీ॥ వినయవినమితగాత్రులైవేడ్కలలర
నేకమతితోడనర్చించియెల్లరకును

గనకపాత్రింబులఁగ్రభాగమునసుంచి
అంబువులఁజల్కి పరిక్షాళనంబొనర్చి

వ॥ అందు

కం॥ మిలమిలనై ప్వాలప్వాలనై జలజలనై బిరుసుగాక సమపాకంబై
నెలిజిమ్ముకమ్మతావుల సలలితమగనేయుఁ బాలశాల్యన్నంబుల్

సీ॥ పెంగూరసంబుతోఁ జేవాస నొనరించి
మిరియంపుఘాటుతోఁ జెమిళవించి
అల్లంపురసములోఁ [illegible]చి
[illegible]సులతోఁ [illegible]గలించి
నూటిసుతోఁ దనర్పనై [illegible]చేసి
వేపుడుచిరుతోఁ బరిశ్రమించి
లవణ[illegible]ములతోఁ [illegible]ములనించి
కసుపు[illegible] తొలుతఁ జెంబడి[illegible]వించి

గీ॥ యుచితపరిపాకవస్తుసంప్రయుక్తమగుచుఁ
బొల్పుతాలింపువాసనల్ బుగులుకొనఁగ
బచ్చగందకయుచ్చంగమెచ్చొనర్చు
బహువిధశిలాటుగణశాకపాకములును

సీ॥ మండెంగనలచక్రమండెంగలప్పముల్
వడియంబులును బాలకడియములును
బుగ్గిలుపేణీలుబూరెలుగారెలు
నున్నబల్లెములుమనోహరములు
చాపట్లునెంతీలుచంద్రికాంతంబులు
సరిసెలునొబ్బట్లునంగరొల్లె
లడెయానములునుగోర్వడలునుదధివడల్
కర్కరీలిడ్డెనల్ ఖండములును

గీ॥ సారిసత్తులుమణుగుబూల్ చక్కిలములు

యొనికడుగులులాలీలు తేనెతొలలు
నట్టుదోసెలు మోరుండలప్పడములు
లాదిగాఁగల్గువివిధభక్ష్యములుమరియు

గీ॥ అమృతరససారసంపత్తినవఘళించు
సన్నసేవెలుబోటినులుసర్పిణీలు
గరిజలునుసొజ్జమొద్దలుగాఁగలత్తెరఁగుల
పలువిధంబులఁ జేసినపాయసములు

గీ గోవజవ్వాదికస్తూరితావులకును
బొమ్మగట్టినగుమగుమల్ గ్రమ్మకొనఁగఁ
గమ్మఁదనముననమృతపురమ్మఁబోలు
నప్పుడేఁపువెన్నఁగాచినయాలనెయ్యి

ఉ॥ తేనెలునొప్పుపప్పులునుతియ్యనిపాలుదిమ్మనంబులున్
పానకముల్ రసావళులుచప్పటలుంగలివంటకంబులున్
మానితగంధతోయములుమంచిఫలంబులుదియ్యదాలికిన్
దానకమైనకొప్రబెసగుపెక్రిమునుంపగుసూరుగాయలున్

వ॥ మరియుఁ బెక్కుభంగుల లెక్కకుమీరిన నానాపదార్థంబుల నియో
గించి భవాని శంకరార్పణంబుగా ధారవోసిన యథేష్టంబుగా భుజి
యించిలేచి యూనాసీనులైయున్న యెడ యథార్థంబుగా ధేనుహిరణ్య
దాసీరత్నవస్త్రభూషణాది దక్షిణలొసంగి నమస్కరించిపనిచినఁ దద్భూ
సురులు యథాస్థానంబుల కరిగిరప్పుడు ఆకృత్రిమదంపతులుచితదక్షి
ణలందించునవసరంబున

సీ॥ హైమవతీబుద్ధినర్చితుండైనట్టి
యావిప్రవరువటువాంక్షణంబె
తనయథాపూర్వపుంస్త్వముఁబాసియింద్రిజా
లపుమాయఁబన్నినలక్షణమునఁ
పీనస్తనాభారభీరుసూక్ష్మవిలగ్న

ఘనజఘనాభోగగౌరవాది
మందమందస్ఖలన్మదహంసకాయాన
ధమ్మిల్లభరహస్తతరుణకంఠ

సీ|| కంబుముఖపూర్ణసౌందర్యగరిమఁబూని
తిరుఁగసైయెపోల్చవేషంబుదప్పకుండ
సహాహాశివభావనాపరాయణులమహిమ
తలఁచిచూచినమిగులఁజోద్యంబుగాదె

కం|| ఆవెలఁదియువిస్మృతిపుం భావనయున్మత్తయగుచుఁబతివేషపుభూ
దేవకుమారకుతోడన్ భావభవవ్యాప్తిఁగవయుభావముతోడన్

వ|| ఇటనియె

చ|| నిలునిలుసుందరావయవసీరజపత్రనిశాలనేత్రికం
దళితలతాంగిసూనవితతంబగుమంగిటిసూనవనంబునం
గలయికలోననిల్చిబిగికౌఁగిటఁజేర్చిసుఖింపఁగోరితిన్
పలుపులుగోల్చిమోహ్యాదయావల్లభ! యెందులకేగెదియ్యెడన్

కం|| అనిపలికినఁడిద్వాక్యము వినిపరమోక్తిగాఁగవివరించిసుధీ
జనమునమేఘముయుననియనుచుంటే మొవలియట్లులనెనుటన్

గీ|| మగుపడనకాంతలిట్లనుగుడపయ్య
నెచటికేగెదవని సిలుపులచలము
శాంతిచేతోభవాస్ంఘాతఘాతి
ఘతినన్నిట్లుదగునెయుపేక్షఁజేయ

ఉ|| నిండుమిటారిగుబ్బలెదనిల్పికస్తుగిటఁజేర్చిపెర్చుపు
లండమువంటిమోవిసునుటికలన్ గోనుచున్నవలరాజుకేళికం
డాండవమాడఁగోరితిముదంబునకట్టయెందుఁగామినుల్
నిండినకోర్కెఁజెల్లగనునెమ్మిఁబ్రియుల్ కలయందలంపరే?

వ|| అనుచుబహువిధంబుల

కం|| ఇప్పగిదినప్పుడంతుక అప్పటికప్పటికిఁబలుకనతఁడునుశంకన్

డెప్పరముగ ముమ్మరమునఁ దప్పక యిటుతిరిగిచూచి తద్విస్మితుఁడై

ఉ॥ ఈకమలాయతేక్షణముఖీవలిగుబ్బపిఱుందుసోయగం
బీకృశమధ్యమీమదగజేంద్రసుయాళిసమాంసనమాంసమీం
కోకయుగానుకారికుచకుంభములక్కటయా సుపోఁడిమిం
బ్రాకటలీలఁ దోఁచెడిని ప్రాణసఖుండిఁకఁ డెట్లొయెట్లకో!

వ॥ ఆసందేహంబడిగెదఁగాక యని యిట్లనియె

ఉ॥ ఏమియపూర్వభాసముననిట్టినవస్త్రముదాకులాత్రయా
కామినియుంబలెంబలికి కాంచిస్తమాటలుబల్కుచుండెఁ గాఁ
భూమిసురాన్వయుండవను బూతమునోపువవేదవిద్యయుండవున్
నేమము బ్రహ్మచర్యముననిల్చిన వేదపురాణవేత్తవున్

కం॥ సారస్వతతనయుండవు సారస్వతనిధివి లోకసమ్మతమతివీ
వీఁగితిఁబల్కఁ జెల్లునె? మాఁగాకులవృత్తిఁ బనికిమాలినపలుకుల్

వ॥ అనిననయ్యతనికిసత్తలోదరియిట్లనియె

చ॥ పురుషుఁడఁ గాను నేను స్త్రీరపూర్తమనోరథభర్త వెసన్
సురతవిశేషచాతురిని సొక్కఁ గరంచి సుఖింపనున్నయ
త్తరుణినిఁ బేరసామవతి తథ్యము నీమది సంశయించెనా?
కరమనురక్తిమత్తనువుఁ గన్గొనుమా యనుమానమేటికిన్

వ॥ అనిపలికినరహస్యంబున నతనినిఖిలావయవంబులుబరికించి యకృత్రిమయట్లధమ్మిల్లఘనజఘనస్తనశోభినియగు నక్కాంతాకాంతత్వంబంతరంగంబునఁ జింతించి కొంతకొంతసంతాడితస్వాంతుండై యంత ధర్మబోధుండగు సుమేధుండు బ్రియత్నంబుననణంచి యాచింతయావంతయుం జెంద్రక ముహూర్తమాత్రంబు విస్మయావిష్టుండగుటయు నతనితో నమ్మగువయిట్లనియె

ఉ॥ తీఱెఁగదయ్య సంశయము తెల్లముగా నిఁకనాకు మన్మథ
కూర్చిరనిశాతహేతియెడఁ గూర్పకకేళికి నందమైనయీ
చారువనీనికుంజములఁ జక్కఁగనన్ రతిఁదేల్చుమన్మనో

ధీరశిఖావతంసుఁ డుమదిం జలియింపక యిట్లనుం దగన్

సీ॥ మర్త్యాదప్పియీ మాటలాడెద వెట్లు
సకలశాస్త్రంబులు చదివియుండి
సత్కులాఢ్యయనశాస్త్రవివేకసంపత్తి
కలవారికి నిజారకలనదగునె?
ఆత్మలో నిన్ను నీవరయుమింతి విగావు
చదివిని పురుషుండ విదియు మేలె?
...నుచితభర్తృరాజానుశాసనమునఁ
పరపురుషులవంచించితగని కార్య

గీ॥ మాచరించినయట్లలంబ బెట్టనీకు
మునసిద్ధాశ్రమాచారములకుఁ గొరత
లేనికర్మంబు గొంటి విచారించవైతి
గ్రిహ్యాచారవిసత్కుల పాపబులుండవు

ఉ॥ తిన్నవి తెలియఁజేసినవి తెల్పిన విప్రవాంఛలకెంటకాహతిన్
ఖిన్నతఁ జెందిపోవనిక మృగమృగకోటులనొప్పఁగాంతు దే
యిన్నియు మూర్ఖలో నెఱిఁగియెంచునుసుపృథగామిగాక స
త్పన్నతపస్విసన్నుతలఁ గసన్యసనకాంవలోంద వెండునుక్

మ॥ ...ఘుసంపత్తి తపోమరంగ నవలెన్నగు ...చుమింటికి సకచోటం
జేసిన్ని వ్రజులపరిసాదముచే వేగముపల్లుమిట్టి ప్రాగ్భవంబున్

వ॥ అనిప్పలిపినయంగీకరింపక యంచ్యాగనయంగజయత్తచిత్తయై తమ
కంబు గముకంబు గాఢలంబున

ఉ॥ చక్కఁగఁ గేలుడామునలుజాచిచనుంగవ పెన్నురంబునం
గ్రక్కరియంగఁ గౌఁగిటబిగించితిటాలున మోవియానినం
గ్రిక్కున మాంసంగ్రంబులుఘ రాసురపుత్రుడు మాము హేశ్వరా!
యెక్కడికర్మకుఁ జుబదెఱసుణపాయఁగనూకెన్ సుదై

సీ॥ అట్లుపాయంగనూకిన నామృగాక్షి

మొనసి పైకొని రతివాంఛ ముమ్మరమునఁ
బేర్చి యేకాంతమగుటను బెచ్చు పెరిగి
మోహమంతయు నేర్పడ మోహరించు

సీ|| అంసపీఠికల పైఁ గల్లలఁ జెయిచాఁచి
చెవి చెంతమఁటితంబు సేయఁబూనుఁ
జెక్కులఁ జేదోయి నొక్కి మోవియు మోవిఁ
బెనఁగు సఁగ విసి చుంబింపఁబూను
గరమృణాళంబులు గంఠంబులఁ దవిల్చి
యెదగబ్బిగుబ్బల నదుమఁబూను
నడరి గోప్యాంగంబులం దంగరంగిల్లఁ
జెల్లు గానందంబుఁ బెనఁగఁబూను

గీ|| మీఁది మీఁది కీవచ్చు నుమేను విఱుచు
చెయ్యిఁ జేబట్టి లాగంగ జేసుకడకు
నెన్ని మదనవికారంబు లెచ్చరింపఁ
బగులుపడినను తెలఁకఁడా ధన్యబుద్ధి

మ|| తగుధర్మంబులుఁ జెప్పుచుం బడివడిం దాఁ దప్పలంగాంచుచుం
మిగులం గోయుచు నొప్పుఁ బల్కుచు సఖానీకక్రియల్ దెల్పుచుం
నగుఁ బాటీ జనమానుమానుమనుచుం నానాప్రయత్నంబులం
స్వగృహస్థానముఁ జేరెనా సలియు నా సద్బ్రాహ్మణుండో యనం

వ|| ఇవ్విధంబునఁ దోఁ తెంచి నిజజనకులకు మిత్రసాంపత్యముల కెఱింగించిన, నారు కోపశోకవిహ్వలులై యక్కుమారులతోఁ డంగూడ విద్యన్నా స్థానంబునకుం జని యచ్చట సారస్వతుం డవ్వసుంధరా నాథునితో నిట్లనియె

మ|| నరనాథా! విను దేవమిత్రసుతుఁడుం నాపుత్త్రుఁడుం విరలి
ర్వ్వరు మీ యాజ్ఞ నదంభ దంపతులు దుర్బుద్ధుల్ దురాచారులుం
దురహంకారులు నై కణంగి చని చందోత్రితంస సేనావ్రత

స్థిరచంద్రార్కముగ భూమిపాలసతిగా కాసీమంతినీదేవిచేన్

మ॥ నిజమాతృవ్రతనిష్ఠసత్త్వమున నెంతే వింతగా మోసపో
యిజనుల్ సవ్వఁగ వచ్చినారు దగునే యీచేతలేనిర్భర ముదా
ప్తంజుఁడొకఁడుండ యితండు పీనికి నిత్రిస్త్రీత్వ మెట్లు సిద్ధించెనే
యజనాస్పృత్తమకర్మఁజెల్లదుగదా యాయిట్టిల్ సినుక్ మెత్తురే?

వ॥ అదియునుంగాక నేఁడిట్లు నాసంతతి నష్టంబగుఁ బ్రాహ్మణవర్గంబు నిరాశం
బగుచు శిఖాయజ్ఞోపవీతాజినమౌంజీదండ కమండలుసంపుంబు బ్రహ్మచ
ర్యోచిత చిహ్నంబులు విడిచి గాయత్రీ స్నానసంధ్యా జపహోమానుష్ఠానం
బులుడిగి యజ్ఞకర్మంబునవలంబింపని యతనికి నాకాత్మజుండవగు తనకు
శాశ్వతగతి యెద్ది మదీయాన్వయంబు చేసెదఁ బు నష్టంబయ్యెఁగదా
యనిపలుకుచున్న నవ్విప్రవాక్యంబులు విని యాబ్రాహ్మణపుంగవు సీమంతినీ
ప్రభావంబునకు నద్భుతాక్రాంతిపొందినయుండై నిగ్రహానుగ్రహ
సమర్థులగు మహర్షులఁ గాంచి వారలతో నిర్విఘ్నంబెల్లఁ దేటతెల్లంబు
గా నేర్పరించి యావిప్రకుమారునకు సుధాపూర్వపురుషత్వంబుఁ
బ్రసాదింపవలయునని ప్రార్థించిన నమ్మహర్షులు నిట్లనిరి

క॥ పార్వతీదేవికి పుంసాత్వకర్తలు
ఎద్దిసంకల్పమొనరింతురేక బుద్ధి
తలఁపఁగా నద్దిమఁ యన్యథాకింప
మాన్యయనమర్థులిశ్వార్కర్కనెట్టులనిక

వ॥ అనివిని యావృపాలుఁడు మునిచూడామణులు నైనమాఖ్యభరద్వా
జులఁబిల్పించి యాతని యనుమతిం ద్విజయుగంబులఁ బుపిచెనన్

సీ॥ ఆదిమహాశక్తి యాలయంబున కేఁగి
యుంద్యతిశిష్టమహానిశలను
ధ్యానజపార్చనాస్తవనమస్కృతులతో
నుపవాసనియతినై యుండునంత
నతిభక్తినిరతుండై యతనికి మూఁడురా

త్రులఁజాలసంతోషమెలమినొంద
నమ్మహాదేవినీహారాంశుకోటి
పరిభాభాసమానరూపంబుతోడ

గీ|| నాదరంబుననెదుటఁబ్రత్యక్షమగుచు
నిటనియెనేమిగోరితివెట్టులైన
నెద్దిమద్భక్తులోనఁరింతురద్దిచెలువ
నయుతవర్షంబులకునైననలవియగునె?

వ|| అనిననా రాజవనుండ మ్మహాదేవితోనిట్లనియె

కం|| ఏకాత్మజుఁడీవిప్రుని కాకొమరుఁడెట్టులైననకాలమరణం
బేకోలఁదిరిఁ గలుగుఁదాదృశుఁ డాకొడుకును బాసియెట్టులానందించున్
సీ|| నావుడుదేవయోనరనాధమున్నిసా
రంబుఁ వేరొక్కలినయుఁడీతని
కఖిలవిద్యలునుదీర్ఘాయుస్సంపత్తి
గలధన్యుఁడుదయింపఁగలఁడుసౌభద్ర
నీనాఁటిసాటివలినామవిఖ్యాతి
నాసుమేధసుభార్యయొసఁగు
నిష్టభోగములసంతుష్టిచేఁబ్రవరాయు
వనియానతిచ్చినసఖిలజనని

గీ|| నంతనంతర్హితాకృతియయ్యెఁబిదప
విప్రవర్యులునారాజువేడ్కలలర
స్వస్వగృహములకేతెంచిశంభురాణి
బూజనేష్టులవర్తించిరాదరమున
కం|| సారస్వతునకుసంతతిఁగు మారుఁడు వెలిగెంచెకలిగెమార్తాండనిభో
దారుఁడుధీరుఁడుసద్గుణ సారుఁడువిమలప్రచారుఁడంబికకరుణన్

గీ॥ తివిరి సారస్వతుండును దేవమిత్రు
డమ్మహాదేవియనుమతి నాత్మజులను
ప్రాపితులఁ జేయ నాసుమేధసుఁడు సాను
వతియుఁ జెలువొందిరి యథేష్టవైభవమున

వ॥ ఇది శివభక్తిసిద్ధమగు సీమంతినీప్రభావంబును శివమాహాత్మ్యంబు మఱియుఁ విస్మయావహంబును శ్రోత్రమంగళాయతనంబగు శివభక్తి మాహాత్మ్యంబు వచియించెద సావధానులరై యాకర్ణింపుఁడు

క॥ శివమాహాత్మ్యము చిత్రము శివభక్తుల చరితమధిక చిత్రము మఱియుం
శివభాషితంబు చిత్రము శివజపమును గల్పితైహికాముష్మికముల్

ఉ॥ పరగు నవంతిరాజ్యమున బ్రాహ్మణుఁ డొక్కఁడు సుమందరుండనన్
ఉరుధనధాన్యవస్తునిచయుం డతఁ డాత్మకులోచితక్రియా
నిరతులు గట్టిపెట్టియు విసర్జనశీలతఁ బువ్వారసుం
దరులకు లోలుఁడై తిరుగు దర్పకసర్పవశంవదాత్ముఁడై

చ॥ తళుకులు గుల్కు క్రొత్తజలతారు సుమాలు కురంగనాభికా
తిలకము దివ్యహారములు తీరగు తాయెతు చేతుజాళువా
నొలుసులు రత్నముద్రికలు కుంకుమగంధపుఁబూఁతయుచ్చవ
ల్వలు బలుసోకుగా నతఁడు వాలు మిటారి విటావతంసుఁడై

సీ॥ స్వాధ్యాయచర్యము చర్చ నెత్తి దిగనాడె
మఱచెఁ దానవధానసామగ్రి నేర్చె
నగ్నిహోత్రోపాసనాదులు ద్వాసించి
యెంతయు విరహాగ్ని హెచ్చరించె
నాత్మతత్త్వవివేక మడవిపాలుగఁ జేసి
మదనశాస్త్రవిధవిశేషములు వెదకె
సితభూతిపుండ్రాదిచిహ్నముల్ వెడఁ ద్రోసి
కస్తూరిగీర్బొట్టు కైపు సేసె

గీ॥ సారవేదాంతసిద్ధాంతసాధుబోధ

వివిధవిద్యాప్రసంగముల్ వీటఁబుచ్చె
యహరహంబును గోకర్ణకమభ్యసించె
మంద్రరుండుదురాచారమందిరుండు

గీ॥ కుత్సితస్త్రీసమాసక్తి కుపథవృత్తి
యయ్యజామీళుఁడెట్లున్నట్లయతఁడు
జాతివర్తన లెంచక నీతిఁదప్పి
ప్రతిదినంబు దురాచారపరతనుండు

ఉ॥ శేయుబగళ్ళుదుర్మదను గేగిమనోజుని బారిఁజెందియ
న్యాయపువృత్తిపింగళ యనందగు నొక్కమిటారిగుబ్బెతన్
రోయి వెలందిఁగూడుకొని రొక్కము లాఁగ దనియింపు చున్ దదీ
యాయతనంబునందును బ్రియంబున నుండెను గాపురంబుగన్

వ॥ ఇవ్విధంబున నవ్వేశ్యా సదనంబున నహరహంబు వసియించియుండ నంతనొక్కనాఁడు

సీ॥ ఆపాదమస్తకంబఖిలాంగములభూతి
దీప్తియకాలచంద్రికలసీన
మస్తాగ్రరుద్రాక్షమకుటంబుముఖపద్మ
లోలభ్రమరపుంజలీల నెఱప
హస్తాంతర స్ఫాటికాక్షమాలికలల
చక్కనిపూగుత్తిఛాయ నెరప
నైణేయమైన యెడ్డాణంబు యోగవి
ద్యాలతావరణబంధతనిగుడ్పఁ

గీ॥ బాదుకలులాతమును యోగపట్టికంధ
దండమునుగక్షపాలికమండలువును
సందమొందయదృచ్ఛగానరుగుదెంచె
వృషభుఁడను పేరిశివయోగి వృషభుఁడటకు

ఉ॥ వచ్చిన శైవయోగికులవల్లభు దవ్వులఁజూచి యంత్మలో

నచ్చెరుపందియాద్విజుఁడునా వెలయాలునుసంభ్రమంబునం
బొచ్చెములేనిభక్తిమదిఁబూనియెదుర్కొనితత్పదాబ్జముల్
గ్రుచ్చినమస్కరించినిజకేళిగృహాంతరహర్మ్యవేదికిన్

సీ॥ భయభక్తివినయతత్పరతదోడ్కొనిపోయి
కాంచనపీఠికాగ్రములనుంచి
పాదపద్మంబులుప్రక్షాళనమొనర్చి
యజ్జలంబులుమౌళినవధరించి
పుష్పగంధాదులుపూజార్ఘ్యముఖ్యముల్
సకలోపచారముల్ సంఘటించి
యిష్టమృష్టాన్నంబులెల్లభక్తినెసంగి
తదనంతరమునసంస్తరణరమ్య

గీ॥ చారుపర్యంకతలముపైఁజక్కఁజేర్చి
మంచికపురంపువిడియముల్ మడిచియిచ్చి
యడుగులొత్తుచుశుశ్రూషలాచరించి
యాదరంబుమనంబులోమేదురముగ

వ॥ ఇవ్విధంబున నాశివయోగి వృషభుండుమూర్తిమంతంబగు [illegible] శియుంబోలె నరుదెంచి దైవచోదితులగు వారలచేఁబూజితుండై తదీయగృహంబున నారాత్రి శయనించి మఱునాఁడెందేనియుం జనియె స్వేచ్ఛాప్రచారంబున

ఉ॥ అంతటఁగొంతకాలమునకాధరణీసురవంశజుండున
క్కాంతయుదైవయోగమునఁగాలవశంబునఁదోడుతోడదే
హాంతముజెందిరందువసుధామరవర్యుఁడుదావశార్ఙ్గభూ
కాంతుఁడువజ్రబాహుఁడనఁగాఁదగువానికులాగ్రభార్యకున్

గీ॥ సుమతియనుపేరిసతికిగర్భముననిలచె
నిలిచినానాఁటనభివృద్ధిఁదొలకరింప
సవతులీక్షించిసహియింపఁజాలకతి

గరళమిడిరవ్వఘూటికికి పటకతన

ఉ॥ నాఁతివిషాన్నభుక్తి వలనన్ భవితవ్యత కారణంబుగా
నాతఁడుఁ జావఁడాదక యెనమ్మహదారుణవ్యథకున్ ఘోరమౌ
నాతతదుష్టవృశ్చికసహస్రసముద్ధురపుచ్ఛకంటక
స్ఫూర్తినిదాహమిచ్చు విస్ఫోటనఘోరమణంబులొందుచు నంతటన్

కం॥ తొమ్మిదినెలలున్ నిండఁగ నమ్మానిని రత్నమొక్క యాత్మజుఁ గాంచెన్
గ్రమ్మిన నగరిఁ బాలికయు నంగలికిఁ గ్రాఁగిపోక యొదవెను వానిన్

వ॥ అంతట

సీ॥ ఆతల్లియును బాలుఁడవ్విధంబున బాల
సర్వాంగిని వ్యాప్తకుష్ఠములగుచు
దహనదాహాభిరూక్షస్ఫోటనఘాతవ్యాప్త
నిస్సారదుర్గంధసిక్తపూయ
సంక్లిన్నమై చక్రాస్రవిస్రాభభాస్వత
పుంగువువలగు కైలోరలుముఖము
పజ్రిబాహుండు నెక్కు నైమిత్తలఁదెప్పించి
యఖిలంబులగు చికిత్సాంతరంబు

గీ॥ లెన్ని యైనను జేయించెనంతపలవి
శాంతిగాదయ్యెఁ బద్విషశాంతివిషము
దుర్విదారుణతాపంబు ఖర్వమగుచు
బహ్మనంతబులాగ్యానాగ్రుకష్టిమునునుగ

కం॥ పానవేదనకునుదోషగుఁ దనయుని వేదనకుఁ గాలఁగ్రహాతపాపసుచున్
వనిత మొరలిడుచు నెప్పుడుఁ గనకరముగ నిద్రలేక కలఁగుచునుండెన్

గీ॥ ఆగతిగఁ గొన్ని మాసంబులయ్యె వారు
ఘోరముగ మొత్తుఁబెట్టుచు గోడుగుడవ
సకులజీవన్మృతప్రాయులగుచునుండ
విసికి వేసారి యారాజు విహ్వలించి

కం॥ ఇన్నాళ్లకిక నీశిశువున కెన్నాళ్ళకుఁ జావు బ్రదుకు లేర్పడవయ్యెన్
మిన్నంటఁ మొఱలఁ బెట్టుచు నున్నాఁడు నిద్రలెఱుఁగ మొకనాఁడైనన్

వ॥ పాపవిశేషంబు ననుభవించుటకుఁ బ్రాణంబు విడువలేక యున్న యప్పాపజాతుల శీఘ్రంబె వెడలనడచుట యుచితంబని తత్సపత్ని తనకూటంబుతో నాలోచించి నిశ్చయించి సూతుం బిలిచి నియోజించి యయ్యిరువుర రథయానంబున ఘోరారణ్యంబున విడువం బనిచె నట్లు విసృష్టులగు నమ్మాతృకా శిశువులు నవ్విహీనజన ఘోరాటవీ వాటికన విషద్రుమానంబున కుం దోడ్పాటిదప్పులు ప్రవర్తింపుచుండె నప్పుడు

సీ॥ బెబ్బులులొక్కచోఁ బెల్లుగా ఘోషింప
బెంజిల్వలొక్కచోఁ బెనఁగొనంగ
నొకచోఁ బిశాచంబు లొక్కుమ్మడిని మ్రోయ
రక్కసులొక్కచో ధిక్కరింప
గూబలొక్కొక్కచో ఘూత్కృతుల సలుపంగ
నెలుఁగులొక్కొక్కచో నెమరి నడవ
సివ్వంగు లొక్కచోఁ జివ్వకేగి చలింప
కార్చిచ్చులొక్కచోఁ గ్రమ్ముకొనఁగ

తే॥ కంటకోగ్రాగ్రకుట్టనఘట్టనమున
సమరి యడుగులు భిన్నభిన్నములుగాఁగ
నార్తిఁ దలఁగుచు నిజసుతుల మూఁకొనుచుఁ
దిమ్మగుచు ముందుఁ బోవుచు నమ్మృగాక్షి

కం॥ వెనకఁ గ్రమ్మునిండుపుచు బెనుపగు సట్టునాప్పులఁదరి పరాకటితో
పసిపులనిటునటుఁ దిరుగుచు పసరుచు నంటను దైవవశమున నొకచోన్

మ॥ సరగోరాజిపి షేవితాంబయిన సన్మార్గంబు వీక్షించియ
వ్వారమార్గంబునఁ జాలదూరము గాన్ వ్వామాక్షి యేతెంచి సు
వరనాగరనాథసాధధనధాన్యశ్రేణికాశ్రీలపి
స్ఫురణం జెందిన యొక్క వైశ్యనగరంబున్ గాంచెనాడప్పులన్

కం॥ అన్నగరమునకునధిపతి కిన్నరపతిసాటిలోకకీర్తితఘనసం
పన్నతఁబద్మాకరుఁడనఁ జెన్నొందినవైశ్యవరుఁడుశిష్టతవెలయున్

శా॥ ఆవైశ్యోత్తమునింటిదాసికయొకర్తత్యంతవిజ్ఞాతనా
నావృత్తాంతపురప్రఘూణమునఁనంతర్జ్యోత్నసంతాపచిం
తావేశంబునవంతఁబొక్కుచునురోగార్తున్ శిశుంగూడిపె
ల్లావిశ్రాంతినవచ్చుభూమిపతిభార్యంజూచెవేగంబునన్

గీ॥ ఇంటికేతెంచియేలికకెఱ్ఱఁగించె
తేటతెల్లముగాఁగఁదాఁదెలసినట్లు
వినికిరాటుంబుజాలపివేకిగాన
తోడితెప్పించెనారాజతోయజాక్షి

వ॥ ఇవ్విధంబునఁ దోడితెప్పించిరోగార్తయగు కష్టపుత్రయగు నారాజప
త్ని నేకాంతంబునఁ దద్వృత్తాంతంబడుగుటయు నప్పడంతి నిజాతేను
వృత్తాంతంబెఱింగించినవిని యవ్వణిక్పతిపత్ని విశ్వాసపూర్వకంబుగా దైవా
బుమూరుచుఁ జింతించి దయార్ద్రహృదయంబున

సీ॥ నిజగేహసన్నిధినిర్మితమగునొక్క
యేకాంతవాసంబుజోకఁజేసి
మజ్జనభోజనాంబరమంచకాస్తర
ణాద్యుపచారంబులనువుపఱచి
తల్లినింబలెఁజాలఁదాత్పర్యమొప్పంగ
సకలప్రయత్నముల్ సంఘటించి
తగినపాటునఁజికిత్సాక్రియల్ ఘటియించి
యెంతఁబోషించిననేమిజెప్పఁ

గీ॥ గొన్నిదినములకానతికొడుకుబాలుఁ
డుగ్రవిషదుర్బలవ్యాప్తియొరలియొరలి
విధిబలంబుననిర్ఘాతవిగతధైర్య
సత్వుఁడైయొక్కనాఁడుపంచత్వమొందె

కం॥ తనయుఁడటులై సపిద్రపను వనితమహేభేంద్రభగ్నవల్లరియ చటన్
ఘనమూర్ఛభూమిఁబడియొ య్యొనసంజ్ఞవహించిశోకమగ్నలమగుటన్

శా॥ హారాజాన్వయచంద్ర! హాతనయ! హాహాజన్మరోగాతురా!
హారాజీవదళాక్ష! యుంచుఁగమళో కాలాపముల్ సేయఁగాఁ
జేరన్ వచ్చినణిగ్వఘాటులుదయాస్నేహార్ద్రసత్వోక్తిచే
నూరార్చన్ విలపించె నెవ్వరితరంబూరార్చనయ్యంగనన్

వ॥ అయ్యవసరంబున

కం॥ మునుజెప్పినబుషభుఁడను ఘనుఁడగుశివయోగియధికకరుణానిధియ
వ్వనితయతిముక్తరోగం బునకుఁజక్కిల్లుకుఁబువచ్చెఁబుణ్యంబెలమిన్

ఉ॥ వచ్చిమునీంద్రచంద్రుఁడుఁగనై య్యసిచేనపుడర్ఘ్యపాద్యముల్
మెచ్చుగఁగాంచియంతనుతిమీఁకిన వేదననేమ్మపుత్రికా
పచ్చలితాస్త్రమైనన్నృపభామినిదగ్గరఁబోయినిల్చియ
య్యచ్చయసత్వబోధమధురోక్తులనిట్లనియెంప్రియంబునన్

సీ॥ ఏలయేడ్చెదవమ్మయింతి! తెలియవుగా
నెవ్వఁడుమనుజనియించెనంత
నెవ్వఁడుమృతుఁడయ్యెనీదేహముఖభావ
ములునీరుబుడగులంబోలుచుండు
నొకపుడుపొడఁజూపునొకపుడుఁబొలియించు
నొకయవస్థదఁగునునుద్ధతగతి
నదిగానఁదోయబుద్బుదతుల్యమగుదేహ
మంతమైననుబుధుల్ వంతఁగొనరు

గీ॥ త్రైలియగుణములచేభూతములుసృజింప
బడుచుజీవుండుప్రాక్కర్మభాగవశత
వాసనలయందునిలుచుపాత్రాప్తిసముగను
గడనుగాలవినాశనఘనతఁజెందు

సీ॥ సకియ! మాయనుబుట్టుసత్వాదిగుణములు

దేహముల్ వానిచేఁ దెల్లమగును
దల్లక్షణాశ్రయత్వములు జంతువులకు
సత్వంబు దేహాత్మసాధనంబు
రాజసంబు మనుష్యతాజనకంబు తా
మసము లోకసృష్టిసంపాదితమగు
నిట్టి సంసారంబు పేరాశమైయుంట
జంతువుల్ కర్మానుమార్గులగుచు

గీ॥ అఖిలసుఖదుఃఖగతులెల్ల ననుభవింతు
రరయ నాకల్ప జీవ దేహములకైన
పోష్యములు ప్రాయములు కర్మబద్ధులైన
మనుజదేహులఁ బొందరే? మరణవిధులు

వ॥ కొందరు దేహంబునకుఁ గాలంబె కారణంబందురు కొందఱు కర్మంబె కారణంబందురు కొందఱు గుణంబె కారణంబందురు కాలకర్మగుణదుఃఖపుణ్యపాపశీలధనంబుల వహించి జంతుపరిచయంబులు ద్భవించు కర్మంబుల విలంఘ్యంబులగుటయు భావంబు ననిత్యంబగుటయుఁ దలంచి శోకంబు పసంహరింపుము స్వప్నశరీరస్థితంబులక్రియ కళేబరంబుల స్థిరంబుగాఁ దెలియుము

మ॥ మును నీకన్నిభవంబులెన్ని గడచెన్ మొత్తంబుగా నెవ్వనె
వ్వనికిన్ బుట్టితి నెవ్వరెవ్వరికి సుబ్బాహాప్తిమై నెవ్వనె
వ్వని నాత్రశ్రితృప్తిగాఁ గఁగంటివి నీ సత్వంబునన్ మదిన్ నీవుఁ దోఁ
చెనె? యీపుత్రమిమోఁహ జన్మమున సంచిత్తంబునన్ నిల్చునే

ఉ॥ మన్నన మిన్నగాఁ బెరిగియుసుమంటయు నీవనుగుడ్డనై సనేన్
బన్నగఁ దోలు పెత్తుననుమాంసములున్ మెదడు మ్ముత్రలన్ గన
మ్మున్న రిముల్ లతధానలముఁ మూత్రమునించిన సంచిగా మదిన్
ఎన్నక యిట్టి కాయమును ముక్తి జేమఘటించఁ జెల్లునే?

గీ॥ ఇహముపిప్పయు బుద్ధాంగ్రములు నెపు

ధమురసాయనసేవయుఁద్ధగనొనర్చి
కొందఱుందుఱునొకలీలఁగొంతకాల
మట్టివారికినైననిత్యంబెతనువు

కం॥ పులిపొంచియుంట నెఱుఁగక పొలమేయుచునున్న పశువుపోలిః దేహుల్
పరిశయముమృత్యువుఁబెనఁగొననలివర్తిల్లుదురు త్రాలియక హరహా మెందుర్

వ॥ అదిగావున నిజదేహాద్భవుండైన తనయుని శరీరాంతరంబుగాఁద
లఁచి దుఃఖంబుపసంహరింపుమని మఱియును

ఉ॥ జన్మజరామృతివ్యధలశంకవహించితిరేనినమ్మికర్
సన్మతిఁజంద్రశేఖరునిశాశ్వతునీశ్వరుఁగాలకాలునిన్
మన్మథవైరిమృత్యుముఖమార్గసమగ్రచపేటధూర్జటిం
జిన్మయు దేవదేవునిభజింపుము త్రెంపుముకర్మబంధముల్

ఉ॥ అప్పటిదాఁకజన్మభయమప్పటిదాఁకజరాదిపీడనం
బప్పటిదాఁకమృత్యుభయమప్పటిదాఁకనుదుఃఖసంశయం
బప్పుడునిర్మలంబుమనసప్పుడుతత్త్వవివేకచింతనం
బెప్పుడుశంభుశ్రీచరణమేశరణంబుతలంపదేహికిన్

సీ॥ ఘోరమైనట్టిసంసారంబునన్ నిల్చి
యఖిలదుఃఖంబులునపహరించి
ఎప్పుడాత్మవిరక్తి నెసఁగునప్పుడెమది
ధ్యానింపవలయునవ్యయుమహేశు
దన్నిశ్చలధ్యానధారాసుధాస్వస్తి
సంసారవిషయతృష్ణలునశింప
సర్వసంగవిముక్తిసవినయవైరాగ్య
యంత్రితంబైనట్టియాత్మయెపుడు

గీ॥ శంభుపాదాబ్జయుగళనిశ్చలతఁజెందు
నపుడుజన్మజరామృత్యుహరణమగును
గానహృదయంబుఁదద్ధ్యానకలనఁబెనిచి

యుభవుభజియింపుశోక మోహములువిడిచి

వ॥ అని

కం॥ ఈవిధిగానుసనయంబుగ శైవమహాయోగివెలుపసతితత్పరా
జీవంబులకుఁబ్రణామము గావింపుచునిట్టులనియెగద్గదగళయై

శా॥ స్వామీ బంధువిదూరనై విషరుజాచ్ఛన్నాంగినై యిప్పుడీ
భూమింబుత్రకుఁగోలుపోయియుఁక నేబుద్ధింబ్రవర్తింతు నే
నీమాయాసుతుతోడనీక్షణమునందేపేడఁగాఁగోరెమి
మ్మోమహానీశ్వర! కంటినీయెడననేనోహాకృతార్థంగదా!

మ॥ అనిపల్కన్ శివయోగిశంభుకరుణాయత్తైకచిత్తాబ్జుఁడై
తనతోల్పామునవొక్కనాఁడతఁడుప్రీతస్వాంతుఁగావించియా
త్మనుభావించినదంతరంబునకు సంతన్ వచ్చిభక్తార్తిభం
జనుమృత్యుంజయునంతకాంతకుశివున్ సర్వేశుఁజింతింపుచున్

గీ॥ శైవమంత్రాతిమంత్రితస్వచ్ఛభూతి
తద్విదీర్ణాస్యగోళమధ్యమునఁజల్లె
బాలుఁడప్పుడుసంగతప్రాణుఁడగుచు
తెలివిమీరంగఁగన్నులఁదెఱచిచూచె

గీ॥ స్తన్యకాంక్షతోడంగేలుసలుపఁజొచ్చె
సరవిసర్వేంద్రియబలంబుసంఘటించె
నప్పుడేమందుజనులెల్లనబ్బిపడుచు
సంతసమునొందిరత్యంతసంభ్రమమున

ఉ॥ తల్లియునంతఁబుత్రకుఁసువ్వత్క్షణమాత్రనఁబ్రాప్తజీవుఁడై
యుల్లనదేరఁచూడఁగనియాకుతుకంబునమేనెఱుంగక
త్ఫుల్లనిజాంతరంగయయియొప్పుగఁగౌఁగిటఁబుత్రుఁజేర్చితాఁ
బెల్లుగఁబాష్పముల్ గురియఁబ్రేమసుషుప్తింబలెందనర్పఁగన్

చ॥ విలసితపుణ్యకర్ములకువేలుపుపెద్దరికంబుజెందనె
ట్లలరుసుఖంబుతత్క్రియశతాధికమైనప్రమోదమందియు

చ్చెలువనిజాంఘ్రిపద్మయుగసీమనుమౌళిఘటించినంద్రయా
జలనిధిశంభుయోగినృపసాధ్విఁ బ్రియంబున లేపియిట్లనెన్

మ॥ పడఁతీ! నీతనయుండు లోకములలో భద్రాయుఁ డన్ పేరఁటం
గడుఁ విఖ్యాతివహించియాత్మవసుధాకర్తృత్వలక్ష్మిం గడం
గెడుఁ దీర్ఘాయువుఁ జెందు నీకును సుభాగ్యత్వంబునుం గూడఁగ
ల్గెడి జీవంబు కలంత కాలము జరాక్లేశంబు నాశంబగున్

వ॥ అని యాశీర్వదించి యిట్టిప్రకారంబున భస్మంబునఁ దల్లికొడుకుల గత రోగుల దీర్ఘాయుష్మంతులం జేసి మునినృపభుండగు శివయోగి యెందేని యుం జనె నంత

కం॥ మును జెప్పిన యప్పింగళ యను వేశ్యయు యోగివృషభు నర్చనపుణ్యం
బున దేహాంతమునందున ఘనరూపవిలాసరేఖకళలుప్పొంగన్

గీ॥ అలనిషధరాజ్యమేలుచండాంగదునకు
సోమవాసరనిష్ఠాపరిస్ఫూర్తిబుద్ధి
జెందిసీమంతినీదేవియందుఁ బుట్టి
వినుతగుణములఁ గీర్తిమాలినియనంగ

మ॥ ఇటభద్రాయుఁడు వైశ్యునింట శివయోగీంద్రప్రసాదోద్భట
స్ఫుటవృద్ధిం దనరారి బాలశశియుంబోలెం గళాస్ఫూర్తిను
త్కటుఁడై నాఁటికి నాఁటికిన్ నిఖిలసంస్తవ్యప్రచారంబులం
జటులప్రక్రియ నెల్లవారలకు నానందంబు నొందింపుచున్

కం॥ సునయుండగు నవ్వైశ్యుని తనయుండును దానుగూడి తరుణక్రీడం
గనకాభరణవిభూషిత తనుఁడై వర్తించు నధిక తాత్పర్యమునన్

శా॥ ఆ వైశ్యోత్తముఁడంత నాత్మసుతుతో నాక్షత్రియీపుత్రుతో
శ్రోత్రవిధ్యుక్తముగాగ సద్విజవరస్తోమంబు చేసత్క్రియన్
వేవేగం బొనరించి నేర్పు వెలయన్ విద్యాపరిజ్ఞాతగాఁ
గావించెన్ సతతంబుఁ బైనరయుచుం గారుణ్యవారాశియై

వ॥ అవ్వైశ్యతనయుండగు సునయుండు అతివినయుండు ఆత్మసాఖ్యాను న

యుండుగానున్న దార్యుండగు నాభదార్యుండు దినదినక్రమంబునం
బెఱిఁగెనంత

సీ॥ ముఖసుధాకరబింబమునకుఁ జిహ్నముఁబోలె
నూనూఁగుమీసముల్ నూలుకొనియె
భావిసామ్రాజ్యలక్ష్మ్యవిప్రష్టియాస్తీర్ణ
సాధనం బాయురస్స్థలము మించె
ధీరతానుమితాత్మమేరుశైలేంద్రశృం
గములననుస్మృతాంసములు బొలిచె
నిరతసాక్షాత్కారికరుణారసంబునఁ
గన్నుఁగ్రేవలఁ గెంపుకళ వనర్చెఁ

గీ॥ జూడఁ జెలువొంద నానాఁట నీడు దేరి
పదియునార్వత్సరంబుల ప్రాయమునను
నతులభద్రాయుఁడై నభద్రాయువునకుఁ
దల్లికాకానందలహరిపై వెల్లిఁగొనఁగ

వ॥ అయ్యెడఁ దత్ప్రియదాయకుండగు శివయోగినాయకుం డొక్క నాఁడు తద్గృహంబునకు మగుడ నరుదెంచి యారాజవల్లభయు నారాజకుమారుండు పునఃపునఃపూర్వకంబుగా గంధపుష్పాక్షతల నర్చించి యర్చితుండై సంతసించి కరుణాకందళిత హృదయుండగుచు నారాజన్యవృషభును ద్దేశించి యిట్లనియె

ఉ॥ తల్లికి నీకు సేమ మొకదా! నృపనందన! సర్వవిద్యలం
దెల్లముగాఁ బఠించితివె తెల్విఘటించి గురుప్రియంబు రం
జిల్లఁగ నీకు బాల్యమున జీవము సంగున నుండలంతు వే
వల్లెగ నీతికన్యమగు వర్తనమానుదె? ధర్మబుద్ధితోఁ

క॥ అని యిట్లాదరంబున

కం॥ ఈగతి నడిగెడు నా శివ యోగీంద్రుని పాదయుగళికొప్పఁగ సుతునిఁ
సాగిల నెఱ[illegible]ంచిన యాభాగము సుతుపిఁ దమగుడఁ బణఁతొక బలికెఁ

తృతీయాశ్వాసము

గీ॥ స్వామి! గురునాథ! కారుణ్యజలధి! వీఁడు
నీవు చేపట్టి ప్రాణంబు నిలిపినట్టి
ధర్మపుంబట్టి యునదయాదారకునకు
బుద్ధి వచియించి కరుణించి ప్రోవవలయు

వ॥ అనిన నట్లయగుఁగాక యని యతండతని కిట్లని చెప్పందొడంగె

కం॥ వర్ణాశ్రమానుగుణముగ నిర్ణయము శ్రుతిస్మృతుల గణించిన యూస
ద్వర్ణితముగ ధర్మము సంపూర్ణమతిన్ వెలుఁగవలయుఁ బుణ్యాత్ముండవై

వ॥ అదిగావున

సీ॥ గురుదేవభూసురగోకులంబుల యెడ
సంతతంబును భక్తి సంఘటింపు
మార్యుల సన్మార్గమరసి సచ్చరితంబు
తప్పక యుండుము వర్తనము సలుపు
మంత్రిజుండైన నభ్యాగతుండయ్యెనా
సంభావన మొనర్పు సమ్మతముగ
దైవజ్ఞులను దేవతాకోటిఁ దెగడకు
మార్దవంబున హింసఁపు మహారహంబు

గీ॥ విప్రగోప్రాణరక్షణ విధికిఁ దక్క
ప్రాణసంకటమైన యెప్పట్టునందుఁ
దప్పకుము సత్యము న్యకాంతాధనముల
కాసఁ జేయకు స్వప్నంబునందునైన

గీ॥ దుర్లభములైన యట్టి వస్తువుల మీఁద
విప్రధనముల పైఁ దృష్ణ విడువు మెపుడు
సత్కథాభాగము న వ్రతాచార ధర్మ
సంగ్రహము మీఁదఁ జూపు తృష్ణాబలంబు

శా॥ స్నానంబుల్ జపమగ్నిహోత్రవిధయుల్ స్వాధ్యాయముం దేవతా
ధ్యానంబుం బితృతర్పణాతిథిసపర్యల్ సల్పుమాలస్యముం

బ్రహ్మోత్తర ఖండము

లోనంబూనకు క్రోధరోషజడతల్ లోభంబు పైశున్యము
ర్మానంబుల్ కుటిలత్వదంభములు దూరత్వక్షమల్ జేయుమా
కం|| అతిభోజనమతినిద్రయు నతిమాత్సర్యంబతిశ్రమాతినహర్నిశ
రతులత్యాలాపంబులు నతిపానంబును విడువవలయు సజ్జనులౌ సుమీ
కం|| అతివిద్యాతత్పరతను నతిపుణ్యంబతిపవిత్రమతి ధైర్యగుణం
బతివిఖ్యాతియతిస్తుత్యే నతిదానంబును బూనవలయు సజ్జనులెందున్
శా|| శ్యానాపాతమునర్థనాశ ... మోహించల్ జూదముల్ సర్వదా
పానస్త్రీరతులన్యదూషణము ... గల్భక్రమముల్ మానుమా
ర్యానందంబు ... యుండుము
జ్ఞానింగూడుకు మైత్రిచేయుము మహాధార్మ్యప్రభుల శ్రేష్ఠులన్
సీ|| కామంబు నిజకుల స్త్రీ సేవనమున నడంచు
క్రోధంబు శిష్ట ... యందు
లోభంబు నతిపుణ్యలాభ కాంక్షలందు
... లందు
ద్వేషంబు దుర్జ్ఞాన ... యందు
రాగంబు సజ్జన ప్రకృతి యందు
మదోద్ధతము ... యందు
బహరితపసుఁ ... గమానను
గీ|| సలిపతే ... లుం జపలుని
బ ... స్తి ...
... నేపు ...
తిన్న ... యుత్తము ...
కం|| ధనములు ... లై ... గలరే సుమీ లో
జననీజనకసుహృత్తు జననీ ... లు ...
గీ|| ఆ ... త్తి
డగుచు నమ్మిన వారలనడపకెప్పుడు

కలుషములు లేని యెడల శంకాపరిసక్తి
జాలపడక హితంబు దప్పక మెలఁగవలయు

కం॥ తనబుద్ధిశక్తిబలమున ననురక్తిం బోషింపవలయు ననవరతము స్త్రీ
లసితాగసుల వృద్ధుల ననాథులం గృపణులను దయాపరవశుఁడై

ఉ॥ కీర్తి నిలస్థిరంబు సేయుఁ బునఁ గీర్తినిఁ బుణ్యము సంఘటించుచున్
తీర్థకీర్తిసిలోకనామాన్వాలు కేవలమబ్బునా జందిరికాపరి
స్ఫూర్తి నిజప్రతాపంబులైన ఘూపవరణ్యుఁడు సన్మనీషియుం
గీర్తినిమించునటగుటఁ గీర్తివహించుటయొప్పు యోరికిన్

గీ॥ పాత్రమైననుగాక యపాత్రమైన
నేచుఁడైనఘనుండైన నడుగుచుకునకు
నీవలయు నీప్సితార్థంబు లెట్టి రాజుల
శరణుఁబొందినయప్పనైనఁ గావవలయు

కం॥ అనకీర్తివలనన చ్చాకు ననఁదమిసన్వర్గధనము లదిరినిభంబై
విపులముగఁ గలై నఁగాని యనుపడనవుగవలయు నార్యులకెంతున్

ఉ॥ పంటలనెగ్గులై నవ్వాక సద్విజకోటిసమాదరించిన
శ్యాంక తినట్టిశ్రామునురనంక్షమమున్ ననలినుబ్బనట్లునా
తానసుమాగఁగమున్పాలితత్కాలేముర్గయముల్ నశింపుచున్
ఏంకుమంజాకిస్ఫులే ధనకుంఁ మతిన్ భోయుంపఁగాఁదగున్

కం॥ గురుజనిజనులకుం బరిచర్యయుసుతుల యెడల బరిపాలనముం
బురకోత్రిప్తాష్ట కాఫము లరిసీనఁ వంశంగ వలయు సతిపత్నులుఁదై

శా॥ ఆయుఃకీర్తిబలంబులున్ ధనము భాగ్యంబుల్ ప్రజావృద్ధులున్
శ్రేయస్సుల్ ఘటియించుచిందువలనన్ సిద్ధించుఁద త్కార్యముల్
పాయంగోలకసల్పఁగావలయుఁగాలంబున్ బలంబున్ స్థలం
బాయుంకారణముకార్యముల్ దెలిసిచేయం జెల్లునం తేనియున్

కం॥ బరులకు బాధ నొసర్పక పరబాధలమాన్చిచోరవారాదిమహా
పరదుష్టకోటి నప్పుడు పరిమార్పఁగవలయు నాజ్ఞబలమేర్పడఁగన్

సీ॥ స్నానంబుజపమునుసంధ్యయుఁబిత్రు దేవ
తార్చనల్ చేయుచోఁద్రత్పరుఁడయి
శయనభోజనములసత్క్రియుఁడయియనే
కార్థముల్ సాక్షిరమైనపలుకుఁ
బలుకుచునాపద్విపక్షసంకటవేళ
భీతిఁజెందకబ్రహ్మజాతియెడను
గురువులయెడఁగృపానిరతులయెడఁబ్రీతి
గలవాఁడియెంతయునాదరమున

గీ॥ జ్ఞాతిబాంధవసఖసతిసమ్మతముగ
మెలఁగుచుస్వశక్తిభుజులతోఁగలకొలఁదిని
సమముగాభుజియింపుచుజరుపవలయు
సత్కథార్మహితోపదేశములఁదవిలి

కం॥ గణికాకులటలుకాముకి గణమెచ్చనుండునచటఁగనుచ న్నిద్రను ర్గుణులుండుఁనెచటనచటఁ క్షణమాత్రమునునుపనలదుసజ్జనులెందుఁన్

గీ॥ సాధువిఖ్యాతమయిబ్రహ్మసంకులమయి
శివమయంబయిశుచియైవిశేషపుణ్య
జలమునైయొప్పునిర్మలస్థానములను
శాంతమతినుండుటొప్పునుసజ్జనుండు

వ॥ అదియుఁగావుననిట్లుప్రవర్తింపుమరియును

గీ॥ శర్వశాశ్వతదేవతాసార్వభౌము
నిర్వికల్పునిరంజనునిరుపమాను
శంభునొక్కనినమ్మియాశ్రయమొనర్చి
పట్టిమోపట్టి! యతనిఁజేపట్టికొనుము

సీ॥ తత్పార్శ్వదేవతాతతినుపాసింపుము
సర్వదాశుచితయుక్షమయుశాంతి
స్థైర్యంబునాంతరషడ్వర్గవిజయంబు

నేకాంతమునుగల్గియెల్లయెడల
వేదశాస్త్రజ్ఞులవిప్రులశాంతుల
సంగశాస్త్రకరతులౌనట్టిఘనుల
పుణ్యవృక్షంబులఁబుణ్యతీర్థంబులఁ
బుణ్యనారంబులఁబుణ్యనదుల
గీ॥ నిర్మలపతివ్రతాచారనిరతులైన
యువతులనుగోవృషంబులభవనదేవ
తలనుగాంచితటాకనపందనమొనర్చి
బ్రాహ్మ్యసమయంబుననులెమ్ముప్రతిదినంబు
కం॥ లేచివిశుద్ధముగాఁగా లోచితకృత్యములుదీర్చియుక్తంబుగశు
ద్ధాచమనంబొనరించిశు భాచారుగురుండ్రలంపసగున వ్వోశ్రన్
గీ॥ దేవదేవునిశ్రీమహాదేవుసాంబు
నిందిరాధిపువిష్ణువాణీశుబ్రహ్మ
గణపతిస్కంధులమహర్షిగణములోక
పాలుఁద్రలఁచిభజింపుముభానునంత
కం॥ లలినోష్ప్రప్రియమొనర్చుచు ఫలపీఠీగంధపుష్పపత్రాధికముల్
హాలహాలహారకనన్నిత ములుగావించియునుబిదపభుజియింపఁదగున్
కం॥ జపములుధ్యానములీవులు తపములుపతనముస్వస్తులుతత్సర్వంబుల్
త్రిపురారి ప్రీతంబుగ నుపయోగింపుముక్రియాసక్తయుక్తంబొనఁగన్
కం॥ నడచుచుచూచుచుజూచుచుముగుచుచుఁబల్కుచునుబుచ్చుకొనుచునో
సఁగుచుక్ । పడకొండుచుఁచూర్పుచుచుఁ గడువేఁడుక నెపుడునీల
గళునిల్పుమదిన్
గీ॥ కరయుగంబునరుద్రాక్షకంకణములు
ఫాలఫలకస్థలంబునభసితరేఖ
ఆస్యమునమంత్రరాజపంచాక్షరంబు
నాత్మశివుపాదయుగళంబుఁలవరింపు

వ॥ అనిసంక్షేపరూపంబునఁ గొంతధర్మంబుఁ దెలిపి మరియు నితరపురాణ ముఖంబుల సవిస్తారంబుగాఁ దెలిసి ప్రవర్తింపుమోవత్స! ఇంక నొక్క విశేషంబు నీమీఁదివాత్సల్యంబునం జేసి సర్వపురాణ గుహ్యంబును, సకలపాపనాశనంబును, పరమజయప్రదంబును, సమస్తవిపద్విమోచనంబును, శైవంబునగుకవచంబు నీకుహితంబుగా నుపదేశించెద తద్విధానంబిట్లని చెప్పందొడఁగె

ఋషభ ఉవాచ

నమస్కృత్వామహాదేవంవిశ్వవ్యాపిమహేశ్వరమ్
వక్ష్యేశివమయంవర్మసుచౌదేశేసమాహితః
యథావత్కల్పితాసనః; జితేంద్రియోజితప్రాణః
చింతయేచ్ఛివమవ్యయం
హృత్పుండరీకాంతరసన్నివిష్టః
సుతేజసావ్యాప్తనభోవకాశం
ధ్యానావధూతాఖిలకర్మబంధ
శ్చిరంచిదానందనిమగ్నచేతః
షడక్షరన్యాససమాహితాత్మా
శైవేనకుర్యాత్కవచేనరక్షాం
మాంపాతుదేవోఖిలదేవతాత్మా
సంసారకూపేపతితంగభీరే
తన్నామదివ్యంవరమంత్రమూలం
ధునోతుసర్వమఘంహృదిస్థం
సర్వత్రమాంరక్షతువిశ్వమూర్తే
ర్జ్యోతిర్మయానందఘనశ్చిదాత్మా
అణోరణీయానురుశక్తిరేక
స్స ఈశ్వరః పాతుభయాదశేషాత్
యోభూస్వరూపేణబిభర్తివిశ్వం

పాయాత్సభూమింగిరిశోఽష్టమూర్తిః
యోఽపాంస్వరూపేణనృణాంకరోతు
సంజీవనంసోఽవతుమాంజలేభ్యః
కల్పావసానేభువనానిదగ్ధ్వా
సర్వాణియోనృత్యతిభూరిలీలః
సకాలరుద్రోఽవతుమాందవాగ్ని
ర్వాత్యాదిభిస్త్రైఖిలార్చితాపాత్
ప్రదీప్తవిద్యుత్కనకావభాసో
విద్యాధరాక్షీతికుఠారపాణిః
చతుర్ముఖస్తత్పురుషస్త్రినేత్రః
ప్రాచ్యాందిశోరక్షతుమామజస్రం
కుఠారవేదాంకుశపాశశూల
కపాలఢక్కాక్షగుణాన్దధానః
చతుర్ముఖోనీలరుచిస్త్రినేత్రః
పాయాదఘోరోదిశిదక్షిణస్యాం
కుందేందుశంఖస్ఫటికావభాసో
వేదాక్షమాలావరదాభయాంకః
త్ర్యక్షశ్చతుర్వక్త్రఉరుప్రభావః
సద్యోఽధిజాతోఽవతుమాంప్రతీచ్యాం
వరాక్షమాలాభయటంకహస్తః
సరోజకింజల్కసమానవర్ణః
త్రిలోచనశ్చారుచతుర్ముఖోమాం
పాయాదుదీచ్యాందిశివామదేవః
వేదాభయేష్టాంకుశటంకపాశ
కపాలఢక్కాక్షకశూలపాణిః
సితద్యుతిఃపంచముఖోవతాన్మా

మీశానమూర్ధాపరమప్రకాశః
మూర్ధానమవ్యాన్మమచంద్రమౌళిః
ఫాలంమమావ్యాదధఫాలనేత్రః
నేత్రేమమావ్యద్భగనేత్రహారీ
నాసాంసదారక్షతువిశ్వనాథః
పాయాచ్ఛ్రుతింమేశ్రుతిగీతకీర్తిః
కపోలమవ్యాత్సతతంకపాలీ
దోర్మూలమవ్యాన్మమధర్మబాహు
ర్వక్షస్థలందక్షమఖాంతకోవ్యాత్
మమోదరంపాతుగిరీంద్రధన్వా
మధ్యంమమావ్యాన్మదనాంతకారీ
హేరంబతాతోమమపాతునాభిం
పాయాత్కటింధూర్జటిరీశ్వరోమే
ఊరుద్వయంపాతుకుబేరమిత్రో
జానుద్వయంమేజగదీశ్వరోవ్యాత్
జంఘాయుగంపుంగవకేతురవ్యా
త్పాదౌమమావ్యాత్సురవంద్యపాద
మహేశ్వరఃపాతుదినాదియామే
మాంమధ్యయామేవతువామదేవః
త్రియంబకఃపాతుతృతీయయామే
వృషధ్వజఃపాతుదినాంత్యయామే
పాయాన్నిశాదౌశశిశేఖరోమాం
గంగాధరోరక్షతుమాంనిశీథే
గౌరీపతిఃపాతునిశావసానే
మృత్యుంజయోరక్షతుసర్వకాలే
అంతస్స్థితంరక్షతుశంకరోమాం

స్థాణుస్సదాపాతుబహిస్థితంమాం
తదంతరేపాతుపతిఃపశూనాం
సదాశివోరక్షతుమాంసమంతాత్
తిష్ఠంతమవ్యాస్సభువనైకనాథః
మార్గేషుమాంరక్షతువీరభద్రః
శైలాదిదుర్గేషుపురత్రయారిః
అరణ్యవాసాదిమహాప్రవాసే
పాయాన్మృగవ్యాధఉదారశక్తిః
కల్పాంతకాలోగ్రపటుప్రతాపః
స్ఫుటాట్టహాసోచ్చలితాండకోశః
ఘోరారిసేనార్ణవదుర్నివారః
మహాభయంరక్షతువీరభద్రః
పత్త్యశ్వమాతంగఘటావరూథినీ
సహస్రలక్షాయుతకోటిభీషణాః
అక్షోహిణీనాంశతమాతతాయినాం
ఛింద్యాన్మృడోఘోరకుఠారధారయా
నిహంతుశత్రూన్ప్రళయానలార్చిర్
జ్జ్వలత్త్రిశూలంత్రిపురాంతకస్య
శార్దూలసింహర్క్షవృకాదిహింస్రాన్
సంత్రాసయత్వీశధనుఃపినాకః
దుస్స్వప్నదుశ్శకునదుర్గతిదౌర్మనస్య
దుర్భిక్షదుర్వ్యసనదుస్సహదుర్యశాంసి
ఉత్పాతతాపవిషభీతిమసద్గ్రహార్తిం
వ్యాధీంశ్చనాశయతుమేజగతామధీశః

ఓంనమోభగవతేసదాశివాయ సకలతత్త్వాత్మకాయ సకలతత్త్వవిదూరాయ సకలలోకైకకర్త్రే సకలలోకైకభర్త్రే సకలలోకైకహర్త్రే

సకలలోకైకగురవే సకలలోకైకసాక్షిణే సకలలోకనిగమగుహ్యాయ సకలలోకవరప్రదాయ సకలలోకైకదురితభంజనాయ సకలజగదలంకారాయ సకలలోకభయంకరాయ శశాంకశేఖరాయ శాశ్వతనిజావాసాయ నిర్గుణాయ నిరాభాసాయ నిరామయాయ నిష్ప్రపంచాయ నిష్కళంకాయ నిర్ద్వంద్వాయ నిస్సంగాయ నిర్మలాయ నిరుపమవిభవాయ నిత్యశుద్ధబుద్ధపరిపూర్ణ సచ్చిదానందస్వరూపాయ పరమశాంతప్రకాశాయ తేజోరూపాయ తేజోమయాయ మహారౌద్రభద్రావతార! మహాభైరవ! కాలభైరవ! కల్పాంతభైరవ! కపాలమాలాధర! ఖట్వాంగఖడ్గ చర్మపాశాంకుశ డమరుశూల చాపబాణ గదాశక్తి భిండివాల తోమరముసల ముద్గరముసుండిశతఘ్నీ చక్రాయుధ పాశపట్టిసపరిఘపరశుభృశుండీభీషణ! కరసహస్రముఖ దంష్ట్రాకరాళ! వికటాట్టహాస విస్ఫారితబ్రహ్మాండమండల! నాగేంద్రకుండల! నాగేంద్రహార! నాగేంద్రవలయ! నాగేంద్రచర్మధర! మృత్యుంజయ! త్ర్యంబక! పురాంతక! విశ్వేశ్వర! వీరభద్ర! విరూపాక్ష! వృషభవాహన! విశ్వరూప! విశ్వతోముఖ! సర్వతో రక్షరక్షమాం ప్రజ్వలప్రజ్వల మహామృత్యుభయంనాశయనాశయ రోగభయముత్సాదయోత్సాదయ విషసర్పభయంశమయ శమయ చోరాన్మారయ మారయ మమశత్రూనుచ్చాటయోచ్చాటయ శూలేనవిదారయ విదారయ కుఠారేణభింధిభింధి ఖడ్గేనఛింధిఛింధి ఖట్వాంగేనవిబోధయవిబోధయ ముసలేననిష్పేషయ నిష్పేషయ బాణేనసంతాడయ సంతాడయ రక్షాంసిభీషయభీషయ భూతాని విద్రావయ విద్రావయ కూష్మాండభూతబేతాళ మారీగణబ్రహ్మరాక్షసాన్ సంత్రాసయ సంత్రాసయ మమాభయంకురుకురు విత్రస్తమాశ్వాసయాశ్వాసయ మహానరకభయాన్మాముద్ధర సంజీవయసంజీవయ క్షుత్తృడ్భ్యాం మామాప్యాయయాప్యాయయ దుఃఖాతురంమామానందయ నందయ శివకవచేనమామాచ్ఛాదయ ఆచ్ఛాదయ శివశివనమస్తేనమస్తేనమః

ఇత్యేతత్కవచం శైవం వరదం వ్యాహృతం మయా
సర్వబాధాప్రశమనం రహస్యం సర్వదేహినాం
యస్సదా ధారయేన్మర్త్యః శైవం కవచముత్తమం
నతస్య జాయతే క్వాఽపి భయం శంభోరనుగ్రహాత్
క్షీణాయుః ప్రాప్తమృత్యుర్వా మహారోగహతోఽపివా
సద్యస్సుఖమవాప్నోతి దీర్ఘమాయుష్యమంచతి
సర్వదారిద్ర్యశమనం సర్వమాంగల్యవర్ధనమ్
యోదత్తే కవచం శైవం సదేవైరపిపూజ్యతే
మహాపాతకసంఘాతైర్ముచ్యతే చోపపాతకైః
దేహాంతే ముక్తిమాప్నోతి శివేనసహమోదతే
త్వమపి శ్రద్ధయావత్స శైవం కవచముత్తమం
ధారయస్వ మయాదత్తం సద్యశ్శ్రేయోహ్యవాప్స్యసే

సీ॥ అనునిదికవచమేనభివచించితినీకుఁ
పరమరహస్యమాపదలుమాన్పు
సర్వదేహులకును శైవముత్తమమౌను
నీకవచమెవరేనేకబుద్ధి
ప్రబలితాయుష్కుఁడు ప్రాప్తమృత్యుండైన
బహుమహారోగసంబాధుఁడైన
పాపపుంజుండైనఁ బావనమూర్తియే
భక్తితోఁ నిరతంబుఁ బఠనఁ జేయు

గీ॥ నాయువెక్కంగ సౌఖ్యంబులనుభవించు
సర్వదారిద్ర్యదమనంబు సర్వభాగ్య
వర్ధనంబు మహాఘౌఘవర్గభేది
యుక్కవచరాజమపవర్గమిచ్చుఁగాన

ఆ॥ ఈకవచము ధరియించునాకృతార్థుఁ
డమరసంతతిచే నైననర్చితుండు

కాన నేనిచ్చునిది పేర్మిమగలిగిదాల్చి
మెల్ల శ్రీయశస్సులనుగాంతువీవు నెపుడు
కం॥ అని హాలిపిమరియుఁ బ్రార్థిన తనయునకొక ఖడ్గమురివిదారణము మహా
ధ్వనియైనయొక్క శంఖం బును నొసఁగిదయారసాతిపూరితమతియై
చ॥ మగుడ నృపాలసూతిక ఖిమంత్రితభూతిసమస్తదేహసం
ధిగముగఁజిల్కఁగా సమద్దతీవ్రగజద్విసహస్రషట్క శ
క్త్యగణితశోభనూనిశరదర్కుఁడువోలె వెలింగిపొంగ బా
లగతకరాంజలిన్ వినయలక్షణలక్షితలక్షుఁడుగాన్
వ॥ మరియు వృషభుండు రాజకుమారునితో నిట్లనియె
సీ॥ మాతపోమంత్రసామర్థ్యంబుచేతసి
నిశితఖడ్గంబు నిర్ణితమయ్యె
నే వైరియీహేతినెదిరించియనిఁజూచు
నతఁడు సాక్షాన్మృత్యుహతుఁడు సత్య
మీశంఖనిర్హ్రాదమేశత్రులాలింతు
రపుడమూర్ఛలఁజెందియస్త్రశస్త్ర
తతులెఱుఁగక విచేతసులైనశించెద
రీశాతఖడ్గంబు లితరసైన్య
గీ॥ భంగనిజసైన్యబలవృద్ధిభద్రదములు
నేతదురుశక్తిమన్మంత్రభూతమహిమ
ద్వాదశసహస్రనాగసత్వమునశైవ
కవచరక్షాబలంబునఁగలిమి వెలయు
కం॥ అహితుల నెల్లంగెలిచెద వహీమకరప్రభవహించియాత్మజనకసం
వషాసింహాసనపతివై మహనేలెదవీవునిత్యమహితవిభూతిన్
వ॥ అనియివ్విధంబున సమాత్యకుండగు భద్రాయువునకుఁ దలిపిబోధించి
వారలచేఁ బూజితుండై యయ్యోగివరేణ్యుం డెందేనియుం జనెనంత
ఉ॥ సిద్ధతరంగిణీవిమలసిద్ధరసస్థలఫుల్లహల్లకా


సద్ధసహస్రపత్రపరిణామసహస్రశివాహ్వయార్చనా
భక్త్యుద్ధరణప్రసిద్ధహావ్యవరమోల్లసదుల్లసత్పాలసత్కళా
బుద్ధివిశేషభాసిగనబుద్ధిసుబుద్ధివిదాంబుజప్రియా

మాలిని: అమితశుభచరితంగా! ఆర్యభక్తార్తిభంగా
సమితిపరనగంగాసంగసీమానుషంగా
ప్రమథనుతపవిత్రాంగాభంగసింధూత్తమాంగా
హిమగిరిజభుజంగా! విఘ్నమూర్తీమాభుజంగా

కం|| ఎల్లాగడ్డిప్రకటితవేల్లత్సోపానపంక్తివేదీవిలుఠ
త్కల్లోలసిద్ధసరసీపల్లవకరాంబుజహల్లకాంత్రవాహ జాలోలా!

గద్య

శ్రీమద్దక్షవాటీశంకరశంకరచరణాంబుజాల ప్రియంకర కవితాభద్రపట్టమెట్టవేం
కటరామామాత్య పుత్రప్రహారితనవ్రతాపస్తంబసూత్రనాగభూషణ కవిరాజిత
సోమనాథసోమయాజిప్రణీతంబైన బ్రహ్మోత్తరఖండంబను మహా
కావ్యప్రబంధంబునందు తృతీయాశ్వాసము



కం॥ శ్రీలలితయెల్లధరణీ పాలకసత్కీర్తిజాలపరిపూర్ణమహా
త్రైలోక్యభరాభరణ ప్రాలంబనివేశ! సిద్ధరామమహేశా!

గీ॥ అవధరింపుముశౌనకాద్యఖిలమునుల
కన్నపుణ్యకథాఖ్యాతుఁడైనసూతుఁ
డిట్లనియెనాత్మనానందమినుమడింప
మధుసుధారసధారాయమాణభణితి

శా॥ ఆభద్రాయునితండ్రిశూరునిదశార్ణాధీశ్వరుఁడున్మదాం
ధీభూతాత్ముఁడువజ్రబాహుమగధాధీశుండునశ్వస్త్రవి
ద్యాభూరిప్రతిభుండుహేమరథుఁడున్ధాత్రీశ్వరుండాహిత
క్ష్మాభంగోత్కటసైన్యబాహుబలబాహావిక్రమోత్సాహుఁడై

కం॥ విజయేచ్ఛఁగోరినానా ధ్వజినులతోవచ్చిపౌరవితతరాజ్యంబుం
బ్రజనితభయకంపముగా గజిబిజిసేయించెనవ్వభటగణములచేతన్

సీ॥ పట్టణంబులుగొందరట్టిట్టుచేసిరి
కొందఱువిత్తముల్ కొల్లఁగొనిరి
గృహములఁగొందరుదహియింపఁజొచ్చిరి
కొందరాఁగిరిమహాగోధనముల
గొందఱుధాన్యముల్ కొల్లలుబెట్టిరి
కొందరుచెఱబట్టిరిందుముఖుల
గొందఱుసస్యముల్ చిందువందాడిరి
గొందరారామముల్ గొట్టివైచి

గీ॥ రేచిసాహసమదురంగనేపురేఁగి
మగధసైనికసంఘంబుమచ్చరమునఁ
గకవికలుగాఁగగ్గోలుగాడుచేసి
రచ్చుపడవానిభూమిసప్పచ్చరముగ

కం॥ ఇవ్విధమునసీరాజ్యం బవ్వీరులుగలఁపవినిమహాబలములతో
నవ్వజ్రబాహుఁడప్పుడు చివ్వకుమారొకనియెభగ్నచేతస్కుండై

ఉ॥ స్యందనభద్రమత్తగజసైంధవవీరభటాళిబంధురా
మందమహాబలుండును సమగ్రముమైఁజనుదెంచివచ్చియా
జిందుములంబుగాఁగ విసిచిత్రగతిన్ మగధేంద్రసైన్యముల్
చిందరవందరై పఱపఁజేసె హటాహుటి నొక్కపెట్టునన్

వ॥ అంతనమ్మగధనాథు సేనానాథులు పొంగలియుద్ధ సన్నద్ధులై కవిసిన సయ్యగువాగువాఁగను రథంబు రథంబులను దంతావళంబు దంతావళంబులను తురంగంబు తురంగంబులను కాల్బలంబు కాల్బలంబులను దలపడిక్కి తెనమ్ములఁ గుప్రియు ఖడ్గంబుల ఖండించియు ముద్గరంబుల మొత్తియు గదలఁ దాడించియు భిండివాలంబులఁ బిలుకుమార్చియుఁ బాశంబుల బంధించియుఁ బట్టిసంబుల బొడిచియు బాణంబులఁ బ్రయోగించియు ముసలంబుల మోఁదియు శకులఁ బఱచియుఁ జక్రంబులఁ జక్కుఁజేసియుఁ దోమరంబులఁ దూలించియుఁ బ్రాసంబులఁ బరిమార్చియు నారసంబుల నాటించియుఁ బోదివిన శిథిలంబులగు శిరంబులును కంఠంబులును మొక్కలగు ముక్కులును చెక్కులును విచ్ఛిన్నంబులగు వీఁపులును మూఁపులును భగ్నంబులగు ఫాలంబులును వాలంబులును ఖండితంబులగు కంఠంబులును వక్షంబులును వికలంబులగు వ్రేళ్ళును గాళ్ళును దునిగిన తొడలును మెడలును గ్రుంగిన మర్మంబులును వర్మంబులును సుక్కిన శ్రోత్రంబులును నేత్రంబులును నుడిసిన మడమలును నడుములును బగిలిన పక్కలును బొక్కలును వికటంబులగు వెన్నులును జన్నులును నాదిగా వ్యస్తంబులగు నఖిలాంగంబులు శల్యకలాపజంబూద్వీపంబుగా హతరథికరథ్యరథఖండంబులు యానపాత్రికాండంబులుగా నిర్భగ్నగంధసింధురవాతంబు నిమగ్నభూధరజాతంబులుగా నిస్సరత్ప్రాణోచ్ఛ్వాసనాశ్వకోటి నానావిధ సత్త్వవాటిగా నితస్తతస్థలద్భటకబంధపాళితరంగాళిగా వికీర్ణకేశజాలంబు శైవానలంబుగా నారక్తాంత్రప్రవాహంబు పరివాహసందోహంబుగా మహారథమకుటతటవిఘటితపరికటరతోత్కట కోపాటోప పరితాపంబు జ్వాలాభీల

ప్రివాళబాడబానలు సురూపంబుగా నాదిక్రాంతిప్రస్ఫురితంబై నిశాత
నానాప్రచండ ప్రహరణ కరాలానలంభీలంబయి యుగవిగము సమ
యకుపిత విపుల హాలాహాల జటిలచాపాల గదిరసంగ కతాకహాకనిం
డమరుగధిమిధిమినదనినదని ఘగుఘగుఘ ఘ్రాణఘూర్ణితంబై మహార్ణవం
బునంబోలెం బోరుఘోరంబయ్యె నయ్యవసరంబున

ఉ॥ ఆతఁడిమాగధుల్ బలంబరాక్రమముప్పొంగ దివ్యనోధసే
నాతతినెల్లవీక్షించినవ్యభుజంబలనిక్రమక్రియా
చాతురిమించిచూచియతిసాహసుండగుపద్రోహుధా
త్రీతలనాథుఁడొక్కఁడుపరిత్రసనూతనసంప్రధర్షుఁడై

ఉ॥ స్యందనమెక్కి వజ్రకవచంబువహించిమహాధనుస్సుఁజే
నందినిషంగయుగ్మమునసమ్ములుతియ్యటనాదిసూర్చుచో
చంద్రమెఱుంగకుండఁదమసైన్యముపైనిగుడింపనప్పుడా
యందఱుమాగధుల్ బోదిపియమ్విభునొక్కఁడఁజొక్కఁజేసి

సీ॥ ఖండించెగోదండదండంబునొక్కఁడు
ఛేదించెనొక్కఁడుచేతిహేతి
నురువడిరథ్యంబునొక్కఁడు ద్రుంచె
సారథినొక్కఁడుచదిపివైచె
బిరుదుమైనొక్కఁడుబిరుదధ్వజముద్రుంచె
స్యందనంబొక్కఁడుజక్కఁజేసె
బెట్టుగాఁగవచంబుభేదించెనొక్కఁడు
పోకార్చెనొక్కఁడుబొమిడికంబు

గీ॥ ఎల్లవారునునిబ్బఁగినేకహేళి
పొందవిరణసాధనములెల్లమెదిపివైచి
వికలహృదయునిఁగావించెవిక్రమమున
నేచిజృంభించిఙాసిపెల్లేపుదేఁగి

కం॥ అవ్వజబాహుఁడొక్కఁడు జవగ్రాహంబుగాఁగఁజెక్కొనియుంచెన్

వావిరిఁదత్పట్టణసౌధావసథముఁజొచ్చివిక్రమాభీలముగా

చ॥ అతనికులాంగనాసమితినర్ఘ్యమణీనికరంబుగన్యకా
వితతిసమగ్రకోశగృహవిస్మృతపూర్ణసుహార్ఘ్యరాశిదం
తితురగగోకులంబునతిదృప్తకులోద్ధతిఁగొల్లఁబెట్టియు
ప్రతిహతివృత్తిఁగాన్నృపతిఁబట్టుకకట్టుక యేగెనంతటన్

వ॥ ఇట్లు వైశ్యగృహంబున శివయోగిచంద్రకరుణాకటాక్ష వీక్షాసుధావృష్టిపునరుజ్జీవనుండును తదనుగృహీతమనుభవిత వికరణగళితగరళ వికృతియు ద్వాదశసహస్ర దంతావళబలలక్షితుండును శైవకవచాభిరక్షితుండును మహాఖడ్గ శంఖసాధనోన్నిద్రయుండగు భద్రాయుం డివ్విధంబునఁ దండ్రిమాగధులచేఁ బట్టువడుటవిని సంరంభవిజృంభణంబున

గీ॥ తల్లికినిఁబద్మకరునకుఁదగ్గ దివార్త
యారయును జెప్పి వారలయనుమతమున
సుసయుతిఁ[illegible]నీటుఁదోడొక్కనిటికియ
క[illegible]లాంకాన్వ[illegible]యైన [illegible]సమున

శా॥ భద్రేభ[illegible]బుల[illegible]దిగంబయున[illegible]చ[illegible]స్త్రమున[illegible]
భద్రోగ్ర[illegible]స్త్రముదా ధమాగధమహా[illegible]శ్రీనంఁదాఁ[illegible]
కదూగ్ర[illegible]గోకసిలన[illegible]కోలరోచిచ్ఛట
న్నిద్రాతి[illegible]గపిలసన్న[illegible]శవిక్షేపుఁడై

గీ॥ కదిలి వేవేగ[illegible]
జన[illegible]
చే[illegible]నస్తృత్తిఁ
వ॥ మహాత్మా! సత్సంగతిమనుజులకు నశేషార్థసాధనంబును గామధేనుపు
పగిదినభీష్ట దోగ్ధ్రియుశ్రీయుఁగదా నేఁడు నీదర్శనమాత్రంబున మా
యాతమంబునష్టంబై జ్ఞానదృష్టిప్రకాశితంబయ్యె ఈబాలకులపూర్వ
జనితంబు లెన్నగానాసతిచ్చితిరింక నుమత్కుమారునకు నాయుర్విద్యా
కీర్తిశ్రద్ధాభక్తిభాగ్యంబులెవ్విధంబునఁబ్రవర్తింపంగలవో సర్వంబును
మునీంద్రా నిన్నుశరణొందిన శిష్యుండభృత్యుండ దెలుపవలయు నని
యడిగిన నతండును సవిశేషంబుగాభావించి యిట్లులనియె
ఉ॥ ఏమనిపల్కువాఁడ! ధరణీశ్వర! పల్కినవెట్టివారలుఁ
వేమరునాత్మలోనఁగడువేదనఁజెందుదురైననిర్వ్యళీ
కామలవృత్తితోనడిగెదట్లగుటన్ వచియింతునీయెడన్
బ్రేమఘటిల్లనాకుచిత మే? యిఁకఁదాపఁగహేయవాచ్యముల్

గీ॥ పదియు రెండేండ్లుగడచెనీపట్టికింక
నహహా నేఁడవదివసంబునందుఁబెద్ద
నిద్దురనుఁజెందఁగలఁడిదినిశ్చయంబు
కాలధర్మంబులెవరికిఁగడవఁదరమె?

కం॥ అనితెలుపునమ్మునీంద్రుని సునిశితవచనంబుకర్ణసునిశితమగుచుఁ
మనసుదరికొల్పనప్పుడుమనుజేంద్రుఁడుమూర్ఛఁజెందిమహిపైవ్రాలెఁ

కం॥ అంతటమునికరుణార్ద్ర స్వాంతుఁడై మూర్ఛఁదేర్చిజననాయక! నీ
సంతాపమెడలనొకయత్యంతహితంబాచరింతుననియిట్లనియెఁ

సీ॥ మహిమచిదానందమయముస్వర్గముకంటె
బరముకేవలమాదిపరమశివుఁడె
తొలుతనద్దేవుండువెలయురజోగుణం
బునబ్రహ్మఁబుట్టించెజనకకృత్య
మతనిబాల్వెట్టియునామ్నాయములొసంగి
నెండియుజగదీశ్వరుండునిఖిల
వేదాంతసారంబువిమలాత్మతత్త్వైక
సంగ్రహంబుముముక్షుజప్యమునగు

గీ॥ శ్రీమహారుద్రమునునిచ్చెభూమినాథ
అందుసవ్యయమేకంబునప్రమేయ
మనుసనాతనమును బ్రహ్మమనుపరంబు
నైనయుమ్యాదిశివతత్త్వమధివసించె

ఉ॥ అంతటనవ్విధాతయునిజాస్యచతుష్టయినేర్పరించెన
శ్రాంతమునాశ్రుతుల్ నిఖిలసమ్మతినాలుఁగుసందుదక్షిణా
స్యాంతరనిర్గతంబయినయట్టియజుస్సునకుద్భవించెవే
దాంతనిగూఢసారమగునట్టిదిరుద్రియమధ్యయాత్మయై

శా॥ ఆరుద్రాధ్యయనంబుపూర్వులుమరీచ్యత్రిదిమహానుల్ మహా
ప్రారంభంబుననాల్గువేదములతోనభ్యాసముంజేసిరి

ష్యారూఢంబుగసంఘటించిరితదీయభావిత్రిపుత్రాదులుల్
వారున్నేర్చిరితత్క్రియాక్రమమున త్రైలోక్యభాగంబునన్
కం॥ రుద్రాధ్యాయంబిట్టిది। రుద్రాత్మకమంత్రములవేదరుచిసారమని
ర్నిద్రముపద్రవనాశము భద్రము కైవల్యమొసఁగుఁబరమమొసర్వా
కం॥ రుద్రాధ్యయనజపంబుల భద్రంబులుగాంచినిఖిలపాపపరిణయో
పద్రవముఁబాసికాంతురు రుద్రాత్మకపద్మవిజనులుగూఢముగాగఁ
వ॥ ఇదిరుద్రాధ్యాయప్రభావంబు మరియు నవ్విధాత దేవతిర్యఙ్మను
ష్యాదుల విచిత్రయోనుల సృజియించి వారలకు నాత్మానుగు
ణంబులు కర్మంబులుఘటించి తత్కర్మబద్ధులంజేసి యెల్లజగంబుల
నియోగించెనిదిప్రపంచప్రకారము.
గీ॥ లోకబుద్ధిప్రభావార్థమేకబుద్ధి
నాప్రజాపతితనయుఁడోభ్యంతరమున
ధర్మమును వెన్కనందునధర్మమునుసృ
జంచెఁదానైననినిఖిలప్రపంచమునకు
సీ॥ అందుధర్మముఁబూనునవఘులుతత్ఫలం
బైనపుణ్యముగాంతురయ్యధర్మ
మవలంబనముసేయునజ్ఞులుతత్ఫలం
బైనపాపముగాంతురరసిచూడ
నాగలోకంబుపుణ్యఫలంబునరకలో
కమునుఁబాపఫలమౌకమలభవుఁడు
గల్పించునదిఫలక్రమమునసింద్రుని
యమునిని రెండులోకములకరయ
గీ॥ కామమునులోభమోహంబుగతియుమదము
మానమునుమచ్చరముమున్నుగానధర్మ
మునకుఁదనయులుపెక్కులుజననమొంది
నరకలోకైకసర్వస్వనాథులైరి

సీ॥ గురుతల్పగమనంబుసారిదిరజస్వలా
గమనంబుపుత్త్రికాగామమునకు
పితృమాతృభూసురపరితతిసతీహింత్య
యును సూనులలకోత్రధమునకునట్ల
సురభూసురద్రవ్యహరణముల్ స్వర్ణముల్
దొంగిలుటలుమహాదోషములగు
వీరితోవ్యాండ్రనుఘోరచండాలురఁ
బాతకనాథులఁ బేర్తభర్త
గీ॥ పిలిచినిరయంబునిండింపఁ బెట్టిపనిచె
నాధిపత్యంబునొసఁగితదాజ్ఞనట్ల
వారనుపపాతకులు భృత్యవర్గములును
బంపినరకంబులెల్లనిండింపుచుండి
మ॥ అవనింగేవలమోక్షసాధనమురుద్రాధ్యాయమాపూర్ణమై
యవిశంకంబుగఁబర్వియుండఁగభయాత్మాంతాకులస్వాంతులై
వివశత్వంబునువిక్రియంబొదవనావిఖ్యాతఖేదంబుతోఁ
జవమొప్పంబఱతెంచిదండధరునాస్థానంబునందుందరుఁ
సీ॥ అవధారుదేవమహారాజ! జయలోక
నాయక! నీయాజ్ఞనారకముల
కేమునాయకులమైయెల్లెడవర్తింతు
మంకిలిలేకమీకింకరులము
వశముగాదెప్పుడేవంకనుసంచార
మాచరింపంగమాకవనియందు
సాధ్వసంబునరుద్రజాప్యప్రభావంబు
చేనిల్వలేకవచ్చితిమిమరియు
గీ॥ పరితనదీతీరమునఁ బతిగ్రామములను
పావనారామములఁబుణ్యభవనములను

నెఱసి శ్రీరుద్రజాప్యంబునిండియుండె
నెట్లుదిరుగఁగవచ్చుమాకెచటనైన

కం॥ ప్రాయశ్చిత్తసహస్రము లేనొడనుగణింపమయ్యయిప్పుడురుద్రా
ధ్యాయాక్షరమమరెఁదగంబాయంద్రోయంగరానిపాములఁదఱుమఁ

గీ॥ లోకములఁబాతకులమైనమాకుభూరి
తరమహాఘోరపాతకపరులకెపుడు
రుద్రజాప్యాక్షరముమహాపప్రపంబు
రుద్రజాప్యంబుమాకునరుంతుదంబు

కం॥ కావునరుద్రాధ్యాయము చేవేదనఁబొందుమమ్మసేవకులనుసం
భావించిదదీయవ్యస నావిర్భావంబువాపియరయఁగవలయున్

వ॥ అనియివ్విధంబున వినిపించిన దండధరుండాక్షణమున బ్రహ్మసన్నిధికిం
జని యతనికినాసర్వంబును యిట్లనివిన్నవించె

గీ॥ దేవదేవజగన్నాథత్రిభువనేశ!
జలజసంభవ! శరణంబుశరణమయ్య!
నీనియోగంబుమౌళిపైఁబూనినిఖిల
పాపకర్మలదండింతుఁబ్రత్యహంబు

ఉ॥ ఇప్పుడుకిల్బిషాత్ములుమహీస్థలవాసులుత్రియంబకం
బొప్పఁబఠించియెల్లరుననూనమహాన్నతితోఁగృతార్థులై
జెప్పనగోచరంబయినసిద్ధివహించిరిపాతకంబులన్
దెప్పనరొమ్ముదన్నిరిగణింపరునన్నొకయింతయేనియున్

ఉ॥ పాతకకోటినష్టమయివారకనారకమెల్లశూన్యమై
ఈతరిఁబోవునట్లయిననిప్పుడునాచిరతాధిపత్యమున్
బ్రాతికిమానినిష్ఫలతవాటిలుఁగావునరుద్రియకిత్రియా
ఘాతముచేసినీవుదయఁగావుమునన్నుఁద్రిలోకనాయకా!

వ॥ అనిబహుప్రకారంబుల

కం॥ ఈపగిదియెవ్వుడువిన్నప మాపరమేష్ఠికినొనర్పనతఁడునురుద్రిం

బాపూర్ణమగుటతదపాయోపాయంబిట్లుచేనెనుచితముగాఁగన్

గీ॥ అయ్యవిద్యకునశ్రద్ధయనఁగనోర్తు
అట్లుదుర్మేధయననోర్తునాడుబిడ్డ
లట్టిచెనఁటులయోజించెనననిజనుల
శ్రద్ధయనుబాసెదుర్మేధజగమునిండె

వ॥ అట్లశ్రద్ధాదుర్మేధలచే మోహింపంబడి లోకంబు రుద్రాధ్యాయపరాఙ్ముఖంబయ్యె యముండునస్వస్థానంబుజేరి సంతోషోన్ముఖుండయ్యెగావున

మ॥ అరయంగాగతజన్మపాపములనల్పాయుష్కులైపాపులై
ధరణింబుట్టుచునట్టిపాపచయముల్ దారుద్రజాప్యంబుచేఁ
బరిభూతంబగుపాపనాశమయినన్ భాగ్యంబుదీర్ఘాయువున్
నిరతైశ్వర్యముజ్ఞానమున్ బలధృతుల్ నీరోగమున్ చేకురున్

కం॥ ఆరుద్రాధ్యాయ బున శ్రీరుద్రుఁగృతాభిషేకుఁజేసిపిద్దపఁద
ద్వారిన్ మజ్జనమాడిన వారలుమృత్యువుఁదరించువారలుజగతిన్

కం॥ రుద్రియజప్తోదకమున భద్రమతిందానమాడుభవ్యులుమృత్యూ
పద్రవముజెందనేరరు రుద్రావాసంబుఁగాంతురుసుఖోన్నతులై

కం॥ శతరుద్రియాభిషేక వ్రతుఁడగుఘనుఁడఖిలపాపవర్జితుఁడగుచున్
శతవర్షజీవియైశా శ్వతముగనటమీఁదశంభుసఖ్యముఁగాంచున్

గీ॥ కానరుద్రాభిషేకంబుగడునొనర్ప
సంఘటించిలివావర్షశతదశకము
బ్రతికినీపట్టియింద్రునిపగిదివెలయు
సన్నుతనిరామయోర్జితైశ్వర్యమహిమ

కం॥ వినుతావ్యాహతబలుఁడై తనుమున్ శత్రువులనెల్లదురితవ్రాతం
బునుద్రుంచివేయునెంతయు ఘనుఁడైరాజ్యంబకంటకంబుగనేలున్

సీ॥ అదిగానవిజ్ఞానయజ్ఞతపోనిష్ఠఁ
దగినశాంతులసమదర్శనులను

వేదవేత్తలనర్హు విప్రులరావించి
సరవిరుద్రాధ్యాయజపవిధులను
నియమింపువారలసత్కర్మలానుష్ఠాన
బలమునవప్పుడు పార్థివేంద్రి
దుర్మృత్యుభయమదిదూరంబుగాఁబోవు
శ్రీయోగవిశేషసంసిద్ధియొసఁగు

సీ॥ వనినవావాజవర్యుండునట్లనెలవు
నవ్పరాశరమునిఁదలిక్రియాగునువుగఁ
బార్థనమొనర్చిమరియునుభావనాత్ము
లైనవిప్రులవేవురనాహ్వయించి

గీ॥ అట్టివిప్రులవేవురనర్హుపుణ్య
తరరసంబులుగూర్చిశాస్త్రప్రియుక్తిఁ
గలశశతముఁబ్రతిష్ఠించికలయనందు
రుద్రజాప్యంబుజపియించిభద్రమొదవ

వ॥ ఆరాజపుత్రుని విధ్యుక్తప్రకారంబున సంస్థాపనమొనర్చునయ్యవసరంబున నాకుమారుండాకస్మికంబుగా జెదరిక్షణంబున మూర్ఛంబొంది యొరగియుఁ దత్క్షణంబునఁ దద్విప్రకృతరక్షుణుండై మేల్కొనివారలతో నిట్లనియె

సీ॥ ఒకదండహస్తుఁడత్యుగ్రదుష్టభయంక
రుఁడునన్నుఁగదిసెనుబొడుచసంతఁ
నొకపుణ్యపురుషుఁడత్యుద్ధతిపాశబ
ద్ధునిసల్పియీడ్చుకచనియెదవ్వ
తప్పకయిప్పుడింతయుఁగంటినంతట
మేలుకొంటినిమీరుమేలుకొలుప
రక్షింపుమనిననారాజకుమారునా
శీర్వదింపుచుమునిశ్రేష్ఠులంత

గీ॥ భయమువిడఁదోలి రప్పుడా పార్థివుండు
నాత్మఖేదంబుఁ బాసి యయ్యఖిలవిప్ర
సంఘములకు దక్షిణార్హభోజనయథేష్ట
వినుతసత్క్రియఁ దనిపి దీవెనలు గాంచె

ఉ॥ ఆసమయంబునం బరమహర్షికులాగ్రణియైన నారదుం
డాసభ కేగుదేరఁ గని యవ్వసుధాధిపుఁడమ్మహానటో
పాసను భక్తిమొక్కి వినయంబున సన్నుతరత్నవిష్టరా
ధ్యాసితుఁ జేసి యర్మిలి ధరాధవుఁడిట్లనియెన్ మహర్షితోన్

కం॥ మునినాథ! ముజ్జగంబులు గనుమీ కెందైన వింత గనుపించెనొకో
కనినది తెల్పి మమ్ములఁ దనుపుము భవదుక్తిరససుధారసధారన్

సీ॥ అనిన నారదుఁడిట్టులనె నోనృపాలక
వినుమిమ్మనులు నీవు వేడ్క మిగుల
నాకాశమందుండి యరుగుదెంచుచు నొక్క
చిత్రంబుగంటి నీపుత్రు నొకని
పరిమార్ప మృత్యువు పటుదండహస్తుఁడై
భయదాకృతిని డాసి పట్టు నంత
సర్వజ్ఞుఁడు భవుండు శంకరుండప్పుడు
పార్శ్వస్థుఁడగు వీరభద్రుఁ బనిచె

గీ॥ నతఁడు నరుదెంచి నీపట్టి నంటఁ బట్టి
నట్టి యామృత్యుదేవతఁ గట్టి దండ
ఘట్టనంబున జర్జరాంగమును జేసి
శంభుసన్నిధి కీడ్చుకోఁ జనియె నంత

గీ॥ యముఁడు చనుదెంచి ప్రణమిల్లి ప్రమదమునను
దేవదేవ మహాదేవ త్రిభువనేశ!
వీరభద్ర నమోఽస్తు తే విశ్వవంద్య
అనుచు వినుతి యొనర్చి యిట్లని యెమరియు

మ॥ తనకర్మంబుననాయువల్పమయినన్ ధాత్రీశసూనున్ వధిం
పనిజోద్వృత్తినివచ్చెమృత్యువటలోభద్రాత్మయేతెప్పఁజూ
చినితాంతోద్ధతినీడ్చికొట్టెదవునీచిత్తంబుతద్దోషవ
ర్తనమెట్లోకృపనానతీఁదగుఁగదా! ధర్మప్రబోధంబుగాన్

వ॥ అనివిన్నవించిన నవ్వీరభద్రుండిట్లనియె

మ॥ ధరణీనాయకనందనుండుమునురుద్రస్నానపూతోజ్జ్వలాం
తరుఁడయ్యెంబదివేలువత్సరములుద్యత్ఖ్యాతినిమ్మోఁదటన్
సిరిమించంగలయట్టిబాలునిటులాక్షేపింపఁగాఁజెల్లునే?
యరయంగాఁదగుఁజిత్రగుప్తులమనంబందున్నచందంబులన్

సీ॥ అనినదండధరుండునట్లయాచిత్రగు
ప్తునిఁబిల్వఁబంచియమ్మనుజనాథు
నందనాయుఃప్రమాణంబెట్టులన్ననా
తండువితర్కించిద్వాదశాబ్ద
పరిమితంబనుచునేర్పడఁజెప్పిమృత్యువు
నందపరాధంబుఁజెందకుండ
విన్నపంబొనరించివిడిపించిబంధంబు
లామృత్యుదేవతకటయముండు

గీ॥ వీరభద్రానుమతినిజాగారమునకుఁ
జనియెనాస్వామికైలాససదనమునకు
విజయమొనరించెనేనునివ్విధముఁజూచి
వచ్చితినినీకుఁదెలుపనోవసుమతీశ!

కం॥ అదిగాననీసుతుఁడుసమ్మదమతినారుద్రజాప్యమహిమంబునని
ట్లొదవినమృత్యువుగడచెను బదవేల్వత్సరములిఁకశుభంబునుజెందున్

వ॥ అని యివ్విధంబున సవిశేషంబుగఁదెల్పి యన్నారదుండు దివంబు
నకుంజనియె. ఆసభాసదులగు మహర్షులు పరమ హర్షోత్కర్షుల
గుచు నమ్మహీపాలునిఁ గృతార్థునిఁజేసి యతనిచే వీడుకోలు వడసి

నిజాశ్రమంబులకుం జనిరి ఆభద్రసేనుండు రుద్రజాప్యప్రభావోన్నిద్రా యుర్బలుండగు పుత్రుండు దానుసమృద్ధిభోగభాగ్యంబుల బ్రవర్తించె నిట్టిది రుద్రజాప్యప్రభావంబు.

శా॥ ఈరుద్రాధ్యయనప్రభావకథనం బెవ్వారు సర్వేశభ
క్త్యారూఢింబఠియింతు రెవ్వరు సమగ్రాసక్తితో వింటురో
వారల్ ప్రాగ్జనికోటి పాపపటలీధ్వంసంబుగావించిదు
ర్వారప్రక్రియం గాంతురిందుధరుదివ్యద్వాసముం బోయిగాన్

వ॥ మరియు సర్వవ్రతోత్తమంబును సర్వార్థసాధనంబును ఉమామహేశ్వ రంబను వ్రతంబుగలదు తత్ప్రకారంబగు నొక్కయితిహాసంబుగలదు వినిపించెద సావధానమనస్కులరై యాకర్ణింపుఁడు

శా॥ ఆనర్తక్షితిఁదొల్లి బ్రాహ్మణుఁడొకండ గ్రాన్వయుండుత్తమ
జ్ఞానాఢ్యుండు కళత్రపుత్రజనతాసంపన్నుఁడై సర్వవి
ద్యానైపుణ్యఘనుండు దేవరతుఁడన్ ధన్యుండు గార్హస్థ్యధ
ర్మానూనస్థితినొప్పు నెల్లరకు నత్యంతప్రమోదంబునన్

గీ॥ అట్టివిప్రోత్తమునకొక్కయాఁడుబిడ్డ
కన్యశారదయనుపేరఁగమలనేత్రి
యుదితమైనరూపలక్షణాభ్యుదయమొప్పఁ
బదియురెండేండ్లఁ దగుటయు ముదమొలర్ప

మ॥ తనరంగానలఁబద్మనాభుఁడనువృద్ధబ్రాహ్మణుండొక్కరుం
డనురక్తిన్ మృతదారుఁడై నకతనన్ యాచించెనక్కన్యకన్
ధనవంతుండగు రాజుమిత్రుఁడునుగాంత స్వాంతుఁడుంగావునం
దనయన్ దండ్రియొసంగెనాతనికి యాచ్ఞాభంగభీతాత్ముఁడై

సీ॥ అట్లొసంగినఁ బెండ్లియై విప్రపర్యుండు
శ్వశురాలయమున నుత్సవమొనర్ప
నలరుచు నొక్కనాఁడపరసంధ్యావేళ
సంధ్యవార్పఁగవచ్చి సరసియందు

నిత్యకర్మముదీర్చినియతిమైమగుడంగ
నరుదెంచువేళగాఢాంధకార
బహుళమాపథమునఫణిదష్టుఁడైసోలి
మృతుఁడయ్యెఁగర్మసంగతినతండు
గీ॥ క్రొత్తకల్యాణమైనట్టియుత్తముండు
దైవగతినట్టులైనబాంధవజనంబు
జాలవిలపించివిలపించిజాలినొందె
నత్తమామలశోకమేమనగవచ్చు
కం॥ శారదయును వైధవ్యం బారీతిం జెందిపితృగృహంబునవిధినిం
దూరుచుఁబతిచెల్లుటకతి భారపువగఁజెందియొక్కఫక్కినినుండెన్
ఉ॥ అంతటఁగొంతకాలమునకంధుఁడువృద్ధుఁడునైధ్రువుండునా
నెంతయునుత్తముండొకమునీంద్రుఁడుస్వప్రియశిష్యవారసం
క్రాంతకరాంబుజుండయితగంధ్రమయింటికినేగుదేరస
త్యంతముభక్తియుక్తివినయానతిశారదశారదాఖ్యయై
గీ॥ ఎచటికేనియుఁదలిదండ్రులేగిరామిఁ
దానెయెదురుగవచ్చియత్నంబుతోడ
నమ్మునికినాసనార్ఘ్యపాద్యములొసంగి
యర్చనమొసంగిగంధపుష్పాక్షతముల
సీ॥ సాక్షాత్కరించినశంభుఁడట్లుతలంచి
ప్రణుతినొనర్చిసద్భక్తిఁదగను
యాత్రాపరిశ్రాంతిహరణంబుగాఁదాళ
వృంతంబువీచియత్యంతభక్తి
నర్హతైలంబుననభ్యంగనమొనర్చి
స్నానమాడించివస్త్రములొసంగి
దేవపూజకుధూపదీపాదులుఘటించి
సారచతుర్విధాహారములను

గీ॥ దృష్టినొందించిచాలసంహృష్టిఁజేసె
నంతమౌనినినింతియునాదరమున
నప్పుడతఁడును బ్రీతుఁడైయాత్మ మెచ్చి
యాకెనిట్లనిదీవించెనరసికనక

కం॥ ఓయతివ! మగనితోడుత నాయువుగలయంత కాలమలరుచుసుగుణ
శ్రీయుతుఁగొడుకుంగనియెద్ద వాయత్తంబగుఁబ్రసాదమందుముకీర్తిన్

కం॥ అనిదీవెనఁగావించిన మునివరుపలుకాలకించిముద్దియయబ్రిం
బునమౌళికృతాంజలియై తనవృత్తాంతంబువినుతిఁద్దగనిట్లనియెన్

సీ॥ స్వామి! మీరలుసత్యసంధులెయ్యెడనైనఁ
గల్లలాడనివారుగాఁదలంప
నిట్టినీపలుకింక నెట్లుసిద్ధంబగు
నకటయైదువఁగాననయన నేను
శునియందుసత్క్రియయనురాత్రిపైవాన
మందభాగ్యులయందుఁజేందినట్టి
ఆశీస్సువృథగదాయదిగాక దుష్కర్మ
ఫలమునసిర్గతభర్తృక నగు

గీ॥ నాకుమీదీవెనఫలంబుగైకొనంగ
నెవ్విధంబునసమకూడునిప్పుడరయ
ననినసమ్మానికటకటాయనివగచియు
మరియునిట్లనిపలికెనేమంబుబలిమి

కం॥ కాననివాఁడంగావున నేనీవైధవ్యచిహ్న మెఱుఁగకప్రీతిం
బూనికఁదీవించితిన న్లైనన్ నామాటఁజేయుమదిమొఘటింతున్

గీ॥ సాధ్విజగతియుమామహేశ్వరమనంగ
నొక్కవ్రతమొప్పునీప్పిత్తాభ్యుదయదాయి
నావ్రతముసేయునీవునాయనుమతిమున
నెల్లశ్రేయస్సులనుగాంతువిప్పుడిపుడు

వ॥ అని తెలిపిననాశారదాకన్యయుమహాత్మా! నీవుపదేశించెడు విధంబున నెట్టిదుస్తరంబగు వ్రతంబైనను బ్రయత్నంబుననాచరించెద నానతిం డనుటయు ధుర్వుండు తద్వ్రతవిధానంబిట్లని చెప్పందొడఁగె

సీ॥ మదిశుద్ధతోభాద్రపదమాసమందైన
నటకార్తికమాసమందునైన
చంద్రతారాబలభద్రంబుగావ్రతం
బాచరించుముఁగురువనుమతిఁగొని
ప్రారంభమొప్పంగఁబౌర్ణమాసీతిథి
బుధులతోసంకల్పపూర్వకముగ
వెలయఁబ్రాతస్స్నానవిధిఁదీర్చిదేవర్షి
పితృతర్పణంబుసంప్రీతిఁదీర్చి

గీ॥ నిర్మలాంబరములుదాల్చినిజగృహమున
మంటపమునర్మఘటించిరమ్యంబులగువి
తానములుతోరణములుప్రసూనదామ
లలితఫలపల్లవములనలంకరించి

గీ॥ బాగుమీరంగమున్నూర్కెపద్మమష్ట
దళమునామీఁదషోడశదళకముదాని
దగ్గరగనునద్వషోడశదళకమునవల
నరువదియునాల్గుదళములయంబుజంబు

వ॥ ఇవ్విధంబునఁ దన్మధ్యంబున సకలజగన్మాతా పితరులగు నయ్యాదిమ దంపతులఁ గీలుకొలిపి తదాత్మకంబగు గురూపదేశమంత్రంబు యథా శక్తిజపియించి యంజలిహస్తంబుతో

శ్లో॥ యానిపాపానిఘోరాణి జన్మాంతరశతేషుచ
తేషాంసర్వవినాశాయశివపూజాంసమారభేత్
సౌభాగ్యాయురారోగ్యధైర్యైశ్వర్యాభివృద్ధయే
స్వర్గాపవర్గసిద్ధ్యర్థం కరిష్యేశివపూజనం.

వ॥ అనిసంకల్పంబునుడివి యంగన్యాసకరన్యాసంబొనర్చి శుద్ధసువర్ణకృతోమామహేశ్వర ప్రతిమలమూలమంత్రంబులైన మంత్రంబుల భవానీశంకరుల నావాహించి యవసరోపచారంబులను సంధించి

శ్లో॥ నమస్తేపార్వతీకాంత! నమస్తేవిభుధర్షభ
త్రియంబక! మహాదేవ! గృహాణార్ఘ్యంసదాశివ!
నమస్తేదేవవిశ్వేశ! ప్రసన్నభయహారక!
సాంబశివ! పరబ్రహ్మన్ గృహాణార్ఘ్యం నమోఽస్తుతే

వ॥ అనుమంత్రంబులుఁజెప్పుచునర్ఘ్యంబొసంగి పంచామృతశుద్ధోదకంబుల

గీ॥ మరినమస్తేఽస్తుశ్రీరుద్రమన్యవయని
పదునొకండుపర్యాయముల్ బరనఁజేసి
వేడ్కనభిషేకమొనరించివిమలవారి
నంతనాశాంతులుగఁజేసియయ్యెదుటను

సీ॥ తనరుపద్మములపైఁదండులరాశిమీఁ
దటఁగూర్చికమునందుధాన్యపూర్ణ
కలశంబునిల్పిబంగరువల్వలమరఁగా
నుపరిభాగంబునఁనొనరనునివి
మర్భవానీశశంకరులప్రతిమలను
బాటించితత్పీఠపదవినిలిపి
భూతిచందనమునుబూసినానావిధ
పుష్పతిలాక్షతల్ పూజసేసి

గీ॥ భూషణంబులమర్చివిశేషమొప్ప
ధూపములుదీపములుగూర్చితోరముగను
బంచదశభక్ష్యములునపూపంబులొసఁగి
మంగళార్తిచ్చిమంత్రపుష్పంబుబెట్టి

వ॥ తాంబూలంబుసమర్పించి ప్రదక్షిణనమస్కారంబులుజేసి పరమాన్నాజ్యంబులఁదిలవ్రీహులతో నగ్నియందు మూలమంత్రంబున నష్టోత్తర

శతాహుతులు సంఘటించి తదనంతరంబున

సీ॥ సాష్టాంగముగ నమస్కారంబులును మోదంత
ముగ శంభునామముల్ పలికి చేసి
యభ్యర్చనఁ మొనర్చి యవనీసురోత్తమ
దంపతులను భుక్తిఁ దనియఁ జేసి
తద్విధానంబునఁ దప్పక యుండని
శాంతరపూజయు నాచరించి
భూసురానుగ్రహంబున ననంతమానినై
క్షీరభక్షహావిష్యమారగింప

గీ॥ వలయు నీరీతి నిఁబదేను వత్సరములు
సలుపఁగా వలె వ్రతమును శాంతమతిని
మరియు లెస్సగఁ గల్పోక్తమార్గముగను
వరుస నుద్యాపనముఁ జేయవలయు నపుడు

కం॥ శతరుద్రియజలములఁ దత్ప్రతిమల మజ్జన మొనర్చి ప్రాగాగమస
మ్మతగతి నయ్యాదిమదంపతులం బూజించి స్వర్ణమయకలశముతోన్

ఉ॥ ఆర్యనుతుండు సమ్మతియు నర్హుఁడు నిష్కలుషుండునైన యా
చార్యునకుఁ శివాత్మునకొసంగి మహీసురదేవకోటికా
దార్యము మీర భోజనవిధానము మున్నగ గంధవస్త్రగో
భూర్యఖిలార్థదక్షిణలఁ బొందుగఁ దేల్చియుఁ దన్నియుక్తుఁడై

గీ॥ ఇష్టజనబాంధవులతోడ శిష్టవృత్తి
భోజన మొనర్ప వలయు నిర్వ్యాజబుద్ధి
నెవ్వఁ డొనరించు భక్తితో నీత్రిలోక
వర్ణితంబైన శాంభవవ్రతవరంబు

మ॥ తనయుం బొందుకులంబునం గలయుండా వేడ్కమై నిష్టభో
గని యూర్ధ్వేక్ష మఘవాదదిక్పతులలోకస్థానముల్ మెట్టియు
వ్వనజాతోద్భవవిష్ణులోకములలో వర్తించి పెక్కేండులం

తనగల్పంబులునూఱుశంభువసతిందానుండిసౌఖ్యాఢ్యుఁడై

కం॥ అటమీఁదభోగివల్లభ కటకుఁ౯ శివుఁజెందుఁగానఁగడుఁబుణ్యాసము
త్కటమీవ్రతరాజంబో కుటిలాలకనీవుభక్తి కుదురుకొనంగ౯

గీ॥ ఆచరింపుముదుర్లభమైననమ్మ
నోంథమునీకుఫలియించుభూరిగరిమ
ననుచునాధ్రివమునియపుడానతిచ్చె
శారదాకన్యయును జేయసమ్మతించె.

ఉ॥ తల్లియుఁదండ్రిసోదరులు తత్సమయంబునవచ్చిమానిను
ద్యల్లలితాసనస్థుఁగృతాభ్యవహారుఁబ్రిహర్షవక్త్రిన
త్యుల్లసితాత్మఁగాంచివినయోచితసమ్మతితోడవేడ్కసం
ధిల్లఁగఁబూజసేసిరతిథిప్రియులంతటఁదన్ముఖంబున౯

గీ॥ శారదాకన్యపూజలుసలుపఁగాంచి
మనసుపండియనుగ్రహించినవిధంబు
దెలియఁగానాలకించియాత్మలనుహర్ష
మందిసాష్టాంగమెఱగియిట్లనిరిదెలియ

ఉ॥ ధన్యులమైతిమెల్లసుకృతంబులుమేలుఫలించెసర్వస
న్మాన్యతనేఁడువాటిలెసమస్తశుభంబులునేఁడుగల్గెసా
జన్యమునేఁడుచేకురెనుశంభుఁడునేఁడుప్రసన్నమయ్యెనో
మాన్యవతంస! మాకుశుభమూర్తినినుంగనఁగల్గెఁగావున౯

గీ॥ పాత్రిమతిమాకులంబుపవిత్రమయ్యె
మాతపంబుఫలించెనుమాగృహంబు
శుభదమయ్యెనునిఖిలసంస్తుతముగాఁగ
తావకాగమనంబుచేతనుమునీంద్ర!

శా॥ స్వామీ! శారదపేరియీయబలప్రాగ్జన్మంబునందుంగృతం
బేమోచేసినకాటఁదత్ఫలముచేసీ శైశవంబందును
ద్దామప్రక్రిమభాగ్యముందొరఁగివైధవ్యంబువాటించెనీ

శ్రీమత్పాదయుగంబుఁ జేరియుఁక నిశ్చింతం బ్రిమోదించెదన్
సీ॥ అతిసహ్యఘోరదుఃఖార్ణవంబును బాపి
యోస్వామి! యీ బాలనుద్ధరింపు
మాపూన్కి ఫలియించునంతకు మద్గేహ
మతభాగమునసమ్మతివసింపు
మహరహంబును మీకునభ్యర్చనంబుల
నీకన్యసవరించు నెల్లపనులు
వ్రితపూర్తిపర్యంతమతిభక్తి మీపాద
సంవిధానంబునసంవసించు
గీ॥ నాడితప్పనిచరితార్థులైనమీకు
నిగ్రిహానుగ్రిహక్రియనిలుచుఁగాదె
యలఘుతరశక్తిమముఁగృతార్థులుగఁ జేయు
మఖిలముప్టింపచప్రివరాగ్రిగణ్య!
గీ॥ అనుచువారలుప్రార్థింపనమనుతించి
యమ్మునితదీయగృహమతాభ్యంతరము
ముదముమైనుండెఁగన్యయుఁదదుపదిష్ట
మైనక్రిమమునఁదద్వ్రితంబాచరించె
వ॥ తత్ప్రితోక్త ప్రికారంబుగా నుద్యాపనంబొనరించి ఘృతాన్నభోజన యథేష్టవస్తు దక్షిణల నాచార్యపూర్వకంబుగా భూసురులఁదనిపి మాతాపితృవినీతయై యారామంబున నేకాంతచిత్తంబున గురూపదిష్ట మంత్రంబు జపియింపుచు మహేశధ్యాన పరాయణయై యుండినియమంబున
గీ॥ గౌరితోఁగూడనీరీతిఁగాలకంఠు
సాధ్విపూజించుచునొనర్చెజాగరంబు
నాధుప్రిండునునారాత్రినగతనూజ
నిష్ఠమైగొల్చి మెప్పించెనియమపరత

సీ॥ అమ్మునీంద్రుఁడు సల్పు నాజపం బాతపం
బా శమం బా దమం బా మహత్త్వ
మా ధ్యాన మా జ్ఞాన మా సావధానత
యా తంత్ర మా మంత్ర మా నియంత్రి
మా యాగ మా యోగ మా పేర్మి యా కూర్మి
యా రాగ మా త్యాగ మా ప్రయోగ
మా వ్రతం బా మతం బా శుద్ధి యా బుద్ధి
యా నిష్కళంకత నాత్మ మెచ్చి.

గీ॥ అంబ శాంభవి యపుడు ప్రత్యక్ష మయ్యె
దివ్యమణిభూషణాళి దేదీప్యమాన
ధాగధగ్యంబు లఖిలదిక్తటుల నిండ
నంతమౌనికి నేత్రంబు లబ్బె నపుడు

గీ॥ ఇట్లు ప్రత్యక్ష మైన యా యఖిలజననిఁ
గాంచి హర్షించి మునియును కన్యకయును
తత్పదాంభోజములకు వందన మొనర్చి
యవనిఁ జాఁగిలి పులకదీప్తాంగు లగుచు.

కం॥ ఆసమయంబున శాంభవి యాసతి నాయతిని లేపి యత్యంతకృపో
ల్లాసితమృదువగు ఫణితిసుధాసారము నిగుడఁ బ్రేమఁ దగ నిట్లనియెన్

కం॥ ఓకన్య! ఓయతీశ్వర! మీకోరినకోర్కె యేమి మీ కిటు నిత్తున్
నాకావాసులకైనను జేకొనశక్యంబుగాని క్షేమం బైనన్

వ॥ అనిన నమ్మునివరుండు నమ్మహాదేవితో నిట్లనియె

ఉ॥ బాలిక శారదాంబ గతభర్తృక యీలలితాంగి మున్న నం
జాలఁ బ్రసన్నఁ జేయఁగ తపస్సునఁ గావున భర్తతోఁ జిరా
త్కాలము గూడి ధన్యసుతుఁ గాంచు నటంచును బల్కె నాఁడ నా
మేలొనఁగూర్పఁగావలయు మెచ్చితి వేని మహేశసుందరీ

వ॥ అని వేఁడిన నమ్మహేశ్వరి యమ్మునీశ్వరునితో సాదరంబుగా నిట్లనియె॥

సీ॥ పూర్వజన్మంబునఁ బూఁబోణి ద్రవిణుఁడన్
బ్రాహ్మణు రెండవ భార్య పేర
భామిని యనఁ బొల్చు భామిని నిత్యంబు
రూపమాధుర్యానురూప కళలఁ
బెనిమిటి వశముగా మనసు రంజిలఁ జేసి
కపట వన్యాపధ గతుల నెలమి
సవతిఁ జెందఁగనీక సతతంబు పతితోడ
నానందవార్ధి నోలాడుచుండె

గీ॥ నంతనా జ్యేష్ఠపత్నియు నహరహంబు
శోకసంతప్త హృదయయై సుతులు లేమి
వగలఁ బొగులుచు విసికి జీవంబు విడిచె
నాత్మ నీకాంత సంతతి సంబంధి యుండ

ఉ॥ అంతటనొక్కనాఁ డొకఁడనంగవశుం డధిరూఢయౌవనుం
డంతిపురంబుఁ జొచ్చి మదినంటిన గెంటని మోహమొప్ప నే
కాంతమునం బయింబడి వికారము సేయుచు డాసి వచ్చి యి
క్కాంత గరంబు చే నొడిసి కాంతుఁ బయల్పడ సప్పుడంటినన్

ఉ॥ భామిని రోషతామ్రముఖపంకజయై తను వీడనాడినన్
భూమిసురుండు రేవగలు పుష్పశరజ్వరపీడితాత్ముఁడై
తామరసాక్షి పైఁ దలఁపు దప్పక యెంతయుఁ జింతనంబుచే
వేమరుఁ జిక్కి సొక్కి పరివేదనఁ బ్రాణము వీడెనంతటన్

వ॥ అవ్వనిత కొంత కాలంబునకుఁ గాలవశంబుఁ జెంది రెండవ యీ జన్మంబున

కం॥ తొలిజన్మంబునఁ బతితోఁ గలయక యుండంగ సవతిఁ గారించిన యు
క్కలుషమున నిప్పుడీ సతియు మలినపు వైధవ్యమొందె మానినికులేంద్రా!

కం॥ ఏవనితలు పురుషులకుఁ గావింతురొ యాసుఖంబుఁ గావరములచేఁ
దా వైధవ్యము దాలుతు రావల మువ్వేఁడు భవములట్లై బాచున్

గీ॥ అట్టిదియె తత్పూర్వార్జితాఘౌఘమెల్లఁ

బూర్వభవమున ననుఁ జాలఁ బూజఁ జేసెఁ
గాననిర్గతమద్వ్యనీకంబుకంఠి
కథముపతి కాలగతుఁడౌటయు దియు వినుము

కం|| తొలిజన్మంబున నీసతి గలయంద్దల పోసి కాలగతుఁడై నద్విజుం
డలయీసతి నీభవమున నలయంగాఁ బెండ్లియాడి యంతం గడ చేన్

శా|| ఈకన్యామణి పూర్వజన్మపతి మాసీ! పాండ్యదేశంబునన్
శ్రీకింటట్టిగఁ బుట్టినాఁడు వరధాత్రీదేవతారత్నమై
యీకల్యాణుఁడు నీతలోదరియు నవ్వాప్నాయ త్తతన్ మన్మథ
వ్యాకీర్ణక్రియఁ గూడి కాంచెదరు సత్యంబొక్కనింబుతున్ నిన్

కం|| జాగరణాకేకకేన్ భోగంబతిహర్షమొసఁగుఁ బుత్రిండు నుస
ర్వాగమనిష్ణాత్ముండగు నీగతి కింగాప్పాఁబోరయ చెన్నకఁగాంచున్

మ|| కలలోఁ బెక్కులకేతులన్ విభుని నేకాంతంబు నంబొందియు
క్కలి మింబుత్రకుఁగాంచు నిమ్మగువయి కాంతామణీసంగమం
బుల పుత్రిండయించు టంతియును దత్పూర్వజన్మం డుతిధ్వంబుగాఁ
దెలియున్ స్వప్నములందు నాద్విజుఁడు ప్రీతిన్ సత్యమై తోఁపఁగన్

కం|| మున్నాటరువదియామడ యన్నగరంబు తికన్న సధికముగానీ
చెన్నొందెడు నీకిఁకియని కన్నియ ననుఁగొలిచె మిగుల గతజన్మమునన్

కం|| ఆపుణ్యఫలంబున ని పుడాపద్మాక్షి కిఁదలంచియ వ్వరమొసఁగన్
జూపట్టెతి సాక్షాత్కృత రూపంబున నిల్పితిన్ సరోజభవనిభా!

వ|| అనయూనతిచ్చి మరియు నమ్మహాదేవి యకన్యకామణితో నాదర
ణంబుగా నిట్లనియె

సీ|| వినుసాధ్వి! నీకు నవ్విభునకు నిటులైన
నొకకొంత కాలంబునకు నొకయెడ
దర్శనంబగును బ్రత్యక్షంబుగా నప్పు
డన్యోన్యసల్లాపమబ్బఁగలదు
తత్సమయంబున దనయున ప్పతికిని

నేతత్వ్రతఫలంబు నెమ్మినొసఁగి
యతని గేహంబున నధివసింపుము స్వప్న
రతిగాక తనుసంగరతిపటి ప

గీ॥ న తనిభర్తారుఁడుచన్న నగ్నినుతికి
యతనితోఁగూడ మత్ప్రదంబధిగమింపు
మబలనీపుత్రకుండు దీర్ఘాయురుదయ
వివిధవిద్యానిరూఢుఁడై వెలయునిటను

ఉ॥ ఇట్టివిశేషవైభవసమృద్ధివహించుమటంచుఁబల్కి యా
గట్టులరాజుపట్టి త్రిజగన్నుతచంద్రకిశోరమౌళికిం
బట్టపుదేవియమ్మునియు భామయుఁగౌతుకసంభ్రమంబుతో
నట్టెటుచూచుచుండఁగ నెనంతరితాకృతియయ్యె నయ్యెడన్

ఉ॥ ఇవ్వగిదిందలోదరిమహేశ్వరిచేఁగరుణామయాత్మచే
నొప్పవరంబునుంగురునునుల్లసితాకృతిఁబూజఁజేసెఁదా
నప్పరమోపకారమునినవ్విధినప్పడుపూజఁజేసెఁదా
నప్పరమోపకారమునియువ్విధినప్పడులబ్ధతుష్టియై
చెప్పనగోచరంబయినచెల్వవహించుచునంతవేగఁగన్

ఉ॥ బాలికతల్లిదండ్రులకు బాలకుఁడద్వ్రతనిష్ఠమైనయ
మ్మేలురహస్యగోష్ఠికలిమిన్ వచియించితదర్చితాత్ముఁడై
యాలలితాంగిపెద్దకలిమహాత్ముఁడతండుని జేచ్ఛనేగెనా
బాలయునాగృహస్థులతిభక్తిఁగ పుందనుదవ్వు వెన్కనన్

వ॥ అంతట దినదినంబున

గీ॥ ప్రతినిశంబున శారదాపద్మనయన
స్వప్నభావంబులనుభర్తృసంగమంబు
గాంచెసుఖవర్ధనంబుగాగర్భమంత
దాల్చెగౌరీవరప్రసాదంబుమహిమ

కం॥ కలలనఁగుభర్తృసంగతి కలిమింబూఁబోణియట్లుగర్భముదాల్పం
దెలిసియిని యెల్లవారలు జలజాక్షింబల్కి రంతజారిణియనుచున్

ఉ॥ మాటికిమాటికిన్ జనసమాజములాగతినింద సేయ నా
నాఁటను సర్వదృష్టుఁడగు నాథుని జ్ఞాతికులాప్తబంధుల
వ్వాటిగృహస్థులన్ నిగమవేదులఁ దత్పితృమందిరంబునం
గూటముగాఁగఁ గూర్చి నయకోవిదులందఱు నేకబుద్ధితోన్

సీ॥ సాధ్వి నంతర్వత్ని సన్నుత సుజ్ఞాన
 శారదాభామినిఁ జేరఁబిలిచి
విముఖులైరొకకొందఱమితదుస్సహబుద్ధి
 నొకకొందఱెంతయు నుదరిపడుచు
దుర్బుద్ధిజారిణి దుష్టాత్మ యిది యేమి
 జేసెనొకుల మెల్లఁ జెఱచిపఱచి
యని సంశయింపక యతినిర్దయాత్ములై
 తర్జించి మిగులఁగ్రోధ ముఁబెంచి

గీ॥ యవ్వధూటికిఁ గర్ణనాసాగ్రకేశ
కృంతన మొనర్చి నిజగోత్రికిల్బిషంబు
తొలఁగఁగ్రామంబు వెడలింపవలయు ననుచు
నిశ్చయముఁ జేసి రత్యంతనిర్ణయమున

ఉ॥ అంతటనంతరిక్షమున నద్భుతమావహిలంగ ధర్మసి
ద్ధాంతముగా వినంబడియెఁ దద్దయు నేర్పడ నొక్కమాట యీ
కాంతివరవ్రితోజ్జ్వల యకల్మషదూషిత గాదు దీనికై
నింతటనుండి పాపమని యెన్నినవారల జిహ్వ త్రెళ్ళెడిన్

మ॥ అని భాషించిన యంతరిక్షవచనం బాలించి యవ్వేళఁ ద
జ్జననీభ్రాతృపితృప్రియాప్తజనముత్సాహంబునుం జెందిర
త్యనుమోదంబున నాసభాజనులు హర్షాశ్చర్యభీత్యాసతా
నను లైరయ్యెడఁ గొందరా సతిని సన్మానించి రత్యుద్ధతిన్

గీ॥ విశ్వసింపక తమలోన విమలబుద్ధి
కల్లయని పల్కెరెవ్వరా కాశవాణి
నాక్షణంబున వారిజపాణ్వంచలములు
బగిలిపుడుగులు వెడలెన బ్బరముగాఁగ

ఉ॥ ఆత్రగ జ్ఞాతిబాంధవులు నాప్తులు వృద్ధులు పుణ్యభామినీ
జాతము నాసతీమణిం బ్రీతిని సయొనర్చుచుం బూజసేసియు
త్యాతతకౌతుకాద్భుతకృతాదరణంబున హర్షబాష్పసం
ఘాతపరిప్లుతాంగముగఁ గౌఁగిటఁ జేర్చుచు సంభ్రమంబునన్

ఉ॥ దైవము నెల్లఁ బల్కెదదితథ్యము శీలము పొల్లుఁబోక యీ
యీవిధసీతలోలెక్కి నెటొనఁ గూడెనొ గర్భమంచుని
ట్టావలసంశయాత్ములయి యాడెడు నాసభవారిఁ జూచి విపి
ద్యావిశతాత్మ్రతత్త్వుఁడు మహర్షిఁ కౌనొక వృద్ధుఁ డిట్లనెన్

సీ॥ వినఁ బోల్చునది యును గనఁ బోల్చునది యును
సకలంబు దలఁప మాయామయంబు
సంకటభ్రమమైన సంసారమును నెడు
నెద్ది భావ్యము భావ్య మెద్ది తలఁప
నసిమూపితంబు భూతార్థంబు సర్వంబు
మాయ యోజించు వ్యక్తావ్యయతముగ
నామాయ యీశ్వరునాధీనమై యుండు
తచ్చేష్టితం బేరితరము దెలియ

గీ॥ మున్ను వినమొకొ యాకేతుఁడన్న యొక్క
రాజఋషి శుక్లముదక పూరమునఁ బడినఁ
దజ్జలంబోర్చు వెలయాలు ద్రావి నంతఁ
తత్క్షణంబున గర్భంబుఁ దాల్చెనట.

సీ॥ మునువిభాండక శుక్లము జలముతోఁ ద్రావి
మృగిచూలు గాసి ఋష్యశృంగుఁ గన దె

సౌరాష్ట్రిచేయుంటసౌరాంగనయుమారి
యపుడుగర్భముదాల్చితపసిఁగనదె
వసురాజువీర్యంబువారిస్థితముదాల్చి
శబరిగాంచదెమున్నువత్సపతిని
వసుదేవువలననెవ్వారునెఱుంగకయుండ
బలభద్రురోహిణీభామగనదె

గీ॥ సాంబుజఠరంబునందునాశ్చర్యమెసఁగ
ముసలమొక్కటిపుట్టదెమునులమహిమ
మంత్రజలములయవనాశ్వమహివిభుండు
దాల్చిగర్భముఁజెందిమాంధాతగనఁడె

కం॥ కావునదేవమహర్షుల పావనచరితంబుశాపఫణుతులుధరణిం
గేవలయుక్తాయుక్తము లీవిధమునఁజెందుసంశయింపఁదగునే?

కం॥ కావునసత్యంబగునీ పూర్వోక్తియుమహర్షిపుంగవపదరా
జీవాయత సేవాయత హేవాకమహావ్రతాప్తినేశుభమొందున్.

సీ॥ ఈయర్థమీకాంతనేకాంతమునఁబిల్చి
యడుగఁగవలయుసత్యమునసతులు
దెలిసిససందియంబులుబాయునిమ్మహా
జనమునకనుచునాజరఠవిప్రుఁ
డివ్విధంబునఁబల్కనెల్లభామలురహ
స్యంబుననాసాధ్వినడిగిరదియు
నత్యద్భుతంబైనయాత్మవృత్తాంతంబు
సర్వంబుదెలుపనిస్సంశయులయి

గీ॥ ఎల్లవారలుసంప్రీతినుల్లసిల్లఁ
దచ్చివవ్రతనిష్ఠావిధానమహిమ
మెచ్చియచ్చెరువందుచుమిగులవేడ్క
నఖిలజనులాత్మగృహములకరిగిరంత

కం॥ తొమ్మిదినెలలునునిండఁగ సమ్మోయిశుభవేళనప్పడభినవరవిబిం
బమ్మునఁబోలినపుత్రకు సమ్మానినిగాంచెనిర్మలాశయయగుచున్

కం॥ జనియించిననత్తనయుఁడు ఘనశుభలక్షణుఁడువికచకమలేక్షణుఁడ
త్యనుపమమేధాసిధియూ ర్యనుతుండై శారదాహ్వుఁడనఁబొగడొందెన్

గీ॥ అమ్మహామతిమిగులబాల్యంబునందుఁ
జాలవిద్యావిశేషంబుసంగ్రహించి
యంతనుపనీతుఁడగుచుస్వాధ్యాయమెల్ల
గరతలామలకంబుగాఁగట్టిసేసె

గీ॥ ఎనిమిదవయేటఋగ్వేదమెల్లఁజదివె
దొమ్మిదింటనుయాజుస్సుతోడముట్టె
సంతఁబదియింటసామమభ్యధిగమించె
శారదేయుండుపుంభావశారదయన

వ॥ అంతఁగొంతకాలంబునకుఁ ద్రిలోకపూజ్యంబు శివరాత్రి పర్వంబగు
టయు భరతఖండవాసులగు సకలజనంబులు గోకర్ణక్షేత్రంబునకుం
జనిరి ఆసమయంబున శారదయుఁదదీయబంధుజనంబులఁ దల్లిదండ్రు
లంగూడి తనపుత్రుండు దానును దీర్ఘయాత్రగా సమ్మహాక్షేత్రంబున
కేతెంచియుండు

శా॥ కాంచెంబూర్వభవాత్మభర్తనులసత్కల్యాణునిన్ స్వప్నభా
గాంచన్మన్మథతంత్రసౌఖ్యమతిఁబ్రత్యక్షంబుగానట్టులన్
బంబాత్రప్రతిమానుబంధుహితుఁదృప్తప్రేమనీక్షింపరో
మాంచంబొప్పఁగహర్షబాష్పములుపైపైరాలఁగాలోలతన్

వ॥ అవ్విభుండేకాగ్రబుద్ధితోఁజూచుచుండెనపుడు.

చ॥ కలలనిరంతరంబుదనకౌఁగిటఁజొక్కిరమించుచుండున
య్యలికులవేణిరూపవతినంబుజపాణినిజాంతరాకృతిన్
లలితతనూవిలాసశుభలక్షణునాత్మతనూజుఁజూచిలో
నెలకొనిసంశయంబడరనివ్వెరగందుచువచ్చెఁజేరఁగన్

వ॥ వచ్చియిట్లనియె.

శా॥ కాంతా! నామదినిన్ను నొక్కటఁడుగం గాంక్షించియున్నాఁడ నే
కాంత ప్రక్రియనంచుఁ బిల్చియొక చోఁ గౌతూహలంబొప్పన
య్యంతిం జేరి రహస్యమిట్టుపలికెన్ హేవాక పాకోచ్చల
త్కంతుక్రూరలతాంత బాణవితతిక్షాంతాంతరంగాంగుఁడై

కం॥ ఎవ్వతెవు నీవు? నీపే రెవ్వరు? తలిదండ్రు లెవ్వరెయ్యది దేశం
బెవ్వండొకో? నీవిభుఁడో జవ్వని! సత్యంబుపలుకుసందియముడుగన్

కం॥ అనిపలుక నాతలోదరి కనుఁగవ బాష్పంబులొలుకఁగా నాతనితోఁ
దనచిన్ననాఁటిమొదలు తనముడిగినవార్తయెల్లఁ దగవినిపించెన్

కం॥ నాపుడువిని యోభామిని ఈవిధినీచందమామకెనయగు సుతునిం
బావనమగు గర్భంబున నీవు వహించితివె? నాకునిక్కముఁ జెపుమా!

ఉ॥ నావినిభామయిట్లనియె నాతనయుండితఁడీతనిన్ సుధీ
పావనశౌరదేయుఁడని బంధులు బిల్తురు నాదుపేరనో
కేవలపుణ్యమూర్తియనఁ కేళిగనప్పుచుభూసురుండుల
జ్జావతితోడనిట్లనియె సారమనోగతు లేరు పాటుగన్

గీ॥ సాధ్వి కష్టతరంబు నీచరితమహహ
పెండ్లియైయంతగిట్టెను ప్రియుఁడటంటి
యెట్టిగతి నీకుమారుండు పుట్టెఁ బిదపఁ
దెలుపవలెనన్న లజ్జతోఁ దలిరుఁబోఁడి

వ॥ ఒకయించుకతడవు తలవంచి ధైర్యంబవలంబించి యతనితో నిట్లనియె.

కం॥ చాలును బరిహాసోక్తులు పోలఁగనను నీవునిన్ను బొందుఁగ నేర్మన్
జాలనెఱుంగుదుమ లజడి యేలా? సతతంబు నాదుహృదిసాక్షియనన్

సీ॥ అనిపల్కి శ్రీమన్మహాదేవి కరుణించి
యిచ్చినవరవిధం బేర్పరించి
వ్రతఫలంబగు కుమారకుని చే నాదృఢ
వ్రతుఁడైన సద్ధరావరునకొసఁగ

నతఁడుసంతుష్టుండునై జననీజన
కానుమతింబ్రియాంబలరె వేడ్క
నాపెగ్రహింపగానతని గేహంబునం
దుండియుఁబెక్కేండ్లుయుక్తముగను

గీ|| నంతనబ్భాసురుఁడుచన్ననగ్నికురికె
శాంభవీదేవియానతిసమ్మతించి
యవ్వధూటియునతఁడుజన్మాంతరమున
చేసినమహాసుకృతమదిసిద్ధిఁజెంద

గీ|| శ్రీమద్దంపతులై దివ్యధామమైన
యొకవిమానంబునెక్కియునుల్లమలర
దివ్యభోగానుభవముల దేజరిలుచుఁ
జనిరిశ్రీమన్మహాదేవుసదనమునకు

కం|| ఈయాఖ్యానముపుణ్యం బాయుస్సౌభాగ్యశోభనారోగ్యదముల్
శ్రీయోగభుక్తిముక్తిప్రదాయకముగుఁజదువవిన్నసకలాత్మలకున్

కం|| స్త్రీలకుమాంగల్యంబును బాలాసౌభాగ్యసుఖముసంతానంబున్
మేలొసఁగునీవ్రతస్థితి వాలాయముగానువినినవారలకెల్లన్

ఉత్సాహము
ఉమామహేశ్వరవ్రతప్రయోగమీశభక్తితో
సమాహితాత్ములైపఠింపసంభ్రమంబుతోవినన్
రమావిలాసభోగభాగ్యరమ్యసౌఖ్యమందియా
యుమామహేశలోకవాసమందుమానవుండుదాన్

కం|| ఈవిధినీవ్రతమార్గం బావిశ్వేశ్వరుఁడుదెలిపెనఖిలజనులకున్
కేవలముముక్తిసాధన మైవెలయున్సంసృతిప్రయాసముదొలగున్

మ|| అతిదుర్మేధసులైనవారలకుస్వాధ్యాయాధికారంబులే
నితుకీయాన్వయకోటిమానవులకున్నిర్భాగ్యులైపొల్చునీ
క్షితినానావిధభూప్రజావ్రతతికిన్జేకూర్చుమోక్షంబునీ

యతిసాధారణమైనజాడమునిదేవారాధ్యమెప్పట్టునన్

వ॥ అనియీప్రకారంబునఁ దెలిపెను

సీ॥ అజ్ఞానమోహగాఢాంధకారమునకు
జ్ఞానదృష్టిప్రభాభానురశ్మి
ప్రాప్తసజన్మాంతభవరోగసంతతి
కమృతాయమానదివ్యౌషధంబు
బహుమహాపాతకప్రచయభూధరకోటి
కాభీలవజ్రాయుధాంచలంబు
సంచితాఖిలకర్మజాలబీజౌషధ
శ్రేణికినూషరక్షేత్రసీమ

గీ॥ అతిపవిత్రతరంబుసద్యస్సమస్త
సిద్ధిదముశ్లాఘ్యమఖిలశ్రీకరంబు
శంభుచారిత్రమదివిన్నజనుఁడుమనుజ
దేహధరుఁడైనహరుఁడుసందియములేదు

కం॥ కోరికనెవ్వరుశంకరు చారిత్రమువిందురట్లచదువుదురయ్యన్
వారలపాదరజంబులె చేరికతీర్థములటంచుఁజెప్పుదురుబుధుల్

కం॥ కావునమోక్షముఁజేరఁగ గాఁ లసినపుణ్యమతులుగడుభక్తిమహా
దేవపురాణకథామృత సేవయొనర్పంగవలయుసిద్ధముగాఁగన్

గీ॥ చంద్రమౌళిచరిత్రంబుసంతతంబు
నలసమతితోడవినవోపఁడయ్యేనేని
మనుజుఁడొకముహూర్తార్ధంబుమాత్రమైన
వినఁగవలెనాత్మనియతితోననుదినంబు

ఉ॥ ఈవిధినెందునిత్యముమహేశుకథల్వినవోపకుండినన్
వావిఁబుణ్యమాసతిథివారములందునసైనమానవుల్
కేవలనిష్ఠతోడవినఁగిల్బిషకాననకోటిఁగాల్చిన
ద్భావనతోడుతన్భవవిబంధమువాయుదురశ్రమంబునన్

గీ॥ అరయఁగాఁగ జైనమైనఁ దదర్థమైన
క్షణముసేసైనభక్తితోఁ శంభుకథలు
విందురెవ్వరు సంతతానందకలన
జెందువాఁడికి దుర్గతుల్ చెందవరయ

గీ॥ అఖిలయజ్ఞంబులను జేయనైనఫలము
నఖిలతీర్థంబులను గ్రుంకనట్టిఫలము
నబ్బునరునకు నొకముహూర్తమునను
భవపురాణంబు సత్కథాశ్రవణమహిమ

గీ॥ తలఁచిచూడ విశేషించి కలియుగమున
భవపురాణంబు వినేషు వైభవముసకల
మానవుల కెల్లముక్తిదమైనయట్టి
ధర్మమన్యంబు లేదు సత్యంబుగాఁగ

కం॥ శివచారిత్రపురాణ శ్రవణము తత్కీర్తనంబు జనులకు నెల్లన్
శివయుతము సకలఫలదము నవిరళపుణ్యదు ప్రమస్థితామృతఫలమున్

మ॥ అలసుల్ దుర్బలులార్తదేహులును ధర్మాచారదూరుల్ దురా
విలమేధస్కులు దీర్ఘజీవులుగ దావిశ్వంభరామండలిం
గలకాలంబును మర్త్యులంచుమదిలోఁ గారుణ్యమొప్పంగ వ్యా
సులు తత్సర్వహితంబుగాఁ దెలిపె మెచ్చంగాఁ బురాణాదులన్

గీ॥ యత్నమొప్పసుధారసం బానునెవ్వఁ
డతఁడ యజరామరుండగు నరసిచూడఁ
గనుఁ బురాణకథాసుధాపానునతని
జవ్వనంబ జరామరంబగు నిజంబు

గీ॥ బాలుఁడైనను నధముఁ బాపాత్ముఁడైన
వృద్ధుఁడైనను దారిద్ర్యవృద్ధుఁడైన
దుర్బలుండైన వంద్యుండు ముదితమతికి
నెల్లయెడలఁ బురాణజ్ఞుఁ డెల్లరకును

కం॥ ఎవ్వనిముఖమున వెడలిన యవ్వాణియకామధేనువఖిలజనులకున్
అవ్విమలుఁడుపౌరాణికుఁ డవ్వానినిదైవబుద్ధి నెన్నుదురార్యుల్

కం॥ గుణజన్మవర్ణనంబుల గణుతింపఁగలోకములనుగలసుగుసుఫులా
గణనీయగురుకులమునకుఁ బ్రణుతగురుండరయఁగాఁబురాణజ్ఞుఁడిలన్

గీ॥ పూనిబహుయోనికోటులుభువినియందు
వేవిధంబులఁజన్మించివెతలజిక్కు
వివిధనరులకుసంసారవృత్తిదొరఁగు
నప్పురాణజ్ఞుకంటెలేఁడధికగురుఁడు

శా॥ శాంతుండార్యుఁడుదాంతుఁడుత్తముఁడునాచార్యుండునిత్యవ్రత
స్వాంతుండైనపురాణవేత్తనియతిన్ వ్యాసనామాఖ్యుఁడై
యంతేవాసులకుంగృపాసితిఁబురాణాఖ్యానగాథార్థవృ
త్తాంతంబుల్ దెలుపందగున్ మతిసముద్యత్సాధుబోధంబునన్

గీ॥ పూనితెలుపంబురాణంబులోననప్పు
డేప్రసంగంబునచియుండునాప్రసంగ
మైనవినుకొఁబురాణజ్ఞుఁడన్యులకును
వందనమొనర్పఁదగునుదుర్వారరిగిమ

సీ॥ ధూర్తులుదుర్జనుల్ దుర్వ్రాత్యకుజనవి
శిష్టులయెదుటవచింపరాదు
దుర్జనాకీర్ణంబుద్యూతాశ్రమమునన్య
సంకీర్ణమైనచోఁజదువరాదు
దేవతాలయనదీతీరసుక్షేత్రసి
ద్ధాశ్రమభూములఁదెల్పఁగానులెస్స
శ్రద్ధయుభక్తియుశౌచమేకాగ్రత
ధృతిగల్గువాఁడుబోధింపవలయు

గీ॥ పూనిపౌరాణికుఁడుపూర్ణపుణ్యకథలు
బాదరాయణునపరరూపంబుతోడ

ధర్మసిద్ధాంతపద్ధవిశుద్ధంబుగాఁగ
దెలియసర్వంబుఁగరతలామలకమునను

సీ॥ విశ్వాసహీనుఁడై వినునరాధమునకుఁ
బుణ్యంబుదొరక దేపుట్టువునకు
విడెమాదియగుకానుకలిడిపూజసేయక
వినువారుదారిద్ర్యమనుభవింతు
రుత్తమాంగంబునముష్ణీషమువహించు
వారుపాపంబునువరుసఁగాంత్రు
పీఠంబునమలుచువినుచుండువారాత్మ
మలభుజుల్ నారకస్థలులయందు

గీ॥ అలసిశయనించివినువారలజగరములు
వినుతిఁజేయకవినువారువిషభుజములు
నగుదురదిగానఁబుణ్యగాథార్థసరణి
విమలనియతిప్రవృత్తితోఁ వినఁగవలయు

గీ॥ దంభమొప్పంగనుత్తుంగస్థలమునందు
నధివసించిపురాణంబులాలకింప
లల్పులక్షయపాపంబులనుభవించి
యంతజనియింతురంధవాయసములగుచు

కం॥ పీఠాగ్రాసనభాగస మాంసహాథతనాలకించునతిమతులగున
పూర్వపుణ్యులుజన్మమొందుదురు రాయఁగా వేరుమస్తులైయుడనృపులలోఁ

కం॥ గురుతల్పసన్నిభంబగు వరపాపంబొదవునరకవాసముగాంచుఁ
గరిమపురాణజ్ఞునితో సరససమాసనతవినెసుశతమతయెఁచుఁ

కం॥ జననశతంబులమర్త్యులుపసనముులైపుట్టుదురుపిశుద్ధకథాయో
జననైనఁద్రత్పురాణజ్ఞునినైననునిందఁజేసెరూరమనుషుఁ

కం॥ పసరుబ్రైనఁబురాణజ్ఞునకథాకథకుమర్త్యసామాన్యమతిం
బూనితెలంతరువారజ్ఞానముతోఁవిరసులగుచుజనియింతురిలన్

గీ॥ ఎవ్వరుపురాణకథలనునేకబుద్ధి
హర్షమునవిందురతిభక్తినట్టిధన్యు
లలఘుదివ్యవిమానమందధివసించి
భద్రిగతిఁజేరుదురుశంభుపరమపదము

కం॥ వినియాఖ్యానమునమ్మని మనుజులుశతలక్షయేండ్లుమసలకనరకం
బున కేగియంతఁబుట్టుదు రనువేదిన:గ్రామసూకరాకారములన్

కం॥ వినిపించుశ్రీమహాత్ములు ఘనపుణ్యపురాణధర్మకథలాధన్యుల్
వనజభవపదవినోందం గని మోదింపుదురుకోటికల్పశతంబుల్

వ॥ మరియుఁబురాణజ్ఞునకునాసనార్థంబుగా గంబళాజినవాసోవిష్టరంబుల మంచిఫలకాదు లొసంగినవారలు స్వర్గంబునవసియించి యభీష్టభో గంబులనుభవించి యంతబ్రిహ్మాదిలోకంబునఁ బ్రివర్తించియిమ్మోఁద నిరామయంబగు పదవినొందుదురెవ్వరేని యప్పురాణంబునకాచ్ఛా దనలేకుండఁనరవస్త్రనూత్నసూత్రాదులొసంగుదురువారలు ప్రతిజన్మం బున నధికవిజ్ఞానభోగసంపన్నులగుదురు. పురాణశ్రవణ మాత్రంబున మహాపాతకయుక్తులును నిర్ఘాతతుల్యను కల్మషులును బరమపదంబు నొందుదురు ఏతద్విషయంబైన యొక్కయాఖ్యానంబుగలదది వచిం చెద సావధానమనస్కులరై యాకర్ణింపుఁడు

శా॥ గ్రామంబొక్కటిబొప్పలంబనఁద్రగుక్షాన్మదక్షిణాసీమఁద
ద్గ్రామస్థుల్ జనులెల్లవారలునుదుష్కర్మప్రచారుల్ మహా
కామాంధుల్ నయధర్మవర్జితులుసూర్ఖశ్రేష్ఠులుచ్ఛృంఖలో
ద్దాముల్ స్వైరవిహారదూషితుఁ కోంధకూరిరదుష్టాత్ములున్

గీ॥ బ్రాహ్మణులునప్పురంబునబ్రహ్మకర్మ
దూరులిచ్ఛావిహారులుకూరతములు
పీడితమనోవికారులామేడితాదిఘ
ఘోరకలుషోక్తిదుష్టప్రచారులరయ

సీ॥ స్వాధ్యాయపఠనంబుసర్వేశ్వరుఁడెఱుంగు

బ్రహ్మజపంబునిప్పచ్ఛరంబు
సంధ్యానియమహోమసంధానముహుళిక్కి
కలలోనివార్తయాగంబుకరణి
దేవపూజాసమాదృతిసర్వపరిహాసము
మతిథిసంతర్పణోద్యమమునున్న
వేదాంతవిజ్ఞానవిధినభఃపుష్పంబు
గ్రంథార్థకథనంబుకానిమాట
గీ॥ కల్లలాడుటశాస్త్రార్థకౌశలంబు
బేరమాడుటకృతిసేతఁజోరకత్వ
మాదియగునన్యధర్మంబులాచరించి
పొలుతురాద్విజబ్రాహ్మణబ్రువులుదలఁప
గీ॥ వనితలాగ్రామముననెల్లవారలహహా
సువ్రతాచారరహితులస్తోకమదన
వివశవివిధేష్టవర్తనావిష్కరణులు
దుర్మతులుజాతినీతివిదూరమతులు
ఉ॥ ఆనగరంబునందువిదురాఖ్యుఁడొకానొక బ్రాహ్మణుండువి
జ్ఞానవిదూరుఁడంగజవశంవదుఁదూర్జితసర్వపాపుఁడై
తానువివాహమైనసహధర్మిణిపైరుచిదప్పియుండివే
శ్యానిలయాగ్రవాసములనత్యనురక్తివిటావతంసుఁడై
కం॥ ఎవ్వేళలఁజంచలయను జవ్వనిఁగులభార్యవిడిచిసంతతముమదిం
గ్రొవ్వీతనయిచ్చవచ్చిన యవ్వేలయాండ్రలకులోలుఁడైయిట్లుండెన్
గీ॥ అతనిభార్యయుఁగొన్నినాళ్ళాజ్ఞనుండి
యంతకంతకుమించుపంచాస్త్రుబారి
జిక్కిభరియింపఁగారానిమిక్కుటంపు
జవ్వనంబునజారప్రచారియగుచు
ఉ॥ అంతటనొక్కనాఁడునిశినాప్తునివేడుకకానిఁగూడియె

కాంతమునందుశయ్యపయిఁగామవిహారముతోడనుండఁద
త్కాంతుఁడెఱింగి వేగఁజనికన్గొనఁబైకొనుసాధ్వసోచ్చల
త్స్వాంతముతోడఁజారుఁడిలసత్వరమొప్పఁగఁబారిపోయినన్

గీ॥ భార్యఁబొడువఁగఁబట్టి యాబ్రాహ్మణుండు
గట్టిగాఁగట్టిబలముష్టిఘట్టనములఁ
జాలనొప్పించినొప్పించిచట్టువేసి
కొట్టఁగఁ గమకించునంతనక్కోమలియును

వ॥ అతనితోనిట్లనియె

మ॥ ప్రతివారంబునునీవువారవనితాభావంబుసంజిక్కియీ
గతివర్తింపఁగనింకఁజవ్వనమునాకారంబుసొంపొప్పనేఁ
బతితోడన్ రతికేళిదక్కెవననేభంగింబ్రవర్తింతునే
గతిజీవింతునటన్ననయ్యధముఁడుంగంజాక్షితోనిట్లనెన్

గీ॥ నీవుపలికినపలుకెల్లనిక్కువంబు
సుదతినీకొక్కప్రియముఁజెప్పెదనువినుము
ధనముఁగొనిజారులరమించుతద్ధనంబు
నాకునొసఁగూర్పుపణ్యకాంతలకునొసఁగ

కం॥ అట్లైననీకునాకును గట్టిగనొనఁగూడుఁగామకౌతుకమనినన్
నెట్టుకొనువేడ్కనాకెయు నట్టులకానియ్యకొనియెననుకూలముగాన్

వ॥ ఇవ్విధంబున నద్దురాచారక్రియాలంపటులగు నద్దంపతులు యథేష్ట కామభోగంబులఁ బ్రవర్తింప నంతఁగొంతకాలంబునకు నవ్వృషభపతి కృతాంతపురంబునకుఁజనియె నంత నావృషలియుఁగుండులగు పుత్రుల తోఁగూడనిజాలయంబునకు గమకించికించి దుష్క్రాంత యాపనయై కొంతకాలంబుండి తదనంతరంబున.

శా॥ ఆయత్తంబగుదైవయత్నముననన్యోన్యానురక్తాత్మయై
త్రియోగంబునవైదికప్రతతితోదివ్యామృతశ్రీవధూ
కాయంబైనశివాశ్రయంబయినగోకర్ణస్థలిం చేరియుం

దాయాసంబుఫలింపవచ్చెనుసముదాత్రింభోవిశుద్ధాంగిమై
గీ॥ అచటనొక్కశివాలయాభ్యంతరస్థ
మంటపంబునదోషజ్ఞమణియొకండు
కలుషమోచ్ఛపురాణార్థములువచింప
నతనిముఖమునసనాబిడయిట్లువినియె
కం॥ నారకములయమదూతలు దారుణగతిఁద్రస్తులోహదండముయోని
ద్వారములఁజొనిపిపొడుతురు జారిణులంబట్టియధికసాధ్వసమొదవఁ
మ॥ అనిపౌరాణికుఁడీగతిం దెలుపుబల్కాలించియక్కాంతయా
తనితోనేకతమొప్పనిట్లనియెనోధన్యాత్మ! యీపాపవ
ర్తనమాత్మంబరికింపనేనుమదినిందర్పంబునందర్పకుం
డునఁసంధించుటదుష్టజారసురతవ్యాసక్తివర్తించితిఁ
గీ॥ ఇప్పుడిభ్భంగిగామీరలీపురాణ
సంహితార్థంబుపలుకంగసాధ్వసంబు
పెద్దయయ్యెనుమేనుగంపింపఁదొణఁగె
మాటిమాటికిఁగటకటయేటిబ్రదుకు
సీ॥ అల్పసౌఖ్యమునకైయకటపారములేని
ఘోరదుర్గతులలోఁగూలవలసె
మరణకాలమునేనేకరణికృతాంతకిం
కరపాశబంధసంగతిభరింప
నేభంగినిసహింతునాభీలనరకభా
గమునఁద్రనూఖండఖండఘటన
నేరీతినోర్వుదునెదుటఁదప్తకటాహ
కర్దమతప్తారావగాహబాధ
గీ॥ కటకటా! యెట్లుక్రిమికీటఖగమృగాది
యోనికోటులనందంచనుదయమంది
తత్తదవిలంఘ్యదుఃఖార్తిఁదగులుపడుదుఁ

ఉ॥ ఎట్టుగ నాకు నేఁడు మొదలిచ్చ ఘటిల్లును భోజనంబు పై
మెట్టుగ నిద్రవచ్చు నిఁక నేమనుదుర్విధి యింత చేసెనే
కట్టడియైన పూవిలుతుఁ గర్జములం బడఁ గొట్టివైచెనే
నెట్టు భరించువాఁ నమది యెక్కఁగఁ గూరితిఁ బేరుమాలితిన్

గీ॥ తుంగ శైలాగ్రమున నుండి తొడరి జారి
పడినవారికి మరి గొర్త పడినవారి
కెంత దుఃఖంబు వాటిల్లు నంతకంటెఁ
గోటిగుణమైన బాధ నెక్కొనియె నాకు

మ॥ హరిమేధంబులు నూరు జేసి మరి నూరబ్దంబు లాజాహ్నవీ
పరిషేకం బొనరింపనైన జను నే పైకొన్న నా పాపమె
వ్వరికిం కన్ శరణొందుదాన దయ నెవ్వారల్ ననుం బ్రోతురో
నరకాగ్నిం బడకుండ నెందు జనుదున్ నాకేది కర్జంబొకో !

కం॥ నీవే నాకు గురుండవు నీవే తల్లివి నితండ్రివి నీవే నాకున్
గేవలము శరణుఁ బొందితి కావుము నన్నుద్ధరింపు ఘనతత్త్వనిధీ !

వ॥ అని వగచి వగచి నిర్వేదంబుతోఁ జరణంబులపై వ్రాలిన యవ్వృషలింజూచి గుణాయత్తచిత్తుండై యమ్మహీసురుండిట్లనియె.

కం॥ ఓ వెలఁది! యిమ్మహాకథ దైవగతిన్ వినుటఁ దెలివిదాఁకొని యెఁగదా
కేవలసుఖతరమగు కథ నేవ వియిం చెద్దను వెఱవకింతటిలోనన్

గీ॥ సన్నుతంబగు సత్కథా శ్రవణమునను
గాదె నీకిట్లు మది నొప్పఁగడు విరక్తి
యిందిరియార్థంబునందు నీకే విధమున
యధికమైన పశ్చాత్తాపమావహిల్లె

కం॥ పాపములకెల్లఁ బశ్చాత్తాపము నిష్కృతి దలంపఁ దద్గతిని మహా
పాపప్రాయశ్చిత్తము నే ప్రాయశ్చిత్తమనుచు నెన్నుదు రార్యుల్

గీ॥ సత్కథాశ్రవణంబు సజ్జనుల సేవ
యుత్తమక్షేత్రవసతి యుఁ జిత్తశుద్ధి

కరములందువిశేషించివరపురాణ
కథలుదక్కంగహృద్విచేకంబులెవ్వి?

కం॥ ముకురముబహుతరశోధన సకలంకతనొందునెట్టులట్టులనతిపు
ణ్యకథాస్వాదననిరతిం బ్రికటంబుగనతివిశుద్ధిబడయంగనేర్చున్

శా॥ చేతఃప్రీతివిశుద్ధిమైతనరినః శ్రీశంకరధ్యానసే
వాతంకంబుఘటిల్లునప్పుడుమనోవాక్కాయసంపాదితో
గ్రాతిక్రూరసమస్తపాతకనికాయంబెల్లజాడించియ
చ్చాతుర్యజ్ఞుడుగాంచురోహణధనుశ్చంచత్పదావాసమున్

ఉ॥ కానసమస్తపుణ్యమును గైకొనసత్కథకారణంబగున్
ధ్యానముతత్కథాశ్రవణతత్పరతన్ ఘటియిల్లనేర్చుద
ద్ధ్యానముమోక్షసిద్ధికినిధానముధ్యానములేకమైన స
న్మానముతోఁగథల్ వినెడుమర్త్యుఁడుముక్తుఁడుపాగ్ర్యవంబునన్

కం॥ నామోచ్చారణమాత్రిము చేమృత్యువుఘూతలణఁచిజామిాఘుఁడనన్
భూమిసురుఁడుపశ్చాత్తాపామలసుధ్యానకలనఁబడవింగాంచెన్

కం॥ సకలశ్రేయఃకారణ ముకథాశ్రవణంబునిరతమునుద్ధమించిలే
నికళంకిమనుజపసువుల నకటాబంధములఁబాఁపనన్యముగలదే

వ॥ అదియునుంగావున నీవుసకల విషయాసక్తియు ద్యక్తంబుజేసిభక్తిం బ్రివర్తించిన నేతత్ఫలంబుననీకుఁ జేతశ్శుద్ధివాటించెడుదాన విశ్వేశ్వ రధ్యానంబునందు సంభవించునంచుముక్తింజెందెద్దవు శివపదధ్యానం బునొనర్చెడువారలకు నొక్కజన్మంబున మోక్షంబుచేకూరు సంది యంబులేదు నీకుందెల్పినయది సత్యంబు సత్యంబు

సీ॥ అనితెల్పవినిబ్రాహ్మణాంగనయశ్రివృ
తాక్షియైపౌరాణికావతంస
పాదయుగ్మంబుపైఁబడియికనుండి
చరితార్థనైతినోపరమపురుష
యనుటఁబశ్చాత్తాపమునఁబొక్కియమ్మహా

క్షేత్రంబునందువసించియెవ్వి
కైవల్యపదములుఘనకథాభాగంబు
లతనిచెప్పెనిఁజెప్పెనహరహంబు

గీ॥ విషయవాసనలెయ్యవివినినసరులు
విడుతురాకెమనంబెల్లఁగడువిరక్తిఁ
బెనఁగునారీతివైరాగ్యమునుహితములు
సత్కథాభాగములతండుసంఘటించె

శా॥ ఏయేభంగులనెవ్వధూటికిమనంబేకాగ్రసంబోధమా
నాయాభంగినిశైవతత్కథలుసన్న్యాసంబుగావించెన
త్తోయేజాతభవాన్వయుండుసతికిందోడ్తోడఁజేకూరెన
త్యాయత్తంబగుశంభుపాదయుగవాంఛాభోగముల్ పెల్చనన్ !

సీ॥ వృథనిష్ఠనిత్యంబుతీర్థంబుపూరంబు
నందుఁబ్రీతస్నానమాచరించి
భసితముద్ధూళించిపవిత్రరుద్రాక్ష
భూషణంబులుమేనఁబొందుపఱచి
జటిలమైవల్కలాచ్ఛాదనంబొనరించి
పద్మబంధాసనాభ్యాసయగుచు
శంభునన్నామప్రసక్తనిర్మలవృత్తి
సత్కథాశ్రవణదీక్షానిరూఢి

గీ॥ సుతసుతాదులమోహంబుసొక్కువిడిచి
భక్తిభజియించెదద్దేశికోక్తసరణి
నీలకంఠునిమానసకేళినిలిపి
నీలకుంతలస్వరజితనీలకంఠ

గీ॥ విశ్వనాయకశాశ్వతవిశ్వవేద్య
శివమహేశ్వరవిధ్వస్తశీలవినుత
యఖిలజననస్థితిలయక్రియాగుణావ

భాస! నామీఁదఁ జిలుకకృపాసమీక్ష

గీ॥ శంభుఁడశశాంకశేఖరశాంతమూర్తి
గిరిశనాగేంద్రభూషణసురపదార్చ్య
పాదపీఠగంగాధరభక్తదైన్య
హరణననుజూడవయ్యదయార్ద్రదృష్టి

గీ॥ విశ్వమూర్తిగిరీశ్వరవిశ్వనాథ
భూతనాథజగత్త్రయగీతకీర్తి
భర్గమదనాంతకత్రిశూలపాణినీల
కంఠనామీఁదనిలుపుముకరుణఁజూపు

వ॥ అనియివ్విధంబున విప్రసాధ్వి చిదానందమయుండును శ్రీమన్మహేశ్వరు నిరంతరంబునఖండవిజ్ఞానధ్యానయోగంబునఁదలంచుచు సద్గురుముఖంబున తత్పుణ్యకథావిశేషంబులాకర్ణింపుచుఁ గర్మబంధంబు వెడలించియంతటఁగొంతకాలంబునకుఁ బ్రాకృతకళేబరంబుదిగనాడి శంకరకింకరానీత దివ్యవిమానారూఢయై యమందానంద సుందరమగున ప్పరమహేశ్వరమందిరమునకుఁజని యుండు

సీ॥ విఘ్నేశవీరేశవృషభేశభృంగీశ్వ
రాదులుడాసియందందఁగొలువ
యానతానాస్యాంభోజులై సర్వదేవతా
వర్యులునుభయపార్శ్వములనిలువ
విద్యుదచ్ఛచ్ఛవివిభ్రద్యోతితాంగియై
గౌరివామాంకభాగమున మెరయ
బహువిధాభరణవిభ్రమలీల శేషాది
భుజగపుంగవులు పైఁబొలుపుమీర

గీ॥ బంచవదను డుశతకోటిభానుదీప్త
హాలహాలకంధరుఁడులలాటాక్షుఁడపుడు
నిండుకొలువుండఁగన్నులపండువుగను

గాంచిసాష్టాంగమెరగెనాకంబుకంఠి

శా॥ ఆనందాశ్రులువెల్లిగొనెతోరఁగరోమాంచంబుసంధిల్లఁగా
నానారీమణియమ్మహేశ్వరులచేనత్యంతకారుణ్యరే
ఖానూనస్థితినాదరంబుగనిసాంద్రానందసంధాయకం
బైనిత్యంబయిదివ్యదీప్తివిమలంబౌనట్టిలోకంబులన్

వ॥ నివాసంబొనరించియభీష్టసుఖంబులం బ్రవర్తింపుచునయ్యెడ నొక్క నాఁడు నిఖిలలోక జననియగు సర్వమంగళసన్నిధికింజని దండప్రణామంబొనరించి వినయభక్త్యనూనంబుగా నిట్లనివిన్నవించెను

గీ॥ దేవిలోకైకకల్యాణిత్రిభువనేశి!
నామగండెట్టిగతిఁజెందినాఁడొభువినిఁ
దెలియఁగోరెదనన్నయాదేవదేవి
యలరిదయమీరనిట్లనియానతిచ్చె

వ॥ అతఁడుదురాచారుఁడైసద్గతింజెడిభువిఁబ్రభవించెనని వినిపించి మరియు నమ్మహాదేవియిట్లనియె

కం॥ అతఁడుకదాచితైనను వితతాస్మత్పుణ్యకథలువినెనేనియుదు
ర్గతులెల్లఁబాసియాయు న్నతలోకముఁజేరఁగలఁడునళినదళాక్షీ!

కం॥ నావినిబ్రాహ్మణిగౌరీ దేవింబ్రార్థించిమరియుదీనాననయై
యావిభుపాపవిశోధన గావింపఁగనిటలఘటితాంజలియై

సీ॥ అట్లుబ్రాహ్మణసాధ్వియనురక్తిమాటికిఁ
బ్రార్థింపఁగరుణించిభవునిరాణి
యాచెంతఁతుంబరుండనుపేరిగంధర్వ
గాంధర్వవిద్యాప్రగల్భుఁబిలిచి
యోయితుంబురుఁడ! యీయుత్పలాక్షియునీవు
వింధ్యశైలమునకువేగనేగి
యచటఁబిశాచకంబైయున్నవాఁడీశు
భాంగివిభుండుదుష్టాత్మకుండు

గీ॥ వాని చెంగటఁ బొపనివర్తకములఁ
బరమదివ్యకథాపరంపరలనుడివి
యతనిదుర్గతిఁ బాపిశివాంతికమున
కర్థిఁదోడ్తెమ్ము నీవుకల్యాణముగను

కం॥ అని దేవిబనుప బ్రాహ్మణ వనితయునుందానుదివ్యవర్ణవిమానం
బునవచ్చివింధ్యగిరికిఁ ఘనుఁడానారదసఖుండుకడు వేగమునన్

వ॥ వచ్చియవ్వింధ్యాప్రదేశంబునఁ గుటిలవికట పరుషపాషాణనిర్జల నీర
సారణ్యమధ్యంబున వికృతాకారుండై నగుచు నేడ్చుచు నురుకుచుఁ
బొరలుచు వగచుచుఁ బొగులుచు భయంకర మహాకాయంబుతో
నతిదీర్ఘ బాహువులతోఁ బరువులిడుచున్న నప్పిశాచుఁగని బలాత్కా
రంబునఁబట్టి పాశంబులబంధించి యొకచోటనుంచి తత్సమీపంబున

సీ॥ త్రిపురతాటంకినీధృతరత్నతాటంక
పాటచ్చరత్క్షియాపౌర్షిమంబు
ఆలోలహాలాహలానలజ్వాలావ
లేహానపక్రమమోత్సాహమహిమ
దర్పితాంధకజలంధరసింధురాసుర
కంధరగ్రంథినిర్బంధఘటన
యుక్షయ్యబలదక్షదక్షదీక్షాధ్యక్ష
శిక్షాక్రమాక్షమక్షేపవిహృతి

గీ॥ యాదిగాఁగలశ్రీమన్మహామహేశ
తత్తదఖిలమహోద్యత్ప్రతాపకథలు
వల్లకీహస్తుఁడై పాడెనుల్లసించి
దేవతలగూడసంతుష్టిఁ దేలుకొనఁగ

ఉ॥ తుంబురుఁడివ్విధంబునమృదూక్తినిశంకరసత్కథావిశే
షంబులుపాడఁగావినిపిశాచతనుండతఁడేనునాళ్ళక
బ్రింబడనెల్లపాపములుబాసిపిశాచతవీడిదివ్యరూ

సంబునహించితన్గలసి పాడఁగఁజొచ్చెనుసత్ప్రబంధముల్

ఉ॥ అంతటఁదుంబురుండునునిజాంగనయుందనుగారవింపబ
ల్వింతవిమానమెక్కి హారవిశ్రుతపుణ్యకథాప్రబంధముల్
సంతసమొప్పఁబాడుచునుజయ్యనజేరెనుగేవలత్వసి
ద్ధాంతపదంబనామయమతందిసనాతనచిత్సుఖాంకమున్

కం॥ ఈదివ్యాఖ్యానంబుమహాదేవప్రీతికరమహానహామతిస
మ్మోదపదనిర్మలజ్ఞానోదయకారణమువెలయునుత్తమమగుచున్

కం॥ భవరోగమహౌషధమీ భవుచరితంబెవ్వఁడేనిఁబఠియించువినున్
భువినెల్లభోగములుగని యవలన్ మోక్షంబుగాంచునతఁడున్నతుఁడై

ఉ॥ ఎవ్వరుకర్ణగోళములసీశ్వరునామమునాలకించువా
రెవ్వరిజిహ్వయీశ్వరునినెంచునుశంకరయోగినిష్ఠమా
నెవ్వరియాత్మయెవ్వరుమహేశుకథల్ చెవినానిసొక్కువా
రవ్విమలాత్ములీధరఁగృతార్థులుసంసృతిబాఁటువారలున్

వ॥ పరమానందజనకంబులు పాపనాశంబులునగు పరమేశ్వరుకథా విశే
షంబులు వీనిమీకువినిపించితి మీరుకదామహాభాగులు మునీంద్రు
లందుఁగృతార్థులనని యాశౌనకాదులకు సూతుండు పరమహర్షసమే
తుండై తెలిపె నివ్విధంబున

క॥ నాచేతనైనయట్టుల నాచంద్రకిరీటిఁగూర్చిహర్షంబొదవన్
ఈచరితమెల్లఁజెప్పితి వాచింపఁగనింపుమ్రివశమె? వనజజువశమే

శా॥ కారుణ్యాకర! బిక్కనోలివసుధాకాంతావతంసేంద్రికా
మారెడ్డిక్షితిపాలసంభవజగన్మాన్యప్రభావాఢ్య! మ
ల్లారెడ్డీంద్రసమర్చితాంఘ్రియుగ! యెల్లారెడ్డిభూపాలచే
తోరాజీవవిభాకరా! సుగుణసంతుష్టత్రిలోకా! ప్రభూ!

మాలిని
బంధురాభ్రసింధుసత్కబంధబంధుచూళికా
సింధుజావసుంధరేశసేవితాంఘ్రిమాలికా

కంధిజాత కాలకూటకంధరాపరిగ్రహా
గంధసింధురాంధకాదిగంధహారివిగ్రహా

కం॥ ఎల్లాగెడ్డినృపార్పిత ఫుల్లాంబుజహల్లకౌఘపూజాసంభా
రోల్లాసజాతకుండలి హల్లీసకముఖ్యతాండవార్భటిలోలా!

గ ద్య ము

శ్రీమద్భవానీ శంకరకింకరతాఖిల ప్రియంకర కవితాపట్ట భద్రపట్ట
మెట్టాన్వయ వేంకటామాత్య పుత్రహరిత సగోత్రాపస్తంబసూత్ర
సాధు మేధావిరాజిత సోమనాథ సోమయాజి ప్రణీతంబైన బ్రహ్మో
త్తరఖండంబనుమహాప్రబంధంబునందు సర్వంబునుబంచమాశ్వాసము

స మా ప్త ము



ప్రకటన

—:o:—

శ్రీదోమకొండ సంస్థాన ప్రభువులచేఁ బ్రచురింపఁబడిన యీ క్రింది గ్రంథములు గ్రంథాలయముల కుచితముగానీయబడును. కావునఁగావలసిన వారు యీ క్రింది చిరునామాకు వ్రాయవలెను.

1 శివధర్మోత్తరము.

2 షట్చక్రవర్తి చరిత్రము.

3 పద్మపురాణము.

4 ఉమాపత్యభ్యుదయము.

5 బ్రహ్మోత్తర ఖండము.

6 సూతసంహిత (అచ్చులోనున్నది)

శ్రీరాజా రాజేశ్వరరావు బహదూర్